
‘ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంత కృషి చేయడానికైనా నేను సిద్ధం’


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00
సంపుటి: 10
సంచిక: 158

మంగళవారం 29-8-2017

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



డాక్టర్ రెడ్డీస్‌కు కొత్త తలనొప్పి
అమెరికా కోర్టులో క్లాస్ యాక్షన్ సూట్
- బిజినెస్‌లో



ముగురుజా శుభారంభం
తొలి రౌండ్‌లో అలవోకగా నెగ్గిన స్పెయిన్ స్టార్
- స్పోర్ట్స్‌లో

20 ఏళ్ల జైలు

డేరా చీఫ్ గుర్మీత్‌కు శిక్ష ఖరారు చేసిన సీబీఐ కోర్టు



12లో

- రెండు రేప్ కేసులకు రూ. 30 లక్షల జరిమానా
- కోర్టు హాల్లో భోరున విలపించిన డేరా చీఫ్!
- చేతులు జోడించి క్షమించమని వేడుకోలు
- గుర్మీత్‌కు ఖైదీ నంబరు 1997 కేటాయింపు

నేరం: 1999, 2001లో ఇద్దరు సాధ్వి (మహిళా భక్తులు)లపై గుర్మీత్ అత్యాచారానికి పాల్పడ్డాడని 2007 జూలైలో సీబీఐ అంబాలా కోర్టులో చార్జిషీటు దాఖలు చేసింది.

శిక్ష: సీబీఐ కోర్టు 2017ఆగస్టు 25న గుర్మీత్‌ను దోషిగా తేల్చింది. ఒక్కో రేప్ కేసులో పదేళ్ల చొప్పున 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చింది.

పాదయాత్రతో సత్తా చూపాం

- సీఎం సవాల్‌కు నా పాదయాత్ర కనువిప్పు: ముద్రగడ
- ఎవరికీలేని ఆంక్షలు మాపైనా?
- యాత్రకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నేనే..
- తదుపరి కార్యాచరణపై రేపు కాపు జేఏసీ సమావేశం
- నంద్యాల ఉప ఎన్నికలో ధన ప్రవాహం..

7లో



ప్రలోభ పెట్టి గెలిచారు..

- నంద్యాలలో ఓటర్లను బెదిరించారు.. భయపెట్టారు: వైఎస్ జగన్
- కొనుగోలు చేసిన ఆ 20 మందితో రాజీనామాలు చేయించండి
- ఎన్నికల్లో వాళ్లను గెలిపించండి... అదీ రెఫరెండం... సవాల్
- విలువలే మాకు ప్రాణం.. శిల్పా సోదరులకు హ్యాట్సాఫ్
- మాకూ టైం వస్తుంది... మేమూ సత్తా చూపిస్తాం
- చంద్రబాబు మోసాలపై ప్రజలకు అవగాహన ఉంది

5లో

నంద్యాల సీటు టీడీపీకి

27,466 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన భూమా బ్రహ్మానందరెడ్డి

- తెలుగుదేశం అభ్యర్థి భూమాకి 97,076 ఓట్లు
- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి 69,610 ఓట్లు
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కేవలం 1,382 ఓట్లు
- 1,231 ఓట్లతో నాలుగో స్థానంలో ‘నోటా’
- టీడీపీ అభ్యర్థికి 56.05 శాతం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 40.19 శాతం ఓట్లు



భూమా బ్రహ్మానందరెడ్డి



శిల్పా మోహన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, కర్నూలు

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన నంద్యాల ఉప ఎన్నికలో అధికార తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందారు. ప్రధానంగా తెలుగుదేశం–వైఎస్సార్ సీపీల మధ్య సాగిన ఈ పోరులో బ్రహ్మానం దరెడ్డి 27,466 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఆయనకు మొత్తం 97,076 ఓట్లు రాగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి 69,610 ఓట్లు లభించాయి. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు కేవలం 1,382 ఓట్లు పోలయ్యాయి. ఆ తర్వాత స్థానం నోటా(నన్ ఆఫ్ ద ఎబోవ్)కు దక్కింది. 1,231 ఓట్లతో ‘నోటా’ ఏకంగా నాలుగో స్థానంలో నిలవడం గమనార్హం. ఒక్క రౌండ్ మినహా అన్ని రౌండ్లలోనూ టీడీపీకి ఆధిక్యత లభించింది. అన్ని రౌండ్ల ఫలితాల అనంతరం భూమా బ్రహ్మానందరెడ్డి ఎన్నికై నట్లు రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ ప్రకటించారు. మొత్తం 250 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా.. సదరు చిరునామాల్లో ఓటర్లు లేకపోవడంతో 39 తిరిగొచ్చాయి. మిగిలిన 211లో ఒక్కరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవడం గమనార్హం. మొత్తం పోలైన ఓట్లలో టీడీపీ అభ్యర్థికి 56.05 శాతం, వైఎస్సార్‌సీపీ అభ్యర్థికి 40.19 శాతం లభించాయి.

పోలైన ఓట్లు 1,73,187

నంద్యాల నియోజకవర్గంలో మొత్తం 2,18,858 ఓట్లు ఉన్నాయి. ఈ నెల 23న జరిగిన ఉప ఎన్నికలో

మిగతా 5వ పేజీలో ▶

ఢిల్లీ, గోవాలో విజయం అధికార పార్టీదే

- వివరాలు 12లో



పోల్‌మేనేజ్‌మెంట్ చేయలేదు

- మీడియాతో సీఎం చంద్రబాబు
- నంద్యాల విజయం శక్తినిచ్చింది
- ఇలాంటి ఎన్నికలు నాకు కొత్తకాదు
- అభివృద్ధికే ఓటర్లు పట్టం కట్టారు
- ఎన్నికల కమిషన్ పక్షపాతంగా వ్యవహరించింది
- పదే పదే ఎన్నికలు రావటం నాకు ఇష్టం లేదు
- నదీ జలాలపై ఏపీకి అన్యాయం జరుగుతోంది
- కర్నాటక తీరుపై కోర్టుకు వెళ్తాం

- వివరాలు 7లో

అధికారానిదే ‘ఉప’ హవా

ఉప ఎన్నికల్లో సాధారణంగా పాలకపక్షానికే మొగ్గు..
తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల ఫలితాలకు, వీటికీ సంబంధం ఉండదు
గత ఎన్నికల చరిత్ర చెబుతున్నదిదే..

సాక్షి నాలెడ్జ్ సెంటర్

దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉపఎన్నికల్లో అధికారపక్షమే గెలుపొందడం రివాజుగా వస్తోంది. ఏవైనా ప్రత్యేక సందర్భాలు, డిమాండ్ల నేపథ్యంలో వచ్చిన ఉప ఎన్నికలు మినహా సాధారణంగా అధికార పార్టీలే నెగ్గుతున్నాయి. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిక సహా దేశవ్యాప్తంగా మూడు రాష్ట్రాల్లోని నాలుగు స్థానాలకు సోమవారం వెల్లడైన ఫలితాలు కూడా ఇదే తరహాలో ఉన్నాయి. అయితే ఇలా ఉప ఎన్నికల్లో గెలిచిన అధికారపక్షాలు ఆ తర్వాత వచ్చే సాధారణ ఎన్నికల్లో భిన్నమైన ఫలితాలనే చవి చూస్తుండడం గమనార్హం. 2014 సెప్టెంబర్‌లో

మిగతా 7వ పేజీలో ▶

బెదిరించి.. ప్రలోభపెట్టి

టీడీపీ విజయతీరం చేరిందిలా..

- వివరాలు 5లో

కాకినాడ నగర పోరు నేడే

12 ఏళ్ల తర్వాత ఓటు వేయనున్న పౌరులు



- వైఎస్సార్ సీపీ, టీడీపీ మధ్యే ప్రధాన పోటీ
- 48 వార్డులకు బరిలో 241 మంది అభ్యర్థులు
- 1న ఓట్ల లెక్కింపు

- 2లో

జస్టిస్ దీపక్ మిశ్రా సీజేఐగా ప్రమాణం



- సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతల స్వీకారం
- 2018 అక్టోబర్ 2 వరకు పదవిలో కొనసాగనున్న జస్టిస్ దీపక్ మిశ్రా

- వివరాలు 12లో

శశికళ, దినకరన్‌లపై వేటు

- అన్నాడీఎంకే సమావేశంలో సీఎం పళని నిర్ణయం
- భేటీకి 90 మంది ఎమ్మెల్యేల గైర్హాజరు
- ఢిల్లీకి చేరిన పంచాయతీ
- మలుపులు తిరుగుతున్న తమిళ రాజకీయాలు

12లో

‘డోక్లాం’ సుఖాంతం

- బలగాల ఉపసంహరణకు చైనా ఒప్పుకుందన్న భారత్
- పరిస్థితుల మేరకు మార్పులు ఉంటాయ్..
- మా సైన్యం పహారా కొనసాగుతోందని ప్రకటించిన చైనా



వైఎస్సార్‌సీపీ కార్యాలయంపై టీడీపీ నేతల దాడి

- తప్పుడు ప్రచారాన్ని అడ్డుకున్నందుకే..
- కుర్చీలు విరగ్గొట్టి కార్యకర్తలపై దౌర్జన్యం
- మహిళల పట్ల దురుసు ప్రవర్తన

కాకినాడ: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ 40వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఎన్నికల కార్యాలయంపై సోమవారం రాత్రి టీడీపీ కార్యకర్తలు దాడికి దిగారు. ఆ డివిజన్ టీడీపీ అభ్యర్థి సుంకర లక్ష్మీప్రసన్న భర్త సుంకర సాగర్, ఆయన అనుచరులు రాత్రి 11 గంటల ప్రాంతంలో పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి కుర్చీలు విసిరేసి విరగ్గొట్టారు. అక్కడ ఉన్న కార్యకర్తలను దుర్భాషలాడారు. టీడీపీ కార్యకర్తలు తప్పుడు ప్రచారం చేస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తుండగా వైఎస్సార్‌సీపీకి చెందిన మాజీ కార్పొరేటర్ బసవా చంద్రమౌళి అనుచరులు వారిని అడ్డుకున్నారు. ఈ విషయమై టీడీపీ నాయకులు దౌర్జన్యానికి దిగారు. అరగంట సేపు వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వీరంగం వేశారు. అక్కడే ఉన్న కొందరు మహిళల పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారు. విషయం పోలీసులకు తెలియడంతో అక్కడికి చేరుకుని ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. సుమారు 100 మంది టీడీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బసవా చంద్రమౌళి మాట్లాడుతూ తమ పార్టీ నాయకులపై కరపత్రాలతో దుష్ప్రచారం చేస్తుంటే అడ్డుకున్నామని చెప్పారు. తప్పును ప్రశ్నిస్తే ఎదురు దాడికి దిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వ్యవసాయ డిప్లొమా కౌన్సెలింగ్‌లో 65 మందికి సీట్లు

సాక్షి, అమరావతి: వ్యవసాయ డిప్లొమా కోర్సులకు సంబంధించి రెండో విడత కౌన్సెలింగ్‌లో 65 మంది నాన్‌లోకల్ అభ్యర్థులకు సీట్లు కేటాయించినట్లు ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలిపింది. సోమవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు ఆంధ్రా వర్సిటీ, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు చెందిన 10 నుంచి 9.2 గ్రేడ్ ఉన్న నాల్‌లోకల్ అభ్యర్థులను పిలిచామని కో–ఆర్డినేటర్ (పాలిటెక్నిక్స్) డా.జి.సునీల్ కుమార్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి హాజరైన 65 మంది విద్యార్థులకు పాలిటెక్నిక్ సీట్లు కేటాయించామన్నారు.

బీఎస్సీ నర్సింగ్ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): పోస్ట్ బేసిక్ (రెండేళ్ల) బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు వర్సిటీ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో ఈ నెల 31 నుంచి సెప్టెంబరు 12వ తేదీ వరకు దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. మరిన్ని వివరాలకు http://drntruhs.org వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు.

అంగట్లో డీఈవో పోస్టులపై త్వరలో విచారణ కమిటీ

పాఠశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీనివాస్

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, అమరావతి: డీఈవో పోస్టుల భర్తీలో అవకతవకలపై తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, అయినా కూడా ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు త్వరలోనే ముగ్గురు సభ్యులతో ఓ కమిటీ వేయిస్తానని పాఠశాల విద్యా శాఖ కమిషనర్ జి.శ్రీనివాస్ చెప్పారు. డీఈవో పోస్టుల భర్తీలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతున్నాయంటూ.. సోమవారం 'సాక్షి' మెయిన్‌లో 'అంగట్లో డీఈవో పోస్టులు' శీర్షికతో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. దీనిపై పాఠశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీనివాస్ స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా శాఖలో పారదర్శకత పెరగడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కీలకమైన డీఈవో పోస్టుల భర్తీలో అవకతవకలు జరగనివ్వబోమని చెప్పారు. డీఈవో పోస్టుల భర్తీకి సంబంధించి వస్తున్న ఆరోపణలను విచారించడమే కాకుండా.. భర్తీ ప్రక్రియ మొత్తాన్ని విచారణ కమిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. దోషులు ఎంతటివారైనా జైలుకు పంపిస్తామని చెప్పారు.

'ఏపీసీఆర్' అధికారులకు 24% ఇంటి అలవెన్స్

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ కేపిటల్ రీజియన్ (ఏపీసీఆర్)లో పనిచేసే అఖిల భారత సర్వీసు అధికారులకు, అలాగే డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న అధికారుల (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఎస్) బేసిక్ పేలో 24 శాతం ఇంటి అద్దె అలవెన్స్‌కు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది జూలై 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది జూన్ 6వ తేదీ వరకు ఇది వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే స్థానికంగా, జిల్లాలో పనిచేసే అధికారులకు మాత్రం ఈ నిబంధనలు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది.

కాకినాడ నగర పోరు నేడే

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- వైఎస్సార్ సీపీ, టీడీపీ మధ్యే ప్రధాన పోటీ
- 48 వార్డులకు బరిలో 241 మంది అభ్యర్థులు
- 1400 మంది సిబ్బందితో 196 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 1న ఓట్ల లెక్కింపు

కాకినాడ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలకు నేడు పోలింగ్ జరగనుంది. మంగళవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఇతర సామగ్రితో అధికారులు, సిబ్బంది 196 పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం బందోబస్తు ఏర్పాటు చేసింది. ప్రతిష్టాత్మక మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అధికార టీడీపీ, ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లే ఏర్పాట్లలో అభ్యర్థులు తలమునకలయ్యారు. కాకినాడ మున్సిపాలిటీ 2004లో కార్పొరేషన్‌గా అవతరించిన తర్వాత 2005లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. 2010లో పాలక వర్గం పదవీ కాలం ముగిసినా వివిధ కారణాల రీత్యా ఏడేళ్లుగా ఎన్నికలు జరగలేదు.



పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమైన ఎన్నికల సిబ్బంది

నగరం ఇంతకాలం ప్రత్యేకాధికారి పాలనలోనే ఉండటంతో అభివృద్ధి కుంటుపడింది. డంపింగ్ యార్డ్ సమస్య సహా ప్రభుత్వం చేస్తానన్న ఏఒక్క పనీ పూర్తి కాలేదు. చినుకుపడితే చిత్తడవుతున్న కాకినాడ కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలంటూ పలువురు కోర్టుకు వెళ్లి ఆదేశాలు పొందడంతో గత్యంతరం లేని స్థితిలో ప్రభుత్వం ఈనెల 3న ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైఎస్సార్‌సీపీ, టీడీపీలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. టీడీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక రోజు నగరంలో ప్రచారం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, బీజేపీ నేత సోము వీర్రాజు తదితరులు సైతం నగరంలో పర్యటించారు. చంద్రబాబు నాయుడు యథావిధిగా హామీలు గుప్పిస్తూ.. అభివృద్ధి మంత్రాన్ని పఠించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్.. కాకినాడ ఓటర్లు మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. బాబు అభివృద్ధి.. మాటల్లో తప్ప చేతల్లో లేదని తూర్పారబట్టారు. జిల్లా ప్రధాన కేంద్రమైన కాకినాడ.. విశాఖపట్నం తర్వాత అతి ముఖ్యమైన పోర్టు సిటీ. అందువల్లే కేంద్ర ప్రభుత్వం కాకినాడను స్మార్ట్ సిటీగా ప్రకటించి నిధులు కేటాయించినా అభివృద్ధి దశగా ఒక్క అడుగూ ముందుకు పడలేదు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఫోన్ చేయాల్సిన నంబర్ : 0884 2376051

ప్రధాన పోటీ ఫ్యాన్, సైకిల్ మధ్యనే..

ప్రజాభీష్టాన్ని తమ వైపు తిప్పుకునేందుకు అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోటీ పడుతున్నాయి. మొత్తం 50 వార్డుల్లో 48 వార్డులకు ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయి. మిగతా రెండు వార్డులకు కోర్టు వ్యాజ్యం మూలంగా ఎన్నికలు జరగడం లేదు. వైఎస్సార్‌సీపీ మొత్తం 48 వార్డుల్లో పోటీ చేస్తుండగా.. టీడీపీ 39, దాని మిత్రపక్షమైన బీజేపీ 9, కాంగ్రెస్ పార్టీ 17, సీపీఐ, సీపీఎం రెండేసి చొప్పున, బీఎస్పీ 3 వార్డుల్లో తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. మొత్తం 241 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల టికెట్ దొరకని అనేక మంది తిరుగుబాటు అభ్యర్థులుగా, మరికొందరు స్వతంత్రులుగా బరిలో నిలిచారు. వీరి సంఖ్య 181గా ఉంది. కొన్నిచోట్ల వీరు గెలుపోటములను ప్రభావితం చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అధికార తెలుగుదేశం పార్టీ పెద్దఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికారులు, పోలీసుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా డబ్బు పంపిణీ చేసింది. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రే వివిధ కుల సంఘాల నేతలతో భేటీ అయ్యి.. వారి ద్వారా ఓటర్లను ప్రలోభపెట్టారు. తమ పార్టీకి ఓటేస్తేనే అభివృద్ధి, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఓటర్లను సైతం బెదిరించడం గమనార్హం. కాగా, సెప్టెంబర్ 1న ఓట్ల లెక్కింపు జరగనుంది.

కాకినాడలో మొత్తం వార్డులు	: 50
ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న వార్డులు	: 48
ఎస్టీలకు రిజర్వ్ అయిన వార్డులు	: 1
ఎస్సీ (జనరల్)కు	: 2
ఎస్సీ మహిళలకు	: 2
బీసీ జనరల్‌కు	: 9 (మహిళలు 8)
మహిళలకు రిజర్వ్ అయిన వార్డులు	: 15
రిజర్వేషన్ కానివి	: 13
నగరంలో మొత్తం పేదల బస్తీలు	: 101
మొత్తం గృహాల సంఖ్య	: 93,374
మొత్తం ఓటర్లు	: 2,29,373
పురుష ఓటర్లు	: 1,12,958
మహిళా ఓటర్లు	: 1,16,329
ఇతరులు (ట్రాన్స్‌జెండర్స్)	: 86

ఎస్‌బీఐలో 2,780 కిలోల టీటీడీ బంగారం డిపాజిట్

సాక్షి ప్రతినిధి, తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి చెందిన 2,780 కిలోల బంగారాన్ని 2.5 వడ్డీ కింద భారతీయ స్టేట్ బ్యాంక్‌లో దీర్ఘకాలిక ప్రాతిపదికన ఆలయ అధికారులు డిపాజిట్ చేశారు. 12 ఏళ్ల కాలపరిమితితో డిపాజిట్ చేసిన ఈ బంగారం విలువ ప్రస్తుతం రూ.700 కోట్లకుపైగా ఉంటుందని అంచనా. సోమవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఫైనాన్సియల్ అడ్వైయిజర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ ఓ.బాలాజీని ఎస్‌బీఐ ఉన్నతాధికారులు కలసి ఈ మేరకు డిపాజిట్ పత్రాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం గోల్డ్ మానిటైజేషన్ పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత 2017 ఫిబ్రవరిలో టీటీడీ తన స్వల్పకాలిక డిపాజిట్లు అన్నింటినీ దీర్ఘకాలిక డిపాజిట్లుగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఎస్‌బీఐలో స్వల్పకాలిక డిపాజిట్లుగా ఉన్న 2,075 కిలోల బంగారాన్ని దీర్ఘకాలిక డిపాజిట్లుగా మార్చుకుంది. దీంతోపాటు ఈ ఏడాది మేలో ముంబయి మింట్‌కు పంపించిన బంగారు నగలను కరిగించి శుద్ధి చేశారు. అనంతరం 705 కిలోల స్వచ్ఛమైన బంగారాన్ని తిరిగి టీటీడీకి అందజేశారు. దీనిని కూడా కలిపి మొత్తం



టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీని కలసి బంగారం డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ మణి పల్వేశన్, డీజీఎం, ఏజీఎంలు


మొత్తం 2,780 కిలోల బంగారాన్ని దీర్ఘకాలిక ప్రాతిపదికన డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ మణి పల్వేశన్ మాట్లాడుతూ.. టీటీడీ బంగారాన్ని తమ బ్యాంకులో డిపాజిట్ చేయడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. భవిష్యతులోనూ ఇదే విధమైన సంబంధాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ ఆర్‌వీ దేశ్‌పాండే, డీజీఎం కులకర్ణి, ఏజీఎంలు మధుమోహన్‌పాత్రో, పూర్ణచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



సప్తవర్ణాలతో విరాజిల్లే ఇంద్రధనస్సును మనమందరం చూశాం.. మరి తెల్లటి ఇంద్రధనస్సును ఎవరైనా చూశారా? ఇదిగో అదే ఇది. దీన్ని ఫాగ్‌బౌ అని కూడా అంటారు. మెల్విన్ నికోల్సన్ అనే ఫొటోగ్రాఫర్ గత నవంబర్‌లో ఈ అరుదైన ఇంద్రధనస్సు చిత్రాన్ని స్కాట్లాండ్‌లో తీశారు. రాయల్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ ఏటా ప్రకటించే వెదర్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ద ఇయర్ 2017కు 60 దేశాల నుంచి మొత్తం 2 వేల ఎంట్రీలు రాగా.. 45 ఫొటోలను షార్ట్‌లిస్ట్ చేశారు. అందులో ఇది కూడా ఒకటి.

1,302 పోస్టుల పంపిణీ ఎలా?

- సెప్టెంబర్ చివరికల్లా సీనియారిటీ అంశాన్ని తేల్చండి
- ఆ వెంటనే ఇరురాష్ట్రాల మధ్య పంపిణీ
- అజయ్ మిట్టల్ కమిటీ నిర్ణయం
- కమిటీ భేటీకి హాజరైన ఏపీ, తెలంగాణ సీఎస్‌లు



సాక్షి, హైదరాబాద్: ఏపీ, తెలంగాణ మధ్య మిగిలిన 1,302 పోస్టుల పంపిణీ ప్రక్రియను సెప్టెంబర్ ఆఖరులోగా పూర్తి చేయాలని కమలనాథన్ స్థానంలో నియమితులైన అజయ్ మిట్టల్ కమిటీ నిర్ణయించింది. మిట్టల్ నేతృత్వంలో సోమవారం హైదరాబాద్‌లో కమిటీ సమావేశమైంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్, ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌తోపాటు ఇరురాష్ట్రాల అధికారులు ఇందులో పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఉద్యోగుల పంపిణీ దాదాపుగా కొలిక్కి వచ్చింది. మొత్తం 90 విభాగాల్లో 153 యూనిట్లుగా ఉద్యోగుల పంపిణీ ప్రక్రియను కమలనాథన్ కమిటీ పూర్తి చేసింది. మొత్తం 55,870 మంది ఉద్యోగులను ఏపీ, తెలంగాణ మధ్య పంపిణీ చేయటంతోపాటు తుది కేటాయింపుల జాబితాను కూడా ప్రకటించింది. 1,302 మంది ఉద్యోగుల పంపిణీ మాత్రమే మిగిలిపోయింది. ఈ ఉద్యోగుల పంపిణీపైనే సమావేశంలో ప్రధానంగా చర్చించారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో 3, ఎస్‌పీఎఫ్ పరిధిలో 4, కార్మిక శాఖలో రెండు పోస్టుల(మొత్తం 9 పోస్టులు) పంపిణీకి కమిటీ ఆమోదం తెలిపింది. 1,302 పోస్టులు కోర్టు పరిధిలో ఉన్నందున ఆలస్యమవుతున్నట్లు చర్చ జరిగింది. 62 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, 536 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు, 683 మంది నాన్ కేడర్ అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, 21 మంది ఇతరులు ఈ జాబితాలో ఉన్నారు. సీనియారిటీకి సంబంధించిన వివాదంపైనే వీరిలో కొందరు కోర్టును ఆశ్రయించారని, సీనియారిటీని ఫైనల్ చేసి తుది పంపిణీ చేయాలని కోర్టు తీర్పునిచ్చిందని, దీంతో ఆలస్యమవుతోందని అధికారులు కమిటీకి తెలిపారు. సెప్టెంబర్ 30లోగా సీనియారిటీ అంశాన్ని తేల్చాలని కమిటీ చైర్మన్ అజయ్ మిట్టల్ రెండు రాష్ట్రాలకు సూచించారు. ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించిన అంశం కావటంతో సీనియారిటీ తేల్చాల్సిన బాధ్యత మీదేనంటూ ఏపీ అధికారులకు గడువును నిర్దేశించారు. సీనియారిటీ తేలిన వెంటనే తుది పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు.

సెక్షన్ ఆఫీసర్లపై నో కామెంట్

రెండు రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా మారిన సచివాలయంలోని 24 మంది సెక్షన్ ఆఫీసర్ల (ఎస్‌వో) సర్దుబాటు అంశాన్ని తెలంగాణ అధికారులు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఇప్పటికే కమలనాథన్ కమిటీ అధ్వర్యంలో సెక్షన్ ఆఫీసర్ల పోస్టుల తుది పంపిణీ పూర్తయిందని, తిరిగి ఆ విషయంలో జోక్యం చేసుకోవటం సరైంది కాదని కమిటీ చైర్మన్ స్పష్టంచేశారు. అవసరమైతే రెండు రాష్ట్రాల సీఎస్‌లు ప్రత్యేకంగా సమావేశమై ఆ విషయంలో చర్చించుకోవాలని సూచించినట్లు సమాచారం. సర్దుబాటులో భాగంగా అదనంగా ఉన్న 24 మంది ఎస్‌వోలను ఏపీకి పంపించేందుకు రెండు రాష్ట్రాల మధ్య జరిగిన రాయబారం విఫలమైంది. వీరిని చేర్చుకునేందుకు ఏపీ ప్రభుత్వం నిరాకరించటంతోపాటు రాత పూర్వకంగా తెలంగాణకు లేఖ రాసింది. దీంతో ఈ విషయంపై రెండు రాష్ట్రాల సీఎస్‌లు మరోసారి సమావేశమయ్యే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.



పోర్టుపై పడగ

- కాకినాడ యాంకరేజి పోర్టుపై సర్కారు నిర్లక్ష్యం
- మౌలిక వసతుల కల్పనలో అశ్రద్ధ
- ఎగుమతులు తగ్గిపోయి కార్మికుల ఉపాధిపై నీలినీడలు



రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యక్ష నిర్వహణలో ఉన్న కాకినాడ యాంకరేజి పోర్టులో కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. నిన్నగాక మొన్న వచ్చిన గంగవరం, కృష్ణపట్నం పోర్టులు ఎగుమతి, దిగుమతుల్లో దూసుకుపోతున్నాయి. పక్కనే ప్రైవేట్ సంస్థ నిర్వహణలో ఉన్న కాకినాడ డీప్‌వాటర్ పోర్టు కూడా లాభాలు తెచ్చిపెడుతోంది. కానీ యాంకరేజి పోర్టు పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది.

సాక్షి ప్రత్యేక ప్రతినిధి, కాకినాడ: తూర్పు తీరంలోని చారిత్రాత్మక రేవు పట్టణాల్లో కాకినాడ ఒకటి. ఇక్కడి యాంకరేజి పోర్టుకు వందల ఏళ్ల చరిత్ర ఉంది. తర్వాత కాకినాడ ఫిషింగ్ హార్బర్, కాకినాడ డీప్‌వాటర్ పోర్టు నిర్మితమయ్యాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యక్ష నిర్వహణలో ఉన్న ఏకైక పోర్టు కాకినాడ యాంకరేజి పోర్టు. దీని కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యం 40 లక్షల టన్నులు. ఇక్కడి నుంచి నైజీరియా, సియర్రా లియాన్, సెనెగల్, ఐవరీకోస్టు, బంగ్లాదేశ్, ఇండోనేషియా దేశాలకు బియ్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయోత్పత్తులతో పాటు సిమెంట్ వంటి పారిశ్రామిక ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. దిగుమతుల్లో వంట నూనెలు ప్రధానమైనవి. కాకినాడ తీరానికి కొద్ది దూరంలో నిలిచే పెద్ద షిప్‌ల వరకూ బార్జీల్లో ఈ సరుకులను తరలిస్తుంటారు. ఈ బార్జీల నిర్వాహకులు, పోర్టు జట్టు కార్మికులు, గోదాంల వద్ద కూలీలు, షిప్‌లలో లోడింగ్‌చేసే స్టీవ్‌డోర్ వర్కర్లు... ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు పదివేల మంది యాంకరేజీ పోర్టుపై ఆధారపడి జీవిస్తున్నారు.

హామీలు నీటిమూటలేనా?

కాకినాడ తీరంలో ఇరవయ్యేళ్ల కిందట దాదాపు రూ.300 కోట్ల ప్రజాధనంతో డీప్‌వాటర్ పోర్టు నిర్మాణం జరిగింది. అయితే 1999లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం దీన్ని సింగపూర్‌కు చెందిన ఇంటర్నేషనల్ సీపోర్ట్సు సంస్థకు అప్పగించేసింది. అధికార పార్టీ ముఖ్యనేతల స్వప్రయోజనాల కోసమే ప్రైవేట్ పోర్టును తీసుకొస్తున్నారని అప్పట్లో యాంకరేజి పోర్టు కార్మికులు పెద్దఎత్తున ఆందోళనలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో బియ్యం ఎగుమతులు యాంకరేజి పోర్టు నుంచే నిర్వహించాలని టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కాకినాడ డీప్‌వాటర్ పోర్టులో స్థానికుల ఉపాధికి డోకా ఉండదని, అలాగే కాకినాడ యాంకరేజి పోర్టును కూడా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చింది. డీప్‌వాటర్ పోర్టు పరాధీనమయ్యాక ఆ హామీల అమలు సంగతి విస్మరించారు. మళ్లీ మూడేళ్ల కిందట తిరిగి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు హామీల వర్షం కురిపించారు. సాగరమాల పథకం కింద యాంకరేజి పోర్టుతో పాటు పోర్టుకెళ్లే రోడ్డు, రైలు మార్గాలను అభివృద్ధి చేస్తామన్నారు. వాటిలో ఏ ఒక్కటీ అమలుకాలేదు.

కనీస సౌకర్యాలేవి?

రోడ్డు మార్గంలో వచ్చిన బియ్యాన్ని ఓడల వరకూ తీసుకెళ్లడానికి ఉపయోగిస్తున్న బార్జీలపై వందలాది కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. కమర్షియల్ కెనాల్ ద్వారా బార్జీలు సరుకులను ఓడల వరకూ తీసుకెళ్తుంటాయి. ఏళ్ల తరబడి కెనాల్లో పూడిక తీయకపోవడంతో బార్జీల రాకపోకలకు ఆటంకంగా మారింది. పోర్టు ఆదాయంతో పోల్చితే కెనాల్లో డ్రెడ్జింగ్ చేయడానికి అయ్యే ఖర్చు నామమాత్రమే అయినా ప్రభుత్వం ఆ దిశగా దృష్టిపెట్టడం లేదు.

- యాంకరేజి పోర్టులో కొంతభాగం డంపింగ్‌యార్డుగా మారిపోయింది. నగరంలోని చెత్తను అక్కడే డంపింగ్ చేస్తున్నారు.
- కాకినాడ నగరంలోంచి పోర్టు వరకూ వెళ్లే రోడ్డు శిథిలమైంది. దీంతో లారీలకు తరచుగా మరమ్మతులు తప్పట్లేదు.
- దుమ్ము, ధూళి కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన వాయు కాలుష్యంతో సతమతమవుతున్నారు.
- పోర్టులోని కార్మికులు తాగునీటికీ కటకటలాడాల్సి వస్తోందంటే అక్కడ మౌలిక వసతుల కల్పన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.
- విశ్రాంతి తీసుకునేందుకు షెల్టర్లు, టాయిలెట్లు లేవు.
- కార్మికుడు గాయపడితే ప్రాథమిక వైద్యం అందించేందుకు ఏర్పాట్లు కూడా లేవు.

తగ్గుతున్న ఎగుమతులు

పోర్టులో మౌలిక వసతులు కల్పించకపోవడంతో ఆ ప్రభావం ఎగుమతులపై పడుతోంది. నిర్ణీత సమయంలో లోడింగ్ జరగకపోవడంతో ఎగుమతిదారులు పెద్దమొత్తంలో డెమరేజీ చార్జీలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో వారిలో ఎక్కువమంది గంగవరం, కృష్ణపట్నం వంటి ప్రైవేట్ పోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఎగుమతులు తగ్గిపోవడంతో యాంకరేజి పోర్టు కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదిలా ఉంటే ఏపీ మారిటైమ్ బోర్డు కింద స్వయంప్రతిపత్తి కల్పించి పూర్వవైభవం తెస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదన చేస్తోంది. కానీ పోర్టును ప్రైవేటీకరణ దిశగా నడిపించేందుకే ఈ ఎత్తు వేస్తోందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

నిధులు కేంద్రానివి.. ప్రచారం టీడీపీ సర్కార్‌ది

- 9,10 తరగతుల ఎస్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లకు నిధులిస్తున్న కేంద్రం
- తమ నిధులుగా ప్రచారం చేసుకుంటున్న బాబు సర్కార్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 9, 10 తరగతులు చదువుతున్న ఎస్టీ విద్యార్థులకు నెల నెలా ఇస్తున్న స్కాలర్‌షిప్‌నకు కేంద్రం నిధులిస్తుంటే.. చంద్రబాబు సర్కార్ మాత్రం తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటోంది. దానికి 'ఎన్టీఆర్ విద్యాజ్యోతి' అని పేరు పెట్టింది. 2016–17 విద్యా సంవత్సరానికి 9, 10 తరగతులు చదువుతున్న ఎస్టీ విద్యార్థులు 32,694 మంది ఉన్నారు. వీరందరికీ కేంద్రం స్కాలర్‌షిప్ ఇస్తుంది. ప్రతినెలా డేస్కాలర్‌కు రూ. 225, హాస్టల్‌లో చదువుకునే వారికి రూ.450 ఇస్తారు. గత సంవత్సరానికి సంబంధించి రూ.1.47 కోట్లు రావాల్సి ఉంది. ఈ సంవత్సరం విద్యార్థుల దరఖాస్తులు నమోదు చేసే పనిలో గిరిజన సంక్షేమ శాఖ ఉంది. గిరిజన విద్యార్థులకు కేంద్రం నుంచి స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు 75 శాతం అందుతాయి. 25 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే 9, 10 విద్యార్థులకు పూర్తిగా కేంద్రమే స్కాలర్‌షిప్ ఇస్తుంది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా ప్రస్తావించటం లేదు.

అలిపిరి వద్ద ఇక ఆగక్కర్లేదు

- తిరుమలకు వెళ్లే వాహనాలకు ఆటోమేటిక్ స్కాన్
- కదిలే వాహనాలను తనిఖీచేసే అత్యాధునిక పరిజ్ఞానం వినియోగం
- ఇజ్రాయెల్ నుంచి భారీ స్కానర్ కొనుగోలుకు ప్రతిపాదన
- రూ.110 కోట్లు ఖర్చవుతుందని అంచనా

సాక్షి, అమరావతి


అలిపిరి టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న టీటీడీ సీవీఎస్‌వో ఆకె రవికృష్ణ (ఫైల్)

తనిఖీల కోసమంటూ తిరుమలకు వెళ్లే ప్రతి వాహనాన్నీ అలిపిరి వద్ద తప్పనిసరిగా ఆపే ప్రక్రియకు తర్వలోనే చెక్ పడనుంది. వాహనం కదులుతున్న సమయంలోనే అందులోని భక్తులందరినీ క్షుణ్ణంగా తనిఖీలుచేసే భారీ స్కానర్ కొనుగోలుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రణాళిక సిద్ధంచేసింది. ఈ తరహా సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్కానర్లు ఇజ్రాయిల్ దేశంలో తయారవుతున్నట్టు తెలుసుకున్న టీటీడీ ఉన్నతాధికారులు వాటిని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోరారు. ప్రస్తుతం టీటీడీ విజిలెన్స్ విభాగం సిబ్బంది తిరుమల వైపు వచ్చే ప్రతి వాహనాన్నీ అలిపిరి వద్ద ఆపి తనిఖీలు నిర్వహిస్తుంటారు. ఆర్టీసీ బస్సులతో సహా ప్రైవేట్ వాహనాలను కూడా నిలిపి అందులోని ప్రతి భక్తుడినీ మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు నిర్వహించాకే కొండపైకి అనుమతిస్తారు. ఇందుకోసం అలిపిరి వద్ద ఎక్కువ మంది విజిలెన్స్ సిబ్బందిని నియమించడం ఖర్చుతో కూడుకోవడంతో పాటు భక్తులు ఇబ్బందిపడుతుండటంతో టీటీడీ ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో వాహనం కదిలే సమయంలోనే వాహనంతో పాటు అందులో ప్రయాణీకులందరినీ ఏకకాలంలో తనిఖీచేసే అత్యాధునిక స్కానర్లు ఇజ్రాయెల్‌లో అందుబాటులో ఉన్నట్టు టీటీడీ అధికారులు గుర్తించారు. వాటి కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కోరారు.

తిరుమల మార్గంలో భారీ స్కానర్

ప్రస్తుతం వ్యక్తులను తనిఖీచేసేందుకు సినిమాహాళ్లు, పెద్ద పెద్ద హోటళ్లు, వీవీఐపీలు పాల్గొనే బహిరంగ సభల వద్ద ఏర్పాటుచేసే చిన్న పాటి స్కానర్ తరహాలోనే తిరుమలకు వెళ్లే మార్గంలో అలిపిరి వద్ద ఆర్చీ తరహాలో ఇజ్రాయిల్ పరికరాలతో ఒక భారీ ద్వారాన్ని ఏర్పాటుచేయాలని ఆలోచిస్తున్నారు. ఆ తరహా భారీ స్కానర్ ఏర్పాటుకు రూ.110 కోట్ల ఖర్చవుతుందని టీటీడీ అధికారులు ప్రాథమికంగా అంచనావేశారు. ఆ ద్వారం నుంచి ఒకేసారి ఆరేడు వాహనాలు వెళ్లినా అన్ని వాహనాలనూ, అందులోని భక్తులను తనిఖీ చేయవచ్చని అధికారులు అంచనావేస్తున్నారు. తనిఖీల నాణ్యత పరీక్షలపై ఇప్పటికే ఇజ్రాయిల్ దేశ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి.

డీజీపీ నేతృత్వంలో కమిటీ

ఇది తిరుమల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసేందుకు డీజీపీ సాంబశివరావు నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటుచేసినట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇజ్రాయిల్ సాంకేతిక పరిజ్ఞానంతో ఒకే విడత ఎన్ని వాహనాలను, ఎంత స్థాయిలో తనిఖీలు చేయగలగమన్న దానిపై కమిటీ సభ్యులు పలు దఫాలుగా పరీక్షలు జరపనున్నారు. కమిటీ నివేదిక అందాక రాష్ట్ర ప్రభుత్వం ఇజ్రాయిల్ అత్యాధునిక స్కానర్ కొనుగోలుకు టీటీడీకి అనుమతిచ్చే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు 'సాక్షి'కి తెలిపాయి.

6న బ్రహ్మోత్సవ తరహాలో గరుడ సేవ

వేగంగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లు


తిరుమలలో పున్నమి గరుడవాహన సేవ (ఫైల్)

సాక్షి, తిరుమల: తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల క్షేత్రం ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆలయ వీధుల్లో పనులు పూర్తి దశకు చేరుకున్నాయి. శ్రీవారి ఆలయం చుట్టూ నాలుగు మాడ వీధుల్లో వాహన సేవలు తిలకించేలా భక్తుల కోసం గ్యాలరీలు, బారికేడ్ల నిర్మాణం పనులు నిర్వహించటంలో అధికారులు నిమగ్నమయ్యారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇక ఆలయం చుట్టూతోపాటు తిరుమలలో మొత్తం 600 సీసీ కెమెరాలు ఏర్పాటు, నిఘా వ్యవస్థ పటిష్టం చేయటంలో సీవీఎస్‌వో ఆకే రవిక్రిష్ణ నిమగ్నమయ్యారు. పౌర్ణమి సందర్భంగా సెప్టెంబర్ 6న గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు. పున్నమి గరుడ సేవను బ్రహ్మోత్సవం తరహాలో నిర్వహించాలని నిర్ణయించారు.

అధికారుల తీరుతోనే పథకాలు అభాసుపాలు

'సంకల్ప సిద్ధి'లో కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు ఆగ్రహం

గరుగుబిల్లి(కురుపాం): ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు విఫలమౌతున్నారని, వారి తీరు వల్ల ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక పథకాలు అభాసుపాలవుతున్నాయని కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామ సమీపంలోని ఉద్యానవన కళాశాలలో సోమవారం 'సంకల్ప సిద్ధి' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గురించి రైతులకు వివరించడంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. రైతులకు, పెద్దలకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన డిజిటల్ సిస్టం మొరాయించడం.., ప్రొజెక్టర్‌కు అనుసంధానం చేసిన సౌండ్‌బాక్సులు శృతిమించి శబ్దం రావడంతో మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అదే విధంగా కేవీకే డైరెక్టర్ దత్తాత్రేయ రైతులకు ప్రతిజ్ఞ కరపత్రం ఇవ్వకుండానే ప్రతిజ్ఞ చేసేందుకు సిద్ధమవడంతో మంత్రి అడ్డుతగిలి కరపత్రాలను రైతులకు ఇవ్వకుండా ఎలా ప్రతిజ్ఞ చేయిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమాన్ని తూతూ మంత్రంగా నడిపిస్తే కార్యసిద్ధి ఎలా నెరవేరుతుందని మండిపడ్డారు. అనంతరం రైతులకు అధికారుల తరపున మంత్రి క్షమాపణలు చెప్పారు.

200 మంది విద్యార్థులకు అస్వస్థత

- కుప్పం నియోజకవర్గం విజలాపురం గురుకులంలో దుర్ఘటన
- బల్లి పడిన ఆహారం తినడంతో వాంతులు, విరేచనాలు
- సకాలంలో వైద్యం అందించడంతో తప్పిన ముప్పు


అంబులెన్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులు

రామకుప్పం: బల్లిపడిన ఆహారం తిని 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన సీఎం చంద్రబాబు నియోజకవర్గమైన రామకుప్పం మండలం విజలాపురంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. విజలాపురంలో ఓ అద్దె భవనంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్ మోడల్ గురుకుల పాఠశాల కొనసాగుతోంది. ఇక్కడ 209 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. రోజూలాగే సోమవారం ఉదయం టిఫిన్‌గా తయారు చేసిన టమోటా బాత్‌ను విద్యార్థులకు ఒడ్డించారు. తింటున్న సమయంలో ఇద్దరు విద్యార్థుల ఆహారంలో కుళ్లిపోయిన బల్లి శరీర భాగాలు కనబడ్డాయి. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ దామోదరానికి తెలియజేశారు. కొద్దిసేపటికే 200 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే అధికారులు చికిత్స నిమిత్తం వారిని విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. రామకుప్పం, విజలాపురం ప్రభుత్వ వైద్యాధికారులు అల్తాఫ్, హరినాథ్‌రెడ్డి సకాలంలో వైద్యం అందించడంతో ప్రాణహాని తప్పింది.

నిర్లక్ష్యమే కారణమా?

గురుకుల పాఠశాలకు సొంత భవనం లేదు. ఓ అద్దె భవనంలో ఉన్న రేకుల షెడ్డులో వంట తయారు చేస్తున్నారు. వండుతున్న సమయంలో బల్లి పడినా సిబ్బంది గుర్తించలేదు. ఆహారాన్ని తనిఖీ చేయాల్సిన అధికారులూ అటువైపు కన్నెత్తి చూడలేదు. ఫలితంగా విద్యార్థులు అస్వస్థతకు గురికావాల్సి వచ్చిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది కొరత వల్ల అన్నీ తానే చూసుకోవాల్సి రావడంతో కొంత ఇబ్బందిగా, కష్టంగా ఉందని ప్రిన్సిపాల్ దామోదరం తెలిపారు.

మన్యంలో మౌలిక వసతులు కరువు

- ఏపీ శాసనసభా గిరిజన సంక్షేమ కమిటీ
- తూర్పు గోదావరి ఏజెన్సీలో పర్యటన


రంపచోడవరం ఐటీడీఏలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్న శాసనసభా ఎస్టీ కమిటీ

రంపచోడవరం/గంగవరం: తూర్పు మన్యంలో గిరిజనులు కనీస అవసరాలైన విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబాటుతనంతో ఉన్నారని ఏపీ శాసనసభ గిరిజన సంక్షేమ కమిటీ అభిప్రాయపడింది. కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యులు ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, ఎమ్మెల్సీ టి.రత్నాబాయి, ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యంల బృందం సోమవారం తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరం ఏజెన్సీలో పర్యటించింది. ఈ సందర్భంగా ఐటీడీఏలో చైర్మన్ శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలపై సభ్యులతో చర్చించి వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని, సాధ్యమైనంత తొందరలో పరిష్కార మార్గాలు చూపుతామన్నారు. ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన సంక్షేమాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామన్నారు. ఇక్కడ గిరిజన మహిళల అక్షరాస్యత 37 శాతంగా ఉందని ఇది భారతదేశంలో ప్రథమ స్థానం కావచ్చని అన్నారు. 330 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండగా వీటిలో పిల్లలు లేరనే సాకుతో 72 పాఠశాలలను గిరిజన సంక్షేమశాఖ ఎత్తివేసిందన్నారు. పర్యటనలో భాగంగా కమిటీ తొలుత రంపచోడవరం మండలంలో నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ), గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలను సందర్శించింది. అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజనుల నుంచి సమస్యలపై వినతులు స్వీకరించింది. ఏజెన్సీ, విలీన మండలాలకు చెందిన అనేక మంది గిరిజనులు వ్యక్తిగత, సామాజిక సమస్యలను శాసనసభా కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. పలు సమస్యలపై కమిటీ జిల్లా జాయింట్ కలెక్టర్ మరికార్జున, ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్‌లతో చర్చించి పరిష్కరించింది. పర్యటనలో కమిటీ సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్, భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అధికారులు పాల్గొన్నారు.


కోస్తాంధ్రలో భారీ వర్షాలు

కురుపాంలో అత్యధికంగా 16 సెం.మీల వర్షపాతం నమోదు

సాక్షి, విశాఖపట్నం: అల్పపీడనం, నైరుతి రుతుపవనాల ప్రభావంతో కోస్తాంధ్రలోని పలుచోట్ల సోమవారం భారీ వర్షాలు కురిశాయి. విజయనగరం జిల్లా కురుపాంలో రాష్ట్రంలోకెల్లా అత్యధికంగా 16 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. ఆదివారం ఒడిశా తీరంలో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి ఆనుకుని ఏర్పడ్డ అల్పపీడనం సోమవారం నాటికి ఛత్తీస్‌గఢ్‌పైకి మళ్లింది. మరోవైపు ఒడిశా నుంచి దక్షిణ తమిళనాడు వరకు కోస్తాంధ్ర, రాయలసీమల మీదుగా అల్పపీడన ద్రోణి స్థిరంగా కొనసాగుతోంది. అలాగే నైరుతి రుతుపవనాలు కోస్తాంధ్రపై చురుగ్గా ప్రభావం చూపిస్తున్నాయి. వీటన్నిటి ప్రభావంతో మంగళ, గురు, శుక్రవారాల్లో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలుచోట్ల తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) సోమవారం తెలిపింది. గడచిన 24 గంటల్లో కురుపాంలో 16 సెం.మీ, పలాసలో 12, కొమరాడ, గరుగుబిల్లి, పాడేరులో 9, సీతానగరం, పాతపట్నం, పార్వతీపురం, టెక్కలిలో 8, వేపాడ, జియ్యమ్మవలసలో 7, పూసపాటిరేగ, మందస, పాలకొండ, గజపతినగరం 6, గంట్యాడ, మెంటాడ, బొండపల్లి, నూజివీడు, చోడవరంలలో 5 సెం.మీల వర్షపాతం రికార్డయ్యింది.

వచ్చే నెల 6,7,8 తేదీల్లో జలసిరికి హారతి

పోలవరం పనులపై సీఎం సమీక్ష



సాక్షి, అమరావతి: వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో జలసిరికి హారతి కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నదుల దగ్గర నుంచి చెరువుల వరకు రాష్ట్రంలోని అన్ని జలవనరులను ఆ మూడు రోజులు పూజించుకునేలా, ఇందులో ప్రజలు భాగస్వాములు అయ్యేలా చూడాలని సూచించారు. ఆయన సోమవారం తన కార్యాలయంలో పోలవరం సహా మిగతా ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. వర్షాల కారణంగా ఈ నెల మొదటి రెండు వారాల పనులు ఆలస్యమయ్యాయని, అయితే ఎన్నడూ లేనంతగా ఈ వారం మాత్రం రికార్డు స్థాయిలో 21,226 క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్‌వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు జరిగాయని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అయితే రోజుకు కాంక్రీట్ పనులు సరాసరి 3,050 క్యూబిక్ మీటర్ల మేర మాత్రమే చాలవని, నాలుగు వేల నుంచి ఐదు వేల క్యూబిక్ మీటర్ల వరకు పనుల వేగం పెరగాల్సి ఉందని సీఎం చెప్పారు. ఈ నెల 24న పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశమై ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం తీరుతెన్నులను సమీక్షించిందని అధికారులు తెలిపారు.

ఒడిశా కేంద్రంగా ఆన్‌లైన్ మట్కా

47 మందిని అరెస్ట్ చేసిన మదనపల్లె పోలీసులు


మట్కా జూదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ చౌడేశ్వరి

మదనపల్లె రూరల్: ఒడిశా కేంద్రంగా నడుస్తున్న మట్కా జూదం రాయలసీమ జిల్లాల్లో జోరుగా సాగుతోంది. ఈ జూదం ఆడుతున్న 47 మందిని మదనపల్లె పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ చౌడేశ్వరి విలేకరులతో మాట్లాడుతూ.. స్థానిక నీరుగట్టువారిపల్లెకు చెందిన ఓ చేనేత కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. మన రాష్ట్రంలో 369 మంది ఈ మట్కా ఆడుతున్నారని, అందులో రాయలసీమ జిల్లాల్లో 300 మంది, మదనపల్లె పట్టణంలో 86 మంది ఉన్నారని వివరించారు. ఒడిశా కేంద్రంగా రిజిస్టరైన కపిల్ అనే ఆన్‌లైన్ మట్కా సంస్థలో వీరు జూదం ఆడుతున్నారని తెలిపారు.. ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి మట్కా ఆడుతున్న వారి ఫోన్‌కాల్స్, ఆన్‌లైన్ వ్యవహారాలపై నిఘా పెట్టామన్నారు. దేశంలోని 14 రాష్ట్రాల్లో ఈ జూద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. మదనపల్లెలో రోజువారీ కూలీలను, చేనేత కార్మికులను మట్కా పేరుచెప్పి మోసం చేస్తున్నారని చెప్పారు. అరెస్టు అయిన వారిపై సెక్షన్ 420, ఏపి గేమింగ్ యాక్ట్ సెక్షన్ 9 (1) కింద కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ నిర్వాహకులపై కేసు నమోదుచేసే విషయమై ఉన్నతాధికారులతో సంప్రదిస్తామన్నారు.

గోల్కొండ నమూనాలో గురజాడ గృహం

కన్యాశుల్కం జాతీయ ఉత్సవాల్లో మంత్రి గంటా శ్రీనివాసరావు


గురజాడ గృహంలో రజత ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా

విజయనగరం టౌన్: గోల్కొండ మాదిరిగా గురజాడ ఇంటిని తీర్చిదిద్దుతామని, గురజాడ ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో డిజిటల్ లైబ్రరీతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు చెప్పారు. మహాకవి గురజాడ అప్పారావు రచించిన కన్యాశుల్కం నాటకానికి 125 ఏళ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విజయనగరంలోని గురజాడ స్వగృహంలో సోమవారం నిర్వహించిన జాతీయ ఉత్సవాల్లో ఆయన ప్రసంగించారు. ఓ నాటకం 125 ఏళ్లపాటు ఆదరణ పొందిందంటే నాటకంలో ఉన్న బలమేంటో అర్థంచేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ మెజాయిక్ సాహితీ సంస్థ అధ్యక్షుడు రామతీర్థ, రాష్ట్ర సాంస్కృతికశాఖ సహకారంతో జాతీయ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ బి.లత్కర్, రామతీర్థ, డాక్టర్ బీఎస్ఆర్ మూర్తి, గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ తదితరులు మాట్లాడారు. కవి, రచయిత ఎల్ఆర్ స్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ఎ.గోపాలరావు వాఖ్యాతగా వ్యవహరించారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభాస్వాతీరాణి, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే మీసాల గీత తదితరులు పాల్గొన్నారు.

అరాచకాలతో ఏం సాధిస్తారు?

- ప్రభుత్వ తీరుపై వైఎస్సార్‌సీపీ నేత కాసు మహేష్‌రెడ్డి ఆగ్రహం
- పేదలపై కక్షసాధింపు చర్యలకు ఖండన


అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ గురజాల సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి

గుంటూరు వెస్ట్: ప్రభుత్వం అధికారులను ఉసిగొల్పి అమాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ గురజాల సమన్వయకర్త కాసు మహేష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. గుంటూరు జిల్లా మాచవరం మండలం గోవిందాపురం గ్రామస్తులతో కలసి ఆయన సోమవారం స్థానిక జిల్లా పరిషత్‌లోని కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చారు. కలెక్టర్‌ను కలసి స్థానికుల ఇబ్బందులను వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు వ్యక్తిగత కక్షలతో గోవిందాపురానికి చెందిన దాదాపు 200 మందిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అక్కడ నివసిస్తున్న వారి ఇళ్లకు మంచినీరు, విద్యుత్ సరఫరా తొలగించారని, అధికారులు కూడా శాసన సభ్యుడి ఆదేశాల మేరకే ఈ పని చేశామని చెప్పడం దారుణమన్నారు. పోలవరం ముంపు గ్రామమైన గోవిందాపురంలో ప్రజలు నివసించాలని ఎవరూ కోరుకోవడం లేదని, అయితే వారికి ప్రత్యామ్నాయంగా కేటాయించిన మోర్జంపాడులోని గృహాలు పూర్తికాకుండానే వారిని తరలించాలనుకోవడం అన్యాయమన్నారు. స్థానిక అధికారులు ఆర్‌డబ్ల్యూఎస్, పీడబ్ల్యూఎస్ ఎస్ఈ తదితర అధికారులు పేదల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఒక్క ఇంటిని తొలగించాలంటేనే నోటీసులు ఇవ్వాల్సి ఉంటుందని, అటువంటిది ఊరు మొత్తాన్ని తరలించేటప్పుడు కనీస విధానాలు కూడా పాటించలేదని మండిపడ్డారు. ఇది కక్ష సాధింపు చర్యేనన్నారు. వెల్లంపల్లి, రేగులగడ్డ ప్రాంత వాసులను సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ ప్రాంతాల వారికి ఏమైనా జరిగితే ఊరుకునేది లేదని మహేష్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌పై నమ్మకముందని, అందుకే ఆయనకు సమస్యను వివరించేందుకు 100 కిలోమీటర్ల దూరం నుంచి దాదాపు 200 మంది వచ్చామన్నారు. జెడ్పీటీసీలు రామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మండల కన్వీనర్లు సి.హెచ్. సింగరయ్య, చల్లా పిచ్చిరెడ్డితోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు టి.నరశింహారెడ్డి, జాకీర్‌హుస్సేన్, గాంధీ పాల్గొన్నారు. కలెక్టర్‌ను కలిసేందుకు కాసు మహేష్‌రెడ్డితో పాటు వచ్చిన గోవిందాపురం గ్రామస్తులు విలేకరులతో మాట్లాడుతూ తమ బతుకులు బుగ్గిపాలు చేయడానికి గురజాల ఎమ్మెల్యే యరపతినేని కంకణం కట్టుకున్నారని, విద్యుత్ సరఫరా తొలగించవద్దని అధికారుల కాళ్లావేళ్లా పడినా వినలేదని కన్నీటిపర్యంతమయ్యారు.

సాక్షి
మంగళవారం, ఆగస్టు 29

ఈ ఉన్మాదం ఇంకెన్నాళ్లు?

విశ్వాసాలతో ముడిపడిన హింసకు సంబంధించి నెలరోజుల వ్యవధిలో మూడో సారి ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడవలసి వచ్చింది. ప్రత్యేకించి హరియాణా, పంజాబ్, ఢిల్లీల్లో భయానక హింస జరగడానికి కారణమైన బాబా గుర్మీత్ సింగ్ ఉదంతంతో ఆయన మూడు రోజుల వ్యవధిలోనే రెండో దఫా మాట్లాడక తప్ప లేదు. విశ్వాసాల కోసం చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఏ ఒక్కరికీ లేదని 'మన్ కీ బాత్'లో జాతినుద్దేశించి మాట్లాడుతూ హెచ్చరించారు. ఏ దేశంలోనైనా పౌర లందరికీ సమానంగా వర్తించే చట్టాలే ఉంటాయి. ఆ చట్టాలను ఎంత ఉన్నతస్థాయి లోని వారైనా, సామాన్యులైనా గౌరవించాల్సిందే. అవి తమకు వర్తించబోవని చెప్పినా, ఆ చట్టాలున్న సంగతే తమకు తెలియదని చెప్పినా అది చెల్లదు. ఒక వ్యక్తి లేదా గుంపు చట్టాన్ని ఉల్లంఘించే అవకాశం ఉన్నదని సమాచారం అందినప్పుడు దాన్ని నిరోధించడం... అయినా చోటు చేసుకుంటే తగిన విధంగా స్పందించి చర్యలకు ఉపక్రమించడం శాంతిభద్రతల యంత్రాంగం చేయాల్సిన పని.

ఇదంతా సవ్యంగా అమలవుతున్న చోట ఎవరూ వికృత పోకడలకు పోయే ప్రయత్నం చేయరు. సాధారణ పౌరుల్లో సైతం ప్రభుత్వాలపట్ల నమ్మకమూ... చట్టాలంటే గౌరవమూ ఏర్పడతాయి. కానీ డేరా సచ్చా సౌదా అధిపతి బాబా గుర్మీత్‌సింగ్ రెండు అత్యాచారం కేసుల్లో, ఒక హత్య కేసులో శిక్షార్హుడని చెప్పిన వెంటనే మూడు రాష్ట్రాలు భగ్గున మండాయి. 38మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా వందలాదిమంది గాయపడ్డారు. భారీయెత్తున ఆస్తులు విధ్వంస మయ్యాయి. హింసోన్మాదం ఏ స్థాయిలో ఉన్నదంటే నేరస్థుడికి ఎంత శిక్ష పడిందో ప్రకటించడానికి సోమవారం న్యాయస్థానమే జైలుకు తరలవలసి వచ్చింది. పంజాబ్, హరియాణాల్లో ఇంటర్నెట్ సేవలను నిషేధించారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పునివ్వడానికి మూడు రోజుల ముందునుంచే హరియాణా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంభాషించడం ప్రారంభించారు. ముందు జాగ్రత్త చర్యలను సూచించారు. కానీ జరిగిందేమిటి? వందలాదిమంది వీధుల్లోకొచ్చి వీరంగం వేస్తుంటే ప్రభుత్వాలు నిస్సహాయమయ్యాయి. పంజాబ్ ఎంతో కొంత నయం. హరియాణా అయితే పూర్తిగా చేష్టలు డిగిపోయింది. ఇలాంటి దుస్థితి అంతర్జాతీయంగా మన పరువును బజారుకీడుస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే నరేంద్రమోదీ అంతగా స్పందించారు. హింసాకాండ చెలరేగిన శుక్రవారం రాత్రే ఆయన మూడు ట్వీట్లు చేశారు. హింసను తీవ్రంగా ఖండించడంతోపాటు పరిస్థితిని ప్రభుత్వం సమీక్షిస్తున్నదని ప్రజలకు హామీ ఇచ్చారు. రెండోసారి ఆదివారం 'మన్ కీ బాత్'లో ఆయన పరోక్షంగా డేరా విధ్వంసాన్ని ప్రస్తావించారు. తప్పు చేసినవారిని వదిలేది లేదని హెచ్చరించారు. గత నెలలో ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందు జరిగిన అఖిలపక్ష సమావేశంలో సైతం ఆవు పేరిట వివిధ ప్రాంతాల్లో సాగుతున్న దాడుల గురించి ఆందోళన వ్యక్తంచేశారు. గాంధీ పుట్టిన గడ్డపై జన్మించామన్న స్పృహను కూడా ఈ హింసకు పాల్పడేవారు కోల్పోతున్నారని ఆయన విమర్శించారు.

ప్రభుత్వాలు పకడ్బందీగా ఉన్నచోట, చట్టపాలన సవ్యంగా సాగుతున్నచోట ప్రైవేటు వ్యక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే సాహసం చేయరు. అది లేకపోబట్టే కొందరు చెలరేగుతున్నారు. సాక్షాత్తూ డిప్యూటీ అడ్వొకేట్ జనరల్ స్థాయిలో ఉన్న వ్యక్తి శిక్షపడిన గుర్మీత్‌తో కలిసి న్యాయస్థానానికి రావడం మాత్రమే కాదు... ఆయనగారి సూట్‌కేసును కూడా మోశారంటే కారణమేవిటి? గుర్మీత్‌ను అదుపులోకి తీసుకోవడానికెళ్లిన పోలీసులను ఆయనకు భద్రత కల్పిస్తున్న కమాండోలు ప్రతిఘటించడం దేన్ని సూచిస్తోంది? స్వయంగా కేంద్ర హోంమంత్రి చాలా ముందుగా సీఎంలతో మాట్లాడినా ఫలితం లేకపోవడం ఎందువల్ల? అన్నిటికీ ఒకటే జవాబు... పాలకులు సక్రమంగా లేకపోవడం వల్ల! పదిహేనేళ్ల క్రితం అప్పటి ప్రధాని వాజపేయికి ఇద్దరు మహిళలు రాసిన లేఖ రాస్తే, దానిపై విచారణ జరిపించాలని ఆయన సీబీఐకి ఆదేశిస్తేనే నేరగాడికి శిక్ష పడటానికి ఇన్నేళ్లపట్టింది. ఈలోగా ఆ ఇద్దరు మహిళలకూ సాయపడ్డారన్న అనుమానంతో డేరా సంస్థ వ్యవహారాలు చూసే మేనేజర్ ఒకరిని 'గుర్తు తెలియని వ్యక్తులు' హతమార్చారు. ఆ ఉదంతంపై పరిశోధన సాగించే పాత్రికేయుడు సైతం అదే తరహాలో ప్రాణాలు కోల్పోయాడు. వీటితోపాటు అనేక ఘటనలకు సంబంధించి నమోదైన కేసుల్లో గుర్మీత్ నిందితుడు. కానీ పాలకులు ఉన్నవారు మాత్రం ఈ పదిహేనేళ్లనుంచీ ఆయన ఆశ్రమం ముందు సాగిలపడ్డారు. నోరారా కీర్తించారు. ఆయనతో వేదికలు పంచుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నరరూప రాక్షసుడు నయీముద్దీన్‌తో అధికారంలో ఉన్నవారు అంటకాగినట్టే ఇదంతా సాగింది. స్వయంగా వాజపేయి స్థాయి నాయకుడే తనకొచ్చిన ఫిర్యాదులను చూసి ఆందోళనపడి విచారణకు ఆదేశించినా ఆ పార్టీకి చెందిన నేతలకు జ్ఞానోదయం కాలేదు. అప్పట్లో విపక్షంగానూ, ఆ తర్వాత అధికార పక్షంగానూ ఉన్న కాంగ్రెస్ నేతలు సైతం అలాగే ప్రవర్తించారు. కనీసం శిక్షపడ్డాకైనా గుర్మీత్ ప్రవర్తనను తప్పుబట్టలేకపోయారు సరిగదా...బీజేపీ ఎంపీ సాక్షి మహరాజ్ ఆయన 'గొప్ప ఆత్మ' అంటూ పొగిడారు. గోరక్షణ పేరుతో ఏర్పడి, హింసకు పాల్పడే బృందాలను సైతం ఇలాంటి ప్రముఖులే ప్రోత్సహిస్తున్నారు. అందువల్లే ప్రధాని పదేపదే చెప్పినా ఫలితం ఉండటం లేదు. హింసకు పాల్పడేవారిని వెనువెంటనే అరెస్టు చేయలేక పోవడం, చేసినా కఠినమైన సెక్షన్లకింద కేసులు పెట్టలేకపోవడం చాలాచోట్ల కనబడుతోంది. కనుక ప్రకటనలతో సరిపెట్టకుండా సీఎంల, హోంమంత్రుల సమావేశం ఏర్పాటుచేసి చట్టబద్ధ పాలనపై శ్రద్ధవహించాలన్న సంగతి ప్రధాని గుర్తుచేయాలి. పార్టీలకతీతంగా వ్యవహరించమని హితవుచెప్పాలి. సంతృప్తికరంగా లేనివారి లోపాలు ఎత్తి చూపాలి. లేనట్టయితే ఇలాంటి ఉదంతాలకు అంతూ పొంతూ ఉండదు.



గ్రహం అనుగ్రహం


శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు భాద్రపదమాసం, తిథి శు.అష్టమి రా.2.10వరకు, తదుపరి నవమి, నక్షత్రం అనూరాధ రా.11.44 వరకు, తదుపరి జ్యేష్ఠ, వర్జ్యం... లేదు, దుర్ముహూర్తం ఉ.8.17 నుంచి 9.09 వరకు, తదుపరి రా.10.54 నుంచి 11.37 వరకు అమృతఘడియలు ప.12.16 నుంచి 2.03 వరకు.

సూర్యోదయం : 5.48
సూర్యాస్తమయం : 6.16
రాహుకాలం : ప 3.00 నుంచి 4.30 వరకు
యమగండం : ఉ.9.00 నుంచి 10.30 వరకు

నమాజ్ వేళలు

ఫజర్ : 4.48
జొహర్ : 12.17
అసర్ : 4.43
మగ్రీబ్ : 6.32
ఇషా : 7.46

ఆధార్ కోరలు తీసిన సుప్రీం



ఏబీకే ప్రసాద్
సీనియర్ సంపాదకులు

మన 'ఆధార్' సమాచారం యావత్తూ అమెరికాకు చేరిందనీ, అకౌంట్ నంబర్లు సహా ఆధార్ సమాచారం నిక్షిప్తమై ఉన్న 'డేటా' కాస్తా అమెరికన్ కేంద్ర గూఢచార సంస్థలకు అందుబాటులో ఉందనీ, ఇందుకు వారు 'క్రాస్ మ్యాచ్ టెక్నాలజీస్' అనే కంపెనీని వాడుకున్నారని ప్రసిద్ధ 'వికీలీక్స్' సంస్థ వెల్లడించింది. విచిత్రమేమంటే మన పాలకులకు 'ఆధార్' రూపకల్పనకు కీలకమైన బయోమెట్రిక్ పరికరాలను సరఫరా చేసిన కంపెనీల్లో ఈ క్రాస్ మ్యాచ్ టెక్నాలజీస్ కంపెనీ కూడా ఉందని వికీలీక్స్ తెలిపింది.

'వ్యక్తిగత జీవితంలో గోప్యత అనేది మానవుడి హుందాతనం, గౌరవ ప్రతిపత్తులకు సంబంధించి కీలక అంశం. అదే రాజ్యాంగ చట్టానికి జవం, జీవం. పార్లమెంటరీ చట్టాలు ఈ గోప్యతను కాపాడతాయని ప్రభుత్వం వాదిస్తున్నది. కానీ చట్టాలను పార్లమెంటరీ మెజారిటీ పేరిట రూపొందించనూ వచ్చు; అదే మెజారిటీ చాటున రద్దు చేయనూ వచ్చు. గోప్యత పౌరుల ప్రాథమిక హక్కే. రాజ్యాంగంలోని 21వ అధికరణలో పేర్కొన్న జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛలలో గోప్యత (ప్రైవసీ) అంతర్భాగమే. వివిధ సంక్షేమ పథకాల వల్ల లాభాలను అందుకునేందుకు 'ఆధార్' గుర్తింపు కార్డును తప్పనిసరి చేస్తూ కేంద్రం చేసిన చట్టాన్ని సవాలు చేస్తూ అనేక పిటిషన్లు దాఖలైనందున ఆధార్ వివరాలను (డేటా) కాపాడేందుకు ప్రత్యేక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందే. వ్యక్తుల గోప్యతా హక్కుకు సమాచార గోప్యత అనివార్యం. ఒకవేళ ఆధార్ పేరిట వ్యక్తి గోప్యతా స్వేచ్ఛపై ఆంక్షలు సహేతుకంగా లేకపోతే ఆధార్‌నే కొట్టేస్తాం'.

– (సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం చరిత్రాత్మక తీర్పు, 24-8- 2017)

'వేలిముద్రల అవసరం చట్టప్రకారం కేవలం నేరగాళ్ల విషయంలోనే వర్తిస్తుంది. పౌరులకు కాదు.'

– గాంధీజీ

తొమ్మిదిమంది న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు ఏ పరిణామాల నేపథ్యంలో పాలక వర్గాల ఏ వికృత నిర్ణయాల, చేష్టల పూర్వరంగంలో అనివార్యమయిందో తెలుసుకోవాలి. నలభై ఏళ్లనాడు కాంగ్రెస్ హయాంలో (ఇందిర పాలన) ఆత్యయిక పరిస్థితి విధించినందువల్ల రాజ్యాంగం హామీ పడిన స్వాతంత్ర్యాలను ప్రజలు కోల్పోవలసి వచ్చింది. నేడు బీజేపీ–ఆరెస్సెస్ కేంద్ర పాలనా వ్యవస్థలో మరో రూపంలో దేశ ప్రజలు ఎదుర్కొనవలసి వస్తున్నది. అలాంటి నేపథ్యంలో సుప్రీం కేంద్రానికి మరొక ముగుతాడు వేయవలసి వచ్చింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పార్టీ అగ్రనేత అద్వాణి ఎందుకు ప్రకటించవలసి వచ్చిందో! 'మరొకసారి దేశంలో ఆత్యయిక పరిస్థితి ప్రకటించే అవకాశం ఉంద'ని అన్నారు. అనంతర పరిణామాలలో వచ్చినదే ఆధార్ గుర్తింపు కార్డు. దీనిని కాంగ్రెస్ ప్రారంభించగా, బీజేపీ పాలనలో మరింత పటిష్టంగా పౌరులపై నిఘా కార్యకలాపాలు పెంచే క్రమంలో వచ్చింది.

ప్రజా ప్రయోజనంతో నిమిత్తం లేదు

ఆధార్ చరిత్ర, పుట్టుపూర్వోత్తరాలు అనంతం. ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా విదేశీ సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కలిగిన నందన్ నిలేకనీ నాటి కాంగ్రెస్ ప్రభుత్వంతో (2009–10) మంతనాలాడి పౌరులకు 12 అంకెలతో కూడిన ఒక శాశ్వత గుర్తింపు కార్డు ఉండడం అవసరమని ఒప్పించారు. అలా అపురూప (యూనిక్ ఐడెంటిటీ కార్డు యూఐడీ) కార్డు ముద్రణకు పాలకులను అంగీకరింపచేశారు. నిజానికి 'ముందు ముందు ప్రజా ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా సాంకేతిక నిపుణులే పాలకుల ద్వారా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు జరిపించే' అవకాశం ఉందని ఒక అమెరికన్ రచయిత 20 ఏళ్ల నాడే పేర్కొన్నారు. దీనికి రుజువు ఆధార్ మంత్రాంగం. దీనిని ప్రజా సేవల పేరిట వ్యక్తుల పైన కూపీలు తీసే వేగుల ప్రయోగంగా భావించి కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి పుట్టస్వామి, ఇంకొందరు సామాజిక కార్యకర్తలు చట్టరూపం దాల్చక ముందు కేవలం బిల్లు రూపంలో ఉన్నప్పుడే (ఆగస్ట్–సెప్టెంబర్ 2013) సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అందుకు సంబంధించిన పిటిషన్లు ముంబై, మద్రాసు హైకోర్టులలో దాఖలైనాయి. అప్పుడు జస్టిస్ పుట్టస్వామి సుప్రీంకోర్టులో ఒక ప్రశ్న లేవనెత్తారు– 'నా నిత్యావసరాలకు రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంటెంట్ కార్డు, పాన్ కార్డు, ప్రయాణ కార్డు, పాస్‌పోర్ట్ కార్డు ఉండగా ప్రత్యేకించి ఈ ఆధార్ కార్డును నేనెందుకు తీసుకోవాలి?' అని. నిజానికి ఆధార్ కార్డు పథకం ఆమోదం పొందేవరకు 'స్వచ్ఛందం' ప్రాతిపదకనే చూపారు. తరువాత నిర్బంధం చేశారు అని కూడా ఆయన వివరించారు. ఇంకా చావుపుట్టుకల నమోదుకు, విద్యా సంస్థలలో చేరడానికి, ఉద్యోగాలకు, బ్యాంకు లావాదేవీలకు, వస్తు సేవలకు– ఇలా సవాలక్ష పేర్లతో ఆధార్‌ను అనుసంధానించి నిర్బంధం చేశారు. అందుకే 2013లో సుప్రీంకోర్టు వస్తుసేవలకు మాత్రం స్వచ్ఛందంగానే అనుమతించాలనీ, నిర్బంధం చేయరాదనీ తీర్పు ఇవ్వవలసి వచ్చింది. ఈ తీర్పును నాడు కాంగ్రెస్ మన్నించింది. కానీ ఆ పార్టీ పాలనలో లోలోపల తొలుస్తున్న పురుగు మాత్రం అలాగే ఉంది. ఆ పురుగునే బీజేపీ పాలకులు పెంచి పోషించారు. దాని వికృత రూపమే ఆ తరువాత 2016లో 'ఆధార్'కు చట్టబద్ధత కల్పించడం, నిర్బంధం చేయటమూ. నిజమే మరి, జస్టిస్ పుట్టస్వామి ప్రభృతులు తమ వాంగ్మూలంలో చెప్పినట్టు తనను గుర్తించడానికి ఫొటోతో సహా ఉన్న ఒక్క 'రేషన్ కార్డు' చాలన్నట్టుగా, ఇండియాలో పౌరులపై నిఘా వేయడానికి, అరెస్టులు చేయడానికి మరెన్నో చట్టాలున్నాయి, కేంద్ర సంస్థలున్నాయి, సాధనాలున్నాయి: ఇంటెలిజెన్స్ బ్యూరో, సీబీఐ, మిలటరీ ఇంటెలిజెన్స్, నేషనల్ టెక్నికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెవెన్యూ గూఢచారి శాఖ, ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్టు, సమాచార సాంకేతిక వ్యవహారాల నియంత్రణ చట్టం, మోనిటరింగ్, సెన్సిటివ్ పర్సనల్ డేటా రూల్స్ 2011, సైబర్ కాప్ రూల్సు 2011, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) 1973 వగైరా, వగైరా. మరి ఇన్ని ఉండగా కూడా 'ఆధార్'ను పాలకులు ఎందుకు ఆశ్రయించినట్టు?

రెండో మాట



గోప్యత హక్కుకు భంగం కాబట్టే!

సుప్రీం తాజా తీర్పు వచ్చేదాకా 'గోప్యత ప్రాథమిక హక్కు' కాదన్నవారు అది ప్రాథమిక హక్కేనని, సంపూర్ణ హక్కు మాత్రం కాదని మాట మార్చారు. కానీ ఆధార్‌ను నిర్బంధం చేయడంలో పాలకుల ప్రయోజనం వేరు. కేంద్రం నియమించిన అధికారి దేశ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా వ్యక్తుల ఉనికికి సంబంధించిన సమాచారాన్ని, అధికారిక రికార్డులను ప్రభుత్వానికి వెల్లడించాల్సి ఉంటుందని ఆధార్ చట్టం శాసిస్తోంది. దీనిపై శంకర్ అయ్యర్ వివరిస్తూ నిఘాకు భారీ సమాచార దృశ్యం కావాలంటే అడుగడుగునా చిన్న చిన్న చుక్కల్ని కలుపుకుంటూ పోవాలి గదా అన్నారు. అంటే, గోప్యంగా ఉన్న సమాచారాన్ని నాలుగు మూలలనుంచి ఆధార్ కార్డు ఆధారంగా గుంజుకుంటూ రావాలి. ఈ కూపీ ప్రయోగాలన్నింటినీ స్వయంగా బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి పార్లమెంట్‌లను సందర్శించిన తరువాతనే తాను ఇండియాలో ఆధార్ ప్రయోగానికి దిగానని స్వయంగా నిలేకని ప్రకటించారని మరచిపోరాదు.

ఆధార్ మూలాలు ఇప్పటివా?

'ఆధార్' ప్రయోగానికి మూలాధారమైన రహస్య యంత్రం 'బయోమెట్రిక్' చట్టాన్ని ప్రపంచంలో మొదటిసారిగా 1933లోనే జర్మనీ ప్రజలపై ప్రయోగించినవాడు నాజీ హిట్లర్. నాటికే బహుళ జాతి గుత్త కార్పొరేషన్ అయిన 'ఐబీఎం' సంస్థ ఆసరాతో హిట్లర్ 'ఆర్యజాతి' సిద్ధాంతం పేరిట యూదులను జర్మనీ నుంచి తరిమికొట్టే ప్రయత్నంలో జనాభా లెక్కల పేరిట విధ్వంసం సృష్టించాడు. ఇందుకోసం 'హోలెంత్–డి–11' అనే ఐడీ (గుర్తింపు) కార్డుల్ని ఉత్పత్తి చేసే యంత్రాన్ని సృష్టించారు. ఈ యంత్రాన్నే ఇప్పుడు వాషింగ్టన్‌లోని అమెరికన్ హోలోకాస్ట్ (యూదు మతస్తుల్ని లక్షల సంఖ్యలో ఊచకోత కోయించిన) దృశ్యాలలో ఉన్న ప్రదర్శనశాలలో ఉంచారు. కానీ ఆధునిక అమెరికా పాలకులు సామ్రాజ్య విస్తరణ యుద్ధ ప్రయోజనాలలో భాగంగా 'భస్మాసుర హస్తా'న్ని సొంత పౌరులపైనే జాతీయ భద్రత, హోంలాండ్ సెక్యూరిటీ చట్టాల పేరిట 'నిఘా' చట్టాలను ప్రయోగిస్తోంది. ఈ నిఘాకు అమెరికా పెట్టిన పేరు 'ప్రజల సామాజిక భద్రత', దాని పేరిట ఒక 'నంబరు'తో ఉన్న కార్డు. అంతేగాదు, ఆస్ట్రేలియాలో 'ఆర్వీలియన్ లాస్' పేరిట పౌరులపై ఇలాంటి నిఘా చట్టాలే ఉన్నాయి. కానీ అక్కడ కూడా ప్రజా వ్యతిరేకత కట్టలు తెంచుకున్నప్పుడు ఆస్ట్రేలియా పాలకులు ఉపసంహరించుకోవలసి వచ్చింది. అలాగే ప్రజాగ్రహం ఫలితంగా ఈ 'నిఘా' చట్టాల్ని తర్వాత కెనడా, న్యూజీలాండ్, ఫిలిప్పీన్స్, గ్రీస్ ప్రభుత్వాలూ ఉపసంహరించుకోక తప్పలేదు. నేటి జర్మనీలో 'బయోమెట్రిక్' (ఐరిస్) కూపీ సమాచార సేకరణను పూర్తిగా నిషేధించారు. అంతదాకా అమెరికాలో లేని 'సోషల్ సెక్యూరిటీ నంబర్' (ఎస్.ఎస్.ఎన్.) అనే కూపీ ప్రయోగాన్ని తర్వాత ప్రవేశపెట్టిన వాడు మాజీ ప్రెసిడెంట్ జార్జిబుష్. ఈ నంబర్‌ని డ్రైవింగ్ లైసెన్స్‌కి, బ్యాంకు ఖాతాలకు, ప్రయాణీకులకు, ఎయిర్‌లైన్స్ టికెట్లకు వాడేలా నిర్బంధించాడు. బ్రిటిష్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ దీనినే అనుసరించబోయాడు గానీ, ప్రజలు తిప్పికొట్టారు.

ఖండాలు దాటిన మన డేటా


మన 'ఆధార్' సమాచారం యావత్తూ అమెరికాకు చేరిందనీ, అకౌంట్ నంబర్లు సహా ఆధార్ సమాచారం నిక్షిప్తమై ఉన్న 'డేటా' కాస్తా అమెరికన్ కేంద్ర గూఢచార సంస్థలకు అందుబాటులో ఉందనీ, ఇందుకు వారు 'క్రాస్ మ్యాచ్ టెక్నాలజీస్' అనే కంపెనీని వాడుకున్నారని ప్రసిద్ధ 'వికీలీక్స్' సంస్థ (26.8.17) వెల్లడించింది. విచిత్రమేమంటే మన పాలకులకు 'ఆధార్' రూపకల్పనకు కీలకమైన బయోమెట్రిక్ పరికరాలను సరఫరా చేసిన కంపెనీల్లో ఈ క్రాస్ మ్యాచ్ టెక్నాలజీస్ కంపెనీ కూడా ఉందని వికీలీక్స్ తెలిపింది. ఈ సందర్భంలోనే మన పాలనా వ్యవస్థలో జరుగుతున్న మరో పరిణామాన్ని కూడా సామాజిక కార్యకర్తలూ, ప్రజలూ గుర్తించాల్సిన అవసరం ఉంది. అది– 'శాసన వ్యవస్థను ఆక్రమించి న్యాయవ్యవస్థ పెత్తనం చేయాలని ప్రయత్నిస్తోంది. చట్టాన్నైనా న్యాయవ్యవస్థ సమీక్షా పరిధికి బద్ధురాలిని చేసిన రాజ్యాంగ ఆదేశాన్ని పాలకులు ఉల్లంఘించడానికి వెనుకాడ్డం లేదని గమనించాలి. ఇది, ప్రజాస్వామ్యం మనుగడకు ప్రమాదకర సూచీ. అందుకే ఎమర్జెన్సీ రద్దు చేసిన ప్రజల హక్కు 'హెబియస్ కార్పస్' పిటిషన్ ద్వారా న్యాయాన్ని పొందే అవకాశాన్ని కల్పించి వందలాదిమంది డిటెన్యూల విడుదలకు అందుబాటులోకి తెచ్చి, సుప్రీం ప్రధాన న్యాయమూర్తి పదోన్నతిని కాలదన్నిన జస్టిస్ ఖన్నా ఒక మాటన్నారు: ''కొందరు పాలకులు కాటికి చేరినా, అక్కడి నుంచి కూడా ప్రజల్ని శాసించాలని కోరుకుంటా''రు అని!!

abkprasad2006@yahoo.co.in

బీజేపీ గూట్లో రాణె

ఇప్పటికే శివసేనతో కలతల కాపురాన్ని ఎలాగో కాపాడుకుంటూ వస్తోన్న బీజేపీ... నారాయణ రాణెకు పార్టీ తీర్థం ఇచ్చేలా ఉంది. ఇక అది రాణె ఆకాంక్షలను అదుపులో ఉంచడానికి ఎన్నో అదృశ్య విన్యాసాలను చేయాల్సి వస్తుంది.

విశ్లేషణ



మహేష్ విజాపుర్కర్

మహారాష్ట్రకు చెందిన దుందుడుకు రాజకీయవేత్త నారాయణ రాణెను తమ పార్టీలో చేర్చుకోడానికి భారతీయ జనతా పార్టీ పచ్చ జెండా చూపినట్టు ఇంకా రూఢి కాలేదు. అయినా, దేశంలోని అతి పెద్ద పార్టీ బీజేపీలో చేరాలని ఆయన భావిస్తున్నారని చాలా కాలంగానే వినవస్తోంది. ఈ విషయంలో అమిత్ షా, నరేంద్ర మోదీల మాటే నెగ్గుతుంది. అయినా ఆయనను పార్టీలోకి తీసుకునే అంశం ఆ పార్టీకి కొంత ఇబ్బందికరంగానే ఉంది.



కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి రాణె వలస రావడం పట్ల బీజేపీ శ్రేణులలో ఉన్న భయాలకు సజావైన కారణాలే ఉన్నాయి. రాణె, అహ్మదాబాద్‌లో ఉన్న అమిత్‌షాను కలుసుకోడానికి వెళుతూ ప్రయాణంలో ఉండగానే, బీజేపీలోనే ఆందోళన చెందిన ఒకరు ఆ భోగట్టాను లీక్ చేశారు. తద్వారా అటు రాణెకు, తన పథకాలకు సంబంధించి బీజేపీకి కలగగల ఇబ్బంది ఏదైనా ఉంటే దాన్ని తొలగించారు. రాణె ఈ విషయంపై మౌనం వహించడమే మేలు అనుకున్నారు.

కాంగ్రెస్ నుంచి రాణె నిష్క్రమించడం, పైకి చూడడానికైతే పెద్ద కుదుపే. కానీ, ఆ పార్టీ బహుశా తలనొప్పి వదిలిందని అనుకునే అవకాశమే ఎక్కువ. రాణె శివసేన నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించడాన్ని గతంలో స్వాగతించినట్టుగానే ఆయన నిష్క్రమణ కూడా ఆ పార్టీకి అలాంటి పరిణామమే అవుతుంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతో కలిసి కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, ముఖ్యమంత్రి పదవిని ఆశించి రాణె పార్టీ విచ్ఛిన్నకునిగానే ఉన్నారు.

ఆయనను మచ్చిక చేయడం కాంగ్రెస్ వల్ల కాలేదు. నేడు ఆ పార్టీ ప్రాబల్యం, ప్రాముఖ్యం క్షీణిస్తున్నందువల్ల ఆయనకు ఇవ్వజూపడానికి వారి వద్ద ఏమీ లేదు. దీంతో రాణె తన ఇద్దరు కుమారులతో సహా మరేదారీ లేక ముందుకు సాగడానికి దారే లేని మార్గాన కొత్త అవకాశాలను వెదుక్కుంటున్నారు. రాణే గత్యంతరం లేని పరిస్థితి పట్ల బీజేపీ ప్రతిస్పందన అవకాశపూరితమైనది. క్షీణిస్తున్న కాంగ్రెస్‌ను మరింతగా చిన్నదిగా చేయడం కోసం అది ప్రయత్నిస్తోంది. అయితే, అందుకోసం అది కొన్ని ప్రమాదాలను ఎదుర్కొనడానికి సిద్ధపడుతోంది.

బీజేపీ, ఇప్పటికే శివసేనతో అసంతృప్తికరమైన వివాహబంధాన్ని ఎలాగో కాపాడుకుంటూ వస్తోంది. రాణెను, ఆయన ఆకాంక్షలను అదుపులో ఉంచగలగాలంటే అందు కోసం అది అదృశ్యమైన ఎన్నో విన్యాసాలను చేయడం అవసరం అవుతుంది. రాణె, తన కుమారులు నీలేశ్, నితేశ్‌లతో కలిసి మొత్తం సింధుదుర్గ్ జిల్లాను అంతటినీ ఒకప్పుడు తమ కుటుంబం నియంత్రణలో ఉంచుకున్నదని గుర్తిస్తే... వారిద్దరికీ కూడా పదవులు ఇవ్వాలి. ఏవో చిన్నా చితకా మార్పులు వారికి సరిపోవు. కీలకమైన స్థానాలే కావాలి.

నారాయణ రాణెకు స్థానం కల్పించడం, రాష్ట్ర అధికార చట్రాన్ని అస్థిరపరచగలుగుతుంది. అది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు మరో కొత్త తలనొప్పి అవుతుంది. రాణెను లేదా ఆయన కుమారులలో ఒకరిని రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా చూసిన శివసేన ప్రతిస్పందన ఎంత ప్రతికూలమైనదిగా ఉంటుందో ఊహించుకోవచ్చు. శివసేన మంత్రులు ఆయనతో కలిసి మంత్రివర్గంలో ఉండటానికి సిద్ధపడకపోవచ్చు. ఒకవేళ ఇది, శివసేనను ప్రభుత్వం నుంచి వెళ్లగొట్టేసి, మధ్యంతర ఎన్నికలకు వెళ్లాలన్న పథకంతో చేపట్టిన చర్యే అయితే తప్ప, జటిల సమస్యే.

2014 ఎన్నికల్లో ఓడిపోయిన రాణె, ఆ తర్వాత ఒక ఉప ఎన్నికలో కూడా అదృష్టాన్ని పరీక్షించుకుని అదే ఫలితాన్ని ఎదుర్కొన్నారు. ఆయన ప్రస్తుతం ఒక విధమైన ఒంటరి ఎడారి జీవితాన్ని గడుపుతున్నారు. ఏదైనా ఇంత కాలు మోపే నేలను దొరికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు, ముఖ్యమంత్రి పదవే దొరికితే అంతకు మించింది లేదు. రాణె, బహుశా తనకు రాజ్యసభ సీటు, ఇద్దరు కొడుకులకు శాసన మండలి సభ్యత్వాలు, తలా ఓ మంత్రిత్వ శాఖ కోరే అవకాశం ఉంది.


నారాయణ రాణె బీజేపీలోకి వలసపోతే, అది భావజాలాల పట్టింపు లేకపోవడమే గాక, సానుకూలత, సౌఖ్యం, వ్యక్తిగత, కుటుంబ ఆకాంక్షల పట్ల మాత్రమే పట్టింపు ఉండే భారత రాజకీయాల తీరుతెన్నులను మరోసారి నొక్కి చెపుతుంది అంతే. హఠాత్తుగా ఒక పార్టీ మాజీ విమర్శకుడు, అదే పార్టీకి... మళ్లీ పార్టీ ఫిరాయించే వరకు... 'విధేయ సైనికుడు' అయిపోతాడు. ఏది ఏమైనా ఒకటి మాత్రం ఖాయం.. రాణె బీజేపీలో కూడా సుఖంగా ఉండలేరు.

వ్యాసకర్త సీనియర్ పాత్రికేయులు
ఈ–మెయిల్ : mvijapurkar@gmail.com

తెలుగదేలయన్న...!

రెండు మాధ్యమాలూ ఉంటాయని ఒక పక్కన చెబుతూనే, తెలుగు మాధ్యమంలో అసలు ప్రవేశాలే లేకుండా చేస్తున్నారు. తెలుగు సాధికారతపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడైనా విస్పష్టమైన ప్రకటన చెయ్యాలి.

సందర్భం



సామల రమేష్‌బాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గారికి నమస్కారాలు. ఈ నెల 29న మళ్లీ తెలుగు భాషాదినోత్సవాన్ని మనం జరుపుకోబోతున్నాం. ఈ రోజున ప్రభుత్వం అధికారిక సభలో మీ ప్రసంగం కోసం ఆసక్తితో ఎదురుచూస్తున్నాం. ఈ సందర్భంగా అత్యవసరమైన అంశాలను మీ దృష్టికి తేదలచుకొని విన్నవిస్తున్నాం.

1. తెలుగురాష్ట్రంలో తెలుగుకు సాధికారత ఉండాలి. తెలుగుకు సాధికారత లేనప్పుడు ఇది తెలుగురాష్ట్రం ఎలా అవుతుంది?! కాని, దురదృష్టవశాత్తు ఇప్పుడు మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. ఇంగ్లిషే దాదాపు పూర్తిగా అధికారభాషగా చెలామణి అవుతున్నది. సీఎం కార్యాలయం నుంచే తెలుగుకు ఆచరణ మొదలుకావాలి. ఇందుకు మీరు ఒక రాజకీయ సంకల్పం చెయ్యాలి. మీరు ఈ విషయమై పట్టుదల చూపకపోవడం వల్లనే అధికారులందరూ పైనుంచి కిందిస్థాయిదాకా దీన్నొక ఇంగ్లిష్ సామ్రాజ్యం చేస్తున్నారు. పరిపాలనలో అన్నిస్థాయిల్లో తెలుగే రాజ్యమేలాలి. దాని తర్వాతే అవసరం ఉన్నంతవరకే ఇంగ్లిష్‌కు స్థానం ఉండాలి. ఈ తెలుగు భాషాదినోత్సవం నాడు తాము ఈ సంకల్ప ప్రకటనను వేదిక మీద నుంచి ప్రకటించాలని మేము కోరుతున్నాము. అందుకనుగుణంగా స్పష్టమైన ఆదేశాలను జారీ చెయ్యాలని వేడుకుంటున్నాం. దివంగత సీఎం ఎన్టీఆర్ తమ తొలి ప్రభుత్వ హయాంలోనే దీన్ని సాధించారు. ఆయన తర్వాతి హయాం నుంచీ సీఎంలు పట్టుదల వహించకపోవడం వల్లే తెలుగునేల మీద ప్రజల భాషకు సాధికారత లేకుండా పోయింది. మీరు ఈ విషయంపై పట్టుదల వహిస్తే మొత్తం పరిస్థితి మారిపోతుంది. గత వారంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి మీరందించిన పౌరసన్మాన సందర్భంలో వారు తమ ప్రసంగంలో అభిలషించింది కూడా ఇదే. తెలంగాణ పౌరసత్కార సభలోనూ ఆయన ఇదే చెప్పారు. దయచేసి, మీరు ఈ విషయంలో చొరవ తీసుకొని ఈ ప్రకటన చెయ్యాలని కోరుతున్నాము.

2. తెలుగు అభివృద్ధి ప్రాధికార సంస్థను ఏర్పాటు చెయ్యాలన్న తెలుగు భాషోద్యమ సమాఖ్య కోరికను మన్నించి, మీరు 2016లో ఇదే రోజున ఒక కమిటీని ప్రకటించారు. అప్పుడు మీరు చెప్పిన విధంగా ఆ కమిటీ వారిచ్చిన రిపోర్టును పూర్తిగా ఆమోదించి, చట్టపూర్వకంగా దానిని స్థాపిస్తారని మేమంతా ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా విద్యారంగానికి సంబంధించి కూడ మీ భాషావిధానంపై స్పష్టతనివ్వాలని కోరుతున్నాము.



3. ఫిబ్రవరి 2017లో మునిసిపల్ శాఖ జారీచేసిన జీవో నం.14 వల్ల ప్రాథమిక పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా తొలగించారు. రెండు మాధ్యమాలూ ఉంటాయని ఒక పక్కన చెబుతూనే, తెలుగు మాధ్యమంలో ఏమీ ప్రవేశాలు లేకుండా చేస్తున్నారు. తెలుగులో చదివితే భవిష్యత్తు ఏమీ ఉండదని సాక్షాత్తూ మునిసిపల్ మంత్రి నారాయణ గారు ప్రచారం చేస్తున్నారు. అధికారులపై వత్తిడి తెస్తున్నారు. ఈ పరిస్థితిపై కూడా మీరు విస్పష్టమైన ప్రకటన చెయ్యాలని కోరుతున్నాం. ప్రాథమికవిద్య మాతృభాషలోనే ఉండి తీరాలని, ఆ దశలో ఇంగ్లిష్ గాని, మరి ఏ ఇతర భాష గాని ఒక సబ్జెక్టుగా తప్ప బోధనా మాధ్యమంగా పనికిరాదని విద్యావేత్తలు, జాతీయ, అంతర్జాతీయవేదిక (యునెస్కో)లు మొత్తుకొంటున్నా ఈ శాస్త్రీయ పద్ధతిని త్రోసిరాజని, బడిలో అడుగుపెట్టిన దగ్గరనుంచీ పరభాషలో చదువుచెప్తామనే అరాచక పద్ధతిని అవలంబించడం జాతికి శ్రేయస్కరం కాదు. మీరు సరైన చర్య చేపట్టి, ఈ అంశంపై ప్రకటన చెయ్యాలని కోరుతున్నాం.

తెలుగదేలయన్న దేశంబు తెలుగేను అంటూ 500 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాష ప్రాశస్త్యాన్ని గురించి వివరించిన స్ఫూర్తికి నేడు కూడా ప్రాసంగికత ఉందని గమనించగలరు.

తెలుగు భాషోద్యమ సమాఖ్య తరపున ధన్యవాదాలతో..

(29 ఆగస్టు 2017న తెలుగు భాషాదినోత్సవ సందర్భంగా)

వ్యాసకర్త తెలుగు భాషోద్యమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు
మొబైల్ : 98480 16136

డేరాల పేరిట సాగుతున్న ఘోరాలు

హరియాణాలో (అ)ధార్మిక సంస్థ, డేరా అధినేత రామ్ రహీం సింగ్ అత్యాచారం కేసులో ముద్దాయిగా కోర్టు తీర్పు వెలువడిన వెంటనే హింస జరగగా 36మంది ప్రాణాలు కోల్పోవడం, వందలాదిమంది గాయపడటం, వేల కోట్ల రూపాయల ఆస్తి ధ్వంసం కావడం అత్యంత హేయం. ఒక ప్రభుత్వం అంటూ అక్కడ ఉందా అన్న సందేహం అందరికీ వచ్చే ఉంటుంది. ముఖ్యంగా డేరా సంస్థ ఒక ఊరికో, వాడకో పరిమితం కాలేదు. లక్షలాది మంది అనుచరులు, వేలకోట్ల ఆస్తులు కలిగి, వివిధ రాష్ట్రాలలో విస్తరించిన ఒక వివాదాస్పద మానవ సమూహం. దాని అధినేత పట్ల ఆ అనుచరుల్లో ఉన్మత్త స్థాయిలో మూఢ విశ్వాసం. అయితే దురదృష్టవశాత్తు హరియాణాలో ప్రతీ రాజకీయ పార్టీ ఆ మూఢ భక్తిని వీలైనంత ఎక్కువగా పిండుకోవాలని చూసినవే తప్ప, వారికి దూరంగా జరిగినవి కావు. పదిహేనేళ్లుగా డేరా అధినేతపై అత్యాచారం వంటి తీవ్ర నేరారోపణలతో కేసు నడుస్తున్నా, ఏమాత్రం ఆయన పరపతికి వచ్చిన నష్టం లేకపోయింది. అవి రాజకీయ అవసరాలు అనుకుందాం. అన్ని లక్షల మంది పిచ్చి అనుచరులు ఉన్నప్పుడు, వ్యతిరేక తీర్పు రాగల అవకాశం, వచ్చిన తర్వాత రాగల దొమ్మీ అవకాశాలు ఊహించలేనివా? వాటి నివారణకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి కదా? ఒక నేరస్థుడికి శిక్ష ఖరారు చెయ్యడానికి, న్యాయమూర్తి తన న్యాయస్థానంలో రక్షణ ఉండదని భావించి జైలులో తీర్పు వెలువరించాల్సి రావడం దేశానికే సిగ్గు చేటు. ఈ ఉదంతంతో దేశ ప్రధాని నరేంద్ర మోదీతో సహా రాజకీయ నేతలందరికీ కనువిప్పు కావాలి.

– డా. డీవీజీ శంకరరావు, పార్వతీపురం

ప్రలోభ పెట్టి గెలిచారు

నంద్యాల ఫలితంపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- బెదిరించారు... భయపెట్టారు...
- అయినా ప్రజలు ధైర్యంగా ఓటేశారు
- ఇదే గెలుపు అనుకుంటే అంతకంటే మూర్ఖత్వం లేదు..
- విలువలే మాకు ప్రాణం.. శిల్పా సోదరులకు హ్యాట్సాఫ్

సాక్షి, హైదరాబాద్

అధికార దుర్వినియోగంతో గెలిచిన నంద్యాల ఉప ఎన్నికను చంద్రబాబు తన విజయంగా భావిస్తే అంతకన్నా దిగజారుడు రాజకీయం మరొకటి ఉండదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఇంకో ఏడాది ఆయన పాలనే ఉంటుందని ప్రజలు భయపడి ఓట్లేశారని విశ్లేషించారు. అధికార పార్టీ ఎన్ని రకాలుగా భయభ్రాంతులకు గురిచేసినా, ప్రలోభాలకు పాల్పడినా తమ పార్టీకి ధైర్యంగా ఓటేసిన నంద్యాల ప్రజలకు జగన్ కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ విలువలకే కట్టుబడి ఉంటోందని, ఇక ముందు కూడా ఇదే కొనసాగుతుందని జగన్ పునరుద్ఘాటించారు. అలాంటి విలువలను గౌరవించిన శిల్పా సోదరులకు హ్యాట్సాఫ్ తెలిపారు. ఉప ఎన్నికలో పార్టీకి అండగా నిలిచిన ప్రతీ కార్యకర్తకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్‌మోహన్ రెడ్డి సోమవారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా


సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్

చేసిన ప్రసంగం ఆయన మాటల్లోనే....

అడుగడుగునా బెదిరింపులే...

''నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ అన్ని రకాల అధికార దుర్వినియోగానికి పాల్పడింది. రూ. 200 కోట్లకు పైగా డబ్బులు పంచారు. పోలీసులను ఇష్టానుసారం వాడుకున్నారు. బాధాకరమైన విషయం ఏమిటంటే... ఓటర్ల దగ్గరకు మనుషులను పంపించి, ఇదిగో మీ ఆధార్ కార్డు, ఓటేయకపోతే పెన్షన్ కట్ అంటూ భయపెట్టారు. అయినా ధైర్యంగా ఓట్లేసిన నంద్యాల ప్రజలందరికీ చేతులు జోడించి కృతజ్ఞతలు చెబుతున్నాను. నంద్యాల ఎన్నికల్లో ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య, ఇన్ని ప్రలోభాల మధ్య, ఇన్ని భయాల మధ్య పార్టీకి అండగా నిలబడ్డ కార్యకర్తలకు చేతులెత్తి ధన్యవాదాలు చెబుతున్నాను.

విజయంగా భావిస్తే మూర్ఖత్వమే...

ఈ ఎన్నికను చంద్రబాబు నాయుడు విజయంగా భావిస్తే అది చాలా దిగజారుడు రాజకీయమే. కారణం ఏమిటంటే ఎన్నికల ప్రచారంలోనే అందరూ చూశారు. ప్రతీ చోట ప్రజలతో మమేకమయ్యాను. ప్రజలకే ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టాను. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు... అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన చేసిన మోసం ప్రజలే చెప్పారు. రైతులు, డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఎన్నికలప్పుడు ఏం చెప్పాడు... ఆ తర్వాత ఏ విధంగా మోసం చేశాడనేది వాళ్ళే చెప్పారు. ఇంటింటికీ ఉద్యోగం అని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధంగా నిరుద్యోగులను మోసం చేశాడో వాళ్ళే చెప్పారు. నిరుద్యోగులకు రూ. 2 వేల నిరుద్యోగ భృతి అని ఏ విధంగా మోసం చేశాడో చెప్పారు. రేషన్ కార్డుల దగ్గర్నుంచి, రేషన్ షాపుల్లో ఇచ్చే బియ్యం వరకూ... ఆఖరుకు కరెంట్ బిల్లులతో సహా ప్రతి విషయంలోనూ ఏ విధంగా మోసపోయామనేది ప్రజలే చెప్పారు. చంద్రబాబు మోసం చేసిన వ్యక్తి అని ఆయనకు వ్యతిరేకంగా ప్రజలు చేతులెత్తే పరిస్థితి ప్రతీ మీటింగ్‌లోనూ చూశాం. ఈ పరిస్థితుల్లో టీడీపీ గెలవడానికి ఒకే ఒక కారణం ఏమిటంటే... ఇవి సాధారణ ఎన్నికలు కావు. కాబట్టి ఈ రోజు చంద్రబాబుకు వ్యతిరేకంగా ఓటు వేసినా ఆయన వెంటనే అధికారంలోంచి తప్పుకోడు. ఇంకా ఒక సంవత్సరం ఆయనతోనే కొనసాగక తప్ప, మరో గత్యంతరం లేదు కాబట్టే ప్రజలు భయపడి, ఆయనిచ్చిన డబ్బులకు ఒప్పుకుని టీడీపీకి ఓట్లు వేశారే తప్ప... ఇది ఏ రకంగానూ చంద్రబాబు విజయం కాదు. ఇదే విజయం అనుకుంటే ఇంతకంటే మూర్ఖుడు ప్రపంచంలోనే ఉండడు.

విలువలే మా ప్రాణం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ విలువలతో కూడిన రాజకీయాలకే కట్టుబడి ఉంది. ఎప్పుడు ఎన్నికలకు వెళ్ళినా... వేరే పార్టీ ఎమ్మెల్యేలు వైఎస్సార్ సీపీలోకి రావాలనుకుంటే కచ్చితంగా రాజీనామాలు చేసి రావాలనే విలువలతో కూడిన రాజకీయాలే చేశాం. అలా చేసిన తరువాతే పార్టీ కండువాలు వేస్తాం. అలాంటి విలువ అన్న పదానికి శిల్పా మోహన్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి అర్థం తీసుకొచ్చారు. పార్టీలో చేరాలంటే ముందుగా పదవికి రాజీనామా చేయాలంటే ... ఆరేళ్ళు ఉన్న ఎమ్మెల్సీ పదవికి కేవలం మూడు నెలల్లోనే మారు మాట్లాడకుండా శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా చేశారు. శిల్పా సోదరులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా..

ఆ 20మందిని గెలిపించండి చూద్దాం

ఇది రెఫరెండం ఎలా అవుతుంది? ఒకే ఒక్కచోట ఎలక్షన్ జరపడం... మొత్తం రూ.200 కోట్లు డబ్బు గుమ్మరించడం... మంత్రులందరినీ కూర్చోబెట్టడం ... భయభ్రాంతులను చేసే విధంగా పోలీసులను వాడుకోవడం లాంటి పరిస్థితులు సృష్టించి ఎన్నిక జరిపితే ఇది రెఫరెండం ఎలా అవుతుంది? చంద్రబాబుకు సవాల్ విసురుతున్నా ...వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలను ఒకేసారి తీసుకుని రా. 20 చోట్ల రూ.4,000 కోట్లు ఎలా ఖర్చు పెడతావో చూస్తా. 20 చోట్ల పోలీసులు నీ మాట వింటారేమో చూస్తా... 20 చోట్ల ఎలా భయపెట్టగలవో చూస్తా... అదీ రెఫరెండం అంటే. మా పార్టీ గుర్తుమీద గెలిచి, తన పార్టీలో చేరిన వాళ్ళను... తన గుర్తు మీద మళ్ళీ వాళ్ళను గెలిపించుకునే ధైర్యం చంద్రబాబుకు లేదు. రాజకీయాల్లో గుండె ధైర్యం ఉండాలి. అవతల వ్యక్తి దెబ్బలు కొట్టినప్పుడు కాస్త వెనక్కు పోగలుగుతామే తప్ప....కొట్టాడే అని అనుకోవాల్సిన అవసరం లేదు. అవతల వ్యక్తి ఎంత గట్టిగా కొడితే అంత గట్టిగా తీసుకోగలిగితే అదీ ఎన్నికల్లో అసలు విజయం. ఇదే రేపటి విజయానికి నాంది. కొట్టాడు.... తీసుకున్నాం. మా టైం వస్తుంది.. మేమూ కొడతాం'' అని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతుండగా జగన్‌తో పాటు ఆయన రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

నంద్యాలలో టీడీపీది గెలుపు కాదు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మండిపాటు

సాక్షి, అమరావతి: నంద్యాల ఉప ఎన్నికలో పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగం జరిగిందని, తెలుగుదేశం పార్టీది నైతికంగా గెలుపు కాదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు ధ్వజమెత్తారు. 2000లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో అమరులైన వీరుల సంస్మరణ సభ విజయవాడలోని సీపీఎం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. మధు మాట్లాడుతూ ఉప ఎన్నికలో గెలుపు కోసం టీడీపీ అనేక అడ్డదారులు తొక్కిందని మండిపడ్డారు. బీజేపీ, టీడీపీ పాలనలో ప్రైవేటీకరణ వేగం పుంజుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భోగాపురం విమానాశ్రయాన్ని, విజయవాడ, విశాఖపట్నం రైల్వే స్టేషన్లను ప్రైవేటుకు అప్పజెప్పేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇదే సమయంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ప్రతిఘటన మొదలైందన్నారు. విద్యుత్ రంగం ప్రైవేటీకరణ తగదని, పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని 2000లో నిర్వహించిన ఉద్యమాన్ని అణచివేసేందుకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ప్రయత్నించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాటూరి రామయ్య, వై.వెంకటేశ్వరరావు, వి.కృష్ణయ్య, సీహెచ్ బాబూరావు, ఎంవీఎస్ శర్మ మాట్లాడారు.

సంగీత, నృత్య కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

హైదరబాద్: సంగీత, నృత్య డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల వార్షిక పరీక్షా ఫలితాలను శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విడుదల చేసింది. వర్సిటీకి అనుబంధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కొనసాగుతున్న 13 ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలు, కళాశాలల్లో గత మేలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఫలితాలను ఉపాధ్యక్షుడు ఆచార్య యశస్వీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఫలితాల కమిటీ సమావేశంలో సోమవారం విడుదల చేశారు. ఫలితాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

అభివృద్ధి చూసి ఓట్లేశారనడం దివాలాకోరుతనం

- డబ్బుతో వచ్చిందీ ఓ గెలుపేనా
- వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయభాను విమర్శ


సమావేశంలో మాట్లాడుతున్న ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: నంద్యాల ఉప ఎన్నికలో అభివృద్ధి వల్లనే తమ పార్టీ గెలించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తే అంతకన్నా దివాలాకోరుతనం మరొకటి లేదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను విమర్శించారు. డబ్బుతో వచ్చిన నంద్యాల గెలుపు కూడా గెలుపేనా అని ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. చంద్రబాబుకు దమ్ము, ధైర్యం ఉంటే వెంటనే తమ పార్టీ గుర్తుపై గెలిచి పార్టీని ఫిరాయించిన 20 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు దిగాలని సవాల్ విసిరారు. అన్నిచోట్ల మంత్రులు, పోలీసులు, ఈ విధంగా డబ్బు ఎలా ఖర్చుచేస్తారో తేలుతుందన్నారు. నిజానికి సాంకేతికంగా టీడీపీ గెలిచినా నైతికంగా విజయం తమదే అన్నారు. దేశ చరిత్రలో ఒక నియోజకవర్గంలో ఇన్ని వందల కోట్లు ఖర్చుచేయటంతో పాటు సెక్రటేరియట్, రాష్ట్ర కేబినెట్ మొత్తాన్ని, పోలీసులను ఇంతగా వినియోగించిన ఎన్నిక బహుశా ఇదే కావచ్చు అన్నారు. ఒక రాష్ట్రానికి మొత్తం ఎన్నికలకు ఖర్చు పెట్టేంత డబ్బు తెలుగుదేశం పార్టీ ఒక్క సీటు కోసం ఖర్చు చేసిందన్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, కార్పొరేషన్‌లోన్లు, పింఛన్లు అంటూ ఎన్నికల కమిషన్ నియమావళికి విరుద్ధంగా శాంక్షన్ ఆర్డర్ స్లిప్‌లను టీడీపీ పంచిందని, సుమారు 13 వేల ఇళ్లకు శాంక్షన్ ఆర్డర్ స్లిప్‌లు అనధికారికంగా పంచారని తెలిపారు. తమకు ఓట్లు వేయకపోతే పింఛన్లు, రేషన్ కార్డులు తొలగిస్తామని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారని దుయ్యబట్టారు. వైఎస్సార్ సీపీకి ఓట్లు వేస్తే ఏడాదిన్నర సంవత్సరం పాటు చంద్రబాబు తమను ఎన్నిబాధలు పెడతారోనని భయపడి టీడీపీకి ఓట్లు వేశారన్నారు.

అది అప్రజాస్వామిక గెలుపు

- ఆ తరహా విజయాలను చూసి బెదిరేది లేదు
- చంద్రబాబుపై ధ్వజమెత్తిన భూమన కరుణాకర్‌రెడ్డి



సాక్షి ప్రతినిధి, తిరుపతి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీకి దక్కింది అప్రజాస్వామిక గెలుపు మాత్రమేనని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. ఈ తరహా విజయాలను చూసి బెదిరిపోవడం, ఢీలా పడటం వంటివి తమకు లేనేలేవని స్పష్టం చేశారు. నంద్యాల ఓటర్లు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే ద్విగుణీకృత ఉత్సాహంతో పార్టీని ముందుకు తీసుకుపోతామని భూమన చెప్పారు. సోమవారం ఉదయం తిరుపతి టీఎంఆర్ కల్యాణ మండపంలో నవరత్నాలసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూమన నంద్యాల ఎన్నికల ఫలితాలపై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలిచేందుకు సీఎం చంద్రబాబు పన్నిన కుట్రలను వివరించారు. నంద్యాల ఎన్నికల్లో అధికార పార్టీ అడ్డదారుల్లో విజయాన్ని దక్కించుకుందన్నారు. రూ. 1,500 కోట్ల ప్రభుత్వ సొమ్మును, రూ. 500 కోట్ల అవినీతి డబ్బును నంద్యాల సెగ్మెంట్‌లో అధికార పార్టీ వెదజల్లిందన్నారు. ఒక వైపు పోలీసులు, మరో వైపు అన్ని విభాగాల అధికార యంత్రాంగంతో బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. రూ. 2వేల నోట్ల కట్టలను లారీలతో తెచ్చి వెదజల్లారని, చంద్రాబాబు దుర్మార్గమైన రాజకీయాన్ని నడిపారని భూమన ధ్వజమెత్తారు.

నంద్యాల సీటు టీడీపీకి

▶ మొదటి పేజీ తరువాయి

మొత్తం 1,73,187 ఓట్లు పోలయ్యాయి. అంటే మొత్తం ఓట్లలో 79.13 శాతం పోలయ్యాయి. ఈ ఓట్లను సోమవారం 19 రౌండ్లలో లెక్కించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన లెక్కింపు ప్రక్రియ మధ్యాహ్నం వరకూ కొనసాగింది. విజయం ఎవరిదనే విషయంలో మాత్రం ఉదయం 11 గంటలకే స్పష్టత వచ్చింది. మొత్తం 19 రౌండ్లలో ఒక్క 16వ రౌండ్ మినహా మిగిలిన అన్ని రౌండ్లలోనూ టీడీపీకి మెజార్టీ వచ్చింది. 16వ రౌండ్‌లో గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామం ఉండటంతో వైఎస్సార్‌సీపీకి 654 ఓట్ల మెజార్టీ లభించింది. మిగిలిన 18 రౌండ్లలో అధికార టీడీపీ అభ్యర్థికే మెజార్టీ దక్కింది. నంద్యాల గ్రామీణ ప్రాంతంతోపాటు నంద్యాల అర్బన్‌లోనూ టీడీపీకి భారీ ఆధిక్యత రాగా, గోస్పాడు మండలంలో మాత్రం మెజార్టీ 2,000 కంటే తక్కువే లభించింది.

నాలుగో స్థానంలో 'నోటా'

నంద్యాల ఉప ఎన్నికలో 'నోటా' ఏకంగా నాలుగో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తర్వాత అత్యధిక ఓట్లు వచ్చింది 'నోటా'కే కావడం విశేషం. కాంగ్రెస్ తరపున బరిలో ఉన్న అబ్దుల్ ఖాదర్‌కు 1,382 ఓట్లు రాగా, నోటాకు 1,231 ఓట్లు లభించాయి. ఇక రాయలసీమ పరిరక్షణ సమితి(ఆర్‌పీఎస్) అభ్యర్థికి పెద్దగా ఓట్లు రాలేదు. మిగిలిన స్వతంత్ర అభ్యర్థుల్లో


రిటర్నింగ్ అధికారి నుంచి డిక్లరేషన్ ఫామ్‌ను అందుకుంటున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి. చిత్రంలో మంత్రి అఖిలప్రియ, భూమా మౌనిక తదితరులు

ఒక్కరికి కూడా 1,000 ఓట్లకు మించి పడలేదు.

టీడీపీకి ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'నంద్యాల ఉప ఎన్నికలో విజయాన్ని అందుకున్న భూమా బ్రహ్మానందరెడ్డికి, ఎన్డీఏ మిత్ర పక్షమైన టీడీపీకి శుభాకాంక్షలు' అని మోదీ సోమవారం ట్వీట్ చేశారు.

బెదిరించి.. ప్రలోభపెట్టి..

- నంద్యాలలో టీడీపీ విజయతీరం చేరిందిలా..
- అభివృద్ధి ఆగిపోతుంది.. పథకాలూ ఆపేస్తాం..
- పింఛన్, రేషన్ రాకపోతే ఎలా బతుకుతారు?
- మరో ఏడాదిన్నర మేమే అధికారంలో ఉంటాం..
- మీకేం కావాలన్నా మేం చేయాల్సిందేనంటూ బెదిరింపులు
- డ్వాక్రా మహిళలను కార్యకర్తలుగా మార్చిన అధికార పార్టీ
- సర్వే బృందాల గూండాయిజం..
- విస్తుపోతున్న రాజకీయ విశ్లేషకులు



సాక్షి ప్రతినిధి, కర్నూలు

నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ విజయానికి.. బెదిరింపులు, ప్రలోభాలతో పాటు అభివృద్ధి ఆగిపోతుందనే ఆందోళన, పింఛన్లు– రేషన్‌కార్డులు తీసేస్తారనే భయం.. ఇలా అనేక కారణాలు దోహదం చేశాయని విశ్లేషకులంటున్నారు. నోటిఫికేషన్ కంటే ముందు హడావుడిగా మొదలుపెట్టిన రోడ్ల విస్తరణ పనులు మధ్యలోనే ఉండటంతో అధికార పార్టీకి ఓటు వేయకపోతే పనులు నిలిపివేస్తారనే భయాన్ని నంద్యాల నియోజకవర్గ ప్రజల్లో కలిగించిందని వారు పేర్కొంటున్నారు. అలాగే సర్వే టీంల పేరుతో 'మీకు వస్తున్న పింఛన్, రేషన్‌కార్డు తీసివేయకుండా ఉండాలంటే టీడీపీకి ఓటు వేయాలి'అని అధికారపార్టీ నేతలు మానసికంగా భయపెట్టే విధంగా గూండాయిజం చేయడంతో ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందారని, ఇవన్నీ అధికారపార్టీకి అనుకూలంగా ఓటేయడానికి ఉపయోగపడ్డాయని విశ్లేషకులంటున్నారు.. ఇక మొత్తం కేబినెట్ నంద్యాలలోనే తిష్టవేసి కులాలు, మతాల వారీగా విడదీసి.. ప్యాకేజీలు ప్రకటించడంతో పాటు అనేక ప్రలోభాలకు గురిచేశారు. ప్రతిపక్ష పార్టీ గెలిస్తే మాత్రం ఈ ఒకటిన్నర సంవత్సర కాలంలో ఏమి చేయగలదు? అనే వాదనను కూడా అధికార పార్టీ కరపత్రాలు వేసి మరీ ప్రచారం సాగించింది. అంతటితో ఆగకుండా ఓటుకు ఇంత రేటు అని నిర్ణయించి అధికారపార్టీ డబ్బు పంపిణీ జరిపింది. డబ్బు పంపిణీ ఏ స్థాయిలో జరిగిందంటే ఓటుకు రూ.2,000 నుంచి రూ.10,000 వరకు పంచారని, పోలింగ్ రోజు చివరి నిమిషం వరకు కూడా ఈ పంపిణీ కొనసాగిందంటే అధికారపార్టీ ఎంత 'జాగ్రత్త'గా వ్యవహరించిందో అర్థమౌతోందని పరిశీలకులంటున్నారు. 'మరో ఏడాదిన్నర పాటు మేమే అధికారంలో ఉంటాం కనుక మీకు ఏం కావాలన్నా మేమే చేయాలి అందువల్ల మీరు మాకు సహకరించాల్సిందే'నంటూ డ్వాక్రా గ్రూపుల మహిళలను అధికారపార్టీ నేతలు బెదిరించారని కూడా అంటున్నారు.

పదే పదే ప్రలోభాలు

వాస్తవానికి నంద్యాల ఉప ఎన్నిక నోటిఫికేషన్ కంటే ముందునుంచే కేబినెట్‌లో సగం మంది మంత్రులు నంద్యాలలో తిష్టవేశారు. కులాలు, మతాల వారీగా సమావేశాలు నిర్వహించారు. అధికారులను అడ్డం పెట్టుకుని మరీ బెదిరింపులకు దిగారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని ఆశ చూపారు. ఎవరికి ఎంతివ్వాలనేది స్పష్టంగా నిర్ణయించి ఆ మేరకు నగదు పంపిణీ చేశారు. ఉదాహరణకు నంద్యాల రూరల్ మండలంలో ఒక సర్పంచ్‌కు ఏకంగా కోటి రూపాయలు అందజేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇక మసీదులు, చర్చిల మరమ్మతుల పేరుతో రూ.30 లక్షలు, రూ.20 లక్షల చొప్పున ఇచ్చారు. నంద్యాల పట్టణంలోని ఒక చర్చికి రూ.కోటి ఇస్తామని స్వయంగా ఓ మంత్రి బహిరంగంగా ప్రకటించడం గమనార్హం. పది ఓట్లు ఉన్న వారికి కూడా లక్షలకు లక్షలు అందజేశారు. రోడ్ల విస్తరణలో స్థలాలు కోల్పోయిన వారిని తమ పార్టీకి ఓటు వేయకపోతే నష్టపరిహారం అందించేది లేదని బెదిరించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు నుంచే తిష్టవేసిన మంత్రులు... నియోజకవర్గం మొత్తం కలియదిరుగుతూ తమకున్న అధికారాలను వినియోగించి అధికారుల ద్వారా ఒత్తిళ్లు తెచ్చారు. పోలింగ్ సమయంలో కూడా పక్కనే ఉన్న నియోజకవర్గంలో తిష్టవేసి మరీ డబ్బు పంపిణీ వ్యవహారాలను పర్యవేక్షించారు. నియోజకవర్గంలో ఉండకూడదన్న ఎన్నికల సంఘం నిబంధనలను బేఖాతరు చేస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా నంద్యాలలోనే తిరుగుతూ డబ్బు పంపిణీ చేపట్టారు. బూత్ స్థాయిలో ఎవరెవరికి ఎన్ని ఓట్లు ఉన్నాయనేది లెక్కలు గడుతూ వారందరినీ కొనుగోలు చేశారు. మాట వినకపోతే బెదిరింపులకు దిగారు. వైఎస్సార్‌సీపీ వెంట నడిచే వారిని సోదాల పేరుతో వేధించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థను మొత్తం నంద్యాలలోనే దించి మరీ బూత్‌ల వారీగా వివరాలు సేకరించి టీడీపీకి అనుకూలంగా లేనివారిని బెదిరించడమో, ప్రలోభపెట్టడమో చేశారు.

సర్వేల పేరుతో బెదిరింపులు

రోడ్ల విస్తరణ పనులు ఆగిపోతాయనే భయాన్ని సృష్టించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పింఛన్, రేషన్‌కట్ అవుతాయంటూ సర్వే టీంలు ఇంటింటికీ తిరుగుతూ గూండాయిజం చేశాయి. సామాన్య ప్రజలలో ఇది తీవ్ర భయాందోళనలు రేకెత్తించింది. ఇతర జిల్లాలకు చెందిన యువకులను, నారాయణ కాలేజీకి చెందిన యువకులను సర్వే పేరుతో తిప్పుతూ... పింఛన్, రేషన్ లబ్ధిదారుల వివరాలతో వారి ఇళ్లకు వెళ్లి మరీ బెదిరింపులకు దిగారు. టీడీపీకి ఓటు వేయాలని పట్టుబట్టారు. ఇక మైనార్టీల్లో శిల్పా మోహన్‌రెడ్డిపై విపరీతంగా విష ప్రచారం చేశారు. ముస్లిం యువతపై రౌడీషీటు తెరిపించారని దుష్ప్రచారం సాగించారు. వీటికితోడు సానుభూతి అంశం కూడా పనిచేసింది. తల్లీ తండ్రి లేని పిల్లలపై పోటీనా అంటూ ముఖ్యమంత్రి స్థాయిలో సానుభూతిని రెచ్చగొట్టి... ఓట్ల రూపంలో మలచుకునే ప్రయత్నం చేశారు. ఈ అంశం కూడా ఉప ఎన్నికల్లో పనిచేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తం మీద అభివృద్ధి ఆగిపోతుందనే ఆందోళన, పింఛన్లు, రేషన్‌కార్డులు తొలగిస్తారనే భయానికి తోడు ఉప ఎన్నికలో ప్రతిపక్ష పార్టీకి ఓటు వేసినా జగన్ సీఎం కాడుకదా అనే భావన అధికార పార్టీ విజయానికి దోహదపడ్డాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అధికార బలంతోనే నంద్యాలలో విజయం

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స



కొత్తపల్లి (పిఠాపురం): నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అధికార బలంతోనే విజయం సాధించిందని, ఓటర్లను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆయన సోమవారం పార్టీ నాయకులతో కలిసి తూర్పు గోదావరి జిల్లా కొత్తపల్లిలో పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి దొరబాబు గృహంలో విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఎన్నికలో కోట్లాది రూపాయలను ఖర్చుపెట్టి అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడి విజయం సాధించారని విమర్శించారు. రోడ్లపై నడవనిచ్చేది లేదని, పింఛన్లు నిలిపివేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముద్రగడ ఉద్యమాన్ని అణచివేసే ధోరణి విడనాడాలన్నారు. సమావేశంలో పార్టీ కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం కో ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, పిఠాపురం నియోజక వర్గ కోఆర్డినేటర్ పెండెం దొరబాబు, రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అది సానుభూతి గెలుపు: తమ్మినేని



శ్రీకాకుళం అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో కాకుండా భూమా దంపతుల సానుభూతితో గెలుపొందిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హైపవర్ కమిటీ సభ్యుడు తమ్మినేని సీతారాం చెప్పారు. శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాలలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అధికార పార్టీ వ్యవహరించిందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడే ఉండి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని దుయ్యబట్టారు. చంద్రబాబు బావమరిది, సినీ నటుడు బాలకృష్ణ స్వయంగా డబ్బులు పంపిణీ చేస్తూ మీడియాకు అడ్డంగా దొరికిపోయారన్నారు. టీడీపీ చేసిన అభివృద్ధితోనే గెలిచామని చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు చెప్పగలరా? అని ప్రశ్నించారు. అలాగైతే వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి ఫిరాయించిన 21 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు సిద్ధపడాలని సవాల్ విసిరారు.

ప్రలోభాల గెలుపు: ఎమ్మెల్యే కంబాల జోగులు



రాజాం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి గెలిచిందని శ్రీకాకుళం జిల్లా రాజాం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. ఆయన రాజాంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. 2009–2014 మధ్య పలు పర్యాయాలు ఉప ఎన్నికలు జరిగిన సందర్భాల్లో అన్ని చోట్లా టీడీపీ ఘోరపరాజయం చవిచూసిందని, చాలా చోట్ల డిపాజిట్లు కూడా రాలేదని గుర్తుచేశారు.

ముగిసిన గ్రూప్ 1 మెయిన్స్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 78 గ్రూప్ 1 కేడర్ పోస్టుల భర్తీ కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించిన మెయిన్స్ పరీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ పరీక్షలు ఈ నెల 17న ప్రారంభమైన సంగతి తెలిసిందే. జనరల్ ఇంగ్లిష్‌తో కలిపి మొత్తం ఆరు పేపర్లలో ఈ పరీక్షలు జరిగాయి. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రాల్లో వీటిని నిర్వహించారు. మొత్తం 3,900 మంది ఈ పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, జనరల్ ఇంగ్లిష్‌కు 2,597 మంది, పేపర్–1కి 2,529 మంది, పేపర్– 2కి 2,473, పేపర్– 3కి 2,437, పేపర్–4కి 2,418, పేపర్–5కి 2,411 మంది హాజరయ్యారని ఏపీపీఎస్సీ కార్యదర్శి వైవీఎస్‌టీ సాయి తెలిపారు.

11 నుంచి సమ్మేటివ్ 1 పరీక్షలు

19 నుంచి దసరా సెలవులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అన్ని యాజమాన్యాల్లోని పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ 1 (త్రైమాసిక) పరీక్షలు సెప్టెంబర్ 11 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు సెప్టెంబర్ 18 వరకు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) డైరెక్టర్ ఎం.వి.రాజ్యలక్ష్మి ప్రొసీడింగ్స్ జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కామన్ ఎగ్జామినేషన్‌గా సమ్మేటివ్–1 జరుగుతుందని వివరించారు. దసరా సెలవులు సెప్టెంబర్ 19 నుంచి 30వ తేదీ వరకు ఉంటాయి. అక్టోబర్ 1 ఆదివారం, అక్టోబర్ 2 గాంధీ జయంతి కావడం వల్ల అక్టోబర్ 3వ తేదీ నుంచి స్కూళ్లు తిరిగి ప్రారంభమవుతాయని తెలిపారు.

కాలిపోతున్నాయ్.. మాడిపోతున్నాయ్!

- ప్రశ్నార్థకమైన ఎల్ఈడీ బల్బుల నాణ్యత
- అధికారిక లెక్కల ప్రకారమే ఇప్పటివరకు కాలిపోయినవి 5 లక్షలపైనే..
- అనధికారిక లెక్కల ప్రకారం పంపిణీ చేసిన వాటిలో సగానికిపైగా కాలిపోయినట్లు అంచనా
- బల్బుల మార్పిడికి దిక్కు లేదు
- ఎల్ఈడీ బల్బుల వైఫల్యానికి కారణాలు చెప్పని పంపిణీ సంస్థలు
- వివరణ ఇవ్వని కాంట్రాక్టు సంస్థలు

సాక్షి, అమరావతి: ఇంధన పొదుపులో భాగంగా విద్యుత్ వినియోగదారులకు పంపిణీ చేస్తున్న ఎల్ఈడీ బల్బుల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. బిగించిన కొన్నిరోజులకే ఇవి కాలిపోతున్నాయి.. ఉన్నట్టుండీ మాడిపోతున్నాయి.. కొన్నిచోట్ల హోల్డర్‌కు అమర్చిన వెంటనే ఫిలమెంట్లు రాలిపోతున్నాయి. తద్వారా ఇంధనం పొదుపు అవడం అటుంచి ఎల్ఈడీ బల్బుల కోసం అయ్యే ఖర్చు పెరిగిపోతోంది. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 5,25,705 ఎల్ఈడీ బల్బులు కాలిపోయాయి. అనధికారికంగా ఈ సంఖ్య భారీగా ఉన్నట్టు సమాచారం. పనిచేయని బల్బుల్ని తీసుకొని, కొత్తవి ఇస్తామని అధికారులు చెబుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా మండల కేంద్రాల్లో కౌంటర్లు తెరిచామంటున్నారు. గ్రామీణ ప్రాంతాలకు మొబైల్ వ్యాన్లు కూడా పంపుతున్నామంటున్నారు. అయితే ఇవేవీ కన్పించట్లేదని స్థానికులంటున్నారు. మండల కేంద్రాల్లో బల్బుల మార్పిడి కేంద్రాలున్నప్పటికీ స్టాక్ ఉండట్లేదు. కాలిపోయిన బల్బుల కోసం ప్రజలు ఒకటి, రెండుసార్లు తిరిగి విసిగిపోయి మానేస్తున్నారు. ఇలాంటివి కచ్చితంగా లెక్కగడితే పంపిణీ చేసిన 2.16 కోట్ల బల్బుల్లో సగానికిపైగా కాలిపోయి ఉండొచ్చనే అంచనాలున్నాయి. అసలు బల్బుల వైఫల్యానికి కారణాలేంటో పంపిణీ సంస్థలు చెప్పలేకపోతున్నాయి. కాంట్రాక్టు సంస్థలూ వివరణ ఇవ్వట్లేదు. అయితే నాణ్యతలేని బల్బులు సరఫరా చేయడమే దీనికి ప్రధాన కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి.

అంతిమంగా భారం ప్రజలపైనే...

ఎల్ఈడీ బల్బులపై మొదట్నుంచీ ఆరోపణలు వస్తున్నాయి. డొమెస్టిక్ ఎఫిసియెంట్ లైటింగ్ ప్రోగ్రామ్ (డెల్ప్) పథకం కింద వీటినందిస్తున్నారు. బల్బులకయ్యే ఖర్చంతా తొలుత కేంద్ర ఇంధన పొదుపు సంస్థ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) భరిస్తుంది. ఈ బల్బులు అమర్చడం వల్ల 30 శాతం మేరకు ఇంధనం పొదుపు అవుతుంది. దీన్ని లెక్కగట్టి పెట్టుబడిని వడ్డీతో సహా డిస్కమ్‌లు తిరిగి ఈఈఎస్ఎల్‌కు చెల్లిస్తాయి. బల్బుల సరఫరాను టెండర్ ద్వారా ప్రైవేటు సంస్థలకే అప్పగిస్తారు. కాంట్రాక్టు సంస్థలే నిర్వహణ కూడా చూస్తాయి. వీటన్నింటినీ కలుపుకుంటే ప్రతి జిల్లాకు ఏటా రూ.5 కోట్ల వరకు ఈఈఎస్ఎల్‌కు చెల్లించాల్సి వస్తోంది. అయితే ఎల్ఈడీ బల్బుల వల్ల ఏ మేరకు ఇంధన పొదుపు అవుతుంది? అనే విషయంలో శాస్త్రీయత కన్పించట్లేదు. థర్డ్‌పార్టీ సర్వే అని ఒకటీ అరా సర్వేలు చేసినా, ఆ వివరాల్ని గోప్యంగా ఉంచారు. తాజా పరిస్థితిని గమనిస్తే ఎల్ఈడీ బల్బులన్నీ కాలిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో అసలు ఇంధన పొదుపు ఎలా సాధ్యమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయినప్పటికీ ఈఈఎస్ఎల్‌కు రూ. కోట్లల్లో చెల్లించాల్సి రావడం, దీన్ని టారిఫ్ రూపంలో విద్యుత్ వినియోగదారులపై రుద్దడమేమిటనే ప్రశ్నలు తెరమీదకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్ఈడీ బల్బుల నాణ్యతపై క్షేత్రస్థాయి దర్యాప్తు చేపట్టాల్సిన అవసరముందని విద్యుత్‌రంగ నిపుణులు అంటున్నారు.



జిల్లాల వారీగా రాలిపోయిన బల్బుల వివరాలివీ...

జిల్లా	రాలిపోయిన బల్బులు
శ్రీకాకుళం	58,914
విజయనగరం	64,019
విశాఖపట్నం	58,046
తూర్పు గోదావరి	56,641
పశ్చిమ గోదావరి	22,329
గుంటూరు	14,448
కృష్ణా	46,620
ప్రకాశం	41,838
నెల్లూరు	38,338
చిత్తూరు	44,259
కర్నూలు	31,751
వైఎస్సార్	32,064
అనంతపురం	16,438
మొత్తం	5,25,705

కనకదుర్గ ఫ్లైఓవర్ ఎప్పటికి పూర్తి చేస్తారు?

- రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ డైరెక్టర్ జనరల్ ప్రశ్న
- 31న పరిశీలనకు రానున్న ఉన్నతాధికారులు

సాక్షి, అమరావతి: ఈ ఏడాది మార్చి నాటికల్లా పూర్తి కావాల్సిన కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణం ఎందుకు ఆలస్యమవుతోందని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ మనోజ్‌కుమార్ అధికారులను ప్రశ్నించారు. ఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సమీక్షించారు. కనకదుర్గ ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల్ని ఈనెల 31న పరిశీలించేందుకు కేంద్ర బృందం వస్తోందని తెలిపారు. కృష్ణా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి రవాణా, ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి సుమితా దావ్రా, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ అధికారి ఎస్‌కే సింగ్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో కొత్తగా మంజూరు చేసిన జాతీయ రహదారుల మరమ్మతులకు రూ.105 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మనోజ్‌కుమార్ తెలిపారు. రాయపూర్–విశాఖపట్నం (ఎన్‌హెచ్–26) నాలుగు లేన్ల రహదారి, విజయనగరం బైపాస్‌కు అవసరమైన భూ సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. సెప్టెంబర్ 15లోగా భూసేకరణ పూర్తి కావాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కత్తిపూడి–ఒంగోలు (ఎన్‌హెచ్–216) రహదారి పనులపై సుమితా దావ్రా సమీక్షించారు.

ప్రభుత్వ భూముల్లో టీడీపీ గద్దల పాగా!

- విశాఖ జిల్లా నక్కపల్లి మండలంలో భారీ కుంభకోణం
- అధికార పార్టీ నేతలే సూత్రధారులు
- 200 ఎకరాలకు సంబంధించిన రికార్డులు ట్యాంపరింగ్
- రూ.కోట్లలో పరిహారం ఇప్పిస్తామంటూ రైతుల పేరిట నమోదు
- నెల్లిపూడిలో రూ.30 లక్షలకుపైగా వసూలు
- తమకే పాపం తెలియదంటున్న రైతులు


టీడీపీ నాయకులే భూ కుంభకోణాలకు పాల్పడ్డారంటూ ఆరోపిస్తున్న బాధితులు

నక్కపల్లి (పాయకరావుపేట): విశాఖ జిల్లా నక్కపల్లి మండలంలో అధికార తెలుగుదేశం పార్టీ నేతల భూకుంభకోణాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతున్నాయి. అమలాపురం, నెల్లిపూడి గ్రామాల్లో దాదాపు 200 ఎకరాలకు సంబంధించి రికార్డులు ట్యాంపరింగ్ అయ్యాయి. నెల్లిపూడిలో 100 ఎకరాలకు సంబంధించి రికార్డులు ట్యాంపరింగ్ జరగడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అక్రమంగా పేర్లు నమోదైన వారందరికీ కలెక్టర్ నోటీసులు జారీచేయడంతో ఈ బాగోతాలు వెలుగులోకి వచ్చాయి. ఈ వ్యవహారంలో తమకేపాపం తెలియదంటూ గ్రామానికి చెందిన రైతులు లబోదిబోమంటూ సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు.

ఒకే గ్రామంలో 100 ఎకరాలకు ఎసరు

నెల్లిపూడిలో దాదాపు 100 ఎకరాల ప్రభుత్వ భూములను టీడీపీ నాయకులు కాజేశారు. స్థానిక అధికారులతో కుమ్మక్కై పట్టాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లు 90 మంది పేరిట ఆ భూములను వెబ్‌ల్యాండ్, 1బీలలో నమోదు చేయించారు. పీసీపీఐఆర్ కోసం ప్రభుత్వం నక్కపల్లి మండలంలో 6,000 ఎకరాలను సేకరిస్తోంది. ఇందులో దాదాపు 2,500 ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. పట్టాలు ఇవ్వకపోయినా ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్నట్లు రికార్డుల్లో ఉంటే ఎకరాకు రూ.12 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో టీడీపీ నాయకులు పరిహారాన్ని నొక్కేయడానికి స్కెచ్ వేశారు. ప్రభుత్వ భూములను రైతుల పేరిట రికార్డుల్లో నమోదు చేశారు. ప్రభుత్వ భూమిని జిరాయితీగా మార్చి పట్టాదారు పాసుపుస్తకాలు కూడా జారీ చేశారు. ఈ వ్యవహారంపై అప్పట్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు, ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సిట్'కు ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ నలుగురు ఎస్‌డీసీలను విచారణకు నియమించారు. వీరిచ్చిన నివేదిక ఆధారంగా రికార్డుల్లో పేర్లు నమోదైన వారందరికీ ఈ నెల 10న నోటీసులు జారీ చేశారు. మీ వద్ద ఉన్న ఆధారాలు తీసుకురావాలి, లేకుంటే రికార్డుల నుంచి పేర్లు తొలగిస్తామని పేర్కొన్నారు. నోటీసులు అందుకున్న రైతులు సోమవారం నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు.


బోడిమెట్ట ప్రాంతంలో అక్రమంగా కాజేసిన భూమి ఇదే

టీడీపీ నేతలే అక్రమాలకు పాల్పడ్డారని, పట్టాలు ఇవ్వకుండానే మీ పేరున పట్టాలు ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదు చేయిస్తామంటూ తమ వద్ద రూ.లక్షలు వసూలు చేశారని చెప్పారు. ప్రభుత్వం నుంచి రూ.కోట్లలో పరిహారం ఇప్పిస్తామంటూ ఆశ చూపారని మండిపడ్డారు. రికార్డుల్లో తమపేర్లు నమోదు చేసి పరువు తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమవద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. నెల్లిపూడిలో దాదాపు 100 ఎకరాలకు సంబంధించి 90 మంది రైతుల నుంచి రూ.30 లక్షలకు పైగా వసూలు చేసినట్లు తెలిసింది. ఇందులో టీడీపీ ముఖ్యనేతలకు సైతం వాటాలు అందినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హైకోర్టుకు రెగ్యులర్ సీజేను నియమించాలి

సీజేఐకు హైకోర్టు సీనియర్ న్యాయవాదుల లేఖ

సాక్షి, న్యూఢిల్లీ: హైదరాబాద్‌లోని ఉమ్మడి హైకోర్టుకు వెంటనే రెగ్యులర్ ప్రాతిపదికన ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాకు సీనియర్ న్యాయవాదులు లేఖ రాశారు. హైకోర్టు సీనియర్ న్యాయవాదులు ఎస్.సత్యంరెడ్డి, ఎస్.రామచంద్రరావు, నిరంజన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ తదితరులు సోమవారం ఈ లేఖను సుప్రీంకోర్టు రిజిస్ట్రార్‌కు ఢిల్లీలో అందజేశారు. హైకోర్టు సీజేగా జస్టిస్ కళ్యాణ్ జ్యోతిసేన్‌గుప్తా రిటైర్డ్ అయి 27 నెలలు కావస్తున్నా ఇప్పటివరకూ రెగ్యులర్ ప్రాతిపదికన ప్రధాన న్యాయమూర్తిని నియమించలేదని, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోనే కార్యకలాపాలు సాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే హైకోర్టుకు కేటాయించిన 61 జడ్జీల పోస్టుల్లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిని కలుపుకొని 27 మంది మాత్రమే ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్నారని, వీరిలో ఇద్దరు జడ్జీలు మరికొన్ని నెలల్లో రిటైర్డ్ కాబోతున్నారని తెలిపారు. దీంతో సుమారు 60 శాతం వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. పోస్టుల భర్తీకి న్యాయవాదులు ఉద్యమాలు చేస్తుండటం వల్ల కోర్టు కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. హైకోర్టు కార్యకలాపాలు సజావుగా సాగేందుకు వెంటనే ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని, ఖాళీ పోస్టులను భర్తీచేసి ప్రతిభావంతులకు ప్రమోషన్లు కల్పించాలని లేఖలో విజ్ఞప్తిచేశారు.

రాజధానిలో 30 ఎకరాలివ్వండి

సీఆర్‌డీఏను కోరిన స్వామినారాయణ్ సంస్థ

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో తమకు 30 ఎకరాలు ఇస్తే ఆధ్యాత్మిక సంస్థను నెలకొల్పుతామని బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ ప్రతినిధులు సీఆర్‌డీఏను కోరారు. సోమవారం విజయవాడలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌తో ఆ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఢిల్లీలోని అక్షర్‌ధామ్ తరహాలో అమరావతిలో కూడా ఆధ్యాత్మిక కేంద్రాన్ని నెలకొల్పుతామని వారు ప్రతిపాదించగా.. పూర్తిస్థాయి ప్రాజెక్టు నివేదిక ఇస్తే పరిశీలిస్తామని శ్రీధర్ హామీ ఇచ్చారు. సమావేశంలో సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ రామమనోహరరావు, ఆర్థికాభివృద్ధి విభాగం డైరెక్టర్ వై.నాగిరెడ్డి, స్వామినారాయణ్ సంస్థ స్థానిక కో–ఆర్డినేటర్ పీయుష్ సేఠ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక కోటి.. ఖరగ్‌పూర్ ఐఐటీ!

- ఈ-పుస్తకాలతో నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు
- ఒకటో తరగతి నుంచి పరిశోధనల వరకు..
- 70కి పైగా భాషలు.. అన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో..

సాక్షి, హైదరాబాద్: ఉద్యోగ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులైనా.. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులైనా.. ఫలానా పుస్తకం దొరకలేదన్న బెంగ అక్కర్లేదు. కాలేజీ లైబ్రరీలో ఒకే పుస్తకం ఉందే.. దాన్ని ఇంకొకరికి ఇచ్చేశారు.. చదువుకోవడం ఎలా.. అనే ఆందోళన కాలేజీ విద్యార్థులకు అసలే అవసరం లేదు.. యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్, రాష్ట్ర సర్వీసు కమిషన్ నిర్వహించే గ్రూప్స్, ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌కు సంబంధించిన రిఫరెన్స్ పుస్తకాలను ఎలా కొనాలనే ఆలోచన వద్దు..

ఇప్పుడు ఒకటో తరగతి నుంచి పరిశోధనలకు అవసరమైన రిఫరెన్స్ పుస్తకాల దాకా అన్నీ ఒకేచోట అందుబాటులో ఉన్నాయి.. ఆన్‌లైన్‌లో చదువుకోవచ్చు.. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. వీడియోలు చూడవచ్చు.. ఆడియో వినవచ్చు.. పీడీఎఫ్ కాపీలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందుకు కావాల్సిందల్లా ఇంటర్నెట్ సదుపాయం. అదొక్కటి ఉంటే ఏ పుస్తకమైనా చదువుకోవచ్చు. సుమారు కోటికిపైగా పుస్తకాలు, ఆర్టికల్స్, రచనలు, వ్యాసాలను ఐఐటీ ఖరగ్‌పూర్ ఆన్‌లైన్‌లో (**httpr://nd.iitkfp.ac.in/**) అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్‌ఆర్‌డీ) సహకారంతో నేషనల్ డిజిటల్ లైబ్రరీని రూపొందించింది.

ఒక్క క్లిక్.. సమస్తం కళ్లముందు!

డిజిటల్ పుస్తకాలు, ఆర్టికల్స్, ఇతర అనేక రూపాల్లో ప్రతి ఒక్కరికీ చదువు, సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఐఐటీ ఖరగ్‌పూర్ వినూత్న ప్రాజెక్టును అందుబాటులోకి తెచ్చింది. ఒకటో తరగతి నుంచి పరిశోధన విద్యార్థి వరకు.. చరిత్ర నుంచి టెక్నాలజీ వరకు అన్ని సబ్జెక్టులు, అన్ని రంగాలకు చెందిన పుస్తకాలను ఒకే దగ్గరకు చేర్చింది. పైసా చెల్లించనవసం లేకుండా విద్యార్థులు ఉచితంగా తీసుకోవచ్చు. సాధారణ గ్రంథాలయాల తరహాలో డిపాజిట్లు అక్కర్లేదు. ఒక్క క్లిక్‌తో కావాల్సిన పుస్తకాన్ని చదువుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశంలోని పలు యూనివర్సిటీలు, పరిశోధన సంస్థలు, ప్రభుత్వ విభాగాలకు చెందిన పుస్తకాలను డిజిటలైజ్ చేసి ఈ డిజిటల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచారు. త్వరలో మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెస్తున్నారు.

రిజిస్ట్రేషన్ సులభం

డిజిటల్ లైబ్రరీలో పుస్తకాలు తీసుకోవడం చాలా సులభం. ఈ–మెయిల్ ఐడీ, చదువుతున్న లేదా చదివిన కోర్సు, వర్సిటీ పేరు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేస్తే చాలు. ఈ వివరాలను నమోదు చేసిన తర్వాత ఈ–మెయిల్ ఐడీకి లింకు వస్తుంది. ఈ లింకుపై క్లిక్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. ఆ తర్వాత ఈ–మెయిల్ ఐడీ, పాస్‌వర్డ్ నమోదు చేసి లైబ్రరీలో లాగిన్ కావచ్చు.



డిజిటల్ లైబ్రరీ ప్రత్యేకతలు

- 70కి పైగా భాషల్లో.. కోటికి పైగా ఈ-పుస్తకాలు
- లక్ష మంది భారతీయ విద్యార్థుల థీసిస్‌లు
- 18 వేలకు పైగా ఉపన్యాసాలు
- 33 వేలకు పైగా పాత ప్రశ్నాపత్రాలు

అందుబాటులో ఉన్న ఫార్మాట్లు..

పీడీఎఫ్, హెచ్‌టీఎల్/ హెచ్‌టీఎంఎల్, ఎంపీ3, ఎంపీ4/ ఎంపీఈజీ4, ఎఫ్ఎల్‌వీ, డాక్యుమెంట్

భాషలు..

తెలుగు, హిందీ, ఇంగ్లిష్, కన్నడ, మలయాళం, తమిళ్, గుజరాతీ తదితరాలు, విదేశీ భాషలు


ఇక చిన్న సంచుల్లో బియ్యం సరఫరా!

- 5, 10 కేజీల బ్యాగుల్లో రేషన్ పంపిణీకి సర్కారు కసరత్తు
- సంచులపై సీఎం ఫొటో ముద్రించే యోచన
- ఇటు ప్రచారం.. అటు రూ. కోట్లు కైంకర్యం

సాక్షి, అమరావతి: ప్రజా పంపిణీ వ్యవస్థలో కొత్తగా 5, 10 కేజీల బ్యాగులు ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రేషన్ షాపుల్లో జరిగే అక్రమాలకు చెక్ పెట్టేందుకు బియ్యంతో కూడిన బ్యాగులు ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టు పాలకులు పైకి చెబుతున్నా దీనివెనుక.. బ్యాగులపై సీఎం చంద్రబాబు ఫోటో ముద్రించడం ద్వారా ఇటు ప్రభుత్వం ప్రచారం పొందడంతో పాటు కమీషన్ల రూపంలో కోట్లు నొక్కేసే ఎత్తుగడ ఉందనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. మరోవైపు తెలుగు తమ్ముళ్లకు 'ఉపాధి' కల్పించినట్టు కూడా అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రతి ఏడాది సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు చంద్రన్న కానుకల పేరిట లబ్ధిదారులకు ఇచ్చే సరుకులను చంద్రబాబు ఫోటో ఉన్న చేతి సంచుల్లో పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఇప్పటికే రూ.50 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు చేశారు. అయితే నాసిరకం బ్యాగులు ఇస్తుండటంతో బియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లేలోపే అవి తెగిపోయి పనికి రాకుండా పోతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. తాజాగా ప్రతి నెలా కార్డుదారులకు పంపిణీ చేసే సబ్సిడీ బియ్యాన్ని 5, 10 కేజీల బ్యాగుల్లో ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రచారానికి ఏ అవకాశాన్నీ వదులుకోకూడదని బాబు భావిస్తున్నారు. ఈ క్రమంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సరుకులను తన ఫొటో ముద్రించిన బ్యాగుల్లో ఇస్తే ప్రతి ఇంటిలో తన ఫోటో కన్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించినట్టు అవుతుందనేది బాబు యోచనగా టీడీపీ నేతలు చెబుతున్నారు. ఒక్కో బ్యాగు తయారీకి రూ.13 నుంచి రూ.15 వరకు ఖర్చు చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ విధంగా రాష్ట్రంలో 1.42 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రతి నెలా బ్యాగుల్లో బియ్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఒక్కో చేతి సంచికి రూ.15 ప్రకారం నెలకు రూ. 21.30 కోట్లు, ఏడాదికి రూ. 255 కోట్లు ఖర్చవుతుంది. అందులో కమీషన్ల రూపంలో సగం మొత్తం తమ జేబుల్లో వేసుకునేలా ప్రభుత్వ నేతలు ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిసింది. అలాగే సంచుల తయారీ కాంట్రాక్టులు తెలుగు తమ్ముళ్లకు అప్పగిస్తే వారికీ ఉపాధి కల్పించినట్టు అవుతుందనే ఉద్దేశంలో ప్రభుత్వం ఉందని అంటున్నారు. పౌరసరఫరాల సంస్థ ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. ఈ దశలో ప్రచారం కోసం సంస్థపై మరింత భారం మోపడం ఎంత వరకు సమంజసమని అధికారవర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

మళ్లీ హైకోర్టుకు ఏపీ ఎన్జీవో భవన వివాదం

- మీటింగ్ హాల్, గదుల తాళాలు ఇవ్వడం లేదు
- కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని దాఖలు చేసిన ఏపీ ఎన్జీవో
- వివరాలు కోరిన హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: ఏపీ ఎన్జీవో సంఘ భవన వివాదం మరోసారి హైకోర్టుకు చేరింది. హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలో ఉన్న సంఘం భవనంలోని మీటింగ్ హాల్, నాలుగు గదులకు భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘం వేసిన తాళాలు తీసి.. వాటిని తమకు అప్పగించాలన్న హైకోర్టు ఆదేశాల్ని ఖాతరు చేయడం లేదని ఏపీ ఎన్జీవో సంఘం కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. అయితే గత ఆదేశాల మేరకు తాము ఏపీ ఎన్జీవోలో సభ్యత్వ చందా చెల్లిస్తామంటే తీసుకోవడం లేదని, తమకు సభ్యత్వం ఇవ్వడం లేదని భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘం హైకోర్టుకు తెలిపింది. ఏపీ ఎన్జీవో సంఘం వేసిన కోర్టు ధిక్కార వ్యాజ్యాన్ని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం సోమవారం విచారించింది. సంఘ భవనంలోని గదులకు భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘం వేసిన తాళాలు తీసి వాటిని తమకు అప్పగించాలని గతంలోని హైకోర్టు ఆదేశాలు అమలు చేయలేదని ఏపీ ఎన్జీవో సంఘం తరపు న్యాయవాది చెప్పారు. తాళాలు ఇచ్చేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని, తాళాల్ని కోర్టుకు కూడా తెచ్చామని, అయితే తమకు సభ్యత్వం ఇవ్వాలన్న గత ఆదేశాల్ని ఏపీ ఎన్జీవో సంఘం పట్టించుకోవడం లేదని భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అనంతరం ధర్మాసనం స్పందిస్తూ.. ఏపీ ఎన్జీవో సంఘ సభ్యత్వం కోరే వారు ఎంత మంది ఉన్నారు, సభ్యత్వ రుసుం ఎంత, సభ్యత్వ బకాయిల వివరాలు, ఎంతమంది సభ్యత్వం చెల్లించేందుకు సిద్ధమో.. వంటి వివరాలు సమర్పించాలని భాగ్యనగర్ తెలంగాణ ఎన్జీవో సంఘాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 30వ తేదీకి వాయిదా వేసింది.

• తెలంగాణ

నేడు తెలంగాణ ఎంబీబీఎస్ స్పాట్ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న 'ఎ'కేటగిరీ ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి మంగళవారం మాప్–అప్ (స్పాట్) కౌన్సెలింగ్ జరగనుంది. ఇందుకోసం వెబ్ ఆప్షన్లకు అవకాశమిస్తున్నట్లు సోమవారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో కాళోజీ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఆగస్టు 29న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలని సూచించింది. స్పాట్ కౌన్సెలింగ్‌కు అర్హులైన వారి మెరిట్ జాబితాను వర్సిటీ వెబ్‌సైట్‌లో అధికారులు పొందుపరిచారు. గత రెండు కౌన్సెలింగ్‌లలో సీటు పొంది. జాయిన్ కాని వారికి ఈ కౌన్సెలింగ్‌లో అవకాశం ఉండదు. ఇప్పటికే బీడీఎస్ సీటు పొందిన వారు మాత్రం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. కాగా, ఇతర రాష్ట్రాల్లో సీటు పొంది తాజాగా ఇక్కడి కాలేజీల్లో వెబ్ ఆప్షను ఇస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఎంసీఐకి నివేదిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

'సి'కేటగిరీలో 50 ఖాళీ: తెలంగాణలోని ప్రైవేటు, ప్రైవేటు మైనార్టీ కాలేజీల్లో 'బి'కేటగిరీ సీట్లు పూర్తిగా భర్తీ కాగా, 'సి'కేటగిరీలో 50 సీట్లు మిగిలాయి. అన్ని కేటగిరీల ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి ఆగస్టు 31లోపు అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని భారత వైద్య మండలి (ఎంసీఐ) నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 'బి'కేటగిరీలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసుకునే అవకాశాన్ని కాళోజీ వర్సిటీ ప్రైవేటు కాలేజీలకు ఇచ్చింది. కాగా, రెండో కౌన్సెలింగ్ తర్వాత ఖాళీగా ఉన్న 'ఎ'కేటగిరీ బీడీఎస్ సీట్ల భర్తీకి సెప్టెంబర్ 3 లేదా 4 తేదీల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వర్సిటీ తెలిపింది.

డాక్టర్ ఏబీఎన్ రావు కన్నుమూత

ఆస్ట్రేలియాలోనే నేడు అంత్యక్రియలు • 'ఈఎన్‌టీ'వ్యవస్థాపకుడిగా సేవలు


ఏబీఎన్ రావు (ఫైల్)

సాక్షి, హైదరాబాద్: సుప్రసిద్ధ ఈఎన్‌టీ వైద్య నిపుణుడు, కోఠీ ఈఎన్‌టీ వ్యవస్థాపక సూపరింటెండెంట్ ప్రొఫెసర్ అక్కినేపల్లి బద్రి నారాయణరావు (94) సోమవారం ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో కన్నుమూశారు. ఆయనకు భార్య నోరా, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మంగళవారం మెల్‌బోర్న్‌లోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఏబీఎన్ రావు సోదరుడు యాదగిరిరావు తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప ఈఎన్‌టీ వైద్య నిపుణుడిగా పేరొందిన డాక్టర్ ఏబీఎన్ రావు స్వస్థలం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, డాక్టర్ రాజ్ బహదూర్‌గౌర్ తదితరులతో కలసి చదువుకున్న ఆయన నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు సన్నిహితుడు. వారి కుటుంబానికి ఆయనే వైద్య సేవలందజేసేవారు. కోఠీ ఈఎన్‌టీ వ్యవస్థాపకుడిగా, మొట్టమొదటి సూపరింటెండెంట్‌గా పని చేశారు. ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, సరోజినీదేవి ఐ అండ్ ఈఎన్‌టీ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా కూడా సేవలందించారు. హైదరాబాద్‌తో పాటు బ్రిటన్, ఆస్ట్రేలియాలో వైద్యసేవలను అందజేశారు. అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ సహా అనేక మంది ప్రముఖులు వైద్యం కోసం డాక్టర్ రావును సంప్రదించేవారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయన శిష్యులు ప్రముఖ ఈఎన్‌టీ వైద్య నిపుణులుగా కొనసాగుతున్నారు. సీనియర్ స్పెషలిస్టుగా అవార్డును అందజేస్తూ బ్రిటన్ ప్రభుత్వం ఆయనను సముచితంగా గౌరవించింది. ఆస్ట్రేలియాలోని రాయల్ డార్విన్ ఆసుపత్రి 1996లో ఆయనకు 'డార్విన్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్'అవార్డును అందజేసింది.

ఆయన కోసమే ఈఎన్‌టీ...

విదేశాలకు వెళ్లాలనుకున్న డాక్టర్ ఏబీఎన్ రావును అప్పటి నిజాం ప్రభుత్వం వారించింది. ఆయన సేవలను హైదరాబాద్ ప్రజలకు ఎంతో అవసరమని అప్పటి మంత్రి మీర్ నవాజ్ జంగ్ గుర్తించారు. ఆయనను హైదరాబాద్‌లో కొనసాగించేందుకే ఈఎన్‌టీ ఆసుపత్రిని స్థాపించారు. ఈఎన్‌టీ వైద్యానికి అపారమైన పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. అనతి కాలంలోనే ఆసుపత్రి చాలా అభివృద్ధి చెంది అనేక రకాల సేవలను విస్తరించింది. 20 ఏళ్ల క్రితం ఆయన ఆస్ట్రేలియాకు వెళ్లి స్థిరపడ్డారు. ఆయన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం డాక్టర్ ఏబీఎన్ రావు స్మారక గోల్డ్‌మెడల్‌ను ప్రవేశపెట్టింది. మాసాబ్‌ట్యాంక్ శాంతినగర్‌లోని ఆయన ఇంటి వద్ద రెండేళ్ల క్రితం వరకూ వైద్యం చేసేవారు. ఇందుకోసం ఆయన ఆస్ట్రేలియా నుంచి క్రమం తప్పకుండా హైదరాబాద్‌కు వచ్చేవారు.

12 పట్టణాల్లో చెత్త నుంచి విద్యుత్ తయారీ కేంద్రాలు

డాక్టర్ సీఎల్ వెంకటరావు



నరసాపురం: చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే కేంద్రాలను రాష్ట్రంలోని 12 పట్టణాల్లో నెలకొల్పుతున్నట్టు స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకటరావు తెలిపారు. సోమవారం నరసాపురం వచ్చిన ఆయన మునిసిపల్ చైర్‌పర్సన్ పసుపులేటి రత్నమాల నివాసంలో విలేకరులతో మాట్లాడారు. తాడేపల్లిగూడెంతో పాటుగా విశాఖపట్నం, విజయనగరం, రాజమండ్రి, గుంటూరు, గుడివాడ, ఒంగోలు, నెల్లూరు, అనంతపురం, కడప, తిరుపతి, కర్నూలు ప్రాంతాల్లో ప్లాంట్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తాడేపల్లిగూడెం, గుంటూరు, తిరుపతిలో నిర్మాణాలు సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో సేకరించే చెత్తను ఈ ప్లాంట్స్‌కు తరలించి, తద్వారా వచ్చే విద్యుత్‌ను ప్లాంట్స్ నిర్వాహకులే గ్రిడ్స్‌కు అమ్ముకునేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర మిషన్‌కు ఏడాదికి రూ.2 వేల కోట్లు ప్రభుత్వం కేటాయిస్తుందని, ఇందులో 75శాతం కేంద్రం, 25శాతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.

నరసాపురంలో మలవ్యర్థ శుద్ధి కేంద్రం

దేశంలోనే మొదటిగా రూ.1.20 కోట్లతో నరసాపురంలో మలవ్యర్థ శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నట్టు చెప్పారు. నవంబర్‌లో దీనిని వినియోగంలోకి తెస్తామని తెలిపారు. మలవ్యర్థాలను, ఘన, ద్రవ వ్యర్థాలను వేర్వేరుగా ఇక్కడ అధునాతన పద్ధతుల్లో శుద్ధి చేస్తారని చెప్పారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ బీవీ రమణ, ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌చారి, మాలినీరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అధికారానిదే 'ఉప' హవా



▶ మొదటి పేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్‌లో 11 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు జరగగా.. అధికార సమాజ్‌వాదీ పార్టీ ఏకంగా 9 సీట్లను గెలుపొందింది. ఈ అన్ని స్థానాలూ అప్పుడు ఆ రాష్ట్రంలో విపక్షంలో ఉన్న బీజేపీ, దాని మిత్రపక్షాలే కావడం గమనార్హం. కానీ 2017లో జరిగిన సాధారణ ఎన్నికలకు వచ్చే సరికి అఖిలేశ్ ఆధ్వర్యంలోని సమాజ్‌వాదీ పార్టీ దారుణంగా ఓటమి పాలైంది. ఇక ప్రత్యేక పరిస్థితులు, డిమాండ్లతో ఉప ఎన్నికలు వచ్చినప్పుడు విపక్షంలో ఉన్న పార్టీలు ఎక్కువ సంఖ్యలో సీట్లు గెలుచుకున్నా.. తర్వాతి సాధారణ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ వరుసగా విజయం సాధిస్తూ వచ్చినా.. సాధారణ ఎన్నికల్లో మాత్రం గెలుపొందలేకపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012లో జరిగిన ఉప ఎన్నికలలో విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకంగా 15 స్థానాల్లో గెలుపొందింది. కానీ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైంది.

సానుకూలతలన్నీ అధికార పక్షానికే..!

మొత్తంగా చూస్తే మాత్రం దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికలలో అధికారపక్షాలే ఎక్కువగా విజయం సాధించాయి. 2014 జనవరి నుంచి ఇప్పటిదాకా పరిశీలిస్తే.. దేశంలో 134 ఉప ఎన్నికలు జరగ్గా 95 చోట్ల అధికారపక్షమే గెలిచింది. అంటే దాదాపు 70 శాతానికిపైగా స్థానాల్లో అధికారపక్షాలే విజయం సాధించాయి. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. ఉప ఎన్నికలు అంటే సాధారణ ఎన్నికలకు సంబంధం లేకుండా, దాదాపుగా ప్రభుత్వం మార్పు జరిగే అవకాశమేమీ లేకుండా జరుగుతాయి. అంతేగాకుండా అధికారపక్షాలు నయానో, భయానో తమ అభ్యర్థికి ఓట్లు పడే పరిస్థితిని కల్పిస్తుంటాయి. పోలీసులను, ఇతర ప్రభుత్వ విభాగాలను ఉపయోగించుకుని విపక్షాల నేతలు, కార్యకర్తలను తమ దారికి తెచ్చుకోవడం.. అధికారపక్షానికి ఓటేయకపోతే సదరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిలిపేస్తామన్న దిశగా హెచ్చరికలు చేయడం జరుగుతుంటాయి. దీంతో ఎలాగూ రాష్ట్రంలో ప్రభుత్వం మారదు కాబట్టి.. అధికారపక్షానికి కోపం తెప్పించడం ఎందుకన్న ధోరణితో ఓటర్లు వ్యవహరించే అవకాశాలు ఎక్కువ. ఇక అధికారపక్షాలకు ఉన్న మరో సానుకూలాంశం.. అప్పటికప్పుడు ప్రాజెక్టులు, పథకాలను ప్రకటించి జనాన్ని తమవైపునకు తిప్పుకోవడం. అవసరమైతే వెంటవెంటనే శంకుస్థాపనలు చేయడం కూడా అందులో భాగమే.

అన్ని వనరులనూ ఉపయోగించుకుని..

సాధారణంగానే అధికారపక్షానికి ఆర్థిక, అంగబలాలు ఎక్కువగా ఉంటాయి. ఉప ఎన్నికలు జరిగే కొద్ది నియోజకవర్గాల్లోనే ఆ వనరులన్నింటినీ కేంద్రీకరించడం, నేరుగా ముఖ్యమంత్రి, మంత్రులు ప్రచారం చేస్తూ హామీలు గుప్పించడం కూడా ఓటర్లపై ప్రభావం చూపుతుంటుంది. దీనికితోడు డబ్బు, ఇతర 'బహుమతు'లతో ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశం అధికారపక్షాలకే ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల మధ్య సహజంగానే అధికారపక్షాలు ఉప ఎన్నికల్లో గెలుపొందుతుంటాయి. 2008లో తెలంగాణ సెంటిమెంటును బలపర్చడానికి 16 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. దాంతో వచ్చిన ఉప ఎన్నికల్లో ఏడుగురే నెగ్గారు. జనంలో సెంటిమెంటు బలంగా ఉన్నా.. అప్పటి అధికార పార్టీ కాంగ్రెస్ ఐదు స్థానాల్లో నెగ్గింది. తమిళనాడులో 1980 నుంచి 2012 వరకు తీసుకుంటే మొత్తం 44 ఉప ఎన్నికలు జరిగితే... ఎనిమిదింటిలో మాత్రమే విపక్షాలు గెలిచాయి. మిగతా 36 స్థానాల్లో అధికారపక్షమే నెగ్గింది. సోమవారం మూడు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరగగా... గోవాలో పనాజీ, వాల్పోయి స్థానాల్లో అధికార బీజేపీ, ఢిల్లీలోని బవానా నియోజకవర్గంలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో అధికార టీడీపీ నెగ్గాయి.

సాధారణ ఎన్నికల్లో మారే పరిస్థితి

అధికారపక్షానికి ఎన్ని సానుకూలతలున్నా.. ఎన్ని తాయిలాలూ చూపించినా.. సాధారణ ఎన్నికలకు వచ్చేసరికి పరిస్థితులు మారిపోతుంటాయి. ప్రజలు మాత్రం తాము కోరుకున్న పార్టీకే ఓటేస్తారు. ప్రభుత్వంపై సహజంగా వచ్చే వ్యతిరేకత, అధికారపక్ష ఒంటెత్తు పోకడలకు చెక్ పెట్టే అవకాశం, ప్రభుత్వం మారిపోయి తాము కోరుకున్న పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం, విపక్షాలు కూడా తమ శక్తులన్నీ ఒడ్డి పోరాడడం వంటివి ఇందుకు కారణమవుతాయి.

2014 నుంచి ఉప ఎన్నికలు, ఫలితాలు..

➤ 2014లో ఏకంగా 65 స్థానాల్లో ఉప ఎన్నికలు జరిగాయి. ఆ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో చాలామంది ఎమ్మెల్యేలు ఎంపీలుగా గెలవడంతో సీట్లు ఖాళీ అయి.. ఉప ఎన్నికలు వచ్చాయి. ఈ 65 స్థానాల్లో 44 చోట్ల ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలే నెగ్గాయి. 21 చోట్ల విపక్షాలు గెలిచాయి.

➤ 2015లో 23 స్థానాల్లో ఉప ఎన్నికలు జరగగా.. 18 స్థానాల్లో అధికారపక్షమే నెగ్గింది. 5 స్థానాల్లో విపక్షాలు గెలిచాయి.

➤ 2016లో 24 అసెంబ్లీ స్థానాలు, నాలుగు లోక్‌సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ 28 స్థానాల్లో 21 చోట్ల అధికార పక్షమే నెగ్గింది. అంటే 75 శాతం అధికారపక్షానిదే విజయం. ఏడుచోట్ల విపక్షాలు నెగ్గాయి. అధికారపక్షాలు నెగ్గిన 21 స్థానాల్లో ఐదుసీట్లు ఇతర పార్టీల నుంచి గెల్చుకున్నవి కావడం గమనార్హం. తెలంగాణలోని పాలేరు, నారాయణ్‌ఖేడ్ అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్‌వికాగా.. ఉప ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ వాటిని కైవసం చేసుకుంది. అలాగే త్రిపురలోని బర్జాలా, గుజరాత్‌లోని తలాలా, మధ్యప్రదేశ్‌లోని మైహర్, కర్ణాటకలోని బీదర్‌లలో విపక్షాల సీట్లను అధికారంలో ఉన్న పార్టీలు గెల్చుకున్నాయి.

➤ ఈ ఏడాది(2017)లో ఇప్పటివరకు ఢిల్లీతోపాటు 12 రాష్ట్రాల్లో కలిపి.. రెండు లోక్‌సభ సీట్లు, 16 శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఆయా రాష్ట్రాల పాలకపక్షాలే అత్యధిక సీట్లు కైవసం చేసుకున్నాయి. గోవా, నాగాలాండ్, ఢిల్లీ, సిక్కిం, జార్ఖండ్, మధ్యప్రదేశ్, అసోం, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 16 అసెంబ్లీ సీట్లకుగాను.. పాలకపక్షాలు 12 సీట్లు గెల్చుకున్నాయి. ప్రతిపక్షాలకు నాలుగు స్థానాలు మాత్రమే దక్కాయి. జమ్మూ కశ్మీర్, కేరళలోని ఒక్కో లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మాత్రం ప్రతిపక్షాలు గెలిచాయి.

పాదయాత్రతో సత్తా చూపించాం

- సీఎం సవాల్‌కు పాదయాత్ర కనువిప్పు
- నంద్యాల ఉప ఎన్నికలో ధనప్రవాహం
- మీడియాతో కాపు ఉద్యమనేత ముద్రగడ


కిర్లంపూడిలో మీడియాతో మాట్లాడుతున్న ముద్రగడ, కాపునేతలు

జగ్గంపేట : 'పాదయాత్ర ద్వారా కాపుల సత్తా చూపాం. మీ సవాల్‌కు పాదయాత్రతో కనువిప్పు కలిగించా'మని ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి కాపు ఉద్యమ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలోని తన నివాసంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదయాత్రపై హేళన చేశారని, దీనిపై సర్కార్‌కు బొప్పి కట్టేలా ఐదారు కిలోమీటర్ల మేర యాత్ర చేపట్టి సత్తా చాటామన్నారు. ఎవరికీ లేని ఆంక్షలను మాపై విధించి నేరగాళ్లుగా, సంఘ విద్రోహులుగా, అంతర్జాతీయ నేరగాళ్లుగా తమను చిత్రీకరిస్తున్నారని ముద్రగడ ఆవేదన వ్యక్తంచేశారు.

ఇంటెలిజెన్స్ బాస్‌దే వైఫల్యం

పాదయాత్ర చేపట్టడంతో డీఎస్పీ, సీఐ, ఎస్సైలను బలిపశువులను చేయాలని చూస్తున్నారని, వారి వైఫల్యం లేదని, మొత్తం మీ ఇంటెలిజెన్స్ బాస్ వైఫల్యమేనన్నారు. ఆయనపైనే ముందుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం నాటి పాదయాత్రకు కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అన్నీ తానేనని, ఇందుకు కారణం చంద్రబాబేనన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మంజునాథ కమిషన్ ఏర్పడి దాదాపు 20 నెలలు అవుతోందని, పల్స్ సర్వేకు ఉపక్రమించి ఏడాది అవుతోందని, అయినా కనీసం నివేదిక కూడా తెప్పించుకోలేని దుస్థితిలో సీఎం ఉన్నారని ముద్రగడ ఎద్దేవా చేశారు. ఎంతసేపూ పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలు, వాటి పేమెంట్ల గురించే సీఎం ధ్యాస అని విమర్శించారు. 'పాదయాత్ర గురించి మూడు నెలల ముందే తెలియజేశాను. తరువాత రూట్‌ను నేనే స్వయంగా తెలియబరిచాను. ఇది చాలదా? అనుమతిలేదని పదేపదే చెబుతూ పోలీసులతో అడ్డగించి అవమానపరుస్తున్నారు' అని ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీని ఎప్పటికి నెరవేర్చుతారో చెప్పాలని, లేకుంటే పాదయాత్రకు అనుమతివ్వాలని, అలా కాని పక్షంలో జైలులో పెట్టాలని ముద్రగడ డిమాండ్ చేశారు.

డీజీపీ... దిగజారకండి!

డీజీపీ వ్యవహరిస్తున్న తీరుపై కూడా ముద్రగడ ఆగ్రహం వ్యక్తంచేశారు. డీజీపీ వ్యవహార శైలి బాధగా ఉందని, తమ జాతిపై లాఠీచార్జి చేయిస్తారా అని ప్రశ్నించారు. ఉద్యోగం కొనసాగించుకునేందుకు దిగజారవద్దని ముద్రగడ హితవు పలికారు. 'కిర్లంపూడిలో మీ సిబ్బంది వసతి, తిండిలేక అవస్థలుపడుతున్నారు. దీనిపై మీరు ప్రశ్నించండి' అని డీజీపీకి సూచించారు. కాగా, పాదయాత్ర తదుపరి కార్యాచరణపై ఈనెల 30న కాపు జేఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుని ప్రకటిస్తామన్నారు. ఇందుకోసం పాదయాత్రకు తాత్కాలికంగా రెండు రోజులు విరామం ప్రకటించామన్నారు. నంద్యాల ఉపఎన్నికపై మాట్లాడుతూ... అక్కడ విచ్చలవిడిగా నోట్లు పంచారని, అధికార దుర్వినియోగం బాగా జరిగిందన్నారు. ఉప ఎన్నిక ప్రభావం 2019 సాధారణ ఎన్నికల్లో ఉండదన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, గౌతు స్వామి, జీవీ రమణ, మలకల సత్తిబాబు, చక్కపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో భారీ బందోబస్తు

ఆదివారం నాటి ఘటనతో పోలీసులు కిర్లంపూడిలో గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ముద్రగడ నివాసానికి ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. ఉదయం జగపతినగరం సర్పంచి పెంటకోట నాగబాబు, జేఏసీ నాయకుడు జీవీ రమణలను అడ్డుకోవడంతో వారు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తంచేయడంతో పోలీసులు లోపలికి అనుమతిచ్చారు. గ్రామంలో అన్ని కూడళ్లలో నిఘాను పెంచారు. కిర్లంపూడి వైపు సమూహంగా కాపులను అనుమతించడంలేదు. సోమవారం సాయంత్రం ముద్రగడ వియ్యంకుడు తునికి చెందిన నరిశే శివాజీ, రామచంద్రపురానికి చెందిన తుమ్మలపల్లి రమేష్ తదితరులు కలిసి మద్దతు తెలిపారు.

అనుబంధ కంపెనీల్లోకి
రూ.600 కోట్లు

- అగ్రిగోల్డ్ దురుద్దేశపూర్వకంగా మళ్లించిందన్న హైకోర్టు
- డిపాజిటర్ల క్షోభను విస్మరించం..
- న్యాయస్థానాలు కళ్లు మూసుకొని ఉండవు
- ఆర్థిక నేరాలు ప్రమాదకరమైనవి.. కుటుంబాల ఉసురు తీస్తాయి
- అగ్రిగోల్డ్ డైరెక్టర్ బానోజీరావుకు ముందస్తు బెయిల్ నిరాకరణ



సాక్షి, హైదరాబాద్: ఆర్థిక నేరం అత్యంత ప్రమాదకరమైందని, కుటుంబాల ఉసురు తీస్తాయని ఉమ్మడి హైకోర్టు పేర్కొంది. అగ్రిగోల్డ్ యాజమాన్యం దాదాపు రూ.600 కోట్లను తన అనుబంధ కంపెనీలకు బదలాయించిందనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని తెలిపింది. దురుద్దేశపూర్వకంగా, నిబంధనలకు విరుద్ధంగా ఈ మళ్లింపు జరిగిందని తేల్చింది. అగ్రిగోల్డ్ యాజమాన్యానికి డిపాజిట్ల రూపంలో రూ.కోట్ల చెల్లించిన మధ్య, దిగువ తరగతి ప్రజలు అనుభవిస్తున్న క్షోభను న్యాయస్థానాలు విస్మరించబోవని స్పష్టం చేసింది. ఈ విషయంలో న్యాయస్థానాలు కళ్లు మూసుకుని ఉండవంటూ వ్యాఖ్యానించింది. కార్పొరేట్ చట్టాలను అడ్డం పెట్టుకుని అమాయకుల నుంచి డబ్బు వసూలు చేసిన వ్యక్తులు.. సీఆర్‌పీసీ సెక్షన్ 438(బెయిల్) కింద రక్షణ పొందుదామనుకుంటే అది కుదరని తేల్చిచెప్పింది. ఇలాంటి కేసుల్లో నేరం జరిగిన తీరు తెన్నులు తెలుసుకునేందుకు నిందితుడిని విచారించడం తప్పనిసరని స్పష్టం చేసింది. ఈ కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అగ్రిగోల్డ్, దాని అనుబంధ కంపెనీలకు డైరెక్టర్‌గా, వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎం.బానోజీరావుకు ముందస్తు బెయిల్ నిరాకరిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ తాళ్లూరి సునీల్ చౌదరి ఇటీవల తీర్పు వెలువరించారు.

పిటిషనర్ ఉద్దేశమేంటో అర్థమవుతోంది..

ఏపీ, తెలంగాణలో నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ బానోజీరావు హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిని జస్టిస్ సునీల్ చౌదరి ఇటీవల విచారించారు. కంపెనీతో తనకు ఎటువంటి సంబంధం లేదని, తాను కేవలం ఓ ఉద్యోగిని మాత్రమేనన్న బానోజీరావు వాదనను ఈ సందర్భంగా న్యాయమూర్తి తోసిపుచ్చారు. బానోజీరావు అగ్రిగోల్డ్‌తో పాటు 13 అనుబంధ కంపెనీల్లో డైరెక్టర్‌గా, వైస్ చైర్మన్‌గా ఉన్నారంటూ ఇరు రాష్ట్రాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమర్పించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకున్నారు. 32.02 లక్షల మంది నుంచి రూ.6,300 కోట్లు వసూలు చేయడాన్ని చూస్తేనే పిటిషనర్ ఉద్దేశమేంటో స్పష్టంగా అర్థమవుతోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. 'డైరెక్టర్లే సంస్థకు, ఇతరులకు మధ్య వారధిలా వ్యవహరిస్తుంటారు. ఈ కేసులో అగ్రిగోల్డ్ కంపెనీ వసూలు చేసిన భారీ మొత్తంతో పాటు.. దానిని తిరిగి చెల్లించకపోవడంపై దర్యాప్తు సంస్థకు అందిన 1.19 లక్షల ఫిర్యాదులను చూస్తుంటే డిపాజిటర్లను ఏ స్థాయిలో ప్రలోభపెట్టారో సులభంగా చెప్పవచ్చు. పిటిషనర్ ఉద్దేశమేమిటో స్పష్టంగా తెలుస్తోంది. డిపాజిట్ల వసూలులో పిటిషనర్ పాత్ర ఉందనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయి. ఎఫ్ఐఆర్‌లో తన పేరు లేదు కనుక ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని పిటిషనర్ కోరుతున్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేనంత మాత్రాన ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఎక్కడా లేదు..' అని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

కృష్ణాలో ఎగువన
పెరిగిన ప్రవాహాలు

ఆల్మట్టికి 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



సాక్షి, హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు ఇన్‌ఫ్లో పెరిగింది. కర్ణాటకలోని ఆల్మట్టిలోకి సోమవారం 20,792 క్యూసెక్కులు, నారాయణపూర్‌లోకి 10 వేల క్యూసెక్కుల మేర ప్రవాహం వస్తోంది. ఎగువ ప్రవాహాలను దృష్టిలో పెట్టుకొని ఆల్మట్టి నుంచి దిగువ నారాయణపూర్‌కు 11వేల క్యూసెక్కులు వదులుతుండగా, నారాయణపూర్ నుంచి 10వేల క్యూసెక్కులు కాల్వలకు వదులుతున్నారు. అయితే ఎగువన ప్రాజెక్టులు పూర్తి నిల్వలతో ఉన్నప్పటికీ దిగువకు చుక్క నీరు వదలడంలేదు. దీంతో రాష్ట్ర ప్రాజెక్టుల్లోకి పెద్దగా ప్రవాహాలు లేవు. స్థానికంగా కురుస్తున్న వర్షాల కారణంగా జూరాలకు 2,546 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఇందులో 1,950 క్యూసెక్కుల నీటిని కాల్వలకు వదులుతున్నారు. ఇక శ్రీశైలానికి 1,187 క్యూసెక్కుల మేర ప్రవాహం ఉన్నా, సాగర్‌కు మాత్రం చుక్క నీరు కూడా రావడం లేదు. దీంతో ప్రాజెక్టు మట్టం 500 అడుగుల కనిష్టానికి పడిపోయింది. ఇక గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీకి స్థిరంగా ప్రవాహాలు వస్తున్నాయి. ఎస్సారెస్పీకి 17,642 క్యూసెక్కులు, సింగూరుకి 7,093 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఎల్లంపల్లిలోకి సైతం 8,410 క్యూసెక్కుల ప్రవాహాలు కొనసాగుతున్నాయి.

ప్రాజెక్టుల్లో ప్రవాహాలు ఇలా

ప్రాజెక్టు	వాస్తవ నిల్వ	ప్రస్తుత నిల్వ	ఇన్‌ఫ్లో
జూరాల	9.6	6.03	2,546
సాగర్	312	115.31	0
శ్రీశైలం	215.8	21.75	1,167
ఆల్మట్టి	129.72	123.67	20,792
నారాయణపూర్	37.6	33.51	9,868

(నిల్వ ..టీఎంసీల్లో, ఇన్‌ఫ్లో ..క్యూసెక్కుల్లో)

పోల్ మేనేజ్‌మెంట్ చేయలేదు

మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

సాక్షి, అమరావతి: నంద్యాల ఉప ఎన్నికలో తాను పోల్ మేనేజ్‌మెంట్ చేయలేదని, విశ్వసనీయతను చూసి జనం ఓటేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఈ విజయం తెలుగుదేశం పార్టీకి మంచి శక్తినిచ్చిందని, నంద్యాల ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టారని చెప్పారు. నంద్యాల ఎన్నిక ఫలితం అనంతరం ఆయన మంత్రులతో కలసి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నంద్యాల అభివృద్ధిని చూసే ప్రజలు టీడీపీకి ఓటేశారని అన్నారు. నంద్యాల నియోజకవర్గానికి ఓ ప్రాధాన్యత ఉందని, ఒక రాష్ట్రపతిని, ఒక ప్రధానిని అందించిన నియోజకవర్గమన్నారు. భవిష్యత్‌లో నంద్యాలను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నంద్యాల ఎన్నికల విషయంలో ఎన్నికల కమిషన్ కూడా పక్షపాతంగా వ్యవహరించిందని, ఇరుపక్షాలను సమానంగా చూడలేదని చెప్పారు. ప్రతిపక్ష నేత పదమూడు రోజులు నంద్యాలలో ఉండి ఓటర్లను భయపెట్టారని, ప్రలోభాలకు గురిచేశారని, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేశారని.. వాటికి ప్రజలు లొంగకుండా తమ పార్టీకి ఓటు వేశారని పేర్కొన్నారు. భూమా నాగిరెడ్డి చాలా మంచివారని, చనిపోయే ముందురోజు కూడా వచ్చి తనను నియోజక అభివృద్ధికి సాయం చేయాలని అడిగారని వెల్లడించారు. భూమా బ్రహ్మానందరెడ్డి యువకుడని, అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిగా ఉంటారని అభిప్రాయపడ్డారు. తనకు ఇలాంటి ఎన్నికలు కొత్త కాదని, ఎన్నో ఎన్నికలు చూశానని, ప్రతిపక్ష పార్టీకే కొత్త అని, అందుకే తత్తరపాటుకు గురయ్యారని చెప్పారు. తనకు పదే పదే ఎన్నికలు రావడం ఇష్టం లేదని, తరచూ ఎన్నికలు వస్తుంటే అభివృద్ధి కుంటుపడుతుందని, అందుకే జమిలి ఎన్నికలు నిర్వహించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఒక ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష నేత చేసిన వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. తాను రాజకీయాల్లో ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ లాంటి పెద్ద పెద్ద వాళ్లతో పోరాటం చేశానని చెప్పారు.

పట్టిసీమ లేకుంటే అతలాకుతలమే

ప్రస్తుత పరిస్థితుల్లో పట్టిసీమ ప్రాజెక్టు లేకపోయుంటే పరిస్థితి అతలాకుతలం అయ్యేదని, పట్టిసీమ నీళ్లను తెచ్చి వేలాది ఎకరాల పంటలను కాపాడగలిగామని చెప్పారు. ఇప్పటికే రైతులకు రూ. 1,700 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని, రూ. 24 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రూ. 13 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశామని, రేషన్ షాపులో ఐదు కేజీల బియ్యం ఇస్తున్నామని, ప్రతి నెలా స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నామని చంద్రబాబు అన్నారు. పట్టిసీమ, పోలవరం, పురుషోత్తపట్నం, రాజధాని భూములు ఇలా ప్రతి ఒక్కదానిపైనా కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసే విమర్శలను ప్రజలకోసం భరిస్తున్నానని చెప్పారు. తాను నియోజకవర్గానికి వెళ్లకపోయినా తనను కుప్పం ప్రజలు ఆదరిస్తున్నారని, అది విశ్వసనీయతకు మారుపేరు అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ పాలనపై చాలా సంతోషంగా ఉన్నారన్నారు.

పదేళ్లు సమయమున్నా రెండేళ్లకే వచ్చేశా

వాస్తవానికి విభజన చట్టం ప్రకారం హైదరాబాద్‌లో ఉండేందుకు పదేళ్లపాటు సమయమున్నా ఇక్కడ అభివృద్ధి కుంటుపడుతుందని రెండేళ్లకే వచ్చేశానని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక్కడికొచ్చాక బస్సులోనే కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుని పనిచేశానని, మంత్రులకు కూర్చోవడానికి కూడా చోటు లేదని చెప్పారు. తనపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు రాజధానికి 33వేల ఎకరాలు భూములిచ్చారని అన్నారు. నదీజలాల విషయంలో ఆంధ్రకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, కర్ణాటకపై కోర్టుకు వెళ్లాలని నిర్ణయించామని వెల్లడించారు. మీడియా సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టారు : కేఈ

సాక్షి, అమరావతి: నంద్యాల ప్రజలు అభివృద్ధి, సమర్థతకు పట్టం కట్టారని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంపై నమ్మకం ఉంచినందుకు నంద్యాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నంద్యాల విజయం చంద్రబాబు మూడేళ్ల పాలనకు రెఫరెండమని కేఈ వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి గెలుపొందడంతో ఆ పార్టీ కార్యకర్తలు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

నంద్యాల ప్రజలకు కృతజ్ఞతలు: బాలకృష్ణ

ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించినందుకు నంద్యాల ప్రజలకు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రహ్మానందరెడ్డికి అభినందనలు తెలిపారు.

అమ్మో.. నే చదువుకుంటా!

భిక్షాటన చేయను.. వేడుకున్న బాలిక

చిత్రహింసలు పెట్టిన మారు తల్లి ● పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

అమ్మో... అందరి పిల్లల్లా నేనూ చదువుకొంటా.. ఆనక ఉద్యోగం చేసి నిన్నూ సాకుతా.. అన్నీ బానేవుండీ అడుక్కోవాలంటే సిగ్గుతో చచ్చిపోతున్నా.. రోడ్డున పోయేవారు ఇదేం బతుకని ముఖంమీదే తిడుతుంటే... సిగ్నళ్ల దగ్గర పోకిరోళ్లు అదోలా చూస్తుంటే తట్టుకోలేకపోతున్నా.. నేనీ బిచ్చమెత్తలేను.. నన్నొదిలెయ్... తల్లి గాని తల్లి వద్ద పదిహేనేళ్ల బాలిక ఆక్రందన ఇది. – హైదరాబాద్


పోలీసులను ఆశ్రయించిన నాగలక్ష్మి

ఆ తల్లి మనసు కరగలేదు. మాట విననందుకు... తన ఆదేశాలు ధిక్కరించినందుకు ఆ బాలికను చిత్రహింసలు పెట్టిందా మారు తల్లి. కర్రతో గొడ్డును బాదినట్టు బాది... చేతిపై వాతలు పెట్టి... ప్రత్యక్ష నరకం చూపింది. ఈ బాధలు తట్టుకోలేక బాలిక సోమవారం పోలీసులను ఆశ్రయించింది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.

గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన నాగలక్ష్మి (15) మూడో తరగతి వరకు చదువుకుంది. తల్లిదండ్రులిద్దరూ చిన్నప్పుడే చనిపోవడంతో అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ తాను పెంచుకుంటానంటూ ఏడేళ్ల క్రితం బాలికను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టులో భిక్షాటనకు పెట్టింది. రోజూ రూ.250 తీసుకురాకపోతే వాతలు పెట్టేది. అర్ధరాత్రి అయినా.. వానొచ్చినా.. టార్గెట్ పూర్తి చేయనిదే ఇంటికి రావడానికి వీల్లేదని హెచ్చరించింది. జ్వరం వచ్చినా... ఆరోగ్యం బాగా లేకున్నా.. ఆ దీన స్థితి చూసి మరిన్ని డబ్బులు జోలెలో పడతాయంటూ చౌరస్తాలో కూర్చోబెట్టేది. అయితే వయసు పెరుగుతుండటంతో నాగలక్ష్మికి భిక్షాటన నామోషీగా అనిపించింది. రోజూ చౌరస్తాలో తాను పడుతున్న బాధలు, ఇబ్బందులను తల్లికి చెప్పింది. ఇకపై ఆ పని చేయలేనని, చదువుకొంటానని వేడుకుంది. ఇంట్లో కూర్చున్నందుకు తల్లి రోజూ ఒంటిపై వాతలు పెట్టి, చితకబాది హింసించడం మొదలుపెట్టింది. ఇవి భరించలేక బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. తానా ఇంటికి పోనని, ఏదైనా ఆశ్రమంలో చేర్పించి, ఈ పాడు జీవితం నుంచి విముక్తి కల్పించాలని పోలీసులను ప్రాథేయపడింది.

పునరావాస కేంద్రానికి తరలింపు

స్పందించిన పోలీసులు మారు తల్లిని స్టేషన్‌కు రప్పించారు. నాగలక్ష్మి తన బిడ్డేనని ఆమె వాదించింది. అందుకు ఆధారాలు చూపాలని పోలీసులు కోరగా... నీళ్లు నమిలింది. తనలాగే మరికొందరిని జూబ్లీహిల్స్, కేబీఆర్ పార్కు చౌరస్తాల్లో నియమించిందని, సాయంత్రం కాగానే డబ్బులు వసూలు చేసుకొని వెళ్తుందని నాగలక్ష్మి పోలీసులకు తెలిపింది. నాగలక్ష్మిని పోలీసులు నింబోలి అడ్డాలోని బాలికల పునరావాస కేంద్రానికి తరలించారు.

ఎమ్మెల్యే రమేశ్‌బాబు పౌరసత్వంపై తేల్చండి

- కేంద్ర హోం శాఖకు సుప్రీం కోర్టు ఆదేశం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పౌరసత్వ నిర్ధారణపై ఆరు వారాల్లో తేల్చాలని కేంద్ర హోం శాఖను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్నికల్లో రమేశ్ ప్రత్యర్థి ఆది శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారించింది. రమేశ్ జర్మనీ పౌరసత్వం కలిగి ఉన్నందున ఆయన ఎన్నిక చెల్లదంటూ గతంలో శ్రీనివాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో రమేశ్ ఎన్నిక చెల్లదని, ఆయన భారత పౌరుడు కాదని 2013లో హైకోర్టు తీర్పునిచ్చింది. సుప్రీం కోర్టులో రమేశ్ అప్పీలు చేయగా దీనిపై స్టే విధించింది. స్టేను తొలగించాలని శ్రీనివాస్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు గతేడాది ఆగస్టులో విచారించింది.

స్పర్ధయా వర్ధతే విద్య

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: ఫిజిక్స్
- టెన్త్ క్లాస్: మ్యాథమెటిక్స్
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: రీజనింగ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

దరఖాస్తు చేశారా?


- ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌లో 86 అడ్వొకేట్ పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 31
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ద్వారా అసిస్టెంట్ డైరెక్టర్, ఇంజనీర్, ప్రొఫెసర్, డ్రిల్లింగ్ ఇన్‌చార్జ్ తదితర 54 పోస్టులకు చివరి తేదీ: ఆగస్టు 31

UPSC

జాతీయ సమైక్యత

భారతదేశం విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు, భాషలు, కులాలు, తెగలు, భౌగోళిక ప్రత్యేకతలకు నిలయం. దేశంలో ఉన్న వైవిధ్యాలు, వైరుధ్యాలు ప్రపంచంలో మరెక్కడా కనిపించవు. ఈ వైవిధ్యాల వల్ల దేశంలో జాతీయ సమైక్యతతో కూడిన సమగ్ర అభివృద్ధిని సాధించడం పాలకులకు సవాలుగా మారింది. దేశంలో సామాజిక నిర్మితి మత, కుల ప్రాతిపదికపై ఉండటం వల్ల జాతీయ సమైక్యతకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి.

గ్రూప్స్ ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ



జాతీయ సమైక్యత అనేది ఒక ప్రబలమైన మానసిక భావోద్వేగం. ఒక ప్రాంతంలో కొన్నేళ్లపాటు జీవించినప్పుడు ఆ ప్రాంతం పట్ల మమకారం, ప్రేమ, అనుబంధం ఏర్పడతాయి. అలాంటి సందర్భాల్లో జాతి, మత, కుల, లింగ, ప్రాంత భేదాలు లేకుండా మనమంతా భారతీయులమనే విశాల, ఉదాత్త భావోద్వేగం కలుగుతుంది. దేశం పట్ల ఉన్న ఇలాంటి భావజాలాన్ని జాతీయ సమైక్యత అంటారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అభిప్రాయం ప్రకారం జాతీయ సమైక్యత అనేది ప్రజాబాహుళ్య ఆలోచనల పరంపర నుంచి వెలువడే మేధో కాంతి వంటిది. జాతీయ సమైక్యత అనేది రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక మనోవైజ్ఞానిక రంగాలకు సంబంధించింది. అలాగే ఆయా రంగాల్లో ప్రజలందరి మధ్య సత్సంబంధాలను ఏర్పరచే ఒక బృహత్తర కార్యభావం.

జాతీయ సమైక్యతకు అవరోధాలు/సమస్యలు

జాతీయ సమైక్యతకు ఎదురవుతున్న అవరోధాలు లేదా సమస్యలను కింది విధంగా పేర్కొనవచ్చు. అవి..

మతతత్వం: భారతదేశం అనేక మతాలకు నిలయం. భారత రాజ్యాంగం అన్ని మతాల పట్ల సమాన గౌరవం, తటస్థ వైఖరి కలిగి ఉంటుంది. మత స్వేచ్ఛను రాజ్యాంగం ప్రాథమిక హక్కుగా గుర్తించింది. అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రత్యేక హక్కులను కల్పించింది. అయితే దేశంలో పలు మతాల మధ్య గల భేదాల ఆధారంగా మతతత్వాన్ని ఒక రాజకీయవాదంగా ఉపయోగించుకోవడం వల్ల అది మతమౌఢ్యానికి దారితీసింది.

చారిత్రకంగా పరిశీలిస్తే మన దేశంలో బ్రిటిష్ పాలనా కాలంలోనే మత గుర్తింపులు ప్రస్ఫుటంగా వెలుగులోకి వచ్చాయి. బ్రిటిష్ వారి కాలంలో మత ప్రాతిపదికన ఏర్పాటైన సంస్థలు, ప్రత్యేక ఓటర్లు, బ్రిటిష్ వారి విభజించు-పాలించు విధానం, మహ్మద్ అలీ జిన్నా ప్రతిపాదించిన ద్విజాతి సిద్ధాంతం మొదలైన వాటి ఫలితంగా భారత్ రెండు దేశాలుగా విడిపోయింది (పాకిస్థాన్ విడిపోవడం). ఈ విభజన ఒక విషాద ఘటనగా మిగిలిపోయింది. ఈ సందర్భంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో మత ప్రాతిపదికన ప్రజలను సమీకరించే ప్రయత్నం జరిగింది. ఓటు బ్యాంకు రాజకీయాల వల్ల ప్రజల్లో మత విభజన స్పష్టంగా గోచరిస్తుంది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, బిహార్, గుజరాత్, మహారాష్ట్రల్లో మతపరమైన హింస జరుగుతూనే ఉంది. ఇందిరాగాంధీ హత్యానంతరం సిక్కు వ్యతిరేక సంఘర్షణలు, అలాగే బాబ్రీ మసీదు సంఘటన, గుజరాత్‌లో జరిగిన మత ఘర్షణలు దేశ సమైక్యతకు సవాలుగా మారాయి.

కులతత్వం

భారత సమాజంలో అనేక కులాలు, ఉపకులాలు ఉన్నాయి. కులపరమైన ప్రత్యేకతలు, కుల సంఘీభావం ఉండటం సమంజసమే. అయితే అది కులతత్వంగా పరిణమించినప్పుడు జాతి సమైక్యతకు ప్రమాదంగా మారుతోంది. కుల తత్వమంటే ఒక కులం పట్ల మరొక కులం ఈర్ష్య, ద్వేషం, పక్షపాతంతో కూడిన ప్రవర్తన. అధికారం కోసం రాజకీయ పార్టీలు కులాన్ని ఒక సాధనంగా ఉపయోగించుకుంటున్నాయి. తద్వారా సమాజం కుల ప్రాతిపదికన విడిపోతోంది. అది దేశ ఐక్యత, సమగ్రతకు సవాలుగా పరిణమిస్తోంది.

ఉగ్రవాదం, తీవ్రవాదం

ఇటీవలి కాలంలో ఇవి అంతర్జాతీయ సమస్యలుగా పరిణమించాయి. భారత్‌తో పాటు చాలా దేశాలు ఈ సమస్యతో సతమతమవుతున్నాయి. ఉగ్రవాదం, తీవ్రవాదం పదాలకు నిర్వచనాలు వేరైనా వాటి ప్రభావం మాత్రం సమాజంపై ఎక్కువగా ఉంటోంది. భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ముఖ్యంగా ముంబై, ఢిల్లీ, హైదరాబాద్‌లలో జరుగుతున్న బాంబు పేలుళ్లు, కశ్మీర్‌లో నిత్యం జరిగే అల్లర్లు భారత ఐక్యతకు, సమగ్రతకు ప్రధాన సవాళ్లుగా పరిణమించాయి.

నేరమయ రాజకీయాలు

ఆధునిక వ్యవస్థలో ప్రజాస్వామ్యానికి తీవ్ర సవాలుగా మారిన అంశం రాజకీయ ప్రక్రియ నేరమయం కావడం. 1993లో ఎన్ఎన్ వోహ్రా కమిటీ ఈ అంశంపై సాధికారిక నివేదిక ఇచ్చింది. కొందరు రాజకీయ నాయకులు, మాఫియా కుమ్మక్కై, భూముల ఆక్రమణ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అనే స్వచ్ఛంద సంస్థ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా పలు వివరాలను వెల్లడించింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన సుమారు 5380 మంది అభ్యర్థులు ఇచ్చిన అఫిడవిట్లలో 17% మందిపై నేరారోపణలు, 10% మందిపై తీవ్ర నేరారోపణలు ఉన్నాయి. రాష్ట్రాల వారీగా పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్‌లో 30%, మహారాష్ట్రలో 26%, బిహార్‌లో 16%, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో 11% మంది అభ్యర్థులపై నేరారోపణలున్నాయి. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ పాలనకు ఇది పెను సవాలుగా మారింది.

ప్రాంతీయ తత్వం

మితిమీరిన ప్రాంతీయ తత్వం దేశ ఐక్యతకు, సమగ్రతకు ప్రమాదం. రాజ్యాంగం అమల్లోకి వచ్చే సమయానికి ప్రాంతీయ ఉద్యమాలు భాష, సంస్కృతుల పరిరక్షణకు మాత్రమే పరిమితమై ఉండేవి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో ఈ సమస్య సమసిపోయింది. ఆ తర్వాతి కాలంలో అంటే 1975 తర్వాత ప్రాంతీయ ఉద్యమాలు ఆర్థిక సమానత్వం కోసం వచ్చాయి. ఆర్థికంగా వెనకబడిన ప్రాంతాలు ఇతర ప్రాంతాల ఆధిపత్యానికిలోనై సాంస్కృతిక ప్రత్యేకతను కోల్పోతాయి. మొదట్లో ఈ ఉద్యమాలకు సంబంధించి వాటి న్యాయమైన సమస్యలను పరిష్కరించే ప్రయత్నం జరిగినా తర్వాత వాటిని అణగదొక్కే యత్నం జరిగింది. దీంతో అవి శాంతిభద్రతలు, ఐక్యత, సమగ్రతలకు తద్వారా రాజ్యాంగ అమలుకు సవాలుగా మారాయి. అలాగే గిరిజనులు, దళితులు, పేద రైతులు, కార్మికులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. ఇలాంటివి దేశంలో ఏదో ఒక చోట తలెత్తుతున్నాయి. వాటిని పరిష్కరించడం లేదా అణచివేయడం వల్ల మరికొన్ని కొత్త సమస్యలు వస్తున్నాయి.

ముగింపు

జాతీయ సమైక్యతకు ఎదురవుతున్న సమస్యలను విశాల దృక్పథంతో పరిశీలిస్తే వాటిలో ప్రధానమైనవి ఆర్థిక సమస్యలని స్పష్టమవుతుంది. ఆర్థిక వెనకబాటుతనం, పేదరికం వివిధ రూపాల్లో వేర్పాటువాదానికి, భూమి పుత్రుల భావానికి దారితీస్తుంది. తద్వారా ప్రాంతీయ, ఉపప్రాంతీయ భావజాలం బలపడుతూ ఉంది. మౌలిక సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, సాంఘిక వివక్షతలు, తీవ్రవాద, ఉగ్రవాదాలకు కారణంగా మారాయి. అందువల్ల సంతులిత ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి. ప్రజలు జాతీయ భావాలను పెంపొందించుకోవాలి. ఈ మేరకు విద్యను సార్వత్రికం చేయాలి.

జాతీయ సమైక్యతను పెంపొందించే మార్గాలు

- ప్రజల్లో మత, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే కార్యక్రమాలకు రాజకీయ పార్టీలు దూరంగా ఉండాలి.
- జాతి, కుల, భాషా భేదాలను ప్రోత్సహించకూడదు.
- మత సమస్యలను పరిష్కరించేందుకు రాజ్యాంగేతర ఆందోళన పద్ధతులను అనుమతించకూడదు.
- రాజకీయ ప్రయోజనాల కోసం అధికారాన్ని ఉపయోగించకూడదు.
- పాఠ్యాంశాల్లో మతతత్వ అంశాలను తొలగించాలి.
- జాతీయ సమైక్యతను పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు, సమావేశాలు ఏర్పాటు చేయాలి.



బి.కృష్ణారెడ్డి
డైరెక్టర్,
క్లాస్-వన్ స్టడీ సర్కిల్



కాంపిటీటివ్ కౌన్సెలింగ్

పోటీ పరీక్షలకు సంబంధించి జాతీయాదాయం, విదేశీ వాణిజ్యం, పేదరికం - సాంఘిక భద్రత - సుస్థిర వృద్ధి, ద్రవ్యోల్బణం, ద్రవ్యం - బ్యాంకింగ్ విభాగాల ముఖ్యాంశాలను తెలపండి? – ఎస్.రవికుమార్, హైదరాబాద్.

- **జాతీయాదాయం:** స్థూల జాతీయోత్పత్తి, స్థూల దేశీయోత్పత్తి, నికర జాతీయోత్పత్తి, నికర దేశీయోత్పత్తి, ఎన్ఎన్‌పీ ఎట్ ఫ్యాక్టర్ కాస్ట్, వ్యష్టి ఆదాయం, వ్యయార్హ ఆదాయం, తలసరి ఆదాయం, కేంద్ర గణాంక సంస్థ, జాతీయాదాయం–మానవ శ్రేయస్సు, ఆదాయ అసమానతలు, ఉత్పత్తి, ఆదాయ, వ్యయాల మదింపు పద్ధతులు.
- **విదేశీ వాణిజ్యం:** వాణిజ్య శేషం, చెల్లింపుల శేషం, వర్తక నిబంధనలు, విదేశీ మారక ద్రవ్యం, వాణిజ్య విధానం, మూల్యహీనీకరణ, రీ వాల్యుయేషన్, స్థిర వినిమయ రేటు, అస్థిర వినిమయ రేటు, అప్రెసియేషన్, కరెంట్ అకౌంట్, క్యాపిటల్ అకౌంట్, ఎల్ఈఆర్ఎమ్ఎస్, హార్డ్ కరెన్సీ, సాఫ్ట్ కరెన్సీ, హాట్ కరెన్సీ, ప్రత్యేక ఆర్థిక మండళ్లు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు, నామినల్ ఎఫెక్టివ్ ఎక్స్ఛేంజ్ రేట్, రియల్ ఎఫెక్టివ్ ఎక్స్ఛేంజ్ రేట్.
- **పేదరికం – సాంఘిక భద్రత – సుస్థిర వృద్ధి:** మానవాభివృద్ధి, సమ్మిళిత వృద్ధి, ఉపాధి, పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు, సాంఘిక భద్రత, గ్రామీణ మౌలిక సౌకర్యాలు, పట్టణ మౌలిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి.
- **ద్రవ్యోల్బణం:** ద్రవ్యోల్బణ రకాలు, ద్రవ్యోల్బణ ప్రభావం, ఫిలిప్స్ రేఖ, టోకు ధరల సూచీ, వినియోగదారుని ధరల సూచీ, స్టాగ్ ఫ్లేషన్, డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం, వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం.
- **ద్రవ్యం– బ్యాంకింగ్:** భారత ద్రవ్య మార్కెట్, భారత మూలధన మార్కెట్, ద్రవ్య విధాన సాధనాలు, మ్యూచువల్ ఫండ్, బ్యాంకింగ్, బ్యాంకింగేతర ఆర్థిక సంస్కరణలు; బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీలు, బేస్ రేటు, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, విత్తరంగ సంస్కరణలు, బ్యాంకింగ్ రంగ సంస్కరణలు, ప్రాథమిక, సెకండరీ మార్కెట్లు, స్టాక్ ఎక్స్ఛేంజ్, సెబీ, క్యాపిటల్ అడెక్వసీ రేషియో, నిరర్థక ఆస్తులు, రుణ రికవరీ ట్రైబ్యునళ్లు, షార్ట్ సెల్లింగ్.

What is IFSC ?

పోటీ పరీక్షల ప్రత్యేకం
Banking and Financial awareness



1. What is SWIFT?
- Society for Worldwide Interbank Financial Telecommunication.

2. What is IBAN?
- International Bank Account Number.

3. What is BIC?
- Bank Identifier Code.

4. What is IFSC?
- Indian Financial System Code.

5. What is MICR?
- Magnetic Ink Character Recognition.

6. What is DICGC?
- Deposit Insurance and Credit Guarantee Corporation.
In the event of a bank failure, DICGC protects bank deposits that are payable in India. Each depositor in a bank is insured upto a maximum of Rs.1,00,000 (Rupees One Lakh) for both principal and interest amount held by him.
The DICGC insures all deposits such as savings, fixed, current, recurring, etc. except the following types of deposits. (i) Deposits of foreign Governments; (ii) Deposits of Central/State Governments; (iii) Inter-bank deposits; (iv) Deposits of the State Land Development Banks with the State Co-operative bank; (v) Any amount due on account of any deposit received outside India (vi) Any amount, which has been specifically exempted by the Corporation with the previous approval of Reserve Bank of India.

7. What is BSBDA?
- Basic Savings Bank Deposit Account.

8. What is MCLR?
- Marginal Cost of Funds based Lending Rate.

9. What is AML?
- Anti Money Laundering.

10. What is KYC?
- Know Your Customer.

11. What is UCB?
- Urban Cooperative Bank.

12. What is ECB?
- External Commercial Borrowings

13. What is PMGKDS?
- Pradhan Mantri Garib Kalyan Deposit Scheme is a scheme notified by the Government of India on December 16, 2016 which is applicable to every declarant under the Taxation and Investment Regime.

14. What is IIB?
- Inflation Indexed Bonds.

15. What is IINSS?
- Inflation Indexed National Saving Securities.

16. What is MFIs?
- Micro Finance Institutions.

17. What is IFCs?
- Infrastructure Finance Companies.

18. What is the ATS?
- The ATS is an Application Tracking System, hosted on the public website of the Reserve Bank of India (RBI), which has been developed for members of the public to submit any individual application to RBI and keep track of the status of its disposal thereafter.

19. When did Payment and Settlement Systems Act, 2007 (PSS Act, 2007) come into effect?
- The PSS Act, 2007 received the assent of the President on 20th December 2007 and it came into force with effect from 12th August 2008.

20. What is BASEL committee on Banking Supervision?
- The BASEL Committee is a committee of bank supervisors consisting of members from each of the G10 countries. The Committee is a forum for discussion on the handling of specific supervisory problems. It coordinates the sharing of supervisory responsibilities among national authorities in respect of banks' foreign establishments with the aim of ensuring effective supervision of banks' activities worldwide.

21. What is CRAR?
- Capital to Risk weighted Assets Ratio. Capital to risk weighted assets ratio is arrived at by dividing the capital of the bank with aggregated risk weighted assets for credit risk, market risk and operational risk. The higher the CRAR of a bank the better capitalized it is.

22. What is ICAAP?
- Internal Capital Adequacy Assessment Process.

23. What is NPA?
- Non Performing Asset. An asset, including a leased asset, becomes an NPA, when it ceases to generate income for the bank.

24. What is LIBOR?
- London Inter Bank Offered Rate. The interest rate at which banks offer to lend funds in the interbank market.

25. What is Basis Point?
- A Basis Point is one hundredth of one percent.1 basis point means 0.01%. Used for measuring change in interest rate/yield.

26. What are Prudential Norms?
- In line with the international practices and as per the recommendations made by the Committee on the Financial System (Chairman Shri M. Narasimham), the Reserve Bank of India has introduced, in a phased manner, prudential norms for income recognition, asset classification and provisioning for the advances portfolio of the banks so as to move towards greater consistency and transparency in the published accounts.

బి.శ్రీనివాసరావు,
లెక్చరర్ (ఎకనామిక్స్),
పి.ఆర్.గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ,
కాకినాడ.



'ఆర్థిక సేవల' కార్యదర్శి ఎవరు?



కాంపిటీటివ్ గైడెన్స్
కరెంట్ అఫైర్స్

- 2017 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫైనల్లో ముంబై ఇండియన్స్ ఏ జట్టును ఓడించి టైటిల్ సాధించింది? **– రైజింగ్ పుణె సూపర్ జెయింట్**
- కెప్టెన్‌గా 100 వన్డే పోటీలు పూర్తిచేసిన తొలి భారత మహిళా క్రికెటర్? **– మిథాలీ రాజ్**
- 2017, మేలో 15వ సుదిర్మన్ కప్ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఏ నగరంలో నిర్వహించారు? **– గోల్డ్ కోస్ట్ (ఆస్ట్రేలియా)**
- ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) అథ్లెట్ల కమిషన్‌లో సభ్యురాలిగా ఇటీవల ఎన్నికైన భారత క్రీడాకారిణి? **– పి.వి.సింధు**
- అంతర్జాతీయ ఫెన్సింగ్ టోర్నీలో స్వర్ణ పతకం గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణి? **– చదలవాడ భవానీ దేవి**
- 2017 జూన్‌లో థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రీ గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నీలో విజేతగా నిలిచిన భారత క్రీడాకారుడు? **– భమిడిపాటి సాయి ప్రణీత్**
- 2017 జూన్‌లో ఛాంపియన్స్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నీని గెలుచుకున్న జట్టు? **– రియల్ మాడ్రిడ్**
- జర్మనీలోని డుసెల్‌డోర్ఫ్‌లో ఇటీవల నిర్వహించిన ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సాధించినవారు? **– మా లాంగ్ (చైనా)**
- 2017 ప్రపంచ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల సింగిల్స్ టైటిల్ విజేత? **– డింగ్ నింగ్ (చైనా)**
- 2017 ఆగస్టులో ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలు ఏ నగరంలో జరిగాయి? **– గ్లాస్గో (స్కాట్లాండ్)**
- 2017 ఆగస్టులో రైల్వే బోర్డు నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? **– అశ్వనీ లోహానీ**
- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల డిపార్ట్‌మెంట్ కార్యదర్శి? **– అంజులీ చిబ్ దుగ్గల్**
- 2017 జూన్‌లో ప్రభుత్వ రంగ బ్యాంకుల అధిపతుల సమావేశం ఎక్కడ జరిగింది? **– న్యూఢిల్లీ**
- 2017 జూన్‌లో డీఆర్‌డీవో విజయవంతంగా ప్రయోగించిన ట్యాంకు విధ్వంసక క్షిపణి? **– నాగ్**
- భారత న్యాయవ్యవస్థలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)కు ఆద్యుడిగా భావించే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి 2017, జూన్ 15న మరణించారు. ఆయన పేరు? **– జస్టిస్ పి.ఎన్.భగవతి**
- ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ (2017)లో మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నవారు? **– రోహన్ బోపన్న (భారత్), గాబ్రియేలా దబ్రౌస్కీ (కెనడా)**
- డబుల్స్ విభాగాల్లో గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన నలుగురు భారతీయ క్రీడాకారులెవరు? **– మహేశ్ భూపతి, లియాండర్ పేస్, సానియా మీర్జా, రోహన్ బోపన్న**
- 2016 జూన్ నుంచి 2017 జూన్ మధ్యకాలంలో ఆర్జించిన మొత్తం సంపాదన ఆధారంగా ఫోర్బ్స్ రూపొందించిన టాప్–100 క్రీడాకారుల జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక క్రీడాకారుడు? **– విరాట్ కోహ్లీ (89వ స్థానం)**
- 2017 జూన్‌లో మంద్‌సౌర్ పట్టణంలో పోలీసుకాల్పుల్లో అయిదుగురు రైతులు మరణించారు. మంద్‌సౌర్ ఏ రాష్ట్రంలో ఉంది? **– మధ్యప్రదేశ్**
- 2018 సంవత్సరానికి క్యూఎస్ సంస్థ ప్రకటించిన ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన సంస్థ? **– మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (మిట్)**
- క్యూఎస్ సంస్థ ప్రకటించిన ప్రపంచ వ్యాప్త అత్యుత్తమ 200 విశ్వవిద్యాలయాల జాబితాలో చోటు దక్కించుకున్న మూడు భారత విద్యాసంస్థలు ఏవి? **– ఐఐటీ ఢిల్లీ (172), ఐఐటీ బాంబే (179), ఐఐఎస్సీ బెంగళూరు (190)**
- 2017 జూన్‌లో బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి సిక్కు మహిళ? **– ప్రీత్‌కౌర్ గిల్**
- 2017 జూన్‌లో మాంట్రియల్‌లో జరిగిన కెనడా గ్రాండ్‌ప్రి ఫార్ములా వన్ రేసులో విజేత? **– లూయిస్ హామిల్టన్**

ఎన్.విజయేందర్‌రెడ్డి
జనరల్ అవేర్‌నెస్
సీనియర్ ఫ్యాకల్టీ



సాధారణం.. ప్రత్యేకం..
ఏది ఉత్తమం..?

జనరల్ ఎంబీఏ వర్సెస్ స్పెషలిస్ట్ ఎంబీఏ

'మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్'.. సంక్షిప్తంగా ఎంబీఏ. మరి దీంతో లభించే నైపుణ్యాలేంటి..? ఠక్కున వచ్చే సమాధానం.. నిర్వహణ, వ్యాపార వ్యూహ రచన. ఇక స్పెషలైజేషన్స్ అంటే..? తడుముకోకుండా చెప్పే మాట హెచ్ఆర్, ఫైనాన్స్, మార్కెటింగ్, ఓఆర్! కానీ.. తీరు మారుతోంది. జనరల్ ఎంబీఏ స్థానంలో.. 'స్పెషలిస్ట్ ఎంబీఏ' పేరు తెరపైకి వస్తోంది. మారుతున్న పోటీ ప్రపంచం.. వ్యాపార రంగాల విస్తరణ, కార్యకలాపాల నేపథ్యంలో వీరికి క్రమేణా డిమాండ్ పెరుగుతోంది. రిక్రూటర్లు స్పెషలిస్ట్ ఎంబీఏలకు ఆహ్వానం పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో జనరల్ ఎంబీఏ వర్సెస్ స్పెషలిస్ట్ ఎంబీఏ పై విశ్లేషణ.



జనరల్ ఎంబీఏ

- తొలి ఏడాది కామన్ కరిక్యులం, రెండో ఏడాది స్పెషలైజేషన్‌లో నైపుణ్యార్జన.. జనరల్ ఎంబీఏ స్వరూపం ఇది. దీనికితగ్గట్లే స్పెషలైజేషన్‌తో పాటు, వ్యాపార నిర్వహణపరంగా సంస్థలోని అన్ని విభాగాలపై అవగాహన వస్తుంది. ఉదాహరణకు .. ఫైనాన్స్ స్పెషలైజేషన్ సర్టిఫికెట్‌తో ఉద్యోగంలో చేరిన అభ్యర్థులు ఫైనాన్స్ + అకౌంటింగ్ విధులు నిర్వర్తిస్తూనే సంస్థలోని రా మెటీరియల్స్ నుంచి ప్రొడక్షన్ వరకు.. అన్నింటిపై అనుభవం సాధిస్తారు.
- వ్యాపార నిర్వహణపరంగా అన్ని విభాగాల నైపుణ్యాలను అకడమిక్ స్థాయిలోనే అందించే కోర్సు ఇది. అభ్యర్థులు ఎంచుకున్న స్పెషలైజేషన్ ద్వారా భవిష్యత్తులో విధులపరంగా సంబంధిత విభాగంలో నిపుణులుగా రాణించే అవకాశం ఉంటుంది.

అనుకూలతలు

- అన్ని విభాగాల్లో నిర్వహణ నైపుణ్యాలు
- రెండో ఏడాది స్పెషలైజేషన్ చేసే అవకాశం
- స్పెషలైజేషన్‌కు అనుగుణంగా కెరీర్లో అన్ని రంగాల్లో పనిచేయగల సామర్థ్యం

ప్రతికూలతలు

- కేవలం ఒక స్పెషలైజేషన్‌లోనే నైపుణ్యం
- ఆ స్పెషలైజేషన్‌తో కెరీర్ పరంగా నిరంతరం అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత

జాబ్ ఓరియెంటెడ్

స్పెషలిస్ట్ ఎంబీఏ కోర్సులను జాబ్ ఓరియెంటెడ్‌గా పేర్కొనొచ్చు. వీటిని పూర్తి చేయడం ద్వారా సంబంధిత రంగంలో ఉద్యోగం ఖాయం. ఇటీవల జాబ్ మార్కెట్లోనూ డిమాండ్ పెరుగుతున్న మాట వాస్తవమే. ఇందుకు కారణం.. ప్రొడక్ట్‌లు, సర్వీసుల పరంగా పలు కొత్త రంగాలు ఆవిష్కృతం అవుతుండటమే.

– ప్రొఫెసర్ ఎం. జయదేవ్, ఐఐఎం–బి

బీటెక్ విద్యార్థులకు డొమైన్ ఆధారంగా

ఇటీవల ఎంబీఏలో బీటెక్ వారి సంఖ్య పెరుగుతోంది. వారి బ్రాంచ్‌కు సరితూగే స్పెషలైజేషన్‌ను ఎంపిక చేసుకుంటే బాగుంటుంది. నా అభిప్రాయంలో బీటెక్ తర్వాత నేరుగా ఎంబీఏ కంటే ఎంటెక్ వైపు దృష్టిపెట్టడం వల్ల వారి కోర్ ఏరియాలో పరిపూర్ణత లభిస్తుంది. తర్వాత మేనేజ్‌మెంట్ వైపు దృష్టిసారిస్తే మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయి.

– ప్రొఫెసర్ కె. మోహన్, ఐఐఎం–వి

స్పెషలిస్ట్ ఎంబీఏ

- నిర్దిష్టంగా ఒక విభాగంపైనే దృష్టిసారిస్తూ అభ్యసనం చేయడం స్పెషలిస్ట్ ఎంబీఏ ఉద్దేశం. తద్వారా సంబంధిత రంగంలోనే నిష్ణాతులై.. కెరీర్‌లో అవకాశాలు సొంతం చేసుకుంటారు.
- ప్రత్యేకంగా ఒక విభాగంలో కెరీర్ పరంగా రాణించేందుకు, అదే విభాగంలో ఉన్నత స్థానాలు అందుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. ఉదాహరణకు.. 'మాస్టర్ ఆఫ్ లగ్జరీ మేనేజ్‌మెంట్'. బ్రాండ్ మేనేజ్‌మెంట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ లక్ష్యంతో ఇటీవలే ముంబైలోని ఓ ప్రముఖ బి- స్కూల్ ఈ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టింది. వినియోగదారుల అభిరుచులకు తగ్గట్లు అత్యంత ఆకర్షణీయ ఉత్పత్తుల వ్యాపార నిర్వహణా నైపుణ్యాలు అందించడం దీని లక్ష్యం.
- సంప్రదాయ స్పెషలైజేషన్లకు ఆధునిక హంగులద్దిన కోర్సుగా స్పెషలిస్ట్ ఎంబీఏను పేర్కొనవచ్చు. అందుబాటులోని కోర్సులను (హెల్త్ టూరిజం, రిటైల్, హాస్పిటాలిటీ తదితర) పరిగణనలోకి తీసుకుంటే.. కెరీర్, విధులపరంగా సంప్రదాయ స్పెషలైజేషన్లకు కొనసాగింపుగా చెప్పవచ్చు.
- స్పెషల్ ఎంబీఏలో సంబంధిత రంగం కార్యకలాపాలపై పట్టు లభిస్తుంది. క్షేత్రస్థాయిలో ప్రొడక్ట్/సర్వీస్ సేల్స్ నుంచి ఉన్నత స్థాయిలో కార్యాచరణ వరకు ప్రతి విషయంలోనూ నైపుణ్యం సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది.
- స్పెషలిస్ట్ ఎంబీఏతో ఎక్కువ ప్రయోజనం పొందనున్నది ఇంజనీరింగ్ నేపథ్య విద్యార్థులు. వీరి డొమైన్‌కు అనుగుణంగా ప్రముఖ బి–స్కూల్స్ కోర్సులు అందిస్తున్నాయి. ఉదాహరణకు.. ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్. మెకానికల్ బ్రాంచ్‌తో బీటెక్ చేసినవారికి ఇది బాగా అనుకూలం. అప్పటికే ఒక ఉత్పత్తి డిజైన్, డెవలప్‌మెంట్‌పై సాంకేతిక నైపుణ్యాలు పొందినవారు ఈ కోర్సు పూర్తి చేస్తే కెరీర్ మరింత ఉన్నతంగా ఉంటుంది.
- కంపెనీలు.. ఎంట్రీ లెవల్‌లో జనరల్ ఎంబీఏలను నియమించుకుంటున్నా మిడిల్ లెవల్ మేనేజ్‌మెంట్‌లో స్పెషలైజ్డ్ నైపుణ్యాలవారికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ క్రమంలో పలు బి–స్కూల్స్ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్‌కు ప్రత్యేక కోర్సులను అందిస్తున్నాయి.

అనుకూలతలు

- నిర్దిష్టంగా ఒక రంగంలో నిష్ణాతులుగా ఆరితేరే అవకాశం
- మార్కెట్ డిమాండ్‌ను అందిపుచ్చుకునే విధంగా నైపుణ్యార్జన
- సంబంధిత రంగంలో కెరీర్‌పరంగా విస్తృత అవకాశాలు

ప్రతికూలతలు

- నిర్దిష్టంగా ఒక రంగానికి సంబంధించిన నైపుణ్యాలే లభిస్తూ.. అవకాశ వేదికలు పరిమితంగా ఉంటాయి.
- కొన్ని కంపెనీలు మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లకు అన్ని విభాగాలపై అవగాహన ఉండాలనుకుంటాయి. ఇవి జనరల్ ఎంబీఏలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి.

స్పెషలిస్ట్ ఎంబీఏలో క్రేజీ కోర్సులు

- టూరిజం మేనేజ్‌మెంట్
- హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్
- హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్
- ఏవియేషన్ మేనేజ్‌మెంట్
- రిటైల్ మేనేజ్‌మెంట్
- టెలికం మేనేజ్‌మెంట్
- రూరల్ మేనేజ్‌మెంట్
- ఫార్మా మేనేజ్‌మెంట్
- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మేనేజ్‌మెంట్

కొత్తగా సూపర్ స్పెషలైజేషన్

స్పెషలిస్ట్ మేనేజ్‌మెంట్ కోర్సులపై మన విద్యార్థులకు అవగాహన పెరుగుతున్న క్రమంలోనే.. పాశ్చాత్య దేశాల్లో సూపర్ స్పెషలిస్ట్ మేనేజ్‌మెంట్ కోర్సు తెరపైకి వస్తోంది. అప్పటికే ఒక స్పెషలైజేషన్‌తో మేనేజ్‌మెంట్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు అదే విభాగంలో మరింత లోతైన, విస్తృత పరిజ్ఞానం అందుకునే విధంగా మరో మేనేజ్‌మెంట్ కోర్సు అభ్యసించడమే దీని ఉద్దేశం. ఉదాహరణకు ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజ్డ్ విద్యార్థులు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేస్తే సూపర్ స్పెషలిస్ట్‌గా మార్కెట్లో గుర్తింపు లభిస్తుంది. ఇవి వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్‌కే అనుకూలమని.. చదవకపోతే కెరీర్‌కు ఇబ్బంది అని విద్యార్థులు ఆందోళన చెందక్కర్లేదని నిపుణులు అంటున్నారు.

> స్పెషలిస్ట్ ఎంబీఏ కోర్సులు చేసినవారికి జాబ్ మార్కెట్లో డిమాండ్ పెరుగుతోంది. వేతనాలపరంగానూ జనరల్ ఎంబీఏ అభ్యర్థులతో పోల్చితే 30 శాతం మేర ఎక్కువ లభిస్తోంది.
>
> –హార్వర్డ్ యూనివర్సిటీ సర్వే

విదేశాల్లో ఎప్పటినుంచో

స్పెషలిస్ట్ ఎంబీఏ మాట మన దేశంలో ఇటీవల వినిపిస్తున్నా.. అమెరికా, యూకే, కెనడా వంటి దేశాల్లో పదేళ్ల క్రితమే అంకురార్పణ జరిగింది. అక్కడ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, ప్రొడక్షన్ అనలిస్ట్ వంటి జాబ్ ప్రొఫైల్స్‌కు సరితూగేలా కోర్సులు అందుబాటులో ఉంటున్నాయి.

బులెటిన్ బోర్డ్

కేయూ దూరవిద్య ప్రవేశాలు

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) దూరవిద్య విభాగం (స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ లెర్నింగ్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్).. దూరవిద్య బీఏ, బీకామ్ (జనరల్ అండ్ కంప్యూటర్స్) కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సుల పేర్లు: బీఏ, బీకామ్(జనరల్ అండ్ కంప్యూటర్స్)

అర్హతలు: ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత. అలాగే ఏ విద్యార్హత లేకపోయినా జూన్ 30, 2017 నాటికి 18 ఏళ్లు నిండి, ఎలిజిబిలిటీ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన వారూ అర్హులే.

దరఖాస్తు ఫీజు: రూ.200

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.sdlceku.co.in

జీఎన్ఎం, పీబీడీ కోర్సుల్లో ప్రవేశాలు

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు నర్సింగ్ స్కూల్స్‌లో జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(జీఎన్ఎం), పోస్ట్ బేసిక్ డిప్లొమా(పీబీడీ) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ నోటిఫికేషన్ వెలువరించింది.

కోర్సుల పేరు: జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(జీఎన్ఎం), పోస్ట్ బేసిక్ డిప్లొమా (పీబీడీ).

వ్యవధి: జీఎన్ఎం–మూడేళ్లు; పీబీడీ–ఏడాది.

అర్హతలు: జీఎన్ఎంకు–40 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (విత్ ఇంగ్లిష్); పీబీడీ– బీఎస్సీ (నర్సింగ్)తోపాటు స్టాఫ్‌నర్స్‌గా కనీసం ఏడాది పనిచేసిన అనుభవం.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.


దరఖాస్తులకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: dme.ap.nic.in

బీటెక్ పట్టా.. తర్వాత ఇలా..

బీటెక్ చివరి సంవత్సరం.. ఓవైపు చదువు పూర్తవనుందన్న ఆనందం.. మరోవైపు ఉద్యోగం సొంతం చేసుకోవాలనే లక్ష్యం.. ఇంకోవైపు.. ఆవశ్యకమైన సరికొత్త నైపుణ్యాలు.. ఎన్ని అనుకూలతలున్నా.. హైరింగ్ ట్రెండ్స్‌లో ప్రతికూలతలు.. మొత్తంగా.. జాబ్ మార్కెట్‌లో అవకాశాలపై ఆందోళన..

ఈ నేపథ్యంలో ఫైనలియర్ విద్యార్థులు ఉద్యోగ లక్ష్యంతో పాటు ప్రత్యామ్నాయాలు, నైపుణ్యాల సాధనపై కసరత్తు చేస్తేనే భవిష్యత్తు ఆశాజనకం అంటున్నారు నిపుణులు. వారి సలహాలు, సూచనలు..



ఇంజనీరింగ్ స్పెషల్

కొన్నేళ్ల క్రితం వరకు బీటెక్ పూర్తవుతుందంటే.. అకడమిక్‌గా మంచి ప్రతిభ ఉన్న విద్యార్థుల్లో ఎనభై శాతం మందికి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ఖాయంగా కనిపించేది. కానీ.. సంస్థలు కోర్ బ్రాంచెస్ నుంచి సాఫ్ట్‌వేర్ వరకు కొత్త విధానాలకు రూపకల్పన చేయడం, భిన్న పద్ధతుల్లో సేవలందించేలా టెక్నాలజీలను అడాప్ట్ చేసుకుంటుండటంతో క్రమేణా పరిస్థితులు మారుతున్నాయి. ఏడాది కాలంగా కంపెనీల హైరింగ్స్ తగ్గుముఖం పట్టాయి. 'నూతన నైపుణ్యాల లేమి' అనే కారణంతో ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు జారీ చేస్తున్నాయి. 'బీటెక్ పూర్తవుతూనే క్యాంపస్ డ్రైవ్స్‌లో ఉద్యోగం సొంతం చేసుకోవచ్చు' అనే భావనలో ఉన్న విద్యార్థులకు ఇది ఆందోళన కలిగించేదే. ఇలాంటి దశలో ఆత్మవిశ్వాసంతో వ్యవహరించాలని, ఫైనలియర్ విద్యార్థులు బ్రాంచ్‌తో సంబంధం లేకుండా కొత్త టెక్నాలజీని నేర్చుకోవడానికి కృషి చేయాలని, కార్పొరేట్ కొలువులే లక్ష్యంగా కాకుండా.. ఉన్నత విద్యావకాశాలు, ఇతర ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియలపైనా దృష్టిపెట్టాలని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇవి తప్పనిసరి

ప్రస్తుతం ఏ రంగాన్ని పరిగణనలోకి తీసుకున్నా.. శరవేగంగా దూసుకొస్తూ కొలువులకు ముప్పుగా మారిన అంశం 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్'. దీనిని పరిగణనలోకి తీసుకుని రానున్న రోజుల్లో కంపెనీలు చేపట్టే హైరింగ్స్‌లో ముందుండాలంటే కొన్ని కొత్త టెక్నాలజీలపై శిక్షణ పొందడం అత్యంత ఆవశ్యకంగా మారింది. అవి..

క్లౌడ్ కంప్యూటింగ్

వాస్తవానికి ఈ మాట అయిదారేళ్ల క్రితమే మొదలైంది. ప్రారంభంలో కొన్ని ఐటీ సంస్థలకే పరిమితమైనా ఇప్పుడు అంతటా విస్తరించింది. ఐటీ సంస్థలన్నీ తమ క్లయింట్‌లకు సులువైన మార్గంలో సమర్థ సేవలకు క్లౌడ్ టెక్నాలజీని వినియోగిస్తున్నాయి. బీటెక్ విద్యార్థులు దీనిపై అవగాహన పెంచుకోవాలి. లేదంటే శిక్షణ తీసుకుని పరిజ్ఞానం పొందాలి.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

కొత్త నైపుణ్యాలలో ప్రధానంగా నిలుస్తున్న అంశం.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఆర్ఐ). ఒక టాస్క్ నిర్వహణలో మానవ ప్రమేయాన్ని తగ్గించి రోబోలు, వర్చువల్ టెక్నాలజీ వంటి వాటి ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని ఐటీ సంస్థలు భావిస్తున్నాయి. ఫలితంగా ఆర్థిక భారం తగ్గడమే కాక క్లయింట్ సంస్థలకు వేగంగా సేవలందించొచ్చనే భావనతో ఉన్నాయి. బీటెక్ విద్యార్థులు బ్రాంచ్‌తో సంబంధం లేకుండా ఆర్ఐ నైపుణ్యాల్లో శిక్షణ తీసుకుంటే.. జాబ్ మార్కెట్లోకి మంచి భరోసాతో అడుగుపెట్టడానికి ఆస్కారం లభిస్తుంది.

డేటా అనలిటిక్స్, బిగ్ డేటా

ఇంజనీరింగ్ విద్యార్థులు, ముఖ్యంగా ఫైనలియర్ వారు దృష్టిపెట్టాల్సిన మరో విభాగం డేటా అనలిటిక్స్, బిగ్ డేటా. ప్రస్తుతం కంపెనీలన్నీ వినియోగదారుల అభిరుచులు, ఆసక్తులకు అనుగుణంగా నిరంతరం కొత్త ఉత్పత్తులు, సేవలు అందించాలని.. మార్కెట్లో ముందంజలో నిలవాలని భావిస్తున్నాయి. ఈ క్రమంలో వాటిని ఇట్టే గుర్తించే అవకాశం ఉన్న డేటా అనలిటిక్స్, బిగ్ డేటా టూల్స్‌ను వినియోగించడం అధికమైంది.

ఉన్నత విద్యపై దృష్టి

ప్రస్తుత జాబ్ మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే.. ఎన్ని నైపుణ్యాలను సొంతం చేసుకున్నా.. ఆఫర్స్‌పరంగా భరోసా కనిపించని పరిస్థితి. దీనికి ప్రత్యామ్నాయంగా ఉన్నత విద్యపై దృష్టిపెట్టాలి.

- గేట్ వంటి పోటీ పరీక్షల్లో విజయం దిశగా కృషి చేస్తే.. ఐఐటీలు, ఎన్ఐటీలలో ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ప్రవేశం పొందొచ్చు. గేట్ ద్వారా వెళ్లిన విద్యార్థులకు నెలకు నెలకు రూ.12,400 ఉపకార వేతనం వస్తుంది.
- పీహెచ్‌డీలో అడుగుపెడితే.. రెండేళ్లు జేఆర్ఎఫ్ నెలకు రూ. 25 వేలు, తర్వాత మూడేళ్లు ఎస్ఆర్ఎఫ్ నెలకు రూ. 28 వేల ఆర్థిక ప్రోత్సాహకం లభిస్తుంది.

స్టార్టప్ ఏర్పాటు దిశగా

మీతోపాటు మరో పదిమందికి ఉపాధి కల్పించే అవకాశం స్టార్టప్ ఏర్పాటు. మీ వ్యాపార ఆలోచన నేటి తరం పరిస్థితులకు అనుగుణంగా, అద్భుతంగా ఉంటే.. నిధుల సమీకరణకు ఎన్నో మార్గాలున్నాయి. ప్రభుత్వ పథకాలు మొదలు, ప్రైవేటు రంగంలో ఏంజెల్ ఇన్వెస్టర్స్, వెంచర్ క్యాపిటలిస్ట్‌లు నిధులిచ్చేందుకు సిద్ధంగా ఉంటున్నారు. టై, నాస్కామ్, సీఐఐ వంటి సంస్థలు స్టార్టప్ ఔత్సాహికులకు ఏంజెల్ ఇన్వెస్టర్స్ నుంచి పెట్టుబడులు లభించేలా చొరవ తీసుకుంటున్నాయి. ఐఐటీలు, ఎన్ఐటీలలో బీటెక్ స్థాయిలోనే స్టార్టప్స్‌పై ఆలోచించి కార్యరూపం ఇవ్వడంలో చాలామంది విజయవంతం అవుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలపై దృష్టి

ఇప్పుడు ప్రైవేటు రంగంతో పాటు, ప్రభుత్వ విభాగాల్లోనూ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్స్ నియామకాలు క్రమంతప్పకుండా జరుగుతున్నాయి. అఖిల భారత స్థాయిలో ఐఈఎస్ పరీక్ష ద్వారా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో డిప్యూటీ ఇంజనీర్ హోదాలను సొంతం చేసుకోవచ్చు.

- రాష్ట్రాల స్థాయిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సైతం పలు శాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పోస్టుల భర్తీ చేపడుతుంటాయి. వాటికి కూడా సిద్ధం కావొచ్చు.

గేట్ స్కోర్‌తోనే పీఎస్‌యూల్లో

గేట్ స్కోర్ ద్వారా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైనీ, ట్రైనీ ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటివ్ వంటి పోస్ట్‌ల భర్తీ చేపడుతున్నాయి పబ్లిక్ సెక్టార్ యూనిట్స్. ఇవి కార్పొరేట్ కొలువులకు దీటైన అవకాశాలే. వీటిలో వేతనాలు కూడా ఆకర్షణీయంగా ఉంటున్నాయి.

ఎంప్లాయబిలిటీ స్కిల్స్‌పై దృష్టి

బీటెక్ ఫైనలియర్ విద్యార్థులు ఎంప్లాయబిలిటీ స్కిల్స్‌పైనా దృష్టి పెట్టాలి. ఈ క్రమంలో పొందాల్సిన స్కిల్స్ ప్రాధాన్యతలవారీగా..

- అప్లికేషన్ స్కిల్స్
- ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్
- కమ్యూనికేషన్ స్కిల్స్/సాఫ్ట్ స్కిల్స్
- టీమ్ కల్చర్ స్కిల్స్
- డెసిషన్ మేకింగ్ స్కిల్స్

అకడమిక్స్‌తోపాటు మిగతావాటిపైనా..

అకడమిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత, మంచి గ్రేడ్ పాయింట్లు, ప్రాజెక్ట్ వర్క్‌పైనే ఫైనలియర్ విద్యార్థులు దృష్టిపెడతారు. ఇదే సమయంలో గమనించాల్సిన అంశాలు.. జాబ్ మార్కెట్ అవకాశాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు. ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకోకుండా ఇతర అవకాశాలు/మార్గాలను అన్వేషించాలి. తద్వారా బీటెక్ పూర్తయి క్యాంపస్ దాటి బాహ్య ప్రపంచంలోకి వచ్చాక ఒడిదుడుకులను ఎదుర్కొనే సత్తా లభిస్తుంది.

– ప్రొఫెసర్ బి. వెంకటేశం, ఐఐటీ–హెచ్

ఆన్‌లైన్ రిసోర్సెస్ వినియోగించుకోవాలి

ఫైనలియర్ విద్యార్థులు ఆన్‌లైన్ రిసోర్సెస్‌ను వినియోగించుకోవాలి. ప్రస్తుతం ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తున్న మూక్స్‌వైపు దృష్టిపెట్టాలి. వీటి ద్వారా పరిశ్రమ వర్గాల, ప్రముఖ ఇన్‌స్టిట్యూట్‌లకు చెందిన నిపుణులు అందించే లెక్చర్స్‌ను వినే, సంబంధిత రంగాల్లో తాజా నైపుణ్యాలపై శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది. ఉదాహరణకు బిగ్ డేటాకు సంబంధించి పలు ఇన్‌స్టిట్యూట్‌లు మూక్స్‌ను అందిస్తున్నాయి. ఇలా.. కేవలం అకడమిక్స్‌కే పరిమితం కాకుండా.. వాస్తవ పరిస్థితులపై కసరత్తు చేస్తే కెరీర్‌ను మెరుగ్గా మలుచుకోవచ్చు.

– ప్రొఫెసర్. బి. కృష్ణమూర్తి, ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్, ప్లేస్‌మెంట్ సెల్, బిట్స్ పిలానీ

ముందున్న అవకాశాలు

- ఉన్నత విద్య (పీజీ, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ, ఎంఎస్ బై రీసెర్చ్)
- గవర్నమెంట్ జాబ్స్
- పీఎస్‌యూ జాబ్స్
- స్టార్టప్స్ ఏర్పాటు
- మూక్స్ ద్వారా కొత్త నైపుణ్యాల సాధన

సాక్షి బిజినెస్

మంగళవారం 29-8-2017

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
155 ▲	56 ▲
31,751	9,913

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (రాత్రి రెండూ రాత్రి 11:30కి)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	6,275	▲	9
డోజోన్స్	21,784	▽	30
ఎఫ్‌టీఎస్ఈ 100 (25 ముగింపు)	7,401	▽	6
డాక్స్	12,123	▽	44
షాంఘై	3,363	▲	31
నికాయ్	19,450	▽	3

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	63.11	64.78
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	80.94	83.73
€	యూరో	ఎస్‌బీఐ	74.94	77.57
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.57	59.60
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.86	51.66
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.40	47.90
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.46	18.32
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.82	18.49
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.88	11.04

వేలంలో మాల్యా 'కారు'చౌక

రూ.34లక్షల విలువైన 2 కార్లు రూ.1.4 లక్షలకే!

సాక్షి, బెంగళూరు: కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కోసం తీసుకున్న రూ.9వేల కోట్లకు పైగా బకాయిలను చెల్లించకుండా దేశం వదిలి వెళ్లిపోయిన లిక్కర్ కింగ్ విజయ్‌మాల్యా ఆస్తులు ఒక్కొక్కటీ వేలానికి వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే వేలానికి వచ్చిన అతని రెండు లగ్జరీ కార్లను హుబ్లీకి చెందిన హనుమంతరెడ్డి అనే వ్యాపారవేత్త కారు చౌకగా సొంతం చేసుకున్నారు. దాదాపు రూ.34 లక్షలు విలువ చేసే రెండు వాహనాలను ముంబై నుంచి నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో ఆయన రూ.1.4 లక్షలకే కొనుగోలు చేశారు. మాల్యా వాడిన హ్యుండాయ్ సొనాటా గోల్డ్, హోండా ఎకార్డ్‌లకు ముంబై నుంచి ఆన్‌లైన్ వేలాన్ని నిర్వహించారు. సొనాటా గోల్డ్ మార్కెట్ ఖరీదు రూ.13.15 లక్షలు, హోండా ఎకార్డ్ విలువ రూ.21 లక్షలు. సొనాటా గోల్డ్‌ను రూ.40 వేలకు, ఎకార్డ్‌ను రూ.ల



క్షకే హనుమంత రెడ్డి సొంతం చేసుకున్నారు.

అమ్మాలని అడుగుతున్నారు

'ఆన్‌లైన్ వేలంలో రోల్స్‌రాయల్స్ మొదలు అనేక మోడళ్ల లగ్జరీ కార్లు మొత్తం 52 వరకూ ఉన్నాయి. రోల్స్‌రాయల్స్ వంటి వాటికి ఎక్కువ పోటీ కనిపించింది. నేను కొనుగోలు చేసిన కార్లు మంచి కండిషన్‌లోనే ఉన్నాయి. వీటిని కొన్న తరువాత రెండింతల ధర ఇస్తాం, అమ్మాలనేవారి సంఖ్య పెరుగుతోంది' అని హనుమంతరెడ్డి తెలిపారు.

హ్యుందాయ్ కొత్త వెర్నా..



వాహన తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా హైదరాబాద్ మార్కెట్లో నెక్స్ట్ జెన్ వెర్నా కారును విడుదల చేసింది. చిత్రంలో కంపెనీ ఇంజనీరింగ్ విభాగం ఎండీ జిహాంగ్ బేక్, ఆర్ఎస్ఎం ఎం.ఎ.సలీమ్ అమీన్, డీలర్లు ఉన్నారు.

ఈ ఏడాదే భారత్‌లోకి 'రెనో కాప్చర్'

ధర రూ.12 లక్షల వరకూ ఉండొచ్చని అంచనా

ముంబై: డస్టర్, క్విడ్ మోడళ్లతో జోరు చూపిస్తున్న ప్రముఖ వాహన తయారీ కంపెనీ 'రెనో' తాజాగా తన ప్రీమియం ఎస్‌యూవీ 'కాప్చర్'ను ఈ ఏడాదిలోనే భారత మార్కెట్‌లోకి తెస్తున్నట్లు ప్రకటించింది. డిసెంబర్ త్రైమాసికంలో కాప్చ ర్‌ను మార్కెట్‌లోకి తీసుకువస్తామని రెనో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ సుమిత్ సాహ్నీ తెలియజేశారు. అంతేతప్ప ఫలానా తేదీకి తెస్తామని మాత్రం ప్రకటించలేదు. అంతర్జాతీయ మార్కెట్లలో ఇప్పటికే 10 లక్షల కాప్చర్ వాహనాలను విక్రయించామని, ఇదే ట్రెండ్‌ను భారత్‌లోనూ కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. డస్టర్ ప్లాట్‌ఫామ్‌పైనే రూపొందిన ఈ కాప్చర్ వాహనాలను చెన్నై ప్లాంటులో తయారు చేస్తామన్నారు. కాగా ఈ 5 సీటర్ కాప్చర్ ఎస్‌యూవీ ప్రధానంగా 1.6 లీటర్



పెట్రోల్, 2 లీటర్ డీజిల్ అనే రెండు ఇంజిన్ ఆప్షన్లలో కస్టమర్లకు అందుబాటులోకి రావొచ్చని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దీని ధర రూ.12 లక్షల శ్రేణిలో ఉండొచ్చని సమాచారం. ఇందులో సీ-ఆకారంలోని ఎల్ఈడీ డీఆర్ఎల్‌ఎస్‌తో కూడిన ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, అలాయ్ వీల్స్, పెద్ద ఫ్రంట్ గ్రిల్, ఆటోమేటిక్ క్లైమెట్ కంట్రోల్, ఫ్లాట్-బాటమ్‌డ్ స్టీరింగ్ వీల్ వంటి పలు ప్రత్యేకతలు ఉండొచ్చని అంచనా.

సెప్టెంబర్‌లో ఐపీవోల జాతర!!

పబ్లిక్ ఇష్యూకి రానున్న నాలుగు కంపెనీలు

రూ. 2,500 కోట్ల సమీకరణ ● లిస్టులో మ్యాట్రిమోనీడాట్‌కామ్ కూడా



న్యూఢిల్లీ: మెరుగుపడిన ఇన్వెస్టర్ల సెంటిమెంటు ఊతంతో ఇటీవలి కాలంలో కంపెనీలు మళ్లీ ఐపీవోల బాట పట్టాయి. సెప్టెంబర్‌లో నాలుగు సంస్థలు పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. రూ. 2,500 కోట్లు సమీకరించనున్నాయి. ఈ జాబితాలో ఆన్‌లైన్ వివాహ సేవల సంస్థ మ్యాట్రిమోనీడాట్‌కామ్, భారత్ రోడ్ నెట్‌వర్క్, కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ డిక్సన్ టెక్నాలజీస్, నిర్మాణ రంగ కంపెనీ కెపాసిటీ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ఉన్నాయి. ఈ నాలుగూ వచ్చే నెల ఐపీవోకి రాబోతున్నట్లు మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. ఐపీవో నిధులను ప్రధానంగా విస్తరణ ప్రణాళికలకోసం, రుణాల చెల్లింపునకు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం ఆయా సంస్థలు వినియోగించనున్నాయి.

ఈసారి మెరుగే..

గతేడాది మొత్తం 26 కంపెనీలు మొత్తం రూ. 26,000 కోట్లు సమీకరించాయి. ఐపీవోలకి సంబంధించి ఆరేళ్లలో ఇవే అత్యుత్తమ గణాంకాలు. అయితే, ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తుంటే ఐపీవో విభాగం గతేడాది కన్నా మెరుగ్గానే ఉండగలదని పరిశీలకులు భావిస్తున్నారు. మధ్యమధ్యలో హెచ్చుతగ్గులు ఉంటున్నప్పటికీ .. మార్కెట్‌లో బులిష్ సెంటిమెంట్ కనిపిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది ఇప్పటిదాకా దాదాపు ఇరవైకి పైగా కంపెనీలు సెబీకి ఐపీవో ప్రతిపాదనలు సమర్పించాయి. ఈ ఏడాది ఇప్పటిదాకా మొత్తం 17 కంపెనీలు ఇనీషియల్ షేర్ సేల్ ఆఫర్ల ద్వారా రూ. 12,000 కోట్లు సమీకరించాయి. ఇందులో బీఎస్ఈ, అవెన్యూ సూపర్‌మార్ట్స్, హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హడ్కో), ఎరిస్ లైఫ్‌సైన్సెస్, కొచిన్ షిప్‌యార్డ్ మొదలైన సంస్థలు ఉన్నాయి.

ఐపీవోల వివరాలు..

1. భారత్ రోడ్ నెట్‌వర్క్

శ్రేయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్‌కి సంబంధించిన ఈ సంస్థ ఐపీవో సెప్టెంబర్ 6-8 మధ్యలో రానుంది. రూ. 10 ముఖవిలువ చేసే 29.30 లక్షల ఈక్విటీ షేర్లను ఈ సందర్భంగా విక్రయించనున్నారు. రూ. 1,200 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం.

2. డిక్సన్ టెక్నాలజీస్..

సుమారు రూ. 600-650 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత షేర్ హోల్డర్లు 37,53,739 షేర్లను విక్రయించనుండగా, కొత్తగా మరో రూ. 60 కోట్ల విలువ చేసే షేర్లను ఐపీవోలో జారీ చేయనున్నారు. ఈ ఇష్యూ కూడా సెప్టెంబర్ 6న మొదలై 8తో ముగియనుంది.

3. మ్యాట్రిమోనీడాట్‌కామ్..

భారత్‌మ్యాట్రిమోనీ బ్రాండ్ కింద ఆన్‌లైన్ వివాహ పరిచయ వేదిక సేవలను ఈ సంస్థ నిర్వహిస్తోంది. ఐపీవో ద్వారా రూ. 350 కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆఫర్ ఫర్ సేల్ కింద 37,67,254 షేర్లను, కొత్తగా రూ. 130 కోట్లు విలువ చేసే షేర్లను జారీ చేయనుంది.

4. కెపాసిటీ

ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా కెపాసిటీ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రూ.400 కోట్లు సమీకరించవచ్చని అంచనా.

ఎన్‌టీపీసీలో 5% డిజిన్వెస్ట్‌మెంట్

- రూ. 7000 కోట్ల సమీకరణ
- 168 ధరతో నేడు ఆఫర్ ఫర్ సేల్



న్యూఢిల్లీ: విద్యుదుత్పాదక దిగ్గజం ఎన్‌టీపీసీలో కేంద్ర ప్రభుత్వం 5 శాతం వాటాను డిజిన్వెస్ట్ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో జరిగే ఈ వాటా విక్రయం ద్వారా రూ. 7,000 కోట్లు ప్రభుత్వం సమీకరిస్తుంది. రూ. 168 ధరతో జరిగే ఓఎఫ్ఎస్ మంగళ, బుధవారాల్లో అమల్లో వుంటుందని కేంద్ర ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. ఓఎఫ్ఎస్ నేపథ్యంలో సోమవారం ఎన్‌టీపీసీ షేరు ధర 2.5 శాతం ఎగిసి రూ. 173.55 వద్ద ముగిసింది. ఓఎఫ్ఎస్‌కు తాజా ధరతో పోలిస్తే 3 శాతం డిస్కౌంట్‌తో ఫ్లోర్ ధరను నిర్ణయించారు. ఇష్యూ ఓవర్ సబ్‌స్క్రయిబ్ అయితే మరో 5 శాతం విక్రయించే ఆప్షన్‌తో ఓఎఫ్ఎస్ జారీచేస్తున్నట్లు ఆ అధికారి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటివరకూ డిజిన్వెస్ట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం రూ. 8,800 కోట్లు సమీకరించగా, పూర్తి ఆర్థిక సంవత్సరానికి రూ. 72,500 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

ప్రపంచంలో తొలి డైమండ్ ఫ్యూచర్స్!

ట్రేడింగ్ ప్రారంభించిన ఐసీఈఎక్స్

ముంబై: అనిల్ అంబానీ గ్రూప్‌నకు చెందిన ఇండియన్ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఐసీఈఎక్స్) సోమవారం డైమండ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌ను ప్రారంభించింది. తద్వారా ప్రపంచంలోనే డైమండ్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌ను ప్రారంభించిన మొట్ట మొదటి డెరివేటివ్స్ ఎక్స్ఛేంజ్‌గా నిలిచింది. ''కంపల్సరీ డెలివరీతో తొలి దశలో 1 క్యారెట్ పరిమాణంలో కాంట్రాక్ట్స్‌ను ప్రారంభించాం. డైమండ్ లావాదేవీలు నిర్వహించేవారికి ఇది పూర్తి పారదర్శకమైన కొత్త మార్కెట్‌ను సృష్టిస్తుంది. వివిధ కొనుగోలుదారులకు తమ సర్టిఫైడ్ డైమండ్స్‌ను అమ్మకందారులు తప్పని సరిగా డెలివరీ ఇవ్వాల్సి ఉంటుంది''అని ఐసీఈఎక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజిత్ ప్రసాద్ విలేకరులకు తెలిపారు. తరువాత తప్పనిసరి డెలివరీతో 30 సెంట్లు, 50 సెంట్ల కాంట్రాక్టులు ప్రారంభించాలన్నది ఐసీఈఎక్స్ ప్రణాళిక. ఇందుకు ఇప్పటికే మార్కెట్ రెగ్యులేటర్- సెబీ ఆమోదముద్ర వేసింది. ట్రేడింగ్ పరిమాణం రోజుకు దాదాపు రూ.5,000 కోట్ల మేర ఉండే వీలుందని ప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రోజు వరకూ 100 మంది సభ్యులు, 4,000 మంది



ముంబైలో డైమెండ్ డెరివేటివ్స్ ప్రారంభ కార్యక్రమం

క్లెయింట్లు ఎక్స్ఛేంజ్‌లో రిజిస్టర్ చేయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. కమోడిటీ మార్కెట్ల తదుపరి పురోగతిదిశలో ఇది తాజా ముందడుగని రత్నాలు, ఆభరణ ఎగుమతి మండలి చైర్మన్ ప్రవీణ్ శంకర్ పాండ్య తెలిపారు.

డాక్టర్ రెడ్డీస్‌కు కొత్త తలనొప్పి

అమెరికా కోర్టులో క్లాస్ యాక్షన్ సూట్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔషధ తయారీ సంస్థ డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌కు కొత్త తలనొప్పి వచ్చిపడింది. కంపెనీ, ఉన్నతాధికారులకు వ్యతిరేకంగా యూఎస్ కోర్టులో క్లాస్ యాక్షన్ సూట్ దాఖలైంది. అమెరికన్ ఫెడరల్ సెక్యూరిటీస్ చట్టాలను డాక్టర్ రెడ్డీస్ ఉల్లంఘించిందని ఆరోపిస్తూ కొందరు ఇన్వెస్టర్ల తరపున అక్కడి ఓ న్యాయ సేవల సంస్థ న్యూజెర్సీ జిల్లా కోర్టును ఆశ్రయించింది. కార్పొరేట్ క్వాలిటీ సిస్టమ్ పేరిట 2015 నవంబరు 6న జారీ అయిన యూఎస్ఎఫ్‌డీఏ వార్నింగ్ లెటర్, 2017 ఆగస్టు 10న జారీ అయిన జర్మనీ ఔషధ నియంత్రణ సంస్థ లేఖలకు సంబంధించి కంపెనీ ఉద్దేశపూర్వకంగా, తప్పుదోవ పట్టించేలా ప్రకటన చేసిందని, అసలు విష



యాన్ని దాచిపెట్టిందని ఆరోపిస్తూ కోర్టులో దావా దాఖలయింది. కంపెనీ చర్యలవల్ల షేర్ ధర పడిపోయిందని, నష్ట పరిహారం చెల్లించాలని కోరింది. ఈ ఇన్వెస్టర్లు 2015 జూన్ 15, 2017 ఆగస్టు 10 మధ్య న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో షేర్లను కొనుగోలు చేశారు. అయితే కోర్టు నుంచి తమకు ఎటువంటి ఆదేశాలు రాలేదని డాక్టర్ రెడ్డీస్ తెలిపింది. ఆరోపణల్లో వాస్తవం లేదని, కోర్టు ఉత్తర్వులు వచ్చిన తర్వాతే స్పందిస్తామని వెల్లడించింది. బీఎస్ఈలో సోమవారం రెడ్డీస్ షేరు ధర రూ.41.95 (2.01 శాతం) తగ్గి రూ.2,045.95 వద్ద స్థిరపడింది.

పూర్తయిన ఫ్లాట్లే కొనండి!

గృహ కొనుగోలుదారులకు ఎస్‌బీఐ సూచన ● వారి హక్కులకూ ప్రాధాన్యం ఉంటుందని హామీ

న్యూఢిల్లీ: పూర్తయిన ఫ్లాట్స్‌నే కొనుగోలు చేయాలని గృహ కొనుగోలుదారులకు బ్యాంకింగ్ దిగ్గజం- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సూచించింది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులలో పెట్టుబడులు అంత ఆకర్షణీయంగా లేవని పేర్కొన్న బ్యాంక్, గడచిన కొద్ది సంవత్సరాలుగా ఆస్తి ధరల్లో పెరుగుదల పెద్దగా లేదని తెలియజేసింది. డిమాండ్ మందగమనమే దీనికి కారణమని పేర్కొంది. ఇక్కడ జరిగిన జాతీయ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్ఏఆర్ఈడీసీ) సదస్సులో ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ (నేషనల్ బ్యాంకింగ్ గ్రూప్) రజనీష్ కుమార్ చేసిన ప్రసంగంలో కొన్ని ముఖ్యాంశాలు చూస్తే...

- ఒక నిలిచిపోయిన ప్రాజెక్టు విషయంలో గృహ కొనుగోలుదారుల హక్కులకూ తాజా దివాలా చట్టం ప్రాధాన్యమిస్తోంది. ఆయా ప్రాజెక్టుల దివాలా చర్యల ప్రక్రియ విషయంలో గృహ కొనుగోలుదారుల ప్రయోజనాలను బ్యాంకులు పరిరక్షిస్తాయి. రుణదాతల ప్రయోజనాలకు సరి సమానంగా గృహకొనుగోలుదారు ప్రయోజనాలూ ఉంటాయి.
- కొత్త ప్రాజెక్టుల్లో ఏదైనా కష్టనష్టాలు తలెత్తితే ఆయా నష్టాలను సైతం రుణదాత, గృహ కొనుగోలుదారు సమానంగా పంచుకోవాల్సి ఉంటుంది.
- అయితే సంబంధిత వివాదాలపై తుది నిర్ణయం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌దే. (ఎన్‌సీఎల్‌టీ).
- ఈ ఏడాది మే నుంచీ కొత్త రియల్టీ చట్టం- ఆర్ఈఆర్ఏ(రెరా) అమల్లోకి వచ్చాక బ్యాంకులు, గృహ వినియోగదారుల రిస్క్ తగ్గింది.




'బయ్యర్స్' ఆందోళనల నేపథ్యం...

ఎస్‌బీఐ సీనియర్ అధికారి ప్రకటనకు నేపథ్యం చూస్తే... రూ.526 కోట్ల రుణం చెల్లించని కేసులో జేపీ ఇన్‌ఫ్రాటెక్‌కు వ్యతిరేకంగా దివాలా చర్యలు చేపట్టాలని ఐడీబీఐ చేసిన అభ్యర్థనకు గత నెలలో ఎన్‌సీఎల్‌టీ ఆమోదముద్ర వేసింది. దివాలా చట్టం - 2016 కింద దివాలా ప్రక్రియను నిర్వహించడానికి ఐఆర్‌పీ (ఇంటిరిమ్ రెజల్యూషన్ ప్రొఫెషనల్)గా అనూజ్ జైన్‌ను కూడా ఎన్‌సీఎల్‌టీ నియమించింది. మరోవైపు ఆమ్రపాలి ప్రాజెక్టుకు సంబంధించి కూడా దివాలా చర్యలను కోరుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ఈ రెండు అంశాలూ ఆయా ప్రాజెక్టుల కొనుగోలుదారుల్లో ఆందోళన సృష్టించాయి. బయ్యర్లు వివిధ రూపాల్లో ఆందోళనలు ప్రారంభించారు. ప్రాజెక్టులో ఇన్వెస్టర్లుగా తమ పరిస్థితి ఏమిటన్నది వారి ప్రశ్న. ఈ నేపథ్యంలో ఎస్‌బీఐ అధికారి ప్రకటనకు ప్రాధాన్యం ఏర్పడింది. గృహ వడ్డీరేట్లను గణనీయంగా తగ్గించి, రియల్టీ వృద్ధికి బ్యాంకింగ్ తోడ్పాటును అందిస్తోందని మరో ప్రశ్నకు సమాధానంగా రజనీష్ తెలిపారు.

ఇన్ఫీకి నీలేకని జోష్..!

- ఆయన రాకతో శుభారంభం
- సీఎల్ఎస్ఏ వ్యాఖ్యలు
- సీఈవో ఎంపిక ప్రక్రియ జోరు...
- వ్యూహాల పునఃసమీక్ష సానుకూలాంశాలు





న్యూఢిల్లీ: వివాదాల నుంచి బైటపడే దిశగా ప్రయత్నాలు సాగిస్తున్న ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని చైర్మన్‌గా రావడం కంపెనీకి ఊతమివ్వగలదని బ్రోకింగ్ కన్సల్టెన్సీ సంస్థ సీఎల్ఎస్ఏ అభిప్రాయపడింది. ఇది సంస్థకు శుభారంభం ఇవ్వగలదని పేర్కొంది. సుస్థిరమైన నాయకత్వం, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు రచించుకోవడం, కంపెనీ సంస్కృతిపరమైన వివాదాల పరిష్కారం మొదలైన అంశాల దిశగా ఇన్ఫీ తలపెట్టే చర్యలకు సంబంధించి గత ఆరేళ్లలో కంపెనీకి లభించిన అత్యుత్తమ శుభారంభం ఇదే కాగలదని సీఎల్ఎస్ఏ అభిప్రాయపడింది. వ్యవస్థాపకులు, బోర్డు మధ్య విభేదాల నేపథ్యంలో సీఈవో విశాల్ సిక్కా వైదొలగడం, పరిస్థితులు చక్కదిద్దేందుకు నందన్ నీలేకని పునరాగమనం తదితర పరిణామాలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కొత్త చైర్మన్.. ఇప్పటికే సీఈవో ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశారని, వాటాదారుల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యూహాలను పునఃసమీక్షించడం మొదలుపెట్టడం తదితర అంశాలు సానుకూల ధోరణిలో ఇన్వెస్టర్లను ఆశ్చర్యపర్చాయని సీఎల్ఎస్ఏ తెలిపింది. 'ఇన్ఫీ వ్యూహాల దిశ మారనుండటం, మెరుగైన నాయకత్వం, తక్కువ వేల్యుయేషన్ తదితర అంశాల కారణంగా రిస్కులతో పోలిస్తే రివార్డులు గణనీయంగా మెరుగుపడగలవు' అని పేర్కొంది.

మరోవైపు, ఇన్ఫోసిస్‌కు దార్శనికత గల సీఈవో అవసరమని పరిశ్రమ నిపుణుడు గణేష్ నటరాజన్ తెలిపారు. సదరు సీఈవోకి టెక్నాలజీ నైపుణ్యం ఒక్కటే ఉంటే సరిపోదని.. ఇటు బోర్డును.. అటు ఒత్తిడి చేసే వర్గాలను సైతం మెప్పిస్తూ, కంపెనీని ముందుకు తీసుకెళ్లే సత్తా కూడా ఉండాలని ఆయన చెప్పారు.

బైబ్యాక్‌లో ప్రమోటర్లు కూడా..

ఇన్ఫోసిస్ ప్రతిపాదిత బైబ్యాక్ ఆఫర్‌లో తమ షేర్లను కూడా విక్రయించాలని కంపెనీ ప్రమోటర్లు భావిస్తున్నారు. ఈ మేరకు కొందరు ప్రమోటర్లు తమ ఆసక్తిని వ్యక్తం చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇన్ఫోసిస్ తెలిపింది. అయితే, ఆయా ప్రమోటర్ల పేర్లు, ఇతర వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఎన్ఆర్ నారాయణ మూర్తి తదితర సహ వ్యవస్థాపకులకు ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో 12.75 శాతం వాటాలు ఉన్నాయి. వ్యవస్థాపకుల నుంచి వేధింపుల కారణంతో సీఈవో హోదా నుంచి సిక్కా వైదొలిగిన మరుసటి రోజే ఇన్ఫోసిస్ బోర్డు సుమారు రూ. 13,000 కోట్ల విలువ చేసే షేర్ల బైబ్యాక్ ఆఫర్‌కి ఆమోదముద్ర వేసింది. షేరు ఒక్కింటికి రూ. 1,150 చొప్పున మొత్తం రూ. 11.3 కోట్ల షేర్లను బైబ్యాక్ చేయనుంది. ఈ ప్రతిపాదనకు ప్రత్యేక తీర్మానం ద్వారా షేర్‌హోల్డర్లు ఇంకా ఆమోదం తెలపాల్సి ఉన్నట్లు కంపెనీ వివరించింది.




నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాలుకు)

పత్తి (వరంగల్, *) (వ్యాపారస్థులు)	రూ.4,800 (కనిష్ఠం)	రూ.5,125 (గరిష్ఠం)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.2,000 (కనిష్ఠం)	రూ.5,000 (గరిష్ఠం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.3,300 (కనిష్ఠం)	రూ.7,506 (గరిష్ఠం)
ఉల్లి (కర్నూలు)	------	
చక్కెర (ఎం.30)	రూ.4,080	
బియ్యం (కరీంనగర్)	రూ.3,650 (హెచ్‌ఎంటీ)	
కందిపప్పు (ఎం.)	రూ.7,800	
సుబాబులు (కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)	
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	రూ.6,781	











ఎయిర్‌టెల్, సిమాంటెక్ జట్టు

న్యూఢిల్లీ: దేశీ అతిపెద్ద టెలికం ఆపరేటర్ 'భారతీ ఎయిర్‌టెల్' తాజాగా సిమాంటెక్ కార్పొరేషన్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారత్‌లోని కంపెనీలకు సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ అందించడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఇందులో భాగంగా ఇరు కంపెనీలు.. పెద్ద పెద్ద సంస్థలు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎస్‌ఎంఈ) ప్రత్యేకంగా అవసరమైన ఐటీ సెక్యూరిటీ సేవల రూపకల్పనపై దృష్టిపెట్టనున్నాయి.

సూక్ష్మ రుణ సంస్థల క్యాష్‌లెస్ బాట

ముంబై: క్యాష్‌లెస్ మార్గంలో రుణాలివ్వటానికి సూక్ష్మ రుణ సంస్థలు (ఎంఎఫ్‌ఐలు) అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. తద్వారా నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలని భావిస్తున్నాయి. మైక్రోఫైనాన్స్ ఇన్‌స్టిట్యూషన్స్ నెట్ వర్క్ (ఎంఎఫ్‌ఐఎన్) తాజా నివేదిక ప్రకారం... 2016–17 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 60 శాతానికి పైగా సూక్ష్మ రుణ సంస్థలు క్యాష్‌లెస్ మార్గంలో రుణాలను మంజూరు చేశాయి. దాదాపు 88 శాతం రుణాలు నెఫ్ట్/ఐఎంపీఎస్ విధానంలో జారీ అయ్యాయి. సూక్ష్మ రుణ సంస్థలు రుణ వితరణకు క్యాష్‌లెస్ మార్గానికి ప్రాధాన్యమిస్తుండగా... వసూళ్లకు క్యాష్‌లెస్ విధానాల్లో జరిపే ఈ-పేమెంట్స్ మాత్రం కేవలం 5 శాతంగానే ఉన్నాయి.

అఫెర్పీ మిల్లు కొనుగోలు యోచనలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్



న్యూఢిల్లీ: అల్జీరియా సంస్థ సెవిటాల్ గ్రూప్‌నకు చెందిన అఫెర్పీ స్టీల్ మిల్లును కొనుగోలు చేయాలని జేఎస్‌డబ్ల్యూ స్టీల్ యోచిస్తోంది. ఇందుకోసం సుమారు 100 మిలియన్ డాలర్లు ఆఫర్ చేసినట్లు, సెవిటాల్ గ్రూప్‌తో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అఫెర్పీ గతంలో లుసినీ పేరుతో ఉన్నప్పుడు దాన్ని కొనుగోలు చేసేందుకు జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్రయత్నించింది. కానీ అప్పట్లో దాన్ని దక్కించుకున్న సెవిటాల్ గ్రూప్.. ఆ సంస్థ పేరును అక్సియేరీ ఎ ఫెరియర్ డి ప్యోంబినో (అఫెర్పీ)గా మార్చింది. తాజాగా దీన్ని కొనేందుకు సెవిటాల్ గ్రూప్‌తో జిందాల్ సౌత్‌వెస్ట్ స్టీల్ చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు వివరించాయి.

నాలుగో రోజూ మార్కెట్ అప్

భారత్ - చైనాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు సడలిన ప్రభావం



ముంబై: దౌత్యపరమైన ఒప్పందం ద్వారా భారత్–చైనాల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు సడలటంతో సోమవారం స్టాక్ మార్కెట్లో రిలీఫ్ ర్యాలీ జరిగింది. ప్రపంచ మార్కెట్లు స్తబ్దంగా సాగుతున్నా ట్రేడింగ్ సెంటిమెంటు బలపడింది. దాంతో బీఎస్‌ఈ సెన్సెక్స్ 155 పాయింట్లు జంప్‌చేసి 31,751 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 56 పాయింట్లు పెరుగుదలతో 9,913 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. సూచీలు లాభాలతో ముగియడం వరుసగా ఇది నాల్గవ రోజు. మరో వారంరోజుల్లో చైనాలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో డోక్లాం వద్ద సైనిక బలగాల మోహరింపును వెనక్కు తీసుకోవాలన్న ఒప్పందంపై ఇరుదేశాలు వచ్చిన కారణంగా దేశీయ ఇన్వెస్టర్లు జోరుగా కొనుగోళ్లు జరిపారని మార్కెట్ వర్గాలు తెలిపాయి. రూపాయి బలపడటం కూడా కలిసివచ్చిందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

ఇన్ఫీ జోరు...

సూచీల పరుగుకు హెవీవెయిట్ షేరు ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ ర్యాలీ జరపడం ప్రధాన కారణమని విశ్లేషకులు పేర్కొన్నారు. ఆధార్ ఆర్కిటెక్ట్ నందన్ నీలకేని ఇన్ఫోసిస్ కొత్త ఛైర్మన్‌గా నియమితులుకావడాన్ని మార్కెట్ స్వాగతించిందని, దాంతో ఇన్ఫోసిస్ 3 శాతంపైగా ర్యాలీ జరిపి రూ. 941 వద్ద ముగిసిందని వారు వివరించారు. ఇటీవలి కనిష్టస్థాయి రూ. 860 నుంచి 9 శాతం మేర ఇన్ఫీ ర్యాలీ జరపడం విశేషం. నీలేకని రాకతో ఇన్ఫోసిస్ యాజమాన్యానికి స్థిరత్వం ఏర్పడుతుందన్న భావన ఇన్వెస్టర్లలో కలగడంతో ఇన్ఫోసిస్ షేరు రిలీఫ్ ర్యాలీ జరిపిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఎన్‌టీపీసీ, సన్‌ఫార్మా, హీరో మోటో కార్ప్, హెచ్‌యూఎల్‌లు 1–2 శాతం మధ్య ఎగిసాయి. డాక్టర్ రెడ్డీస్‌లాబ్, పవర్‌గ్రిడ్, టాటా మోటార్స్ షేర్లు 1 శాతంపైగా క్షీణించాయి.

స్టాక్ మార్కెట్ డేటా

టర్నోవర్ (రూ. కోట్లలో)

బీఎస్‌ఈ	3,633
ఎన్‌ఎస్‌ఈ (ఈక్విటీ)	24,239
ఎన్‌ఎస్‌ఈ (డెరివేటివ్స్)	4,82,462
ఎఫ్ఐఐ	-125
డీఐఐ	476

నిఫ్టీ 50–లోకి బజాజ్ ఫైనాన్స్, హెచ్‌పీసీఎల్, యూపీఎల్

ఏసీసీ, బీఓబీ, టాటా పవర్ తొలగింపు

నిఫ్టీ–50 ఇండెక్స్‌లో కొత్తగా బజాజ్ ఫైనాన్స్, హెచ్‌పీసీఎల్, యునైటెడ్ ఫాస్ఫరస్ లిమిటెడ్ (యూపీఎల్)లు ప్రవేశించనున్నాయి. ఈ ఇండెక్స్‌లో ఇప్పటివరకూ భాగమైన ఏసీసీ, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), టాటా పవర్ షేర్లను నిఫ్టీ–50 నుంచి తొలగించనున్నారు. ఈ మార్పులు సెప్టెంబర్ 29నుంచి అమల్లోకి వస్తాయి. సమీక్షానంతరం ఈ మార్పుల్ని చేస్తున్నట్లు ఎన్‌ఎస్‌ఈకి చెందిన ఇండియా ఇండెక్స్ సర్వీసెస్ అండ్ ప్రాడక్ట్స్ సోమవారం ప్రకటించింది. ప్రధాన సూచీతో పాటు ఇతర సూచీల్లో కూడా ఐఐఎస్ఎల్ మార్పులు చేసింది.

సన్ ఫార్మా... ఫ్యూచర్స్ సిగ్నల్స్

ఈ నెలలో భారీగా పతనమైన ప్రధాన షేర్లలో సన్‌ఫార్మా ఒకటి. ఆ పతన నష్టాల్ని చాలావరకూ పూడ్చుకున్న షేరు కూడా ఇదే. సోమవారం ఈ షేరు 2 శాతం ఎగిసి 3 వారాల గరిష్టస్థాయి రూ. 493.20 వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సన్ ఫార్మా ఫ్యూచర్ కాంట్రాక్టు ఓపెన్ ఇంట్రస్ట్ (ఓఐ)నుంచి 61.98 లక్షల షేర్లు (18.20 శాతం) కట్‌కాగా, మొత్తం ఓఐ 2.78 కోట్ల షేర్లకు తగ్గింది. స్పాట్ ధరతో పోలిస్తే ఫ్యూచర్ ధరకు క్రితం రోజు రూ.0.80 ప్రీమియం వుండగా, తాజాగా అది రూ.1 డిస్కౌంట్‌లోకి మళ్లింది. ఓఐ భారీగా తగ్గడం, ఫ్యూచర్ ధర డిస్కౌంట్‌లోకి పడిపోవడానికి... స్క్వేరింగ్ అప్ లావాదేవీలు కారణం. డెరివేటివ్ సెటిల్‌మెంట్ దగ్గరపడుతున్నందున అటు లాంగ్స్, ఇటు షార్ట్స్ భారీగా క్లోజ్‌అయినట్లు ఈ డేటా సూచిస్తున్నది. ఆప్షన్స్ విభాగంలో రూ. 500 స్ట్రయిక్ వద్ద పెద్ద ఎత్తున కాల్ ఆప్షన్ బిల్డప్ (14.31 లక్షలు) వుంది. రూ. 480 స్ట్రయిక్ వద్ద కాల్ కవరింగ్ జరగడంతో 1.30 లక్షల షేర్లు కట్‌కాగా, కాల్ బిల్డప్ 4.71 లక్షల షేర్లకు తగ్గింది. ఇదే స్ట్రయిక్ వద్ద భారీగా పుట్ రైటింగ్ జరగడంతో 2.34 లక్షల షేర్లు యాడ్ అయ్యాయి. పుట్ బిల్డప్ 7.72 లక్షల షేర్లకు చేరింది. సమీప భవిష్యత్తులో ఈ షేరు రూ. 500 స్థాయిని దాటితేనే తదుపరి ర్యాలీ జరిగే అవకాశం వుంటుందని, క్షీణిస్తే రూ. 480 సమీపంలో మద్దతు పొందవచ్చని ఆప్షన్ డేటా వెల్లడిస్తున్నది.

→ ఎల్ అండ్ టీ ఫైనాన్స్ డెరివేటివ్ సంకేతాలు ఏమిటి?
ఈ వివరాలు W . లో W

సిగ్నిటీ బోర్డులోకి శ్రీనాథ్ బత్ని

స్వతంత్ర సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ సర్వీసులను అందించే సిగ్నిటీ టెక్నాలజీస్ తాజాగా గ్లోబల్ ఐటీ వెటరన్ శ్రీనాథ్ బత్నిని తన బోర్డులో స్వతంత్ర డైరెక్టర్‌గా నియమించుకుంది. యాక్సిలర్ వెంచర్స్ సహ వ్యవస్థాపకుడైన ఈయన ఇన్ఫోసిస్‌లో వరల్డ్ కస్టమర్ డెలివరీ గ్రూప్ కో–హెడ్‌గా సేవలందించారు. అలాగే యాక్సిస్ కేడ్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీస్‌లో 2014 నుంచి స్వతంత్ర డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మైసూర్ యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందిన శ్రీనాథ్ ... బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఎంఈ చేశారు.

హైదరాబాద్‌లో హోస్ట్ ఎనలిటిక్స్ విస్తరణ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎంటర్‌ప్రైజ్ పెర్ఫార్మెన్స్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ కంపెనీ హోస్ట్ ఎనలిటిక్స్ హైదరాబాద్‌లోని పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని 30,000 చదరపు అడుగుల స్థాయికి విస్తరిస్తోంది. వచ్చే మూడేళ్లలో ఈ కేంద్రంపై సుమారు రూ.160 కోట్లు వెచ్చిస్తామని కంపెనీ సీఈవో డేవిడ్ కెల్లోగ్ సోమవారమిక్కడ మీడియాకు తెలిపారు. అలాగే సిబ్బంది సంఖ్యను ప్రస్తుతమున్న 150 నుంచి 300లకు చేరుస్తామని చెప్పారు. కంపెనీ భారత్‌తో పాటు యూఎస్‌లోనూ కార్యకలాపాలు సాగిస్తోంది.

విజయా బ్యాంక్ రూ. 1000 కోట్ల క్విప్ ఇష్యూ



ముంబై: ప్రభుత్వ రంగ విజయా బ్యాంక్ షేరుకు రూ. 66.36 ఫ్లోర్ ధరతో సంస్థాగత ఇన్వెస్టర్లకు ప్లేస్‌మెంట్ (క్విప్) ద్వారా వాటాల్ని విక్రయించనుంది. రూ. 1,000 కోట్లు సమీకరించే లక్ష్యంతో జారీచేస్తున్న క్విప్ ఇష్యూ సోమవారం ప్రారంభమైనట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపింది. ఫ్లోర్ ధరపై 5 శాతం డిస్కౌంట్‌ను ఆఫర్ చేస్తున్నట్లు బ్యాంకు వెల్లడించింది. క్విప్ ఇష్యూ నేపథ్యంలో విజయా బ్యాంక్ షేరు 2.17 శాతం ఎగిసి రూ. 70.75 వద్ద ముగిసింది.

లాకర్లపై బ్యాంకుల కుమ్మక్కు...
ఫిర్యాదు కొట్టివేత



న్యూఢిల్లీ: సేఫ్టీ లాకర్ల సేవల విషయంలో రిజర్వ్ బ్యాంక్‌తో పాటు 19 ప్రభుత్వ రంగ బ్యాంకులు కుమ్మక్కై వ్యవహరిస్తున్నాయంటూ వచ్చిన ఫిర్యాదును కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ) కొట్టివేసింది. లాకర్లు అద్దెకు లేదా లీజుకిచ్చినప్పుడు .. కస్టమర్లకు వాటిల్లో దాచుకునే విలువైన వస్తువులు పోయినా లేదా దెబ్బతిన్నా తమ పూచీ ఉండదంటూ బ్యాంకులు అగ్రిమెంట్‌లో షరతు విధించడాన్ని ప్రధానంగా సవాల్ చేస్తూ ఢిల్లీకి చెందిన వ్యక్తి.. సీసీఐకి ఫిర్యాదు చేశారు. అయితే, ఆయా సంస్థలు స్వతంత్ర నిర్ణయాల ఆధారంగా పాటిస్తున్న విధానాలు దాదాపు ఒకే రకంగా ఉన్నంత మాత్రాన.. అవన్నీ కుమ్మక్కయినట్లుగా భావించనక్కర్లేదని, ఆయా విధానాలు పరిశ్రమలో సాధారణంగా పాటించేవిగానే పరిగణించాల్సి ఉంటుందని సీసీఐ పేర్కొంది. సమాచార హక్కు చట్టం కింద ప్రతివాదులు ఇచ్చిన వివరణలు బట్టి చూస్తే.. లాకర్లలోని విలువైన వస్తువులు పోతే.. బ్యాంకులు పూర్తిగా తమ బాధ్యత లేదంటూ దులిపేసుకునే అవకాశం ఉన్నట్లు కనిపించడం లేదని సీసీఐ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదును కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. ఆర్‌బీఐతో పాటు ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మొదలైన వాటిపై ఈ ఫిర్యాదు దాఖలైంది.

మోల్డ్‌టెక్ ప్యాకేజింగ్ లాభం రూ.8 కోట్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మోల్డ్‌టెక్ ప్యాకేజింగ్ సంస్థ జూన్ త్రైమాసికం లాభంలో స్వల్ప పెరుగుదల నమోదయ్యింది. స్టాండ్ అలోన్ ప్రాతిపదికన అమ్మకాల పరిమాణం దాదాపు 6 శాతం తగ్గినా... మొత్తం ఆదాయంలో మాత్రం 6.32 శాతం పెరుగుదల నమోదయింది. గతేడాది తొలి త్రైమాసికంలో రూ.93.19 కోట్ల అమ్మకాలను నమోదు చేయగా... ఈ త్రైమాసికంలో అది రూ.99.08 కోట్లకు చేరుకుంది. నికరలాభం రూ.7.94 కోట్ల నుంచి 8.04 కోట్లకు చేరుకుంది. వృద్ధి 1.27 శాతంగా నమోదయింది. ఎబిటా మార్జిన్ పెరిగి 17 శాతంగా నమోదయినట్లు సంస్థ తెలియజేసింది. సోమవారం బీఎస్‌ఈలో సంస్థ షేరు 1.27 శాతం పెరిగి రూ.294కు చేరుకుంది.

టెక్నాలజీస్ లాభంలో భారీ వృద్ధి..

మోల్డ్‌టెక్ గ్రూపునకు చెందిన మోల్డ్‌టెక్ టెక్నాలజీస్ మాత్రం ఈ త్రైమాసికం లాభంలో భారీ వృద్ధిని నమోదు చేసింది. స్టాండ్ అలోన్ ప్రాతిపదికన చూస్తే అమ్మకాలు రూ.12.3 కోట్ల నుంచి 15.4 కోట్లకు ఎగిశాయి. నికరలాభం రూ.67 లక్షల నుంచి రూ.1.46 లక్షలకు చేరింది. మొత్తంగా చూస్తే అమ్మకాల్లో 25 శాతం వృద్ధి కనిపించగా నికరలాభంలో ఏకంగా 117 శాతం వృద్ధి నమోదయింది. సోమవారం బీఎస్‌ఈలో సంస్థ షేరు 6.30 శాతం పెరిగి రూ.53కు చేరింది.

బులియన్ రూ.లలో



ముంబై	
బంగారం (99.9, 10గ్రా)	29,395
బంగారం (99.5, 10గ్రా)	29,245
వెండి (కిలో)	39,225
చెన్నై	
బంగారం (24 క్యారెట్లు)	– –
బంగారం (22 క్యారెట్లు)	27,950
వెండి (కిలో)	– –
హైదరాబాద్	
బంగారం (24 క్యారెట్లు)	29,420
బంగారం (22 క్యారెట్లు)	27,950
వెండి(కిలో)	39,435
ప్రొద్దుటూరు	
బంగారం (24 క్యారెట్లు)	30,000
బంగారం (22 క్యారెట్లు)	27,780
వెండి(కిలో)	40,100
విశాఖపట్నం	
బంగారం (24 క్యారెట్లు)	29,650
బంగారం (22 క్యారెట్లు)	27,950
వెండి(కిలో)	41,500
విజయవాడ	
బంగారం (24 క్యారెట్లు)	30,350
బంగారం (22 క్యారెట్లు)	28,100
వెండి(కిలో)	40,500
ఏపీ బులియన్ అసోసియేషన్	
బంగారం (24 క్యారెట్లు)	30,260
బంగారం (22 క్యారెట్లు)	28,020
వెండి(కిలో)	40,400

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	46.41 (రాత్రి 11.30కు)	$47.87 (శుక్రవారం ముగింపు)
బ్రెంట్	51.28 (రాత్రి 11.30కు)	$51.98 (శుక్రవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 29-8-2017



విశాఖ	362–00
చిత్తూరు	390–00
వరంగల్	357–00
ముంబై	400–00
చెన్నై	397–00
విజయవాడ	359–00
గోదావరి	359–00
నమక్కల్	387–00
28-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	355–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.15
బెంగుళూరు	382–00
ఢిల్లీ	355–00
కోల్‌కతా	390–00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1815.7	1781.5
ADANI PORT	387.5	380.05
AMBUJA CEME	279.35	275.4
ASIAN PAINT	1155.9	1135.6
AXIS BANK L	510.6	506.85
BAJAJ AUTO	2742.05	2728.55
BANK OF BAR	144.25	142.85
BHARTI AIRT	434.4	432.95
BOSCH LIMIT	21843.35	21676.25
BHARAT PETR	508	508.2
CIPLA LTD	574.1	574.05
COAL INDIA	243.6	241.3
EICHER MOTO	31288.35	30750.9
GAIL (INDIA	382	383
HCL TECHNOL	867.65	867.5
HDFC LTD	1766.45	1757.35
HDFC BANK L	1762.25	1762.5
HERO MOTOCO	3959.2	3882.65
HINDALCO I	233.55	233
HIND.Unilever	1199.7	1179.7
INDIABULLS	1223.25	1210.35
ICICI BANK	300.9	297.7
INDUSIND BA	1660.55	1667.7
BHARTI INFR	386.7	383.9
INFOSYS LIM	941	912.15
INDIAN OIL	440.7	428.2
ITC LTD	282.45	281.45
KOTAK MAHIN	976.05	972.1
LARSEN & TO	1138.9	1131.7
LUPIN LIMIT	991.2	992.5
MAHINDRA &	1373.05	1375.15
MARUTI SUZU	7579	7612.85
NTPC LTD	173.3	169
OIL AND NAT	160.6	159.45
POWER GRID	217.1	220.95
RELIANCE IN	1566.55	1568.05
STATE BANK	279.35	280.3
SUN PHARMAC	493.2	483
TATA MOTORS	379.3	384.15
TATA MOTORS	225.2	227.35
TATA POWER	78.85	79.15
TATA STEEL	635.85	639
TATA CONSUL	2487.3	2496.6
TECH MAHIND	427.75	427.7
ULTRATECH C	3984.15	3939.65
VEDANTA LIM	301.35	298.55
WIPRO LTD	290.7	289.4
YES BANK LI	1753.35	1719.45
ZEE ENTERTA	517.9	511.7

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ABB INDIA L	1364.35	1349.7
ASHOK LEYLA	105.7	103
BAJAJ FINSE	5578	5506.25
BAJAJ FINAN	1829.95	1760.1
BHARAT ELEC	188.85	187.95
BHEL	127.95	126.95
BRITANNIA I	4188.3	4214.1
CADILA HEAL	501.95	494.35
COLGATE PAL	1100.25	1093.75
CONTAINER C	1286.9	1267.8
CUMMINS IND	895.25	891.85
DABUR INDIA	312.7	300.05
DLF LIMITED	180.1	186.95
EMAMI LIMIT	1076.8	1075.05
GLAXOSMITHK	2422.9	2398.35
GLENMARK PH	625.6	616.3
GODREJ CONS	939.85	917.45
GLAXOSMITHK	5356.4	5295.6
HAVELLS IND	489.35	487.15
HIND.Petroleum	463.3	466.2
HIND.Zinc	286.5	283.95
ICICI PRU L	431.5	422.9
IDEA CELLUL	89.85	90
INTERGLOBE	1185.95	1186.6
JSW STEEL L	244.5	246.05
LIC HOUSING	656.6	658
MARICO LIMI	318.25	316.1
UNITED SPIR	2571.8	2567.15
MOTHERSON S	311.75	310.5
NHPC LTD	29.2	29.75
NMDC LTD.	122.4	122.2
ORACLE FIN	3465.2	3436.3
OIL INDIA L	288.1	283.4
PIRAMAL ENT	2690.65	2676.75
PETRONET LN	224.9	226.55
POWER FIN C	122.6	121.4
P&G HYGIENE	8265.5	8156.45
PIDILITE IN	836.15	829.05
PUNJAB NATI	144.85	144.3
RURAL ELEC	165.15	160.8
STEEL AUTHO	61.5	60.65
SHREE CEMEN	17565.4	16992.1
SIEMENS LTD	1292.6	1265.15
SHRIRAM TRA	981.45	975
SUN TV NETW	715.5	712.45
TITAN COMPA	612.25	606.8
TORRENT PHA	1238.25	1226.35
UNITED BREW	820.2	812.7
UPL LIMITED	839.1	833.1

A B C D

3M INDIA LI	14765.85	14725.65
63 MOONS TE	60.9	61.15
8K MILES SO	509.6	509.1
AARTI DRUGS	524.55	516.2
AARTI INDUS	843.25	841.75
ABAN OFFSHO	178.1	175.65
ABBOTT INDI	4253.8	4306.6
ACCELYA KAL	1394.7	1371.4
ACCORD SYNE	54.8	54.95
ACTION CONS	60.8	60.3
ADANI ENTER	119.2	109.15
ADANI TRANS	118.1	108.85
ADF FOODS L	227.55	227.95
ADITYA BIRL	89.15	93.7
ADITYA BIRL	169.95	169.1
ADLABS ENTE	55.25	54.25
ADOR WELDIN	396.8	380.75
ADVANCED EN	290.8	289.95
ADVANI HOT.	54.6	53.3
AEGIS LOGIS	184.85	186.3
AGC NETWORK	110.7	108.8
AGRI-TECH (	86.65	82.55
AGRO TECH F	536.7	542.6
AHLUWALIA C	289.15	289.15
AIA ENGINEE	1310.25	1345.35
AIRAN LIMIT	172.2	163.85
AJANTA PHAR	1232.9	1231.95
AJMERA REAL	186.1	183.1
AKASH INFRA	83	75.75
AKSHARCHEM	726.6	706.7
AKZO NOBEL	1793.65	1779.1
ALBERT DAVI	319.65	312.55
ALEMBIC PHA	516.45	510.2
ALICON CAST	528.65	535.2
ALKALI META	70.35	58.65
ALKEM LABOR	1778.55	1787
ALKYL AMINE	402.75	401.8
ALLAHABAD B	68.65	68.4
ALLCARGO LO	167.45	164.75
ALLSEC TECH	342.7	337.55
ALPHAGEO (I	772.3	764.55
AMBIKA COTT	1363.8	1360.45
AMRUTAJAN H	600	595.6
ANANT RAJ L	56.5	55.85
ANJANI PORT	236.35	215.2
APAR INDUST	779.95	779.9
APCOTEX IND	372.95	382.35
APL APOLLO	1516.15	1467.5
APOLLO HOSP	1092.65	1083.2
APOLLO SIND	709	695
APOLLO TYRE	252.6	257
APTECH LIMI	302.4	313.2
ARCHIDPLY I	91.3	92.55
ARCOTECH LI	84.25	82.75
ARIHANT SUP	184.45	186.35
ARMAN FIN S	187.4	181.7
ARO GRANITE	67.85	66.35
ARROW GREEN	571.5	571.1
ARSHIYA LIM	69.95	71.45
ARTEM GLOBA	119.35	122.2
ARVIND LIMI	366.45	363.5
ARVIND SMAR	138.85	136.5
ASAHI INDIA	376.15	334.6
ASAHI SONGW	308.15	313.75
ASHAPURA IN	395.35	398.95
ASHAPURA MI	57.3	55.55
ASHIANA HOU	168.1	166.55
ASHOKA BUIL	186.1	184.5
ASIAN GRANI	444.45	434.75
ASIAN HOTEL	124.7	126.1
ASIAN HOTEL	165.05	165
ASIAN HOTEL	268.35	269.9
ASPINWALL &	251.05	249.95
ASTEC LIFES	585.1	588.25
ASTRA MICRO	125.75	122.95
ASTRAL POLY	668.2	654.85
ASTRAZENECA	900.3	893.95
ATLANTA LIM	96.8	89.8
ATUL AUTO L	462.1	442.7
ATUL LTD	2106.45	2025.75
AU SMALL FI	537.95	532.85
AURIONPRO S	122.05	117.7
AUTOLITE (I	60.3	60.5
AUTOMOTIVE	68.9	68.45
AUTOMOTIVE	725.65	720.2
AVANTI FEED	1884.25	1924.2
AVENUE SUPE	1046.15	994.6
AXISCADES E	138.95	141.35
AYM SYNTEX	54.3	53.95
BAJAJ CORP	385.25	388
BAJAJ ELECT	340.9	340.2
BAJAJ HOLDI	2834	2750.8
BAL PHARMA	97	94.05
BALAJI TELE	170.1	168.6
BALKRISHNA	80.75	81.5
BALKRISHNA	1542.8	1576.35
BALMER LAWR	239.8	240.05
BALRAMPUR C	173.05	166
BANARAS BEA	55.6	53.65
BANCO PRODU	207.4	206.45
BANK OF IND	143.75	144.15
BANNARI AM	304	301.3
BANNARI AMM	1887	1899.8
BANSWARA SY	139	139.95
BASF INDIA	1485.7	1430.2
BATA INDIA	681.05	667.75
BAYER CROPS	4093.9	4030.95
BEARDSELL L	53.4	52.95
BEML LIMITE	1785.2	1791
BERGER PAIN	244.25	240.55
BF INVESTME	161.8	158.2
BF UTILITIE	327.25	325.2
BGR ENERGY	135.35	134.8
BHAGERIA IN	258.7	262.95
BHANSALI EN	87.2	88.1
BHARAT BIJL	1092.55	1217.15
BHARAT FIN	887.7	880.45
BHARAT FORG	1161.95	1147.95
BHARAT GEAR	141.45	141.5
BHARAT RASA	3062.4	3059.15
BHARAT WIRE	88.7	87.75
BHARTIYA IN	567.9	568.55
BHUSHAN STE	70	69.95
BIGBLOC CON	83.35	82.4
BINANI INDU	71.05	70.85
BIOCON LIMI	344.1	338.95
BIRLA CORPO	963.25	956.25
BLISS GVS P	169.55	172.45
BLS INTL SE	222	216.9
BLUE DART E	4253.4	4109.2
BLUE STAR L	748.85	743.9
BODAL CHEMI	162	168.1
BOMBAY BURM	898.5	897.65
BOMBAY DYEI	92.6	85.05
BOMBAY RAYO	138.85	140.95
BPL LTD	64.45	61.3
BRIGADE ENT	268.8	264
BROOKS LAB	104.2	105.75
BSE LIMITED	985.05	998.1
BSL LTD	60.15	58.9
BTRFLY GAND	167.6	163.35
C&C CONST.	57.2	58.2
CAMBRIDGE T	76.25	74.8
CAMLIN FINE	74.8	74.95
CAN FIN HOM	2780.05	2772.15
CANARA BANK	339.05	341.2
CANTABIL RE	67.1	66.25
CAPITAL FIR	724.5	713.8
CAPITAL TRU	458.5	452.2
CAPLIN POIN	668.75	664.75
CAPRI GLOBA	73.25	72.65
CARBORUNDUM	344.65	334.3
CARE RATING	1547	1455
CAREER POIN	119.8	111.75
CASTROL IND	383.85	390.7
CCL PRODUCT	274.8	275.8
CEAT LIMITE	1651.75	1649.9
CENTRAL BAN	80.3	73.55
CENTRAL DEP	341.15	331
CENTUM ELEC	661.4	656.2
CENTURY ENK	319.4	315.8
CENTURY PLY	258	259.2
CENTURY TEX	1238.15	1210.5
CERA SANITA	2954.95	2925.05
CESC LTD	1019.6	956.35
CG POWER AN	79.9	79.85
CHAMBAL FER	148.85	143.95
CHENNAI PET	417.05	416.3
CHOLAMANDAL	1159.55	1145.9
CIGNITI TEC	218.65	217.35
CIMMCO LIMI	81.2	80.35
CINELINE IN	77.65	70.65
CITY UNION	159	162.2
CKP PRODUCT	51.5	51
CL EDUCATE	377.85	386.45
CLARIANT CH	575.2	585.8
CMI LIMITED	200.15	203.85
COCHIN SHIP	510.1	513.2
COFFEE DAY	244.1	240.55
CONSO. FIN.	60.25	59.65
CONTROL PRI	398.65	395.3
CORAL INDIA	64.9	59.7
CORDS CABLE	111.65	105.45
COROMANDEL	442.1	427.55
COSMO FILMS	367.1	365.1
COX & KINGS	264.05	262.5
CREATIVE PE	108	106.5
CREST VENTU	165.3	166
CRISIL LTD	1886.25	1858.4
CROMPT GREA	219.2	214
CUPID LIMIT	287.35	288.9
CYBERTECH S	54.8	53.95
CYIENT LIMI	536.55	530.6
D-LINK INDI	92.6	91.9
D.B.CORP LT	376.6	372.15
DALMIA BHAR	164.1	158.85
DALMIA BHAR	2675.6	2619.25
DAMODAR IND	95.25	99
DATAMATICS	100.8	98.5
DCB BANK LI	192.3	185
DCM LTD	115.35	114
DCM SHRIRAM	402.35	392.6
DE NORA IND	263.8	262.2
DECCAN CEME	1120.65	1120.8
DEEP INDUST	219.05	218.15
DEEPAK FERT	383.9	392.5
DEEPAK NITR	180.45	170.55
DELTA CORP	186.45	182.15
DEN NETWORK	91	92.75
DEV INFO TE	53	52
DEWAN HOUSI	490.95	474.05
DFM FOODS L	1399.1	1406.95
DHAMPUR SUG	261.95	259.35
DHANUKA AGR	699.6	699.8
DHUNSERI IN	359.95	366.75
DHUNSERI PE	86.4	82.75
DHUNSERI TE	288.45	286.75
DIC INDIA L	510.75	507.55
DILIP BUILD	622.5	592.9
DISH TV IND	78.25	79.55
DOLLAR INDU	2305.8	2271.25
DOLPHIN OFF	87.7	86.75
DONEAR IND.	55.95	56.8
DR. LAL PAT	806.6	807.6
DWARIKESH S	64.15	62.1
DYNAMATIC T	2104.65	2135.3
DYNEMIC PRO	118	118.5

E F G H

ECE INDUSTR	200	197.05
ECLERX SERV	1268.4	1261.05
EDELWEISS F	237.5	236.1
EID PARRY I	320.1	315.4
EIH ASSOCIA	327.65	329.1
EIH LIMITED	133.15	131.35
EIMCO ELECO	520.6	530.6
ELECTROTHER	221.7	211.15
ELGI EQUIPM	220.85	215.95
EMAMI INFRA	169.7	154.7
EMKAY GLOBA	223.15	219.55
EMMBI INDUS	192.6	189.8
ENDURANCE T	976.95	952.95
ENGINEERS I	153.8	152.15
ENTERTAIN N	846.3	845.65
EON ELECTRI	71.65	74.8
EQUITAS HOL	160.05	157.75
ERIS LIFESC	603.2	602.7
EROS INTL M	201.65	196.95
ESAB INDIA	682.65	682.2
ESCORTS IND	619.5	613.9
ESSEL PROPA	275.95	269.7
EURO (I) FR	142.45	144
EVEREADY IN	294.6	295.65
EVEREST IND	357.85	332.45
EXCEL CROP	1744.3	1745.6
EXCEL INDUS	430.05	427.35
EXCEL REALT	54.45	51.35
EXIDE INDUS	200.05	202.55
FAIRCHEM SP	413.25	414.2
FDC LIMITED	169	170.05
FEDDERS ELE	64.25	62.25
FEDERAL BAN	109.65	106.45
FEDERAL-MOG	503.95	507.6
FIEM INDUST	898.25	900.6
FILATEX IND	136.6	137.15
FINOLEX CAB	534.2	530.15
FINOLEX IND	612.6	605.25
FLEXITUFF I	82.65	82
FORTIS HEAL	148.9	151.75
FORTUNE FIN	294	293.5
FOSECO INDI	1357.05	1372.25
FOURTH DIME	59.85	59.2
FUT LIFESTY	360.95	367.05
FUTURE MKT	123	111.85
FUTURE RETA	506.25	505.25
G M BREWERI	415.8	421
GABRIEL IND	180.8	177.2
GANDHI SPL.	302.45	299.4
GANESH HOUS	132.85	128.15
GANESHA ECO	332.85	338.15
GARWARE-WAL	863.3	867.1
GATEWAY DIS	231.85	233.95
GAYATRI PRO	179.85	176.3
GE POWER IN	669.15	668.9
GE T&D INDI	382.3	380.3
GEECEE VENT	120.2	118.45
GENESYS INT	240.45	239.15
GENUS POWER	53.1	51.7
GEOJIT FINA	102.2	101.45
GHCL LIMITE	229.6	227.2
GIC HOUSING	538.7	498.7
GILLANDERS	60.25	60.25
GILLETTE IN	5266.3	5333.85
GITANJALI G	61.25	60.5
GKW LIMITED	425	420.6
GLOBAL VEC	150.55	147.9
GLOBUS SPIR	69.95	73.05
GNA AXLES L	256.8	256.7
GOA CARBON	321.5	306.2
GOCL CORPOR	527.25	523.3
GODFREY PHI	1050.7	1051.4
GODREJ INDU	613.8	604.65
GODREJ PROP	540.55	519.6
GOKALDAS EX	87.15	84.35
GOLDIAM INT	85.45	84.5
GOODLUCK IN	81.65	80.6
GP PETROLEU	82.1	81.75
GPT INFRAPR	148.75	145.3
GRAPHITE IN	255.3	253.1
GRASIM INDU	1143	1134.45
GRAVITA IND	114.1	112.5
GREAVES COT	149.95	145.25
GREENLAM IN	893.65	896
GREENPLY IN	277.05	274.4
GRINDWELL N	393.5	399.55
GRP LIMITED	1319.95	1306
GRUH FINANC	509.7	511.8
GTPL HATHWA	134.65	131.9
GUFIC BIOSC	67.9	69.15
GUJ IND POW	123.35	122.25
GUJ NAR VAL	290.55	280.85
GUJ STATE F	138.9	139.7
GUJ. APOLLO	183.65	186
GUJARAT ALK	433.6	419.35
GUJARAT AMB	115.55	115.15
GUJARAT FLU	739.05	734.6
GUJARAT GAS	789.45	788.15
GUJARAT MIN	139.9	139.95
GUJARAT PIP	129.55	129.9
GUJARAT STA	196.95	193.1
GULF OIL LU	792.6	799.45
GULSHAN POL	84.05	81.35
HARITA SEAT	733.9	705.35
HARRISON MA	76.1	74.5
HATSUN AGRO	639.05	639.9
HEALTHCARE	270.15	271.95
HEG LTD	595.3	523.4
HEIDELBERGC	121.95	121.65
HERCULES HO	139.25	139.95
HESTER BIOS	902.65	875.1
HEXAWARE TE	274	274.15
HI-TECH PIP	174.3	168
HIKAL LIMIT	205.1	205.05
HIL LIMITED	1205.5	1117.3
HIMADRI SPE	96.5	92.95
HIMATSINGKA	320.9	310.55
HIND NATL G	80.4	79.35
HIND RECTIF	89.7	90.65
HINDUJA GLO	498.2	504.95
HINDUJA VEN	476.3	467.2
HIND.Copper	62.2	61.95
HIND.Composites	514.45	505.3
HIND.Media	273	270.2
HIND.Oil explo	82.5	73.95
HITECH CORP	193.05	195.5
HONDA SIEL	1407.5	1426.85
HONEYWELL A	13199.35	12963.05
HOUSING DEV	62.1	61.6
HOV SERVICE	279.6	275.45
HPL ELECTRI	128.95	132.5
HSG & URBAN	79.75	79.55
HSIL LIMITE	382.9	378.05
HT MEDIA LI	92.9	91.65
HUBTOWN LIM	114.7	110
HUHTAMAKI P	222.4	220.25

I J K L

I G PETROCH	440.75	446.45
ICRA LIMITE	3866.55	3828.2
IDBI BANK L	56	55
IDFC BANK L	56	55.2
IDFC LIMITE	55	54.6
IFB AGRO IN	401.9	396.7
IFB INDUSTR	689.7	696.1
IFGL REFRAC	240.05	239.5
IGARASHI MO	1000.05	997.15
IIFL HOLDIN	609.85	597.85
IL&FS TRANS	83.35	79.5
IMP POWERS	73.65	73.65
IND MOTOR P	809.25	805
IND TERRAIN	196.15	197.05
INDIA GLYCO	167.4	173.75
INDIA GRID	96.57	96.55
INDIA NIPPO	792.05	780.5
INDIA TOUR.	515.2	493.75
INDIABULLS	211.85	203.05
INDIABULLS	231.8	230.55
INDIAN BANK	293.95	294.95
INDIAN CARD	192	178.8
INDIAN HUME	546.05	524.9
INDIAN META	593.95	545
INDO COUNT	112.25	109.7
INDO TECH T	183.05	179.55
INDOCO REME	191.8	189.9
INDRAPRASTH	53.45	53.35
INDRAPRASTH	1242.75	1251.85
INDUSTRIAL	71.65	71
INEOS STYRO	917.5	894.35
INFIBEAM IN	1452.05	1435.5
INFINITE CO	206.85	207.8
INFO EDGE (	946.8	936.55
INFOBEANS T	61.8	61.85
INGERSOLL-R	808.75	809.05
INOX LEISUR	238.4	234.2
INOX WIND L	130.85	123.05
INSECTICIDE	818.1	765.05
INTELLECT D	106.75	108.9
INTENSE TEC	86.6	87.55
INTERNATION	293.1	295.25
INTRASOFT T	506.1	509.4
IOL CHEM AN	66	67
IPCA LABORA	417.35	414.8
IRB INFRA D	212.15	212.55
IRB INVIT F	96.5	96.56
ITD CEMENTA	161	163.9
ITI LTD	91.65	91.65
IVP LTD	152.65	154.6
IZMO LIMITE	51.9	51.2
J & K BANK	81.6	81.95
J B CHEMICA	280.95	284.65
JAGRAN PRAK	173.85	173.5
JAI CORP LI	78.95	77.65
JAIN DVR EQ	63.95	62
JAIN IRRIGA	98.2	95.35
JAMNA AUTO	236.7	238.9
JAY BHARAT	560.55	555.35
JAYANT AGRO	490.1	476.5
JAYSHREE TE	100.55	100.1
JBF INDUSTR	158.7	153.15
JBM AUTO LI	342.9	343.55
JET AIRWAYS	574.6	574.25
JET FREIGHT	108	102.9
JHS SVEND.	72.35	69.45
JIND POL IN	56.1	55.55
JINDAL DRIL	161.25	160.95
JINDAL PHOT	67.45	67.8
JINDAL POLY	376.9	371.45
JINDAL SAW	91.2	91.6
JINDAL STAI	95.05	94.35
JINDAL STAI	178.15	181.4
JINDAL STEE	135.85	135.15
JINDAL WORL	865.85	850.1
JK CEMENT L	1016.65	1013.45
JK LAKSHMI	413.05	411.7
JK PAPER LI	100.05	99.25
JK TYRE & I	143.85	143.35
JKUMAR INFR	198.5	196.1
JM FINANCIA	126	126.25
JMC PROJECT	366.15	366.3
JOCIL LIMIT	170.8	166.75
JOHNSON CON	1973.05	2005.9
JSW ENERGY	66.9	63.8
JSW HOLDING	1770.9	1742.95
JUBILANT FO	1382.5	1393.55
JUBILANT IN	214.6	216.35
JUBILANT LI	718.1	726.25
JULLUNDUR M	215.1	209.8
JUSTDIAL LT	367.45	362.65
JYOTHY LABS	377.6	377.75
KABRA EXTRU	125.25	125.75
KAJARIA CER	698.55	703.2
KALPATARU P	350.05	354.65
KALYANI INV	1745.3	1724.85
KALYANI STE	417.7	419.2
KAMAT HOTEL	62.55	61.25
KAMDHENU LI	125.05	125.85
KANORIA CHE	75.05	74.6
KANSAI NERO	472.7	468.2
KARNATAKA B	152.55	151.45
KARUR VYSYA	141.85	139.9
KAVERI SEED	548.45	542.05
KAYA LIMITE	883.8	884.1
KDDL LIMITE	193.15	191
KEC INTL. L	303.55	296.2
KEI INDUSTR	245.35	233.25
KELLTON TEC	100.05	88.8
KESAR ENTER	70.55	67.5
KESAR TER &	215.35	220.4
KESORAM IND	134.15	129.85
KEWAL KIRAN	1635.95	1648
KEYNOTE COR	64.5	64.6
KILITCH DRU	54.9	52.5
KINGFA SCI	724.5	662.4
KIOCL LIMIT	100	93.9
KIRI INDUST	300.6	294.95
KIRLOSKAR B	248.8	251.2
KIRLOSKAR I	1466.85	1463.3
KIRLOSKAR O	375.65	376.6
KITEX GARME	234.6	227.5
KOHINOOR FO	67.6	67.95
KOKUYO CAML	93.1	92.65
KOLTE PATIL	161.85	156.05
KOPRAN LTD	72.1	72.05
KOTHARI PRO	192.85	192.5
KPIT TECHNO	118.1	114.9
KPR MILL LT	739.2	742.5
KRBL LIMITE	470.9	456.6
KRIDHAN INF	84.95	85.3
KSB PUMPS L	688.45	690.15
KWALITY LIM	153	147.5
L&T FINANCE	188.05	174.85
L&T INFOTEC	750.6	736.1
L&T TECHNOL	757.25	757.65
LA OPALA RG	461.5	467.15
LAKSHMI MAC	6130.3	6006.6
LAKSHMI VIL	175.25	177.2
LAMBODHARA	55.8	54.8
LAURUS LABS	510.9	521.35
LEEL ELECTR	187.05	184.9
LEXUS GRANI	77.75	64.8
LG BALAKRIS	696.7	674.05
LIBAS DESIG	66	64.8
LIBERTY SHO	182	180.55
LINC PEN &	240.4	237.7
LINCOLN PHA	156.85	158.45
LINDE INDIA	403.5	406.45
LOVABLE LIN	236.1	232.2
LT FOODS LI	64.85	64.15
LUMAX AUTO	518.25	519.2
LUMAX INDUS	1303.7	1249.05
LUX INDUSTR	1236.9	1267.05
LYKA LABS L	51.5	52

M N O P

M K PROTEIN	76.1	74.5
M&M FIN. SE	418.4	409.65
MAAN ALUMIN	79.15	78.75
MADHAV COPP	309	300
MADHAV MARB	70.05	68.6
MAGMA FINCO	175.75	173.05
MAHAMAYA ST	87.6	90.25
MAHANAGAR G	1026.95	1022.5
MAHARASHTRA	423.55	415.3
MAHARASHTRA	2417.1	2392.15
MAHESHWARI	135.65	132
MAHINDRA CI	240.8	240.8
MAHINDRA HO	363.55	353.35
MAHINDRA LI	439.55	425.25
MAITHAN ALL	498.5	497.4
MAJESCO LIM	393.75	386.5
MAN INDUSTR	92	88.4
MAN INFRA L	63.15	62.6
MANAKSIA LT	80.75	75.55
MANAPPURAM	95.6	95.75
MANG.CHEM.F	67.45	65.55
MANGALAM CE	371.45	371.7
MANGALAM DR	136	140.75
MANPASAND B	816.15	825.3
MARATHON NX	285	276.05
MASTEK LTD	295.75	293.85
MAWANA SUGA	98.05	90.4
MAX FINANCI	605.5	601.25
MAX INDIA L	139.85	141.95
MAX VENTURE	88.45	85.75
MAYUR UNIQU	356.6	353.25
MAZDA LIMIT	363.85	357.8
MCLEOD RUSS	176.65	177.95
MEGHMANI OR	73	72.8
MENON BEARI	77.35	77.75
MEP INFRA.	112.55	115.1
MERCK LIMIT	1209.35	1175.1
MINDA CORPO	108.75	108.25
MINDA INDUS	800.1	778.8
MINDTECK (I	67.15	67.5
MINDTREE LI	478	468.2
MIRZA INTER	159.55	154.85
MM FORGINGS	598.45	594.9
MMTC LIMITE	56.35	55.7
MOHIT INDUS	55.35	55.1
MOIL LIMITE	364.75	359.55
MOLD-TEK PA	295.75	287.95
MOMAI APPAR	124	122.2
MONSANTO IN	2454.45	2438.9
MONTE CARLO	461.65	459.1
MOTILAL OSW	1203.05	1172.9
MPHASIS LIM	614.45	604.85
MPS LIMITED	566.55	565.05
MRF LTD	62811.1	63049.7
MRPL	128	124.95
MT EDUCARE	62.9	62.75
MUKAND LTD.	85.8	85.8
MUKTA ARTS	90.25	89.3
MULTI COMMO	1049.3	1022
MUNJAL AUTO	64.75	64.55
MUNJAL SHOW	225.6	224.75
MURUDESHWAR	56.15	55.35
MUSIC BROAD	378.65	373.65
MUTHOOT CAP	535.55	533.3
MUTHOOT FIN	453.15	443.25
N R AGARWAL	261.1	257.85
N.B.I. IND.	3355.8	3418.8
NAGA DHUNSE	763.05	736.85
NAHAR CAP &	115.3	109.9
NAHAR INDS	93.15	91.55
NAHAR POLY	53.1	53.15
NAHAR SPINN	109.7	108.35
NALWA SONS	1186.1	1191.65
NANDAN DENI	143.2	140.5
NARAYANA HR	306.1	305.3
NATH BIO-GE	376.55	394.65
NALCO	69.55	69.7
NATIONAL FE	67.65	68.2
NAVIN FLUOR	660.8	662.35
NAVKAR CORP	187.9	186.2
NAVNEET EDU	158.6	156.2
NBCC (INDIA	206.9	205.8
NCC LIMITED	86.5	86.1
NELCAST LIM	62	62.7
NELCO LTD	91.5	90.3
NESCO LTD.	2399.75	2387.2
NESTLE INDI	7048.6	6602.6
NIIT LIMITE	94.2	94.45
NIIT TECHNO	495.1	497.1
NILKAMAL LI	1556	1556.5
NITCO LIMIT	68.15	68
NITIN SPINN	115.9	119.05
NK INDUSTRI	55	52.05
NLC INDIA L	92.25	92.65
NOCIL LIMIT	137.15	135.9
NRB BEARING	119	118.25
NUCLEUS SOF	279.35	284.4
OBEROI REAL	376.1	366.1
OCL INDIA L	1243.8	1226.25
OM METALS I	54.15	55.2
OMAX AUTOS	66.6	67.1
OMAXE LIMIT	204.8	203.65
OMKAR SPL C	86	87.85
ONMOBILE GL	58.7	58.55
ONWARD TECH	124.7	103.95
OPTIEMUS IN	54	55.4
ORBIT EXPOR	148.65	143
ORICON ENTE	57.35	58
ORIENT BELL	250.35	244.3
ORIENT CEME	149.85	150.4
ORIENT PAPE	94.3	94.5
ORIENT PRES	76.65	77.25
ORIENT REFR	134.65	133.85
ORIENTAL BA	125.7	124.35
ORIENTAL CA	1204.7	1215.95
ORISSA MIN	1672.65	1664.55
PAGE INDUST	17411	17196.8
PALRED TECH	91.15	94.45
PANACEA BIO	149.9	147.4
PANACHE DIG	99.25	102.1
PANAMA PETR	202.55	200.55
PARAG MILK	245.55	241.15
PATEL ENGIN	71	71
PATEL INT.	74.65	73.5
PC JEWELLER	353.15	359.9
PDS MULTINA	257.3	252.8
PEARL GLOBA	141.9	141.55
PENNAR ENG	92.4	93.15
PENNAR INDU	63.05	61.8
PERSISTENT	628.8	616.65
PETRON ENGG	132.7	130.95
PFIZER LTD	1811.45	1813.2
PG ELECTROP	316.7	319.8
PHILIPS CAR	650.25	630.4
PHOENIX LAM	207.4	205.45
PI INDUSTRI	723.95	728.7
PIONEER DIS	202.15	201.95
PLASTIBLEND	262.55	258.25
PNB GILTS L	53.55	53.3
PNB HOUSING	1588.8	1552.65
PNC INFRATE	140.3	142.6
PODDAR HOUS	1356.15	1410.2
PODDAR PIGM	249.15	253.45
POKARNA LIM	1261.75	1241.35
POLY MEDICU	208.9	210.7
POLYPLEX CO	436.65	436.65
PONNIE SUGA	168.85	170.15
POWER MECH	542.1	545
PPAP AUTOMO	325.85	328.85
PRABHAT DAI	131.8	132.5
PRAJ INDUST	69.1	68.9
PRAKASH IND	121.85	125.2
PRECISION C	109.9	107.35
PRECISION W	137.85	140.5
PRECOT MERI	72.05	73.9
PREMIER EXP	446.8	445.45
PRESSMAN AD	60.05	59
PRESTIGE ES	263.25	259
PRICOL LIMI	81.05	79.55
PRIME FOCUS	103.05	103.85
PSP PROJECT	325.3	319.9
PTC INDIA L	115.4	114.8
PUNJAB CHEM	358.05	359.75
PURAVANKARA	71.35	70.6
PUSHPA REAL	60.8	58.5
PVR LIMITED	1276.25	1263.55

R S T U

R R MOHOTA	168.7	166.6
R. S. SOFTW	61.85	61.6
R.P.P INFRA	251.35	257.15
RADICO KHAI	164.55	165
RAIN INDUST	144.8	145.3
RAJ TV NETW	60.4	59.6
RAJESH EXPO	743.2	719.9
RAJSHREE SU	52.5	51.45
RALLIS INDI	231	229.3
RAMA STEEL	133.5	132.45
RAMCO INDUS	264.45	243.5
RAMCO SYSTE	353.6	347.65
RAMKRISHNA	555.35	563.75
RAMKY INFRA	83.1	81.2
RANE (MADRA	481	482.55
RANE BRAKE	1182.15	1198.8
RANE ENG VA	564.25	565.5
RANE HOLDIN	1568.05	1583.2
RASHTRIYA C	97.5	97.85
RATNAMANI M	850.4	821.45
RAYMOND LTD	765.15	733.75
RBL BANK LI	511	510.2
REDINGTON (	147.2	147.9
RELAXO FOOT	501.4	497.9
RELIANCE CA	788.05	776.9
RELIANCE DE	53.25	52.85
RELIANCE IN	416.3	414.1
RELIANCE IN	483.8	479.9
RELIGARE EN	55.55	57.9
REMSONS IND	68.3	65.15
RENAISSANCE	206.2	201.85
REPCO HOME	654.65	649.1
REPRO INDIA	561.2	575.15
REVATHI EQU	669.5	673.25
RICO AUTO I	72.9	72.8
ROLTA INDIA	53.35	53.1
ROSSELL IND	100.4	97.65
ROYAL ORCHI	107.85	107.15
RPG LIFE SC	328	327.5
RSWM LIMITE	326.45	319.9
RUCHIRA PAP	154.3	150.5
RUPA & COMP	485.9	473.5
RUSHIL DECO	780.95	779.45
S CHAND AND	483.7	473.45
S H KELKAR	245.35	246.8
S. P. APPAR	399.9	387.8
S.E. INVEST	171.55	174.15
SADBHAV ENG	275.95	267.75
SADBHAV INF	102.4	102.85
SAKSOFT LIM	190.15	190
SAKUMA EXPO	124.95	120.8
SALASAR TEC	212.55	201.3
SALONA COTS	62.3	64.55
SALZER ELEC	191.25	187.95
SANCO INDUS	70.8	76
SANDESH LTD	853.65	849.75
SANGAM (IND	247.4	249.2
SANGHVI MOV	154.9	151.6
SANOFI INDI	4030.4	4002.1
SARDA ENERG	395.95	381.35
SAREGAMA IN	426.3	395.55
SASKEN TECH	461.15	448
SASTASUNDAR	83.4	83.3
SATIN CREDI	279.5	281.1
SAVITA OIL	1119.05	1111.45
SCHAEFFLER	4246.55	4225.45
SCHNEIDER E	122.85	122.9
SEAMEC LIMI	147.55	147.8
SECURITY IN	773.05	767.25
SELAN EXPLO	199.7	196.05
SEQUENT SCI	117.85	118.5
SESHASAYEE	691.85	680.9
SHAKTI PUMP	499	498.6
SHALIM PAIN	208.25	210.75
SHANKARA BL	1158.55	1154.95
SHANTHI GEA	133.55	132.65
SHARDA CROP	454.2	457.9
SHARDA MOTO	2615.85	2607.55
SHEELA FOAM	1296.65	1280.35
SHEMAROO EN	332.95	335.5
SHILPA MEDI	603.7	568.5
SHIPPING CO	94.9	94.7
SHIRPUR GOL	147.5	142.7
SHIVA TEXYA	364.6	363.4
SHIVAM AUTO	62.5	62.3
SHOPPERS ST	355.8	353.75
SHRE PUSH C	201.7	198.85
SHRENIK LIM	94	93.4
SHREYANS IN	153.35	150.55
SHREYAS SHI	392.6	396.35
SHRIRAM CIT	2153.25	2200.9
SICAL LOGIS	232.35	231.1
SIL INVESTM	159.15	159.95
SIMPLEX INF	489.8	489.75
SINTEX PLAS	109.65	111.65
SIYARAM SIL	2026.85	1972.2
SKF INDIA L	1513.85	1529.45
SKIPPER LIM	205.65	199.9
SKM EGG PRO	70.85	72.35
SMARTLINK N	91.35	91.8
SML ISUZU L	983.95	924.6
SMS PHARMAC	79.5	79.95
SNOWMAN LOG	50.85	50.1
SOBHA LIMIT	384.7	387
SOLAR INDUS	898.55	879.8
SOM DIST &	145.75	140.35
SOMANY CERA	804.05	803.75
SONA KOYO S	111.2	110.65
SONATA SOFT	158.75	156.95
SORIL INFRA	103.2	103.15
SPECIALITY	116.2	114.1
SPML INFRA	160.85	161.5
SQS INDIA B	457.4	474.65
SREELEATHER	149.8	153.65
SREI INFRAS	120.65	120.35
SRF LTD	1471.35	1451.35
SRI ADHIKAR	205.05	211.7
SRIKALAHAST	360.85	368.85
STAR CEMENT	110.35	110.7
STAR PAPER	186.9	184.25
STEEL CITY	95.9	94.45
STEEL EXCHA	83.25	84.45
STEEL STRIP	851.35	852.75
STEL HOLDIN	89.15	74.3
STERLING TO	232.95	235.25
STERLITE TE	223.25	217.1
STRIDES SHA	934.55	938.45
SUBROS LIMI	215.95	216.15
SUDARSHAN C	371.55	371.2
SUMMIT SECU	613.45	571.4
SUN PHARMA	389.45	391.9
SUNDARAM BR	500.65	495.05
SUNDARAM CL	4500.15	4478.05
SUNDARAM FI	1623.3	1633.4
SUNDRAM FAS	397.65	392.55
SUNFLAG IRO	59.85	56.85
SUNTECK REA	257.3	256.45
SUPERHOUSE	151.5	145.25
SUPRAJIT EN	287	276.4
SUPREME IND	1178.9	1176
SUPREME INF	78.6	78.25
SUPREME PET	326.4	325.35
SURYA ROSHN	281.25	274.4
SUTLEJ TEXT	875.15	851.45
SWAN ENERGY	142.25	130.2
SWARAJ ENGI	1938.35	1981.9
SWELECT ENE	506.1	513.15
SYMPHONY LI	1283.55	1268.8
SYNDICATE B	65.55	65.15
SYNGENE INT	448.85	445
T T LIMITED	87.9	85.25
TAINWALA CH	75.15	72.85
TAKE SOLUTI	139	134.45
TALBROS AUT	194	196.95
TALWALKAR F	291.15	289.1
TAMILNADU N	338.8	339.35
TAMILNADU P	51.45	51.3
TASTY BITE	5557.3	5554.85
TATA CHEMIC	589.7	583.85
TATA COFFEE	132.3	132.05
TATA COMMUN	664.55	641.55
TATA ELXSI	1671.7	1637.3
TATA GLOBAL	193.3	194.25
TATA INVEST	841	850.95
TATA METALI	636.2	636.9
TATA SPONGE	798.5	804.8
TCI DEVELOP	419.8	400.75
TCI EXPRESS	517.9	502.05
TD POWER SY	220.45	211.15
TEAMLEASE S	1474.7	1479.05
TECHNO ELT	356.25	363.3
TECHNOCRAFT	399.9	394.45
TECHNOFAB E	236.7	238.9
TEJAS NETWO	330.6	329.75
TERA SOFTWA	63.1	60.9
TEXMACO RAI	89.9	89.4
TGB BANQUET	50.85	50.35
THE BYKE HO	183.75	185
THE GE SHPG	390.65	389.5
THE GROB TE	281.4	287.3
THE HI-TECH	338.75	333.1
THE INDIA C	180.25	177.3
THE INDIAN	112.85	110.9
THE MANDHAN	159.7	153.7
THE P K TEA	141.45	140.15
THE PHOENIX	522.9	515.75
THE RAMCO C	678.9	667.4
THE RUBY MI	313.8	315.15
THE STATE T	154.7	154.4
THE TINPLAT	150.3	142.8
THEMIS MEDI	455	455.95
THERMAX LTD	897.6	878.45
THIRU AROOR	54.75	54.15
THIRUMALAI	1220.5	1231.05
THOMAS COOK	217.25	216.6
THYROCARE T	694.85	709.1
TIDE WATER	5751.05	5712.5
TIL LTD	430.6	431.3
TIME TECHNO	184.4	184.3
TIMKEN INDI	719.8	722.55
TIPS INDUST	66.45	61.95
TITAGARH WA	109.95	109.5
TOKYO PLAST	120.25	121.65
TORRENT POW	213.65	209.95
TOURISM FIN	115.55	100.3
TPL PLASTEC	443.65	440.6
TRANS & REC	317.4	315.7
TRENT LTD	297.95	290.4
TRF LIMITED	210.2	209.65
TRIB BHIMJI	107.8	102.05
TRIDENT LIM	97	86.55
TRIGYN TECH	110.35	106.25
TRIVENI ENG	93.85	92.6
TRIVENI TUR	135	130.1
TTK HEALTHC	751.15	752.05
TTK PRESTIG	6376.9	6369.9
TV TODAY NE	243.3	242.6
TV VISION L	211.65	214.75
TVS ELECTRO	182.05	179.95
TVS MOTOR C	604.65	595.15
TVS SRICHAK	3348.8	3321.4
UCAL FUEL S	190.6	190.25
UFLEX LIMIT	420.1	416.95
UFO MOVIEZ	340.65	342.75
UJJIVAN FIN	324.9	314.4
UMANG DAIRI	69.25	69.15
UNICHEM LAB	243.5	242.2
UNION BANK	136.65	136.05
UNIPHOS ENT	93.8	88.15
UNIPLY INDU	255	242.35
UNITED NILG	292.55	300.05
UNIVERSAL C	108.3	108.95

V W X Z

V-GUARD IND	187.15	182.25
V2 RETAIL L	389.85	389.45
VA TECH WAB	606.15	611.25
VADILAL IND	857.15	851.45
VADIVARHE S	137	137
VAIBHAV GLO	524	516
VAISHALI PH	67.3	67.75
VAKRANGEE L	475.8	472.1
VARDHMAN HO	2987.95	2998.85
VARDHMAN SP	132.65	129.35
VARDHMAN TE	1185.7	1182.15
VARUN BEVER	543.2	539.15
VENKY'S (IN	2026.65	2032.7
VENUS REMED	97.7	97.6
VESUVIUS IN	1339.45	1345.25
VETO SWITCH	214.9	203.75
VIDHI SPCLT	62.55	61.4
VIJAYA BANK	70.85	69.6
VINATI ORGA	1013.6	996.7
VINDHYA TEL	1136.8	1142.35
VINYL CHEMI	71.2	71
VIP CLOTHIN	59.25	58
VIP INDUSTR	222.05	211.6
VIPUL LIMIT	96.55	98.95
VISHNU CHEM	254.55	249.75
VLS FINANCE	62.95	62.95
VMART RETAI	1442.8	1432.15
VOLTAMP TRA	1098.3	1090.05
VOLTAS LTD	538.2	521
VRL LOGISTI	333.7	330.35
VST TILLERS	2157.2	2181.1
WABCO INDIA	5523.9	5522
WALCHANDNAG	136.95	135.8
WEBSOL ENER	113.95	114.3
WEIZMANN FO	765.15	751.8
WELSPUN COR	136.3	134.15
WELSPUN ENT	133.25	131.75
WELSPUN INV	78.15	72.2
WENDT (INDI	2450.55	2401.8
WEST COAST	183.9	186.55
WHEELS INDI	1458.85	1458
WHIRLPOOL O	1198	1171.4
WILLIAMSON	66.85	67.65
WINDSOR MAC	56.4	56.1
WOCKHARDT L	607.9	608.25
WONDERLA HO	338.25	337.75
XCHANGING S	58.9	59.35
ZANDU REALT	1212.1	1175.55
ZEN TECHNOL	50.8	50.4
ZENSAR TECH	783.95	783
ZODIAC CLOT	190.75	184.3
ZOTA HEALTH	131.55	131.9
ZUARI AGRO	408.5	413.65
ZUARI GLOBA	118.9	118.6
ZYDUS WELLN	878.35	871.45

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.12	8.5
Alphageo	768.5	767.15
Alu Flouride	65.35	63.55
Amar Raja Bat	772.05	778.55
And Bank	52.8	52.3
And Cemen	9.41	8.64
And Paper	295.25	295.45
And Petro	31.4	32.05
Anjani Portl	238.5	214.95
Aries Agro Ltd	139.6	139.4
Aurobindo Ph	741.35	732.5
Avantel Soft	260	252.45
Avanti Feeds	1883.05	1920.3
AvonOrg	4.91	5.1
BN Rathi Sec	34	31
Balaji Amin	312	311.2
Bambino Agro	185	176.2
Bartronics	14	13.95
Bhagira Chem	190.1	199.85
Bhagya Nag	21.65	21.75
Bhagya Wood	25.15	25.9
Brilliant Sec	8.68	8.27
CIL Securi	28.9	28.9
Color Chip	45.85	46.7
Combat Drugs	11.71	11.71
Cont Coffee	285	277
CoroFert	444.6	428.9
Cosboard Ind	47.9	45.75
Country Club	13.4	13.1
Cubex Tub	16.35	16.45
DR Reddy	2045.95	2087.9
Danlaw Tec	50	47.5
DecCement	1122.6	1120.05
Divi's Lab	694.6	673.1
Divya Granit	104	100
Dolphin Medi	1.14	1.1
Dredgin Corp	593.75	593.65
Empee Sugars	5.3	5.09
Everest Org	103	102.25
Fortune Info	86	88.35
Four Soft	91.1	94.5
GMR Ferro	5.1	5.14
GMR Infra	17.4	17.25
GVK Power	12.03	11.46
Gati Corpn	114.25	113.5
Gayatri Bio	8.4	8.4
Gayatri Proj	178.55	175.45
Gayatri Sugrs	9.5	8.99
Gennex Lab	4	3.95
GodavDru	38.75	36.7
Goldstn Tele	143.9	137.05
Goldstone Tech	11	10.71
Granules (I)	130.15	130
HBL Nife Pow	44.95	44.2
HYDIndus	1207.65	1113.2
Heritage Food	1423.7	1373.05
Hifco Marwel	18.85	18.85
HindFlurocarb	13.15	13.8
ICSA Ltd	2.7	2.55
IDL Industrs	525.05	519.55
IQMS Soft	15.1	16
IVRCL Infras	5.01	4.97
Incap	51.4	54.1
IndoNationl	858.85	844.95
Infotech En	536.5	531.35
Innaredy Com	2.7	2.55
Invinex Lab	128.25	122.15
JSTL	40.1	39.05
KCP LTD	102.35	102.1
KNR Constructio	213	217.65
KakatiCem	347.1	338.35
Kallam Spg	31.5	34
Karan Woo-sn	1.1	1.05
Karuna Cable	0.08	0.08
Kernex Micro	36	35
Krebs Bio	93.2	92.8
LGS Global	6.18	6.44
LancoIndus	360.2	368.15
Lokesh Mach	82	80.5
Lotus Choc	28	29.45
MIC Elec	7.81	7.73
Madhucon Proje	28.3	28.55
Maytas Infra	40.6	41.45
Medinova Dia	20.7	19.75
Mold-tek	53.3	50
Moldtek Plastic	293	290.75
Moschip Semi	46.5	46.25
NCLInd	241	231.5
NETTLINX	84.3	82.75
NMDC Ltd	122.25	122.2
NagarAgrich	35.35	34
NagarAgrite	4.1	4.2
NagarConst	86.55	86.5
Natco Pharma	714.2	726.1
Nava Bh Ventur	122	121.85
Neha Inter	4.75	4.9
Neocure Ther	3.3	3.2
Neuland Lab	1243.5	1236
Nile	598	594.05
Oil Country	43.7	43.5
Ortin labs	15.95	16
Padmalaya Tele	7.1	7.23
Pankaj Poly	12.14	11.91
Panyam Cemen	61.15	58.95
Peeti Securt	5.93	5.65
PennInd	63	61.65
PennProf	2.35	2.31
Phytochem I	49	45.5
Pitti Lamin	61.3	60.35
Pokarna	1266	1246.9
Prajay Engs	8.85	8.43
PremiExpl	446.55	447.35
Prism Cement	110.55	109.5
Rain Industries	145	145.55
Raj Packagin	59.25	60.6
Ram Informat	47.5	46.5
RavilFin	10.09	9.61
Reg.Ceramic	5.7	5.46
Restile Cer	5	5
Roopa Indus	12.95	12.48
Sagar Cem	811	824.4
Samkrg Pist	262	258.1
Sampre Nutri	43.5	42.4
SangInd	85.2	82.05
Satvah. Ispat	46.3	41.45
Saven Techno	23.25	22.8
Sibar Auto	14.69	15.46
Softpro Sys	4.92	5.17
South Bio Tech	3.2	2.92
SrRayAlk	30.85	30.3
Srinivasa Ship	73	65.8
Sujana Metal	1.66	1.59
Sujana Towers	4.3	4.05
Sujana Univers	0.97	0.99
Surana Tele	4.65	4.65
Suryachakra Pow	1.13	1.08
Suryalata Sp	137.95	139.9
SuvarCem	159.8	154
Suven Pharma	166.75	167.55
TCI Finance	21	21.75
Taj Gvk Hotel	153.1	155.95
Tanla Solutions	32.6	32.1
Trans Biotek	2.47	2.37
Transport Co	289.05	274.65
Trendy Knit	0.19	0.19
Usher Agro	6.65	6.54
VBC Ferro	39	39.8
VST Indus	2693.85	2692.25
Vamshi Rubb	63	60.3
Viceroy Hotels	18.4	17.45
VijayTextil	65.85	63.4
Vimta Labs	131.5	130.25
Virat Crane	36.35	37.45
Virinchi Con	74.95	76.25
VisakaInd	627.05	540.7
Vista Pharma	33.9	32.5
Vivimed Labs	102.55	102.9
ZenoTech Lab	48	47.8

ఖైదీ నంబర్ 1997



గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలు

రెండు అత్యాచార కేసులకు రూ. 30 లక్షల జరిమానా కూడా

- గుర్మీత్‌కు శిక్ష ఖరారు చేసిన సీబీఐ కోర్టు న్యాయమూర్తి
- కోర్టు హాల్లో బోరున విలపించిన డేరా చీఫ్!
- శిక్షపై పైకోర్టులో అప్పీల్ చేస్తామన్న డిఫెన్స్ లాయర్లు
- హరియాణా, పంజాబ్‌ల్లో పటిష్ట భద్రత



జడ్జి జగ్‌దీప్ సింగ్

రోహ్‌తక్/చండీగఢ్: 2002 నాటి రెండు అత్యాచార కేసుల్లో డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రాం రహీమ్ సింగ్ (50)కు సీబీఐ కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఒక్కో కేసులో పదేళ్ల చొప్పున రెండు కేసుల్లో మొత్తంగా 20 ఏళ్ల శిక్ష వేస్తున్నట్లు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జగ్‌దీప్ సింగ్ స్పష్టం చేశారు. దీంతోపాటు ఒక్కో కేసుకు రూ. 15 లక్షల చొప్పున జరిమానాను కూడా విధించారు. ఇందులో రూ.14 లక్షల చొప్పున బాధితురాళ్లకు అందజేయనున్నారు. రోహ్‌తక్ జిల్లా సునరియా జైల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కోర్టులో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేశారు. కాగా, గుర్మీత్‌కు విధించిన శిక్షపై పైకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు గుర్మీత్ తరపు న్యాయవాది తెలిపారు. శిక్ష ప్రకటించగానే డేరా చీఫ్ కోర్టు హాల్లోనే బోరున విలపించినట్లు తెలిసింది. కాగా, తీర్పు తర్వాత తలెత్తే ఏ పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు హరియాణా, పంజాబ్ రాష్ట్రాలు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశాయి. ఇరు రాష్ట్రాల్లోనూ ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోలేదు.

క్షమించండి.. ప్లీజ్!

గుర్మీత్‌ను పంచకులలోని కోర్టుకు తీసుకురావటం వల్ల పరిస్థితులు ఆందోళనకరంగా మారే అవకాశం ఉన్నందున సునరియా జైల్లోని లైబ్రరీ హాల్లో తాత్కాలిక కోర్టు ఏర్పాటు చేశారు. సోమవారం పంచకుల నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో జగ్‌దీప్ సింగ్ జైలుకు చేరుకున్నారు. గుర్మీత్ కూడా తెలుపురంగు కుర్తా, పైజామా మ్యాచింగ్ తెల్లని బూట్లు ధరించి కోర్టు హాల్లోకి వచ్చారు. మధ్యాహ్నం 2.30కు విచారణ ప్రారంభమైనప్పటి నుంచీ ఉద్వేగభరిత వాతావరణం నెలకొంది. గుర్మీత్‌కు విధించాల్సిన శిక్షపై డిఫెన్స్, ప్రాసిక్యూషన్ న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. డేరా చీఫ్ ఆరోగ్యం, అతను చేసిన సామాజిక సేవ నేపథ్యంలో శిక్ష తగ్గించాలని గుర్మీత్ తరపు న్యాయవాదులు కోరారు. ఇరు వర్గాల వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి ఒక్కో అత్యాచారం కేసుకు పదేళ్ల చొప్పున 20 ఏళ్ల పాటు కఠినకారాగార శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో గుర్మీత్ బోరున విలపించారని.. చేతులు జోడించి తనను క్షమించమని వేడుకున్నారని సీబీఐ తరపు న్యాయవాది తెలిపారు. గుర్మీత్‌కు రోహ్‌తక్ జైలులో ఖైదీ నంబరు 1997ను కేటాయించారు. వైద్య పరీక్షల అనంతరం డేరా చీఫ్ ఖైదీ దుస్తులను ధరించాల్సి ఉంటుంది.

కేసు ఏంటి?

జూలై 2007లో డేరా చీఫ్‌పై అంబాలా కోర్టులో సీబీఐ చార్జిషీటు దాఖలు చేసింది. 1999, 2001లో ఇద్దరు సాధ్వి (మహిళా భక్తులు)లపై గుర్మీత్ అత్యాచారానికి పాల్పడ్డాడని అందులో పేర్కొంది. ఈ చార్జిషీటుపై విచారణ సందర్భంగా 2008లో డేరా చీఫ్‌పై నేర శిక్షాస్మృతి సెక్షన్లు 376 (అత్యాచారం), 506 (సాక్షులను భయపెట్టడం) కింద అభియోగాలు మోపింది. 2009, 2010లో ఇద్దరు ఫిర్యాదుదారులు కోర్టు ముందు తమ వాంగ్మూలం ఇచ్చారు. ఆగస్టు 17, 2017న ఈ కేసుల వాదనలు పూర్తి చేసిన సీబీఐ కోర్టు.. ఆగస్టు 25న గుర్మీత్‌ను దోషిగా ప్రకటించింది.

దేవుడి కాళ్లదగ్గర పడేశారు!

డేరా చీఫ్‌కు శిక్ష ఖరారు సందర్భంగా న్యాయమూర్తి జగ్‌దీప్ సింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అనాదికాలంగా దేశంలో ఉన్న మతసంస్థలు, కొనసాగుతున్న పవిత్రమైన ఆధ్యాత్మిక సామాజిక సంస్కృతికి ఇలాంటి బాబాల ద్వారా మచ్చపడుతోందన్నారు. 'విశ్వసించిన తమపైనే అత్యాచారానికి పాల్పడిన గుర్మీత్‌ను బాధితులే దేవుని కాళ్ల దగ్గర పడేశారు' అని జగ్‌దీప్ సింగ్ వ్యాఖ్యానించారు. తనను నమ్మి వచ్చిన మహిళలపై గుర్మీత్ సింగ్ లైంగిక దోపిడీకి పాల్పడ్డారు. బయటకు చెబితే చంపేస్తానని బెదిరించాడు. అలాంటి వ్యక్తిపై కోర్టు ఎలాంటి సానుభూతి చూపించాల్సిన పనిలేదు. డేరా సచ్చా సౌదా వంటి మతసంస్థకు నాయకుడిగా చెప్పుకునే వ్యక్తి ఇలాం టి క్రూరత్వానికి ఒడిగట్టడం దారుణం.. తరతరాల భారత పవిత్రమైన ఆధ్యాత్మిక సామాజిక సంస్కృతికి మచ్చగా మిగిలిపోతుంది. పురాతనమైన దేశ సంస్కృతికి తీవ్రమైన నష్టం కలగజేస్తుంది' అని న్యాయమూర్తి 9పేజీల తీర్పులో పేర్కొన్నారు.

కనిపిస్తే కాల్చివేత హెచ్చరికలు..

గుర్మీత్‌కు 20 ఏళ్లపాటు శిక్ష విధించటంతో అతని అభిమానులు మరోసారి విధ్వంసకాండకు పాల్పడతారన్న ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో హరియాణా, పంజాబ్ రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. ఆందోళనకారులు కనబడితే కాల్చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీచేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని సమీక్షించేందుకు హరియాణా సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలు వదంతులు నమ్మొద్దని, డేరా అభిమానులు శాంతంగా ఉండాలని కోరారు. అటు పంజాబ్‌లో పరిస్థితిని ఆ రాష్ట్ర సీఎం అమరీందర్ సమీక్షించారు.

జైల్లో బాబాలు



ఆశారాం బాపు
జననం: 17 ఏప్రిల్ 1941
2013: జోధ్‌పూర్‌లో తనను ఆశారాం లైంగికంగా వేధించారని 16 ఏళ్ల బాలిక ఫిర్యాదు చేయడంతో ఈయనను అరెస్టు చేశారు.



సంత్ రాంపాల్
హరియాణాలోని 'సత్‌లోక్' ఆశ్రమం వ్యవస్థాపకులు
నవంబర్ 2014: దేశద్రోహం, హత్య, హత్యకు కుట్ర పన్నడం, అక్రమంగా ఆయుధాలు కల్గిఉండటం తదితర కేసులపై అరెస్టు చేశారు.



స్వామీ నిత్యానంద
జననం: 1 జనవరి 1977
ఏప్రిల్ 2010: అత్యాచారం, నమ్మకద్రోహం, బెదిరింపులకు సంబంధించిన కేసుల్లో అరెస్టు చేశారు.



ఏఎస్‌ఐ రషీద్ మృతదేహం వద్ద రోదిస్తున్న కూతురు జోహ్రా

ఉగ్రకాల్పుల్లో ఏఎస్‌ఐ దుర్మరణం

శ్రీనగర్: దక్షిణ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో మిలిటెంట్ల ఆకస్మిక దాడిలో మరో పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారు. సోమవారం అనంత్‌నాగ్‌లోని మెహందీ కాదల్ ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్‌ఐ అబ్దుల్ రషీద్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ సమయంలో రషీద్ వద్ద ఆయుధం లేదు. బుల్లెట్ గాయాలైన రషీద్‌ను వెంటనే దగ్గర్లోని అనంత్‌నాగ్ జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం శ్రీనగర్ దగ్గర్లోని బదామీబాగ్ కంటోన్మెంట్ సైనిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు శాయశక్తులా కృషిచేసినా ఫలితం లేకుండా పోయింది.

రోబోలను నమ్మలేం!



న్యూఢిల్లీ: రోబోలు తీసుకునే నిర్ణయాలపై విశ్వాసం ఉంచలేమని భారత్ సహా పలు దేశాల్లోని యువతరం చెబుతోంది. స్విట్జర్లాండ్‌లోని జెనీవా కేంద్రంగా పనిచేసే ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) చేసిన తాజా సర్వేలో పలు విషయాలు వెల్లడయ్యాయి. 180 దేశాల్లో 18–35 ఏళ్ల మధ్య వయసున్న 31 వేల మందితో డబ్ల్యూఈఎఫ్ 'గ్లోబల్ షేపర్స్ యాన్యువల్ సర్వే–2017'ను నిర్వహించింది. సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, విలువలు, ఉద్యోగాలు, పరిపాలన తదితర అంశాలకు సంబంధించి యువతరం అభిప్రాయాలను నమోదు చేసింది. 'అవినీతి, అసమానతలు, ఉద్యోగ, ఆర్థిక వృద్ధికి అవకాశాల కొరత, వాతావరణ మార్పులు అన్నింటికన్నా ప్రధాన సమస్యలని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యువతరం భావిస్తోంది' అని సర్వే నివేదిక పేర్కొంది. 'సామర్థ్యాల పెంపునకు తోడ్పడేలా మీ శరీరంలో ఏదైనా పరికరాన్ని అమర్చడానికి ఒప్పుకుంటారా?' అని ప్రశ్నించగా 44 శాతం మంది నిరాకరించారు. మనుషుల్లా ఉండే, ప్రవర్తించే రోబోలకు కొన్ని హక్కులు కల్పించడానికి ఒప్పుకుంటారా అంటే 50 శాతం మంది ఒప్పుకోమని చెప్పగా 14 శాతం మంది మాత్రమే సరేనన్నారు. 36 శాతం మంది ఎటూ తేల్చలేకపోయారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది కలల దేశంగా అమెరికా మొదటి స్థానంలో ఉంది.

ముడి ఇనుము అమ్మకాలు దారుణం: సుప్రీం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా గతంలో ముడి ఇనుము కొనుగోలు, అమ్మకాలు చాలా దారుణమైన పద్ధతిలో, ఆమోదయోగ్యంకాని రీతిలో సాగాయని సుప్రీం కోర్టు ఆక్షేపించింది. దీనివల్ల దేశ ఖజానాకు భారీ నష్టం వాటిల్లిందని పేర్కొంది. కర్ణాటకలో ఖనిజాల గనుల కేటాయింపునకు ఈ–వేలాన్ని రద్దు చేయాలంటూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మినరల్స్ ఇండస్ట్రీస్(ఫిమీ) దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. గనుల కేటాయింపు విషయంలో ఫిమీకి మద్దతుగా వేదాంత సంస్థ చేసిన విజ్ఞప్తిని కూడా తోసిపుచ్చుతున్నట్లు చెప్పింది. ఖనిజాల ఉత్పత్తిపై నియంత్రణను ఎత్తివేయడంతో పాటు మైనింగ్ ప్రాంతాల్లో సమగ్ర పర్యావరణ ప్రణాళికలను అమలు చేసే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ పీసీ పంత్, జస్టిస్ నవీన్ సిన్హాల ధర్మాసనం తెలిపింది.

డోక్లాం వివాదం సుఖాంతం

బలగాల ఉపసంహరణకు చైనా అంగీకారం: భారత్

- ఇరు దేశాలు బలగాల్ని వెనక్కి తీసుకున్నాయని వెల్లడి
- మేం ఉపసంహరించలేదు.. పరిస్థితుల మేరకు మార్పులు చేస్తాం: చైనా



న్యూఢిల్లీ: భారత్, చైనాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైన డోక్లాం సరిహద్దు వివాదం పరిష్కారమైందని భారత్ ప్రకటించింది. వివాదాస్పద ప్రాంతం నుంచి బలగాల ఉపసంహరణకు ఇరు దేశాల మధ్య అంగీకారం కుదరడంతో 70 రోజుల నుంచి సాగుతున్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడిందని తెలిపింది. 'వీలైనంత త్వరగా డోక్లాం నుంచి సరిహద్దు బలగాల్ని వెనక్కి తీసుకునేందుకు భారత్, చైనా అంగీకరించాయి' అని విదేశాంగ శాఖ సోమవారం ప్రకటించింది. మరోవైపు తమ బలగాల్ని ఉపసంహరించలేదని, పరిస్థితుల మేరకు మార్పులు ఉంటాయని చైనా పేర్కొంది. మరో వారంలో చైనాలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ అతిపెద్ద ద్వైపాక్షిక పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. 'డోక్లాం సంఘటనపై భారత్, చైనాలు ఇటీవల ద్వైపాక్షిక సంప్రదింపులు జరిపాయి. చర్చల సందర్భంగా ఇరు దేశాలు తమ అభిప్రాయాల్ని వెల్లడించడంతో పాటు పరస్పరం ఆందోళనలు, ఆసక్తుల్ని పంచుకున్నాయి. ఈ నేపథ్యంలో వివాదాస్పద డోక్లాం నుంచి బలగాల ఉపసంహరణకు అంగీకరించాయి' అని విదేశాంగ శాఖ పేర్కొంది. డోక్లాంలో భారత్, చైనాల బలగాల ఉపసంహరణ దాదాపుగా పూర్తయిందని విదేశాంగ ప్రతినిధి రవీష్ కుమార్ చెప్పారు. గత నెల్లో చైనా పర్యటన సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ డోక్లాం వివాదంపై చైనా జాతీయ భద్రతా సలహాదారుతో కీలక చర్చలు జరిపారు. అనంతరం వారిద్దరి మధ్య ఫోన్‌లో చర్చలు కొనసాగాయని, ఈ నేపథ్యంలోనే సమస్య కొలిక్కివచ్చిందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. విదేశాంగ కార్యదర్శి జై శంకర్, చైనాలో భారత రాయబారి విజయ్ గోఖలేలు కూడా డోక్లాం వివాద పరిష్కారానికి కృషిచేశారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. డోక్లాం నుంచి బుల్‌డోజర్లతో సహా చైనా బలగాలు వెనక్కి మళ్లాయని, టెంట్లు, జెండాను కూడా తొలగించాయని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

మరోవైపు తమ బలగాల్ని వెనక్కి తీసుకోలేదని చైనా చెప్పడంతో భారత ప్రకటనపై సందిగ్ధత కొనసాగుతోంది. బలగాల ఉపసంహరణపై అస్పష్ట సమాధానమిస్తూ... తాజా పరిస్థితుల్ని అంచనావేసి వివాదాస్పద ప్రాంతంలో కొన్ని మార్పులు చేస్తామని చైనా పేర్కొంది.

వివాదానికి అసలు కారణమిదే..

భారత్, చైనా, భూటాన్ సరిహద్దుల్లోని కీలక భూభాగమే డోక్లాం. సిక్కిం వైపున ఉన్న ఈ ప్రాంతం వ్యూహాత్మకంగా భారత్‌కు ఎంతో కీలకం. ఇక్కడ భూటాన్ అధీనంలో ఉన్న ప్రాంతంలో యుద్ధట్యాంకులు, పరికరాల్ని మోసుకెళ్లేలా రోడ్డు నిర్మాణానికి జూన్‌లో చైనా ప్రయత్నాలు మొదలుపెట్టింది. రోడ్డు పూర్తయితే ఈశాన్య భారతంతో మిగతా దేశాన్ని కలిపే బెంగాల్లోని సన్నని కోడి మెడ ప్రాంతం(చికెన్ నెక్) చేరుకునేందుకు చైనాకు వీలవుతుంది. దేశ భద్రత పరంగా ఈ నిర్మాణాన్ని ముప్పుగా భావించిన భారత్ భూటాన్‌కు మద్దతుగా తన సైన్యాన్ని మోహరించి దాన్ని అడ్డుకుంది. దీంతో భారత బంకర్లను చైనా ధ్వంసం చేసింది.

ఢిల్లీ, గోవాల్లో అధికార పార్టీలదే విజయం

పణజీ/న్యూఢిల్లీ: గోవా, ఢిల్లీలో మొత్తం మూడు స్థానాలకు ఆగస్టు 23న జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికల్లో అక్కడ అధికారంలో ఉన్న పార్టీలే విజయం సాధించాయి. గోవా సీఎం, బీజేపీ అభ్యర్థి మనోహర్ పరీకర్ పణజీ స్థానం నుంచి ఎన్నికయ్యారు. 1994 నుంచి పరీకర్ ఈ స్థానంలో గెలుస్తూనే ఉన్నారు. సీఎంగా ఉండగా 2014 నవంబర్‌లో శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి కేంద్రంలో రక్షణ మంత్రి పదవి చేపట్టిన పరీకర్... గత మార్చిలో మళ్లీ రాష్ట్రానికి తిరిగొచ్చి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు బీజేపీ నేత సిద్ధార్థ్ కున్సోలియంకర్ పణజీ స్థానం నుంచి గెలవగా, ఇప్పుడు పరీకర్ కోసం ఆయన రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి గిరీష్ చోడంకర్‌పై పరీకర్ 4,803 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన విశ్వజిత్ రాణే కూడా గోవాలోని వాల్పోయ్ స్థానం నుంచి గెలిచారు. అటు ఢిల్లీలోని బవానా స్థానంలో ఆప్ అభ్యర్థి రామ్ చందర్ బీజేపీ అభ్యర్థి వేద్ ప్రకాశ్‌పై 24 వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. 2015లో బవానా స్థానంలో ఆప్ నుంచి గెలిచిన వేద్ ప్రకాశ్ పార్టీకి, పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో ఉపఎన్నిక జరిగింది.

శశికళ, దినకరన్‌లపై వేటు

- సీఎం పళని నిర్ణయం
- పార్టీ భేటీకి 30 మంది ఎమ్మెల్యేల గైర్హాజరు



సాక్షి ప్రతినిధి, చెన్నై: అన్నాడీఎంకే రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతూ ఆసక్తి రేపుతున్నాయి.తాజాగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి శశికళ, ఉప ప్రధాన కార్యదర్శి దినకరన్‌లను పార్టీ నుంచి బహిష్కరిస్తూ సీఎం పళని స్వామి అధ్యక్షతన సోమవారం జరిగిన అన్నాడీఎంకే సమావేశంలో నిర్ణయించారు. వారి అధీనంలోని నమదు ఎంజీఆర్ దినపత్రిక, జయ టీవీని స్వాధీనం చేసుకోవాలని, ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునేందుకు వచ్చే నెల 12న పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ భేటీకి 113 మంది ఎమ్మెల్యేలకుగానూ 83 మంది మాత్రమే హాజరయ్యారు. పార్టీ ప్రధాన కార్యదర్శిగా శశికళ నియామకాన్ని ఎన్నికల సంఘం గుర్తించలేదని, అందువల్ల ఉప ప్రధాన కార్యదర్శిగా దినకరన్ నియామకం చెల్లదని పళని చెప్పారు.

ఢిల్లీకి పళని, దినకరన్ వర్గాలు

సీఎం పళని, దినకరన్ వర్గాల పంచాయతీ ఢిల్లీకి చేరింది. పార్టీ ప్రధాన కార్యదర్శిగా శశికళ నియామకంపై ఇచ్చిన లేఖను వెనక్కి తీసుకునేందుకు సీఎం పళని, డిప్యూటీ సీఎం పన్నీర్‌సెల్వం, ఐదుగురితో కూడిన మంత్రుల బృందం మంగళవారం ఈసీని కలవనుంది. పళని ప్రభుత్వాన్ని రద్దు చేయాలని దినకరన్ వర్గ ఎమ్మెల్యేలు మంగళవారం రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయనున్నారు. కాగా, జూలై 18న అసెంబ్లీలో నిషేధిత గుట్కాల్ని ప్రదర్శించారంటూ ప్రతిపక్ష నేత స్టాలిన్ సహా 21 మంది డీఎంకే ఎమ్మెల్యేలకు సభా హక్కుల ఉల్లంఘన నోటీసుల్ని జారీచేశారు.

ఆర్మీ రైలులో బాంబుల బాక్సు చోరీ

ఝాన్సీ: ఆర్మీ అధికారులతో వెళ్తున్న ప్రత్యేక రైల్లో స్మోక్ బాంబ్స్‌తో కూడిన ఓ బాక్సును దుండగులు ఎత్తుకెళ్లారు. బోగీకి వేసిన సీలు తొలగించి ఉండటం, బాంబుల తో కూడిన బాక్సు కనిపించకపోవడంతో.. మహారాష్ట్రలోని పుల్గావ్ నుంచి పంజా బ్‌లోని పఠాన్‌కోట్ వెళ్తున్న ప్రత్యేక రైలును ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ రైల్వే స్టేషన్ వద్ద నిలిపివేసినట్లు సర్కిల్ ఆఫీసర్ శరద్ ప్రతాప్ సింగ్ తెలిపారు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారని, దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని బినా–ఝాన్సీల మధ్య రైలు పలు చోట్ల ఆగిందని, చోరీ ఆ రెండు ప్రాంతాల మధ్యే జరిగి ఉండవచ్చని పేర్కొన్నారు. ఝాన్సీ కలెక్టరేట్‌లో పని చేస్తూ పాక్ గూఢచార సంస్థలకు ఆర్మీ సమాచారం చేరవేస్తున్నాడన్న ఆరోపణలతో అరెస్టయిన వ్యక్తికీ.. తాజా ఘటనకు సంబంధం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

భారతీయులకు 'హార్వీ' కష్టాలు


హూస్టన్: అమెరికాలో హార్వీ హరికేన్ ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలకు తోడు భారీ వరదలు టెక్సాస్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా టెక్సాస్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హూస్టన్‌లోకి వరద నీరు చొచ్చుకురావడంతో దాదాపు 200 మంది భారతీయ విద్యార్థులు క్యాంపస్‌లో చిక్కుకున్నట్లు విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ట్వీటర్‌లో తెలిపారు. షాలిని, నిఖిల్ భాటియా అనే విద్యార్థులను ఆస్పత్రిలో చేర్పినట్లు చెప్పారు. అక్కడి భారత కాన్సుల్ జనరల్ అనుపమ్ రే సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక చర్యలకు బోట్లు అవసరం కావడంతో, విద్యార్థులకు బోట్ల ద్వారా ఆహారం అందించాలన్న తమ ప్రతిపాదనను అమెరికా తీరరక్షక దళం తిరస్కరించిందన్నారు. మరోవైపు స్థానిక అధికారులు మాట్లాడుతూ వర్సిటీలో చిక్కుకున్న విద్యార్థులను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. స్థానిక భారతీయ అమెరికన్లు బాధితులకు ఆహారం, ఇతర వస్తువులు సమకూరుస్తున్నట్లు పేర్కొన్నారు. హార్వీ హరికేన్ ప్రభావంతో అతలాకుతలం అవుతున్న లూసియానా రాష్ట్రంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. హార్వీ ఉధృతికి ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిన్న టెక్సాస్ రాష్ట్రాన్ని ట్రంప్ మంగళవారం సందర్శిస్తారని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి శాండర్స్ తెలిపారు.



హూస్టన్‌లో బాలుడిని తరలిస్తున్న స్థానికుడు

సీజేఐగా జస్టిస్ దీపక్ మిశ్రా

- సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం
- జస్టిస్ మిశ్రాకు అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ



ప్రమాణస్వీకార కార్యక్రమంలో నూతన సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రా, ఉపరాష్ట్రపతి వెంకయ్య, రాష్ట్రపతి కోవింద్, ప్రధాని మోదీ, న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ దీపక్ మిశ్రా(64) సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ జేఎస్ ఖేహర్ స్థానంలో 45వ సీజేఐగా దీపక్‌మిశ్రా బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జస్టిస్ మిశ్రా చేత ప్రమాణం చేయించారు. జస్టిస్ దీపక్ మిశ్రా ఇంగ్లిష్‌లో దేవునిపై ప్రమాణం చేసి బాధ్యతలను స్వీకరించారు. ఆయన 2018 అక్టోబర్ 2 వరకూ సీజేఐగా కొనసాగనున్నారు. తదుపరి సీజేఐగా జస్టిస్ మిశ్రా పేరును జస్టిస్ ఖేహర్ గత నెలలో ప్రతి పాదించారు. జస్టిస్ దీపక్ మిశ్రా 1977లో ఒరిస్సా హైకోర్టులో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. 1996లో ఒరిస్సా హైకోర్టులో అదనపు జడ్జిగా నియమితులయ్యారు. అనంతరం మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయిన ఆయన 1997 డిసెంబర్ 19న శాశ్వత జడ్జి అయ్యారు. 2009లో పట్నా హైకోర్టు చీఫ్ జస్టిస్ అయ్యారు. 2010లో ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన పట్నా హైకోర్టు, ఢిల్లీ హైకోర్టుల్లో ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2011 అక్టోబర్‌లో సుప్రీంకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ మిశ్రా ప్రస్తుతం కీలకమైన కావేరీ, కృష్ణా జలాల వివాదాలు, బీసీసీఐ సంస్కరణలు, సహారా తదితర కేసులకు సంబంధించి వాదనలు వింటున్న ధర్మాసనాల్లో సభ్యునిగా ఉన్నారు. సినిమా హాళ్లలో జాతీయ గీతాన్ని పాడాలని తీర్పునిచ్చిన ధర్మాసనానికి జస్టిస్ మిశ్రా నేతృత్వం వహించారు. అలాగే నిర్భయ కేసులో నిందితులకు మరణశిక్ష విధించిన ధర్మాసనంలోనూ ఆయన సభ్యునిగా ఉన్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, మాజీ ప్రధాని మన్మోహన్, కాంగ్రెస్ చీఫ్ సోనియాగాంధీ, రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష నేత గులాంనబీ ఆజాద్, పలువురు కేంద్ర మంత్రులు హాజరయ్యారు. నూతన సీజేఐగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మిశ్రాకు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఆయన పదవీ కాలం ఫలప్రదంగా కొనసాగాలని కోరుకుంటున్నానని ట్వీటర్‌లో ఆకాంక్షించారు.

అతిథుల్లా వచ్చి వెళ్లాల్సిందేనా?

స్వల్పకాలానికే రిటైరవుతున్న సీజేఐలు • నిర్దిష్ట పదవీకాలం లేకపోవడమే సమస్య



దేశ న్యాయవ్యవస్థకు సంబంధించి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)ది నాయకత్వ పాత్ర. సీజేఐ ఆధ్వర్యంలోని కొలీజియం హైకోర్టు న్యాయమూర్తుల నియామక సిఫారసులను పరిశీలించి ఆమోదిస్తుంది. సుప్రీంకోర్టుకు జడ్జీలను ఎంపిక చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. అంతటి ఉన్నత బాధ్యతలు చూసే సీజేఐలకు నిర్దిష్ట పదవీకాలం లేకపోవడంతో వారు రెండురోజులు ఉండిపోయే 'అతిథులు' అవుతున్నారు. సోమవారం ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణస్వీకారం చేసిన దీపక్ మిశ్రా ఆ పదవిలో ఉండేది 401 రోజులే. 1950నుంచి ఇప్పటి వరకు దేశానికి 14 మంది ప్రధానులు, రాష్ట్రపతులు, 16 మంది లోక్‌సభ స్పీకర్లుగా పనిచేయగా సీజేఐలు మాత్రం 45 మంది మారడం గమనార్హం. దేశ చరిత్రలో అత్యధిక కాలం సీజేఐగా చేసింది జస్టిస్ వై.వి.చంద్రచూడ్ (ఏడేళ్ల ఐదు నెలలు) కాగా, అత్యంత తక్కువ సమయం పనిచేసింది జస్టిస్ కమల్ నారాయణ్ సింగ్ (17 రోజులు).

పదవీకాలం లేకపోవడమే సమస్య..

జడ్జీల నియామక ప్రక్రియ, తొలగింపు గురించి రాజ్యాంగంలోని అధికరణం–124(2) వివరిస్తుంది. అయితే ఇందులో సీజేఐ నియామకం ఎలా జరగాలనేది నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. పదవీ విరమణ చేసే సీజేఐ సుప్రీంకోర్టులో తన తర్వాత అత్యంత సీనియర్ జడ్జిని తదుపరి సీజేఐగా సిఫారసు చేయడం ఆనవాయితీగా వస్తోంది. సుప్రీం న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లు. దాంతో రిటైర్మెంటుకు ముందు సీజేఐగా పదోన్నతి పొంది నెలల్లోనే ఉద్యోగ విరమణ పొందుతున్నారు. సీజేఐలపై పనిభారం వల్ల న్యాయ వ్యవస్థలో జవాబుదారీతనం, తేవాల్సిన సంస్కరణలు, పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించడం.. తదితర కీలకాంశాలపై దృష్టి సారించే అవకాశం, సమయం కూడా ఉండటం లేదు.

పరిష్కారమేంటంటే...

సీజేఐకి కనీసం రెండేళ్ల నిర్దిష్ట కాలపరిమితి ఉండాలనే డిమాండ్ న్యాయవర్గాల్లో ఉంది. పోలీసు సంస్కరణల్లో భాగంగా ఏదైనా ఒక రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా నియమితుడయ్యే వ్యక్తిని ఉద్యోగ విరమణ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం రెండేళ్లు పదవిలో కొనసాగించాలని సుప్రీం నిర్దేశించింది. తరచూ విభాగాధిపతి మారితే... పాలనపై పట్టు తప్పుతుందనే ఉద్దేశంతో ఈ నిబంధన తెచ్చారు.

- 2014 జూలైలో జాతీయ న్యాయ నియామకాల కమిషన్ ఏర్పాటుపై చర్చకు అవసరమైన నోట్‌ను సమర్పించిన లా కమిషన్ చైర్మన్ ఏ.పి.షా... భారత ప్రధాన న్యాయమూర్తికి రెండేళ్ల నిర్దిష్ట కాలపరిమితి ఉండాలని సిఫారసు చేశారు.
- 2016 డిసెంబరులో పార్లమెంటు స్థాయీ సంఘం సుప్రీం, హైకోర్టుల్లోని ఖాళీలపై ఆందోళన వ్యక్తం చేస్తూ... సీజేఐ, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు కనీసం రెండేళ్లు నిర్దిష్ట కాలపరిమితితో కూడిన పదవీకాలం ఉండాలని సిఫారసు చేసింది. సుప్రీం జడ్జిల పదవీ విరమణ వయసును 65 నుంచి 67 ఏళ్ల పెంచాలని సూచించింది.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్

గత ఐదేళ్లలో సీజేఐలు - పదవీకాలం

అల్తమాస్ కబీర్	292 రోజులు
పి.సదాశివం	281
ఆర్ఎం లోధా	153
హెచ్ఎల్ దత్తు	430
టీఎస్ ఠాకూర్	397
జేఎస్ ఖేహర్	236



జాతీయ క్రీడా పురస్కారాల కార్యక్రమానికి పుజారా దూరం

'అర్జున' అవార్డు పొందిన భారత స్టార్ క్రికెటర్ చతేశ్వర్ పుజారా... న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నేడు జరిగే జాతీయ క్రీడా పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొనడంలేదు. ఇంగ్లండ్‌లోని కౌంటీ క్రికెట్ పోటీల్లో ఆడుతున్నందున తాను ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోతున్నానని పుజారా తెలిపాడు. నేడు జరిగే ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి సాకేత్ మైనేని (టెన్నిస్), జ్యోతి సురేఖ (ఆర్చరీ) 'అర్జున' అవార్డులను... గంగుల ప్రసాద్ (బ్యాడ్మింటన్) 'ద్రోణాచార్య' అవార్డును, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ షాహిద్ హకీమ్ (ఫుట్‌బాల్) 'ధ్యాన్‌చంద్' పురస్కారాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా స్వీకరించనున్నారు.

ఒంటి కాలితో అయినా ఆడతానన్నాడు

పాక్‌తో మ్యాచ్‌కు ముందు ధోని పట్టుదల
గుర్తు చేసుకున్న ఎమ్మెస్కే ప్రసాద్

చెన్నై: ఆట పట్ల మహేంద్ర సింగ్ ధోని అంకితభావం గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అతను జట్టు ప్రయోజనాల గురించే ఆలోచిస్తాడనేది వాస్తవం. దీనికి మరో ఉదాహరణ గత ఆసియా కప్ సమయంలో జరిగిన ఘటన. ఇక్కడ జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో భారత చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ ఈ విషయాన్ని పంచుకున్నారు. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు రెండు రోజుల ముందు జిమ్‌లో ఎక్సర్‌సైజ్‌లు చేసే సమయంలో ధోని వెన్నుకు తీవ్ర గాయమైంది. అసలు ఏ మాత్రం నడవలేని స్థితిలో ఉన్న అతడిని స్ట్రెచర్‌పై తీసుకెళ్లాల్సి వచ్చింది. దాంతో ఆందోళన చెందిన ఎమ్మెస్కే నేరుగా ధోని గదికి వెళ్లారు. అతని ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. 'ఏం ఫర్వాలేదు ఎమ్మెస్కే భాయ్ అని ధోని నాతో ఒకే ఒక్క మాట అన్నాడు. మీడియాతో ఏం చెప్పాలని అడిగినా అతను మళ్లీ అదే మాట అన్నాడు. ఎందుకైనా మంచిదని నేను పార్థివ్ పటేల్‌ను అందుబాటులో ఉండమని కూడా చెప్పాను. సరిగ్గా మ్యాచ్‌కు కొద్దిసేపు ముందు ధోని టీమ్ డ్రెస్సుతో సిద్ధమైపోయాడు. నా వద్దకు వచ్చి ఎందుకు అంతగా ఆందోళన పడిపోతున్నావు. ఒక కాలు కోల్పోయినా సరే... పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉంటా అని ధోని నాతో చెప్పాడు. ఎలాంటి సౌకర్యాలు లేని ప్రాంతం నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగిన ధోని ఎందరికో స్ఫూర్తినిచ్చాడు' అని ప్రసాద్ మాజీ కెప్టెన్‌పై ప్రశంసలు కురిపించారు.



ఎమ్మెస్కే ప్రసాద్, ధోని

ప్రసారకర్తల ఇష్టమేనా!

సైనా మ్యాచ్ షెడ్యూల్‌పై కోచ్ విమల్



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో సైనా నెహ్వాల్ మ్యాచ్ షెడ్యూల్ విషయంలో విమర్శలు వచ్చాయి. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ అనంతరం కోలుకునేందుకు తగినంత సమయం ఇవ్వకుండానే సెమీ ఫైనల్ ఆడించడం ఆమె ప్రదర్శనపై ప్రభావం చూపించిందని వినిపించింది. ఇందులో ప్రసారకర్తల పాత్ర ఉందని తేలింది. ఈ తరహాలో వారి ఇష్టానుసారం షెడ్యూల్‌లో మార్పులు చేయరాదని సైనా కోచ్ విమల్ కుమార్ అభిప్రాయపడ్డారు. 'సైనాను చూస్తే బాధగా ఉంది. సెమీస్ కోసం ఆమెకు తగినంత సమయం ఇవ్వలేదు. ముందు రోజు రాత్రి ఆఖరి మ్యాచ్ ఆమెదే. మరుసటి రోజు ఉదయమే సెమీస్ ఆడించారు. షెడ్యూలింగ్‌లోనే సమస్య ఉంది. టీవీ ప్రసారకర్తలకు దీనిని నిర్ణయించే హక్కు ఉండరాదు. ఈ విషయంలో అధికారులదే తప్పు. శ్రీకాంత్‌కు కూడా ఇదే సమస్య ఎదురైంది' అని విమల్ కుమార్ వ్యాఖ్యానించారు.

రాణించిన షకీబ్

ఆసీస్‌పై బంగ్లాదేశ్‌కు ఆధిక్యం



ఢాకా: స్పిన్నర్లు షకీబ్ అల్ హసన్, మెహదీ హసన్ మిరాజ్ రాణించడంతో... ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆధిక్యంలో ఉంది. ఆట రెండో రోజు సోమవారం ఓవర్‌నైట్ స్కోరు 18/3తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియాను షకీబ్, మెహదీ దెబ్బ తీశారు. ఫలితంగా ఆసీస్ 74.5 ఓవర్లలో 217 పరుగులకే ఆలౌటైంది. షకీబ్ 68 పరుగులిచ్చి 5 వికెట్లు, మెహదీ హసన్ 62 పరుగులిచ్చి 3 వికెట్లు తీశారు. 43 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించిన బంగ్లాదేశ్... రెండో ఇన్నింగ్స్‌లో నెమ్మదిగా ఆడుతోంది. 22 ఓవర్లు ఆడిన బంగ్లాదేశ్ ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 45 పరుగులు సాధించింది. ప్రస్తుతం బంగ్లాదేశ్ ఓవరాల్‌గా 88 పరుగుల ఆధిక్యంతో ఉంది. తమీమ్ ఇక్బాల్ (30 బ్యాటింగ్), నైట్‌వాచ్‌మన్ తైజుల్ ఇస్లాం పరుగులేమీ చేయకుండా క్రీజ్‌లో ఉన్నారు.

క్రీడల్లో ప్రతిభాన్వేషణ కోసం పోర్టల్ షురూ



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య, క్రీడల మంత్రి విజయ్ గోయల్

న్యూఢిల్లీ: క్షేత్ర స్థాయి నుంచి క్రీడల్లో విశేష ప్రతిభ ఉన్న వారిని గుర్తించేందుకు కేంద్ర క్రీడా శాఖ ప్రయత్నాలు ప్రారంభించింది. దీంట్లో భాగంగా సోమవారం 'జాతీయ క్రీడా ప్రతిభాన్వేషణ' పోర్టల్‌ను ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. 'ఇలాంటి చర్యలు ఉత్తమ నైపుణ్యం కలిగిన ఆటగాళ్లను గుర్తించడమే కాకుండా వారికి అత్యున్నత స్థాయిలో పోటీ పడే విధంగా తగిన వాతావరణాన్ని కల్పిస్తాయని' ఆయన అన్నారు. ఎనిమిదేళ్లకు పైబడి వయస్సు కలిగిన వారు ఏదైనా క్రీడల్లో నైపుణ్యం ఉంటే పోర్టల్‌లో తమ బయోడేటా లేక వీడియోలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందులో నుంచి క్రీడా శాఖ తగినవారిని ఎంపిక చేసి తమ 'సాయ్' కేంద్రాల్లో శిక్షణ ఇస్తుంది. అలాగే ఎనిమిదేళ్లపాటు రూ.5 లక్షల చొప్పున వెయ్యి స్కాలర్‌షిప్‌లను అందిస్తామని క్రీడా మంత్రి విజయ్ గోయల్ తెలిపారు. ఇటీవలి కాలంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువగా రాణిస్తున్నారని, రియో ఒలింపిక్స్‌లో... ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో వారే పతకాలు తెచ్చారని గుర్తుచేశారు.

ముగురుజా మెరిసె...

సెరెనా విలియమ్స్, అజరెంకా లాంటి స్టార్ క్రీడాకారిణుల గైర్హాజరీలో ఫేవరెట్‌గా మారిన మూడో సీడ్ గార్బిన్ ముగురుజా యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో శుభారంభం చేసింది. గతంలో ఈ టోర్నీలో నాలుగుసార్లు ఆడినా, రెండో రౌండ్‌ను దాటి ముందుకెళ్లలేక పోయిన ఈ స్పెయిన్ స్టార్ ఈసారి మాత్రం ఏకంగా టైటిల్‌పైనే గురి పెట్టింది. ఈ ఏడాది వింబుల్డన్ టైటిల్ సొంతం చేసుకొని అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ముగురుజా తొలి అడ్డంకిని అలవోకగా అధిగమించి టైటిల్ వేటను మొదలుపెట్టింది.

తొలి రౌండ్‌లో అలవోక విజయం
యూఎస్ ఓపెన్ టోర్నీ



ముగురుజా

నేటి మ్యాచ్‌లు రాత్రి గం.8.30 నుంచి స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్-1లో ప్రత్యక్ష ప్రసారం

న్యూయార్క్: సీజన్ చివరి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ విభాగంలో సీడెడ్ క్రీడాకారిణులు ముగురుజా (స్పెయిన్), పెట్రా క్విటోవా (చెక్ రిపబ్లిక్), కరోలినా గార్సియా (ఫ్రాన్స్) బోణీ చేశారు. సోమవారం మొదలైన ఈ టోర్నమెంట్ తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో మూడో సీడ్ ముగురుజా 6–0, 6–3తో వర్వారా లెప్‌చెంకో (అమెరికా)ను ఓడించగా... 13వ సీడ్ క్విటోవా 7–5, 7–5తో మాజీ నంబర్‌వన్ జెలెనా జంకోవిచ్ (సెర్బియా)పై, 18వ సీడ్ గార్సియా 6–0, 6–1తో మార్టిన్‌కోవా (చెక్ రిపబ్లిక్)పై గెలుపొందారు.

లెప్‌చెంకోతో జరిగిన మ్యాచ్‌లో ముగురుజాకు ఏ దశలోనూ తన ప్రత్యర్థి నుంచి ఇబ్బంది ఎదురుకాలేదు. యూఎస్ ఓపెన్‌లో అంతగా మెరుగైన రికార్డు లేని ముగురుజా ఈసారి మాత్రం ఫేవరెట్స్‌లో ఒకరిగా ఉంది. 63 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ముగురుజా కేవలం ఒక డబుల్ ఫాల్ట్ మాత్రమే చేసింది. తొలి సెట్‌లో ఒక్క గేమ్ కూడా కోల్పోని ఈ స్పెయిన్ స్టార్ రెండో సెట్‌లో మాత్రం తన సర్వీస్‌ను ఒకసారి చేజార్చుకుంది. 16 విన్నర్స్ కొట్టిన ఆమె నెట్ వద్దకు 17సార్లు దూసుకొచ్చి 15సార్లు పాయింట్లు సాధించింది. మరోవైపు పదోసారి యూఎస్ ఓపెన్‌లో ఆడుతున్న క్విటోవా ఈ టోర్నీలో ఒక్కసారి కూడా క్వార్టర్ ఫైనల్ దశను దాటలేకపోయింది. మాజీ నంబర్‌వన్ జంకోవిచ్‌తో జరిగిన పోరులో క్విటోవా తన అనుభవాన్నంతా రంగరించి పోరాడి గెలిచింది. 90 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో క్విటోవా ఐదు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 28 విన్నర్స్ కొట్టిన ఈ చెక్ స్టార్ 31 అనవసర తప్పిదాలు చేసింది. అయితే కీలకదశలో జంకోవిచ్ సర్వీస్‌లను బ్రేక్ చేయడంద్వారా క్విటోవా మ్యాచ్ ఫలితాన్ని శాసించింది. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో సోఫియా కెనిన్ (అమెరికా) 7–5, 7–5తో 32వ సీడ్ లారెన్ డేవిస్ (అమెరికా)పై, క్రిస్టినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్) 6–2, 6–2తో ఎగుచి (జపాన్)పై, అలైజ్ కార్నెట్ (ఫ్రాన్స్) 6–4, 6–4తో హీతెర్ వాట్సన్ (బ్రిటన్)పై, మగ్దలీనా రిబరికోవా (స్లొవేకియా) 6–3, 6–4తో కామిల్లా గియోర్గి (ఇటలీ)పై గెలిచి రెండో రౌండ్‌కు చేరుకున్నారు.

పురుషుల సింగిల్స్ విభాగంలో 32వ సీడ్ రాబిన్ హాస్ (నెదర్లాండ్స్) తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టాడు. కైల్ ఎడ్మండ్ (బ్రిటన్) 6–3, 7–5, 6–3తో హాస్‌ను బోల్తా కొట్టించాడు. ఇతర మ్యాచ్‌ల్లో 12వ సీడ్ పాబ్లో కరెనో బుస్టా (స్పెయిన్) 6–3, 6–2, 7–6 (7/5)తో ఇవాన్ కింగ్ (అమెరికా)పై నెగ్గగా... కామెరూన్ నోరి (బ్రిటన్) 7–6 (9/7), 6–1తో ఆధిక్యంలో ఉండగా అతని ప్రత్యర్థి తుర్సునోవ్ గాయం కారణంగా వైదొలిగాడు.

నాలుగో సీడ్‌గా సానియా జంట

మహిళల డబుల్స్ విభాగంలో సానియా మీర్జా (భారత్)–షయి పెంగ్ (చైనా) జోడీకి నాలుగో సీడ్ లభించింది. తొలి రౌండ్‌లో ఈ జంట పెట్రా మార్టిక్–డోనా వెకిక్ (క్రొయేషియా)లతో తలపడుతుంది. పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న (భారత్)–పాబ్లో క్యువాస్ (ఉరుగ్వే) జోడీకి పదో సీడింగ్ దక్కింది. తొలి రౌండ్‌లో ఈ ద్వయం బ్రాడ్లీ క్లాన్–స్కాట్ లిప్‌స్కీ (అమెరికా) జంటతో ఆడుతుంది.

హైదరాబాద్ జట్టు కోచ్‌గా అరుణ్

సాక్షి, హైదరాబాద్: కర్ణాటక మాజీ క్రికెటర్ జగదీశ్ అరుణ్ కుమార్ హైదరాబాద్ రంజీ జట్టు కోచ్‌గా ఎంపికయ్యారు. 2017–18 సీజన్ కోసం అరుణ్‌ను ఎంపిక చేసినట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జి. వివేకానంద్ ప్రకటించారు. గత ఏడాది భరత్ అరుణ్ హైదరాబాద్‌కు కోచ్‌గా పని చేశారు. చక్కటి ప్రదర్శన కనబర్చిన జట్టు నాకౌట్ దశకు చేరడంతో పాటు 'ఎలైట్' గ్రూప్‌లోకి ప్రమోట్ అయింది. అయితే భారత జట్టు బౌలింగ్ కోచ్‌గా భరత్ ఎంపిక కావడంతో కొత్త కోచ్ ఎంపిక అనివార్యమైంది.

రికార్డు ఘనం...: కర్ణాటక తరపున దాదాపు పదిహేనేళ్ల ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో అరుణ్ కుమార్ 109 మ్యాచ్‌లలో 7,208 పరుగులు చేశారు. ఐపీఎల్ తొలి సీజన్‌లో బెంగళూరు జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహించారు. 2008లో ఆటకు గుడ్‌బై చెప్పి కోచ్‌గా మారిన అరుణ్, భారత దేశవాళీ క్రికెట్‌లో అత్యుత్తమ కోచ్‌లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్నారు. అరుణ్ శిక్షణలోనే కర్ణాటక జట్టు వరుసగా రెండేళ్లు (2013–14, 2014–15) రంజీ, ఇరానీ, విజయ్ హజారే ట్రోఫీలలో విజేతగా నిలిచిన అరుదైన 'ట్రిపుల్'ను సాధించింది. ఐపీఎల్–10 సీజన్‌లో అరుణ్ కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరించారు.



వెస్టిండీస్ విజయలక్ష్యం 322

లీడ్స్: రెండో టెస్టులో విజయం కోసం వెస్టిండీస్‌కు ఇంగ్లండ్ 322 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మ్యాచ్ నాలుగో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి విండీస్ తమ రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లేమీ కోల్పోకుండా 5 పరుగులు చేసింది. అంతకుముందు ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 490 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. స్టోన్‌మన్ (52), జో రూట్ (72), మలాన్ (61), స్టోక్స్ (58), వోక్స్ (61 నాటౌట్) అర్ధసెంచరీలు సాధించారు. చివర్లో మొయిన్ అలీ (93 బంతుల్లో 84; 14 ఫోర్లు) మెరుపు హాఫ్ సెంచరీ కూడా ఇంగ్లండ్‌ను ముందంజలో నిలిపింది.

ఆన్‌లైన్‌లో ఐపీఎల్ హక్కుల వేలానికి సుప్రీం నిరాకరణ

ప్రస్తుత టెండర్ ప్రక్రియ భేష్



న్యూఢిల్లీ: ఐపీఎల్‌కు సంబంధించిన టీవీ, ఇంటర్‌నెట్, మొబైల్ ప్రసార హక్కులను ఈ–వేలం ద్వారా నిర్వహించాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తోసిపుచ్చింది. లోధా ప్యానెల్ సూచించినట్టుగా బోర్డు పారదర్శకతలో భాగంగా ఈ–వేలంపై బీజేపీ నేత సుబ్రమణ్యస్వామి గతంలో ఈ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ–వేలం తప్పనిసరేమీ కాదని చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా, ఖన్‌విల్కర్, చంద్రచూడ్‌లతో కూడిన బెంచ్ స్పష్టం చేసింది. ఐదేళ్లపాటు ఉండే ఈ హక్కుల కోసం ఇప్పటికే 24 కంపెనీలు బిడ్ డాక్యుమెంట్లను కొనుగోలు చేశాయి. స్టార్ ఇండియా, సోనీ పిక్చర్స్ కూడా ఇందులో ఉన్నాయి. ఈ మూడింటి హక్కుల ద్వారా రూ.20 వేల కోట్ల రాబడిని బోర్డు అంచనా వేస్తోంది. వచ్చే నెల 4 వరకు బిడ్డింగ్‌కు గడువుంది. అయితే స్వామి పిటిషన్‌కు కౌంటర్‌గా ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియ ఎలా మెరుగైందో తెలపాలని గత నెల 28న సీఓఏను కోర్టు కోరింది. దీంతో ప్రస్తుత టెండర్ ప్రక్రియ ఉత్తమమైందని, ఆసక్తి ఉన్నవారు తమ బిడ్డింగ్ ధరను సీల్డ్ కవర్‌లో అందిస్తారని సీఓఏ తరపున సీనియర్ అడ్వకేట్ పరాగ్ త్రిపాఠి కోర్టుకు తెలిపారు. ప్రసార హక్కుల పేరిట రూ. 25 వేల నుంచి 30 వేల కోట్లు ఇందులో భాగస్వామ్యం కానుందని, అందుకే ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ–వేలం ద్వారా నిర్వహించేందుకు సూచించాలని స్వామి కోర్టుకు విన్నవించారు. అయితే సీఓఏ ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన కోర్టు ఆయన కోరికను తిరస్కరించింది.

మహిళల క్రికెట్‌లోనూ భారత్ 'ఎ' పర్యటనలు

దేశవాళీలో మార్పులు ● బీసీసీఐ ఆలోచన



న్యూఢిల్లీ: మహిళల క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు బీసీసీఐ నడుం బిగించనుంది. ఇటీవలి వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు అద్వితీయ పోరాటం దేశవ్యాప్తంగా క్రీడాభిమానులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. దీంతో పురుషుల జట్టుకు దీటుగా మహిళా క్రికెటర్లను కూడా తీర్చిదిద్దాలని బోర్డు భావిస్తోంది. ఈ నేపథ్యంలో మహిళల జట్టును కూడా భారత్ 'ఎ' పర్యటనలకు పంపాలని నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. అలాగే దేశవ్యాప్తంగా అండర్–16 దేశవాళీ జోనల్ టోర్నమెంట్‌లను విస్తరించాలని భావిస్తోంది. ఇప్పటి దాకా ఆలిండియా జూనియర్ టోర్నీలు కేవలం అండర్–19, అండర్–23కి మాత్రమే పరిమితమయ్యాయి. బుధవారం జరిగే సమావేశంలో మహిళల క్రికెట్ అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యల గురించి డయానా ఎడుల్జీ సారథ్యంలోని మహిళల క్రికెట్ కమిటీ చర్చించనుంది. ఇందులో మిథాలీ రాజ్, జులన్ గోస్వామి సభ్యులుగా ఉన్నారు. 'మహిళల జట్టుకు కూడా భారత్ 'ఎ' పర్యటనలు ఉండాలని అనుకున్నాం. అలాగే దేశవాళీ టోర్నీల నిర్వహణను కూడా సమీక్షిస్తాం. మహిళల జట్టు రిజర్వ్ బెంచ్‌ను కూడా పటిష్టపరచాల్సిన అవసరం ఉంది. మన దేశవాళీ క్రికెట్‌కు అంతర్జాతీయ క్రికెట్‌కు చాలా తేడా ఉందని కెప్టెన్ మిథాలీ అభిప్రాయపడుతోంది. అంతేకాకుండా జట్టుకు ఈ ఏడాది ఎలాంటి అంతర్జాతీయ షెడ్యూల్ లేదు. కాబట్టి ఇప్పటికే అన్ని దేశాల బోర్డులకు మేం ద్వైపాక్షిక, ట్రై సిరీస్‌ల కోసం లేఖలు రాశాం' అని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు.



అమిత్

పతకానికి విజయం దూరంలో...

● క్వార్టర్ ఫైనల్లో అమిత్, గౌరవ్
● వికాస్, సుమీత్‌లకు చుక్కెదురు

హాంబర్గ్ (జర్మనీ): ప్రపంచ సీనియర్ పురుషుల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. అమిత్ ఫంగల్(49 కేజీలు), గౌరవ్ బిధురి(56 కేజీలు) క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లగా... వికాస్ కృషన్(75 కేజీలు), సుమీత్ సాంగ్వాన్(91 కేజీలు), మనోజ్ కుమార్ (69 కేజీలు), శివ థాపా(60 కేజీలు) ప్రిక్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించారు. ఏడో సీడ్ కార్లోస్ కిపో (ఈక్వెడార్)తో జరిగిన బౌట్‌లో అమిత్ 5–0తో సంచలన విజయం సాధించగా... గౌరవ్ 4–1తో మికోలా బుత్సెంకో (ఉక్రెయిన్)ను ఓడించాడు. మరో విజయం సాధిస్తే అమిత్, గౌరవ్‌లకు కనీసం కాంస్య పతకాలు ఖాయమవుతాయి. మరోవైపు 2011 ప్రపంచ చాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత వికాస్ 0–5తో విటేకర్ (ఇంగ్లండ్) చేతిలో, సుమీత్ 2–3తో జాసన్ వాటెలె (ఆస్ట్రేలియా) చేతిలో, మనోజ్ కుమార్ 1–4తో గాబ్రియెల్ పెరెజ్(వెనిజులా) చేతిలో ఓడిపోయారు. ఒటార్ ఎరానోసియాన్(జార్జియా)తో తలపడాల్సిన శివ థాపా తీవ్ర జ్వరం కారణంగా బరిలోకి దిగకుండానే తన ప్రత్యర్థికి వాకోవర్ ఇచ్చాడు.

మాతృభాషలో చదువు, పరిపాలన మన హక్కు

మాతృభాషలో విద్యాబోధన, పరిపాలన ఈ రాష్ట్ర ప్రజల అందరి హక్కు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు అందుకోసమే. రాష్ట్ర ప్రభుత్వం దీనిని విస్మరిస్తోంది. పరిపాలనే కాదు.. విద్యాబోధనలోనూ మాతృభాష తెలుగుకు మంగళం పాడుతోంది. కనీసం ప్రాథమిక విద్య వరకైనా మాతృభాషా మాధ్యమంలో బోధన కచ్చితంగా జరగాలి. తెలుగులో పరిపాలన ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే ఆరంభం కావాలని తెలుగు భాషోద్యమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సామల రమేష్‌బాబు అన్నారు. స్పష్టమైన భాషా విధానం ప్రకటించి ప్రభుత్వం తెలుగు భాషకు సాధికారతను కల్పించాల్సిందేనని ఆయన స్పష్టంచేశారు. 'సాక్షి'తో ఆయన వెల్లడించిన అభిప్రాయాలు...


డాక్టర్ సామల రమేష్‌బాబు

- సీఎం కార్యాలయం నుంచే తెలుగులో పాలన జరగాలి
- విద్యా బోధనలో మాతృభాషకు మంగళం
- పాఠశాల విద్యపై మున్సిపల్ మంత్రి పెత్తనమేంటి?
- పెండింగ్‌లో తెలుగు ప్రాధికార సంస్థ
- సర్కారు స్పష్టమైన భాషా విధానం ప్రకటించాలి
- తెలుగు భాషోద్యమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సామల రమేష్‌బాబు

తెనాలి

రాష్ట్రంలో విద్యాబోధన మీరు ఆశించినట్టు ఉందా...

కచ్చితంగా భిన్నంగా ఉంది. అంతరించిపోయే భాషల జాబితాలో తెలుగు కూడా ఉంది. కనీసం ప్రాథమిక విద్య వరకు మాతృభాషలోనే చెప్పాలని యునెస్కో కూడా చెప్పింది. లిబరలైజేషన్, గ్లోబలైజేషన్‌తో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతుంటే దిగువ నుంచి ఇంగ్లిష్ మీడియంను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. జీవో నంబర్-14తో అన్ని మున్సిపల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మాధ్యమాన్ని తీసుకొస్తున్నారు. పాఠ్య పుస్తకాలనూ సరఫరా చేశారు. ఇంగ్లిష్ మాధ్యమంలో చెప్పలేక ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. కొందరు ఇప్పటికే తమ అసక్తతను వెలిబుచ్చుతున్నారు.

ఇంగ్లిష్ మాధ్యమానికి ప్రోత్సాహం ఎవరిదంటారు?

ఇంకెవరు.. మున్సిపల్ మంత్రి నారాయణ. మున్సిపల్ శాఖా మంత్రిగా ఆయన విధులేమిటి? పట్టణాలను బాగుచేయాలి. మున్సిపల్ పాఠశాలల నిర్వహణ చక్కగా ఉండేలా చూడాలి. జరుగుతున్నదేమిటి? ఆయనో విద్యా వ్యాపారస్తుడు. విద్యను ఉద్ధరిస్తారట! తెలుగు మాధ్యమం పనికిరాదట... ఎక్కడన్నా సర్వే చేశారా? ఇవాళ పిల్లలు అటూ ఇటూ కాకుండా అయిపోతున్నారు. మేమంతా బహిరంగంగా సవాల్ చేశాం. సమాధానం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబేమో రెండు మాధ్యమాలు ఉంటాయంటారు. మంత్రి నారాయణ... లేదు, లేదు ఇంగ్లిష్ ఒకటే అంటారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన తీరు?

రాష్ట్రంలో పరిపాలన కూడా ఇంగ్లిష్‌లోనే జరుగుతోంది. నిన్నగాక మొన్న మంగళగిరిలో ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ హెడ్క్వార్టర్స్ భవన సముదాయం పేరు ఇంగ్లిష్‌లోనే ఉంది. విజయవాడలో ఏపీఎస్‌ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి 'ఆర్టీసీ హౌస్' అని ఇంగ్లిష్‌లో పేరు పెట్టారు. రాజధాని శంకుస్థాపన శిలాఫలకం సహా అన్నీ ఇంగ్లిష్‌లోనే ఉండటం అందరికీ తెలిసిందే కదా! ఏదైనా ఒక జీవో తయారవాలంటే ముందుగా నోట్‌ఫైలు పెడతారు. శాసనసభ ఆమోదం పొందాక, జీవో రూపంలో వస్తుంది. ఇలా నోట్‌ఫైలు నుంచి జీవో వరకు ఇంగ్లిష్‌లోనే సాగిపోతోంది. ముందు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే మార్పు రావాలి.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమంటున్నారు?

గత రెండేళ్లుగా ఆగస్టు 29న జరుగుతున్న తెలుగు భాషా దినోత్సవం సభల్లో సీఎం చంద్రబాబు హామీలు ఇస్తూనే ఉన్నారు. ఒక్కటీ నెరవేర్చలేదు. ఇంటర్‌లో తెలుగు తప్పనిసరి చేస్తానన్నారు. ఇంగ్లిష్ మాధ్యమ పాఠశాలల్లో తెలుగు ఒక సబ్జెక్టుగా తీసుకొచ్చే జీవో-86 అమలుకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరిపాలన తెలుగులో జరిగేలా చూస్తాననీ చెప్పారు. మా డిమాండ్ ప్రకారం తెలుగు ప్రాధికార సంస్థ ఏర్పాటుకు అంగీకరించి కమిటీ వేశారు. నెలరోజుల్లో నివేదిక తెప్పించుకుని జీవో ఇస్తానన్నారు. తొమ్మిది నెలలకు నివేదిక వస్తే, నాలుగు నెలలుగా పెండింగులో ఉంచేశారు.

తెలుగు భాషోద్యమ సమాఖ్య డిమాండ్లు ఏమిటి?

తెలుగు భాషా ప్రాధికార సంస్థను ఏర్పాటుచేసి నిపుణులను నియమించాలి. జీవో-14ను రద్దుచేసి ప్రాథమిక విద్య వరకు తెలుగు మాధ్యమంలో విద్యాబోధన చేయాలి.. ప్రజల భాషలోనే పరిపాలన జరగాలి. వారిదైన ఆత్మగౌరవంతో ఒక భాషా జాతిగా వర్ధిల్లాలి అనే ఉద్దేశంతో ఆవిర్భవించిన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్దేశం నెరవేరాలి. తెలుగు భాషా దినోత్సవంలోగా ప్రాధికార సంస్థ ఏర్పాటుపై ప్రకటన చేయాలని ప్రభుత్వానికి నివేదించాం. తెలుగులో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. మాతృభాషలో పరిపాలన ఇవ్వని వారు పరిపాలకులుగా మాకు అవసరం లేదనేది సమాఖ్య ఉద్దేశం.

మెడ్‌టెక్ జోన్‌లో 'కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ'

సాక్షి, అమరావతి: విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ డివైజెస్ మాన్యుఫాక్చర్ జోన్ (మెడ్‌టెక్ జోన్)లో భాగంగా కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ సంస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని బయో టెక్నాలజీ ఆఫ్ ఇండియా సంస్థ సహకారం అందించనుంది. ఈ మేరకు ఆ సంస్థతో ఒప్పందం కూడా చేసుకున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య సోమవారం తెలిపారు. వైద్య ఉపకరణాల ఉత్పత్తి, వాటి నాణ్యత పరిశీలన, టెక్నాలజీ ఉన్నతీకరణ, వివిధ జాతీయ, అంతర్జాతీయ మెడికల్ టెక్నాలజీ సంస్థలతో సత్సంబంధాలు, క్వాలిటీ ప్రమోషన్, సమాచారం ఇచ్చిపుచ్చుకోవడం వంటి విషయాల్లో 'కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ టెక్నాలజీ' సంస్థ కృషి చేస్తుందని చెప్పారు. ఈ ఇన్‌స్టిట్యూట్‌కు సంబంధించి తొమ్మిది మంది సభ్యులతో కమిటీని నియమించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ బయో టెక్నాలజీ ప్రతినిధి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి, కేంద్ర ఇండస్ట్రియల్ పాలసీ సంయుక్త కార్యదర్శి, ఢిల్లీ ఎయిమ్స్ ప్రతినిధి, ఐఐటీ ముంబై ప్రొఫెసర్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

షాపూర్ జీ-పల్లోంజీ ప్రతినిధులతో సీఎం సమావేశం

సాక్షి, అమరావతి: ప్రపంచంలోని 10 అగ్రశ్రేణి కట్టడాలపై సమగ్రంగా అధ్యయనం జరిపి వాటికి దీటుగా అమరావతి ఐకానిక్ టవర్స్ నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించారు. రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) అధికారులు, ప్రముఖ నిర్మాణ సంస్థ షాపూర్‌జీ పల్లోంజీ ప్రతినిధులతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. తాము రూపొందించిన అమరావతి ఐకానిక్ ట్విన్ టవర్ ఆకృతులు, నిర్మాణ వ్యూహంపై షాపూర్ జీ సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ జంట కట్టడాల్లో కార్యాలయ స్థలం 55 నుంచి 57 శాతం వరకు ఉంటుంది. షాపింగ్ ఏరియా కోసం 12 నుంచి 13 శాతం వరకు కేటాయిస్తారు. సర్వీస్ అపార్టుమెంట్స్ కోసం 8 శాతం ప్రదేశాన్ని వినియోగించనున్నట్టు వారు వివరించారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.. అమరావతిలో ఏర్పాటుచేసే జంట టవర్లు పర్యాటకాన్ని, వాణిజ్య రంగాన్ని బాగా ఆకర్షించగలవన్నారు. వాణిజ్య, కార్యాలయ అవసరాల కోసమే కాకుండా ప్రజలు నివసించేందుకు వీలుగా అందుబాటు ధరలో అపార్టుమెంట్లుగా వీటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. వీటికి సంబంధించి మరికొంత అధ్యయనం చేసి 3 వారాల్లో సమగ్ర ఆకృతులు, నివేదికతో రావాలని ముఖ్యమంత్రి నిర్మాణ సంస్థకు సూచించారు.

యాంత్రీకరణతోనే లాభసాటి వ్యవసాయం

వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్

సాక్షి, అమరావతి: వ్యవసాయరంగంలో వ్యయాలను తగ్గించి లాభాలను పెంచడంపై ప్రధానంగా దృష్టిసారిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 13 జిల్లాలలో రెండేళ్ల క్రితం మొదలు పెట్టిన పైలెట్ ప్రాజెక్టు మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. ఇక్రిశాట్ సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఫలితాలతో రూపొందించిన పుస్తకాన్ని సోమవారం విజయవాడలో జరిగిన వర్క్‌షాపులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు, కరువు వంటి పద్ధతులను తట్టుకొని పంట దిగుబడి పెంచుకోవడానికి ఎటువంటి విత్తనాలు వినియోగించాలన్న దానిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యాధునిక యాంత్రిక పద్ధతులను వినియోగించి వ్యయాలను తగ్గించి ఉత్పత్తిని పెంచినప్పుడే రైతు ఆనందంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ కమిషనర్ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే విధంగా యాంత్రీకరణ, నీటి యాజమాన్య పద్ధతులు, భూమి సారాన్ని పెంచే విధానాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ జిల్లాలో 10,000 హెక్టార్లో ఈ పైలెట్ ప్రాజెక్టును చేపట్టినట్లు ఇక్రిసాట్ సమన్వయ అధికారి డాక్టర్ సుహాస్ పి.వాణి తెలిపారు.

అవినీతి కేసుల్లో ముగ్గురు 'ఉద్యోగులకు' జైలు

సాక్షి, అమరావతి: వేర్వేరు అవినీతి కేసుల్లో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులకు జైలు శిక్ష పడింది. వీటికి సంబంధించిన వివరాలను ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ సోమవారం మీడియాకు తెలియజేశారు. ఆర్టీసీ స్పెషల్ డ్రైవ్ ఎస్‌ఐ టి.రామచంద్రయ్య 2011 ఆగస్టు 17న రూ.3 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. దీంతో ఆయనకు రెండేళ్ల జైలు, రూ.2 వేలు జరిమానా విధిస్తూ కర్నూలు స్పెషల్ జడ్జి కోర్టు తీర్పు వెలువరించింది. అలాగే రాజమహేంద్రవరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వేదాంతం భాస్కర నరసింహమూర్తి 2003 ఆగస్టు 6న రూ.1,500 లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు రెండేళ్ల జైలు, రూ.2 వేలు జరిమానా విధించింది. 2014 నవంబర్ 24న ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంలో ఓ రైతు నుంచి రూ.8 వేలు లంచం తీసుకున్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ సగ్గు శ్రీనివాస్‌రెడ్డికి మూడేళ్ల జైలు, రూ.5 వేలు జరిమానా విధిస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించింది.

• తెలంగాణ

శంషాబాద్‌లో బంగారు ఆభరణాల పట్టివేత


స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ముగ్గురు వేర్వేరు ప్రయాణికుల నుంచి 1,506 గ్రాముల బంగారు ఆభరణాలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం తెల్లవారుజామున కౌలాలంపూర్ నుంచి వచ్చిన ఎయిర్ ఏసియా ఎయిర్‌లైన్స్ ఏకే-069 విమానంలోని ఇద్దరు ప్రయాణికులు, ఎయిర్ ఇండియా ఏఐ-952 విమానంలో వచ్చిన మరో ప్రయాణికుడి నుంచి 24 క్యారెట్ల నాణ్యత గల 4 బంగారు గొలుసులు, 6 కడియాలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రయాణికుల కదలికలను అనుమానించిన అధికారులు వారిని తనిఖీ చేయడంతో దుస్తుల లోపల దాచుకున్న బంగారం బయటపడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ బంగారం విలువ రూ.45,01,445 ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ప్రయాణికులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అడుగు అడుగుకో కమీషన్ల కథ!

- రాజధానిలో ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాల నిర్మాణాల్లో గోల్‌మాల్
- ఒక్కో చదరపు అడుగు నిర్మాణానికి రూ.4 వేలు
- ఒక్కో ఫ్లాటు నిర్మాణానికి రూ.1.40 కోట్లు
- స్థలం, ఇసుక ఉచితమైనప్పటికీ అంచనా వ్యయం భారీగా పెంపు
- హైదరాబాద్‌లోనూ లేనివిధంగా అమరావతిలో నిర్మాణ వ్యయం
- 'ముఖ్య'నేత ఖరారు చేసిన సంస్థకే పనుల అప్పగింత!

సాక్షి, అమరావతి: రాష్ట్ర రాజధానిలో నిర్మాణాల పేరుతో అందిన కాడికి వెనకేసుకోవడమే ప్రభుత్వ పెద్దలు పనిగా పెట్టుకున్నారు. అమరావతిలో ఏం చేసినా సరే 'ముఖ్య'నేతకు భారీగా ఆర్థిక ప్రయోజనాలు దక్కాల్సిందేనన్న అభిప్రాయానికి అధికార వర్గాలు, ఇంజనీర్లు వచ్చేశారు. తాత్కాలిక సచివాలయ నిర్మాణ వ్యయాన్ని ఎక్కడా లేని విధంగా చదరపు అడుగుకు రూ.10 వేలకు పెంచేసి భారీగా కమీషన్లు జేబులో వేసుకున్న 'ముఖ్య'నేత ఇప్పుడు రాజధానిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారుల నివాసాల నిర్మాణాల్లోనూ లబ్ధి పొందేందుకు స్కెచ్ వేశారు. అందులో భాగంగానే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారుల నివాసాల నిర్మాణ వ్యయాన్ని భారీగా నిర్ణయించారు.

ముందుగానే బేరసారాలు

హైదరాబాద్‌లో అత్యంత ఖరీదైన ప్రాంతంలోనూ తక్కువ ధరకు అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ వస్తుంది. ఏపీ రాజధాని అమరావతిలో మాత్రం స్థలం ఉచితమైనప్పటికీ నిర్మాణ వ్యయాన్ని భారీగా నిర్ణయించారు. ఈ నిర్మాణాలను ఏ సంస్థకు కట్టబెట్టాలో 'ముఖ్య'నేత ముందుగానే ఖరారు చేశారు. పేరుకు మాత్రమే టెండర్లు పిలుస్తారు. నిర్మాణ సంస్థతో 'ముఖ్య'నేత ముందుగానే చేసుకున్న బేరసారాలకు అనుగుణంగా నిర్మాణ వ్యయాన్ని ప్రభుత్వం విపరీతంగా పెంచిందని ఇంజనీరింగ్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

ఒక్కో ఫ్లాటుకు రూ.1.40 కోట్లు

ఎంతటి విలాసవంతమైన నిర్మాణం చేపట్టినా స్థలంతో కలిపి చదరపు అడుగుకు ఖర్చు రూ.3 వేలు మించదని నిపుణులు చెబుతున్నారు. అలాంటిది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారుల నివాసాలకు స్థలం ఉచితమైనప్పటికీ ఒక్కో చదరపు అడుగు నిర్మాణానికి అక్షరాలా రూ.4,021గా అంతర్గత అంచనాను నిర్ధారిస్తూ సీఆర్‌డీఏ ఈపీసీ (ఇంజనీరింగ్-ప్రొక్యూర్‌మెంట్-కన్‌స్ట్రక్షన్) విధానంలో టెండర్లను ఆహ్వానించింది. దీని ప్రకారం స్థలం ఉచితమైనప్పటికీ ఒక్కో ఫ్లాటు నిర్మాణ వ్యయం రూ.1.40 కోట్లు అవుతోందని, హైదరాబాద్‌లో ఖరీదైన ప్రాంతంలోనూ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాటు ధర స్థలంతో కలిపినా ఇంత ఉండదని అధికార వర్గాలే వ్యాఖ్యానించడం గమనార్హం.

అంతర్గత అంచనా వ్యయం రూ.608 కోట్లు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారుల కోసం నిర్మించనున్న ఒక్కో ఫ్లాటు విస్తీర్ణాన్ని 3,500 చదరపు అడుగులుగా సీఆర్‌డీఏ నిర్ధారించింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 288 ఫ్లాట్లు, ఐఏఎస్ అధికారులకు 144 ఫ్లాట్లతో కలిపి మొత్తం 432 ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనున్నట్లు టెండర్‌లో పేర్కొంది. దీని ప్రకారం మొత్తం 15,12,000 చదరపు అడుగుల నిర్మాణానికి అంతర్గత అంచనా (ఇంటర్నల్ బెంచ్ మార్కు)ను రూ.608 కోట్లుగా సీఆర్‌డీఏ పేర్కొంది. 12 అంతస్తుల్లో 18 టవర్స్ నిర్మించాలని నిర్ణయించింది. టెండర్ దాఖలుకు వచ్చే నెల 16వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఇసుకతోపాటు స్థలం కూడా ఉచితమైనప్పటికీ నిర్మాణ వ్యయాన్ని అంతర్గత అంచనా పేరుతో ముందుగానే భారీగా పెంచడం చూస్తుంటే ఇందులో పెద్ద ఎత్తున ప్రజాధనం కాజేసే కుట్ర దాగి ఉన్నట్లు ఉన్నతాధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

• తెలంగాణ

ఎన్‌సీటీఈ అక్రిడిటేషన్ తప్పనిసరిపై వ్యాజ్యాలు

హైకోర్టులో ఉపాధ్యాయ విద్యా సంస్థల వాదన

సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయ విద్యను అందించే సంస్థలన్నీ విధిగా జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నుంచి అక్రిడిటేషన్ పొందాలన్న నిబంధనను సవాల్ చేస్తూ హైకోర్టులో భారీ సంఖ్యలో రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌సీటీఈ చట్టం 1993లో సవరణ నిబంధన 8(3) తేవడంపై తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో ఉపాధ్యాయ విద్యను అందించే సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. వీటిపై హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ ప్రారంభించింది. మండలి నుంచి గుర్తింపు ఉన్న విద్యా సంస్థలు కూడా విధిగా అక్రిడిటేషన్ పొందాలని, మండలి వెబ్‌సైట్‌తో అనుసంధానం కావాలంటే ఒకో విద్యా సంస్థ రూ.లక్షన్నర రుసుం చెల్లించాలంటూ ఆర్థిక భారం మోపడం అన్యాయమని ఉపాధ్యాయ విద్యాసంస్థల తరఫు న్యాయవాదులు వాదించారు. మండలి గుర్తింపు ఉన్న విద్యా సంస్థలపై ఈ విధమైన ఆర్థిక భారం వేయడం తగదని, పిటిషనర్లకు చెందిన విద్యా సంస్థలకు మండలి నుంచి గుర్తింపు ఉందని, 2014లో తెచ్చిన నిబంధనల్లో తప్పనిసరి చేయని అక్రిడిటేషన్ పొందాలని తాజాగా అమల్లోకి తేవడం చెల్లదని చెప్పారు. మండలి విధించిన గడువు 31తో ముగియబోతోందన్నారు. అక్రిడిటేషన్ ఉండాలనే నూతన నిబంధనను సుప్రీంకోర్టుకు జస్టిస్ వర్మ కమిటీ సమర్పించిన నివేదికలో పొందుపర్చిందని మండలి స్టాండింగ్ కౌన్సిల్ కె.రమాకాంత్‌రెడ్డి చెప్పారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల్లో ఉన్న కేసులన్నింటినీ ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలన్న తమ కేసు సుప్రీంకోర్టులో ఉన్నందున అప్పటి వరకూ ఈ కేసు విచారణ జరపరాదని కోరారు. ధర్మాసనం స్పందిస్తూ.. మండలి వెబ్‌సైట్‌కు విద్యా సంస్థ అనుసంధానానికి రూ.లక్షన్నర రుసుం చెల్లించకుండా ఉండే వెసులుబాటు ఉంటుందేమో తెలపాలని రమాకాంత్‌రెడ్డికి సూచించింది.

గణనాథుడికి రూ.66,66,666లతో అలంకరణ


నాగులపాడు గ్రామంలో 66,66,666 రూపాయలతో అలంకరించిన గణనాథుడు

గణనాథుడిని 66 లక్షల 66 వేల 666 రూపాయల విలువైన నగదుతో అలంకరించి తమ భక్తిని చాటుకున్నారు గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం నాగులపాడు గ్రామస్తులు. గ్రామంలోని శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో సోమవారం రూ.2 వేల నోట్లతో ఈ అలంకరణ చేశారు. అలాగే 3 వేల మందికి అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ టి.సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు గొల్లపూడి శైలజ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నగదుతో అలంకరించిన గణనాథుడిని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల వారు కూడా తరలివచ్చారు. కాగా, గతేడాది 55 లక్షల 55 వేల 555 రూపాయలతో గణనాథుడిని అలంకరించడం విశేషం.

– పెదనందిపాడు (ప్రత్తిపాడు)

'లక్ష్మీ'గణపతి


రూ.78 లక్షల విలువైన నోట్లతో వినాయకుడి అలంకరణ

గుంటూరులోని ఏలూరు బజారు శ్రీవరసిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని సోమవారం రాత్రి రూ.78 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో లక్ష్మీగణపతిగా అలంకరించారు. ఈ ధన వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

– పాత గుంటూరు

దివాకర్ ట్రావెల్స్ బస్సు సీజ్

జనగామ ఆర్టీసీ డిపోకు తరలింపు

జనగామ: పర్మిట్‌ను అతిక్రమించి నడిపిస్తున్న దివాకర్ ట్రావెల్స్ బస్సు సర్వీస్‌ను సీజ్ చేసినట్లు ఎంవీఐ సాయిచరణ్ తెలిపారు. జిల్లా రవాణా అధికారి (డీటీఓ) రమేష్ రాథోడ్ ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావుతో వరంగల్-హైదరాబాద్ హైవేపై సోమవారం రాత్రి తనిఖీలను చేపట్టినట్లు పేర్కొన్నారు. కేఏ 01 ఏడీ 6226 నంబర్ గల దివాకర్ ట్రావెల్స్ బస్సు పర్మిట్‌ను అతిక్రమించినట్లు గుర్తించామని తెలిపారు. వరంగల్ నుంచి బెంగళూరుకు బస్సులో ఏడుగురు ప్రయాణికులు వెళ్తున్నారని పేర్కొన్నారు. వారిని ఆర్టీసీ బస్సులో పంపించి, ట్రావెల్స్ బస్సును సీజ్ చేసి జనగామ డిపోకు తరలించామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్‌పై నిఘా ఉంచామని ఎంవీఐ వివరించారు.

శతచండీ యాగం పరిసమాప్తం

తిరుచానూరు : తిరుచానూరురోడ్డులోని శిల్పారామంలో ఈ నెల 23 నుంచి పాంచాహ్నిక దీక్షగా చేపట్టిన శతచండీ యాగం సోమవారం మధ్యాహ్నం పూర్ణాహుతితో పరిసమాప్తమయ్యింది. తమిళనాడు రాష్ట్రం, తిరువణ్ణామలైలోని శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం పీఠాధిపతి శివానంద లహరి స్వామీజీ ఆధ్వర్యంలో లోకకల్యాణార్థం శతచండీ యాగం నిర్వహించారు. సోమవారం ఉదయాన్నే యాగమంటపంలో కొలువుదీరిన అమ్మవారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో ప్రధాన రుత్వికులు మైలవరపు విజయ్‌కుమార్‌శర్మ, మైలవరపు ప్రతాప్‌కుమార్‌శర్మ నేతృత్వంలో రుత్వికులు, యాగంలో పాల్గొన్న భక్తులతో చండీయాగ పూజలు జరిపించారు. అనంతరం భక్తులతో కల్యాణోత్సవం జరిపించారు.

సందిగ్ధంలో ఆర్‌ఎంపీల 'గుర్తింపు'

- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న అల్లోపతి వైద్యులు
- అవసరమైతే కోర్టుకెళతామని హెచ్చరిక
- ప్రభుత్వ తీరుపై అనుమానం వ్యక్తం చేస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీలు

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్‌ఎంపీ (రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్స్), పీఎంపీ (ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్స్)ల గుర్తింపు అంశం మళ్లీ సందిగ్ధంలో పడింది. మూడున్నరేళ్లుగా ఆర్‌ఎంపీ, పీఎంపీల ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టుండి వారికి శిక్షణనిచ్చి, వైద్యం చేసుకునేందుకు అవసరమైన గుర్తింపునిస్తామని.. వారిని పారామెడిక్‌లుగా పరిగణిస్తామని, గుర్తింపు పొందిన వారు అధికారికంగా వైద్యం చేసుకోవచ్చని ఇటీవల ప్రకటించింది. దీనిపై అల్లోపతి వైద్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరిస్తున్నారు.

'గుర్తింపు'పై మళ్లీ నాన్చుడు ధోరణి..

ఇప్పటికీ 60 శాతం మంది ప్రజలు ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులనే ఆశ్రయిస్తున్నారు. ఏమైనా అనారోగ్యానికి గురైనా.. విష పురుగులు కాటు వేసినా వారు వెంటనే తమకు అందుబాటులో ఉండే ఆర్‌ఎంపీల వద్దే వైద్యం చేయించుకుంటున్నారు. ఈ ఆర్‌ఎంపీలు, పీఎంపీలు పలు సందర్భాల్లో గుర్తింపునకు సంబంధించి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తమకు గుర్తింపునివ్వాలని వారు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. కానీ మూడున్నరేళ్లయినా వీరిని పట్టించుకోని సర్కార్.. తాజాగా ఈ అంశాన్ని తెర మీదకు తీసుకొచ్చింది. ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు గుర్తింపునిస్తామంటూ జీవో కూడా జారీ అయినట్టు వైద్యారోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. దీనిపై అల్లోపతి వైద్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విచిత్రమేమిటంటే ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు గుర్తింపునివ్వకూడదని గతంలో కోర్టుకెళ్లిన వ్యక్తి కూడా.. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తమను ప్రభుత్వం వైపునకు తిప్పుకొని.. ఆ తర్వాత అల్లోపతి వైద్యులు వ్యతిరేకత తదితర కారణాలతో పక్కన పెట్టాలని భావిస్తున్నట్లు ఉందని ఆర్‌ఎంపీలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈ వయసులో రాత పరీక్ష ఏమిటి?

శిక్షణ ఇచ్చి అధికారిక గుర్తింపునివ్వడం వరకూ బాగానే ఉన్నా ఈ వయసులో తమకు రాత పరీక్షలేంటని ఆర్‌ఎంపీ వైద్యులు మండిపడుతున్నారు. రాత పరీక్ష ఫెయిలయితే గుర్తింపు ఇవ్వబోమని సర్కారు చెబుతుండటం దారుణమని, కేవలం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలోనే ఈ అంశాన్ని తెరమీదకు తెచ్చినట్టు తెలుస్తోందని చెబుతున్నారు. గతంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి.. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇప్పించారని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దీనిని నిలిపివేశాయన్నారు.

ప్రాథమిక వైద్యం నిర్వీర్యం

ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌ఎంపీ, పీఎంపీలు శస్త్రచికిత్సలు చేస్తున్నారు. ఇవ్వకూడని యాంటీబయోటిక్స్ ఇస్తున్నారు. వీరికి గుర్తింపునిచ్చి జనం మీదకు వదిలితే వారిని ఎవరు నియంత్రిస్తారు. అవసరమైతే దీనిపై ఎంసీఐ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఏపీజీడీఏ సంఘాలు సంయుక్తంగా కోర్టుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి.

–డా.జయధీర్, ప్రభుత్వ వైద్యుల సంఘం కార్యదర్శి

మిస్ ఇండియా ఏసియాగా గీతం విద్యార్థిని


మానస

పటాన్‌చెరు: గీతం యూనివర్సిటీకి చెందిన జొన్నలగడ్డ మానస 'మిస్ ఇండియా ఏసియా పసిఫిక్-2017' టైటిల్ సాధించారు. పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో ఉన్న గీతం హైదరాబాద్ కాంపస్‌లో ఆమె ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ మూడో ఏడాది చదువుతున్నారు. ఆమె టైటిల్ సాధించడం పట్ల గీతం ప్రో వైస్ చాన్స్‌లర్ ఎన్.శివప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల థాయ్‌లాండ్‌లోని పట్టాయలో జరిగిన పోటీల్లో ఆమె ఈ ఘనత సాధించారని ఆయన వివరించారు. మనదేశంతో పాటు దుబాయ్, సింగపూర్, మలేషియా, థాయిలాండ్, శ్రీలంకకు చెందిన ఔత్సాహికులతో మానస పోటీ పడి టైటిల్ సాధించినట్లు వెల్లడించారు.

క్విల్లింగ్‌లో శివాలి గిన్నిస్ రికార్డు..


గిన్నిస్ రికార్డు పత్రంతో శివాలి కుటుంబసభ్యులు

తమ కళాశాల విద్యార్థిని ఒకరు గిన్నిస్ రికార్డు సాధించారని గీతం ప్రో.వీసీ శివప్రసాద్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్న శివాలి తన తల్లితో కలిసి క్విల్లింగ్ (కాగితంతో వివిధ కళారూపాలు చేసే కళ)లో గిన్నిస్ రికార్డు సాధించారని తెలిపారు. అందుకు తమ కళాశాల యాజమాన్యం పూర్తిగా సహకరించిందని తెలిపారు. శివాలి, ఆమె తల్లి కవిత 7,011 కాగితపు బొమ్మలను తయారు చేసి రికార్డు సాధించారని తెలిపారు. గతంలో వీరే 1,251 కాగితపు బొమ్మలను తయారు చేశారని గుర్తు చేశారు. నిర్ణీత సమయంలో వివిధరంగుల్లో కాగితపు బొమ్మలను ఆయా ఆకృతిలో చకచకా తయారు చేయడంలో వారు గిన్నిస్ రికార్డును సాధించారని తెలిపారు. ఇప్పటి వరకు 6,241 ఆకారాలు చేసిన వారిదే రికార్డుగా ఉండగా తాజాగా శివాలి, ఆమె తల్లి 7,011 పూలను చేసి రికార్డును తిరగరాసి గిన్నిస్ బుక్‌లో చేరారని వివరించారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్‌ఆర్ జిల్లా
మంగళవారం, 29-8-2017



ఊళ్లో పిల్లలందరికంటే 'మావాడే గ్రేట్' అని
డబ్బా కొట్టుకుని.. పిల్లల్ని చెడగొట్టుకోవడం
ఒక తంతైతే..
పక్కింటివాడిలా, పొరుగింటి వాడిలా నువ్వెందుకు లేవు?
వాడిలా ఎందుకు లేవు? వీడిలా ఎందుకు లేవు.. అని
పిల్లల్ని పోల్చడం.. ఇంకా డేంజరస్.
'వాడెవడో.. నాకంటే అంత గొప్పోడైతే..
వాణ్ణే కంటే పోలా' అని ఏ బిడ్డయినా అనుకుంటే?!
చిన్న పిల్లల్ని చిన్నబుచ్చకండి.
మీ ఆశయాలతో చిత్రహింసలు పెట్టకండి.
వాడూ వజ్రమే!
సానబట్టండి... సాధించకండి!!

క్రైమ్ & పేరెంటింగ్

వాణ్ణే కంటే పోలా?

'అంకుల్, మ్యాథ్స్ నోట్‌బుక్ కావాలి'బడి ఆవరణలోనే ఉన్న స్టేషనరీ షాప్‌లోకి వెళ్లి అడిగాడు బంటి.

తీసి ఇచ్చాడు షాప్ ఓనర్. చూసి 'అంకుల్.. దేవుడి బొమ్మ కవర్ ఉన్నది కావాలి' అన్నాడు.

వినాయకుడి బొమ్మ ఉన్న బుక్ ఇచ్చాడు షాప్ ఓనర్.

'అబ్బ.. నాకిష్టమైన గాడ్' అని ఆ బుక్‌ను గుండెకానించుకుని షాప్ ఓనర్‌కి 20 రూపాయల నోటిచ్చి వెనక్కి తిరిగాడు బంటీ.

క్లాస్‌రూమ్ వైపు నడుస్తూ ఆ కొత్త నోట్‌బుక్‌ను అలాగే గుండెకానించుకుని 'దేవుడా.. దేవుడా.. నాకు మ్యాథ్స్ వచ్చేట్టు చూడు.. టీచర్‌తో తిట్లు తప్పేట్లు చూడు' అని మనసులోనే దండం పెట్టుకున్నాడు బంటీ.

వినాయకుడూ విష్ చేయలేదు

బంటీ థర్డ్‌క్లాస్ స్టూడెంట్. చదువుకన్నా ఆటలంటే ఆసక్తి ఎక్కువ. ఇంగ్లిష్, సోషల్ తప్ప మిగిలిన అన్ని సబ్జెక్ట్స్‌లో అంతంతమాత్రమే. లెక్కలంటే భయం. దాంతో లెక్కల టీచర్ అన్నా, లెక్కల పీరియడ్ అన్నా.. లెక్కల ట్యూటర్ అన్నా.. చివరకు అమ్మ ఏదైనా కొనుక్కురమ్మని పంపి, వచ్చాక లెక్కలు అడిగినా వణుకే. అందుకే మొన్న వినాయక చవితికి వినాయకుడి దగ్గర వాడు లెక్కల పుస్తకమే పెట్టాడు. లెక్కల క్లాస్‌లో టీచర్ కొట్టొద్దని అమ్మ వాళ్లు చూడకుండా 101 గుంజీళ్లు తీశాడు. ఇప్పుడు వినాయకుడి బొమ్మ ఉన్న నోట్‌బుక్ కొనుక్కున్నాడు.

లెక్కల పీరియడ్ గంట మోగనే మోగింది. టీచర్ వచ్చింది. ప్రేయర్ అప్పుడు టీచర్ కనపడకపోతే.. సేఫ్ అనుకొని సంబరపడ్డాడు. క్లాస్‌లో ప్రత్యక్షమైన టీచర్‌ను చూడగానే ఆ ఆనందమంతా ఆవిరైపోయింది వాడిలో. అయినా ఎక్కడో ఏ మూలో నమ్మకం దేవుడి మీద. లెక్కలన్నీ వచ్చేట్టు చూస్తాడని.. టీచర్ చేత చీవాట్లు తప్పిస్తాడని. ఆ రోజు సబ్‌స్ట్రాక్షన్స్ క్లాస్. చెప్పి, రెండు ప్రాబ్లమ్స్ ఇచ్చింది సాల్వ్‌చేయమని క్లాస్ వర్క్ కింద. బంటీ 'దేవుడి బొమ్మ కొత్త నోట్‌బుక్‌కి బోణీ' ఆ తీసివేతలు. పదిసార్లు ఆ వినాయకుడికి దండం పెట్టుకొని ఇచ్చిన రెండు లెక్కలను చేసి.. టీచర్ దగ్గరకు వెళ్లాడు చూపించడానికి.

నోట్‌బుక్‌ను టీచర్‌కు ఇచ్చేముందు కూడా ఆ దేవుడిని గుండెకు హత్తుకొని కళ్లుమూసుకున్నాడు. ఈలోపే టీచర్ వాడిచేతిలోంచి నోట్‌బుక్‌ను లాక్కుంది. ఉలిక్కిపడి కళ్లు తెరిచాడు. టీచర్ మొహంలోని భావాలను గమనించసాగాడు భయం భయంగా. రెడ్ ఇంక్ పెన్‌తో ఆ రెండు లెక్కల మీద ఇంటూ మార్క్స్ పెట్టేసింది పెద్దగా. మొహం చిట్లించి బంటీవైపు తిరిగింది. అయిపోయింది అంతా అయిపోయింది. దేవుడు కూడా చీట్ చేశాడు. "ఒరేయ్ మొద్దు.. ఎన్నిసార్లు చెప్పాల్రా నీకు? వీళ్లంతా చేస్తున్నారు.. నీకేమైంది? అడిషన్స్‌లో ఫెయిల్.. ఇప్పుడు సబ్‌ట్రాక్షన్స్ కూడా రావట్లేదు.. ఎలారా..?" చెడామడా తిట్టింది. కొట్టడానికి చెక్క స్కేల్‌ను కూడా పైకెత్తింది. వణుకుతున్న చేయిని చాపి.. గట్టిగా కళ్లు మూసుకొని నిలబడ్డాడు బంటీ. వాడి కళ్లవెంట నీళ్లు కారుతున్నాయి. ఏమనుకుందో ఏమో టీచర్.. ఒరేయ్.. ఈ నోట్స్ మీద రేపు మీ పేరెంట్స్ సైన్ తీసుకుని రా.. ' అని పురమాయించి, వెళ్లి కూర్చోమంది.

రాత్రి ఇంట్లో..

'ఇన్నిన్ని ఫీజులు.. మళ్లీ అంత డబ్బుపోసి ట్యూషన్ పెట్టినా.. వీడికి చదువురావట్లేదు. మ్యాథ్స్‌లో అయితే మరీ పూర్ అవుతున్నాడు రోజురోజుకి' మొదలు పెట్టింది బంటీ వాళ్ల అమ్మ భోజనాల దగ్గర.

'ఆటలు ఎక్కువయ్యాయి.. అన్నీ బంద్ చేయించు.. రోగం కుదిరి చదువు మీద మనసు పెడతాడు' కంచంలో చేయి, సెల్‌ఫోన్ మీద దృష్టి నిలుపుతూ అన్నాడు తండ్రి.

మొహం ప్లేట్లోనే పెట్టి వింటున్నాడు బంటీ. పక్కనే ఉన్న బంటీ అక్క బబ్లీ భయపడుతోంది ఆ ఉరుము తన మీద కూడా ఎక్కడ గర్జిస్తుందోనని.

'ఈ రోజు సబ్‌ట్రాక్షన్స్‌లో టెస్ట్ పెడితే జీరో మార్క్స్ వచ్చాయి' ఇంకో నిజం అమ్మ నుంచి బంటీ వాళ్లనాన్నకు ఫిర్యాదు రూపంలో. నాన్న నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందోనని కూర్చున్నచోటే బిగుసుకుపోయాడు బంటీ.

'మన పక్కఫ్లాట్‌లో ఉండే అక్షయ్.. వీడి క్లాసే. ఎప్పుడూ క్లాస్ ఫస్ట్. మ్యాథ్స్‌లో అయితే పర్‌ఫెక్ట్. వాళ్లమ్మ వాడి గురించి చెప్తుంటే నాకు తలతీసేసినట్టుగా ఉంటోంది' మళ్లీ కంప్లయింట్. ఈసారి బంటి ఎడమచేయి పిడికిలి బిగుసుకుంది.

'ఇరవై నాలుగు గంటలూ చదువుతూనే ఉంటాడండీ.. స్కూల్‌నుంచి రాగానే పుస్తకాల బ్యాగ్ ముందేసుకొని కూర్చుంటాడు. ఏదడిగినా ఇట్టే చెప్పేస్తాడు. సినిమాలు, షికార్లకు రమ్మని బతిమాలినా వెళ్లడు. చదువు తప్ప మరో ధ్యాస లేదు వాడికి. బంగారం. నా కడుపునా పుట్టారు.. డొక్కచీలిస్తే అక్షరం ముక్కరాని మొద్దులు.. నా ఖర్మ' గిన్నెలు శబ్దం చేస్తూ కోపంతో వంటింట్లోకి వెళ్లింది బంటీ వాళ్లమ్మ. తినడం ఆపేసి కళ్లకిందనుంచి చూశాడు బంటీని వాళ్ల నాన్న. బంటీలో సన్నగా వణుకు మొదలైంది.

"మాలతీ.. ఆ పక్కింటి కుర్రోడిని పిలువు ఒకసారి" కేకేశాడు భార్యను. ఆ మాట వచ్చిందే తడవుగా గబగబా పక్కింటికి వెళ్లి అక్షయ్‌ను వెంటబెట్టుకొని వచ్చింది.

బంటీ వర్సెస్ అక్షయ్

"గబుక్కున తినేసిరా హాల్లోకి" అని కంచంలోనే చేయి కడుక్కొని వెళ్లిపోయాడు బంటీ వాళ్ల నాన్న. అక్కాతమ్ముళ్లు దిగులుగా మొహాలు చూసుకున్నారు.

హాల్లో.. అక్షయ్‌తో బంటీ తల్లీ, తండ్రీ కబుర్లు చెపుతున్నారు. వాడు కళ్లు పెద్దవి చేసి గుండ్రంగా తిప్పుతూ ఉత్సాహంగా సమాధానాలు ఇస్తున్నాడు. అన్నీ డైనింగ్ హాల్లో ఉన్న అక్కాతమ్ముడికి వినపడుతున్నాయి. ఆ ముచ్చట్లలో మూడొంతులు చదువు గురించే ఉంది. అందులోనూ కంపారిజనే. వాడి మాటలు విని అబ్బురపడుతూ బంటీని తక్కువ చేస్తున్నారు ఆ పేరెంట్స్. ఈ ఇద్దరూ ఏదో తిన్నట్టు చేసి చేతులు కడుక్కొని హాల్లోకి వచ్చేశారు. గమనించిన బంటీ తండ్రి.. అక్షయ్‌తో.. "ఏదీ నైన్త్ టేబుల్ చెప్పు నాన్నా.." అన్నాడు ముద్దుగా ఒళ్లో కూర్చోబెట్టుకొని. ఆ దృశ్యం చూసి బంటీకి ఒళ్లు మండిపోయింది. అక్షయ్ గుక్క తిప్పుకోకుండా తొమ్మిదో ఎక్కం అప్పజెప్పాడు. అలా మరో రెండు ఎక్కాలడిగితే అవీ చెప్పేశాడు. ఇప్పుడు బంటీ వంక చూసి" నువ్వు చెప్పు" అన్నాడు తండ్రి.

ట్రై చేశాడు బంటీ. రాలేదు. వాడి తడబాటు చూసి అక్షయ్ మూతికి చెయ్యి అడ్డంపెట్టుకొని నవ్వసాగాడు. బంటీ మొహం ఎర్రబడింది. అవమానభారంతో ఆ పసి హృదయం తల్లడిల్లింది. తెలియకుండానే అక్షయ్ మీద కసి మొదలైంది. దాన్ని రగిలించే ప్రయత్నం చేశారు ఆ తల్లిదండ్రులు.

'ఒరేయ్.. వీడికి గుర్తుండిపోయేలా.. రేపటిలోగా టేబుల్స్ అన్నీ వచ్చేలా చెంప మీదొక్కటివ్వు' అన్నాడు బంటీ తండ్రి. అక్షయ్ ఉత్సాహంగా రాసాగాడు... తల్లిదండ్రులమీద కోపం, అక్షయ్ పట్ల ఉన్న కసి రెండూ ఆవేశంగా మారాయి బంటీలో. అక్షయ్ ముందుకురాగానే వాడు చెయ్యి ఎత్తేలోపే వాడిని పిడిగుద్దులు గుద్దడం మొదలుపెట్టాడు బంటీ. కిందపడేసి కొట్టసాగాడు. అక్కడున్న అందరూ హతాశులయ్యారు బంటీ చర్యకు. వారిస్తుంటే ఆగట్లేదు వాడు. బలవంతంగా వాడిని పక్కకు లాగి అక్షయ్‌ను లేపి వాళ్లింటికి తీసుకెళ్లింది బంటీ వాళ్లమ్మ.

కౌన్సెలింగ్ పిల్లలకు కాదు..

ఆవేశం తగ్గని బంటీ స్కూల్ బ్యాగ్ తెచ్చి.."నాకు మ్యాథ్స్ రాదు.. సైన్స్‌రాదు.. ఏమీ రావు పొండి.. నాకసలు చదువేరాదు.. అక్షయ్ బాగా చదువుతాడు కదా.. వాడినే ఇంట్లో పెట్టుకోండి.. నేనుండను.. నాకు చదువొద్దు" అని అరుస్తూ పుస్తకాలన్నీ చించేయసాగాడు. ఈ చర్య బంటీవాళ్ల నాన్నను మరింత షాక్‌కు గురి చేసింది. బబ్లీ ఏడుస్తూ పక్కన బిక్కుబిక్కుమంటూ నిలబడింది. ఈలోపునే వాళ్లమ్మా వచ్చింది. బంటీని చూసి కంగారుపడింది. వాళ్ల నాన్న ఆమె భుజం మీద చేయి వేసి నొక్కాడు కంగారు పడొద్దు అని.

ఆ రాత్రి ఆ దంపతులు డిసైడ్ అయ్యారు పిల్లలను సైకియాట్రిస్ట్ దగ్గరకు తీసుకెళ్లాలని. తీరా వెళ్లాక కౌన్సెలింగ్ పిల్లలకు కాదు తల్లిదండ్రులకే కావాలి అని అర్థమైంది సైకియాట్రిస్ట్‌కి.

- శరాది

అలా చేస్తే నెగటివ్ ఫలితాలే ఎక్కువ!



పిల్లలకు క్రమశిక్షణ నేర్పడం, క్రమశిక్షణలో పెట్టడం అవసరమే. కాదనడం లేదు. కాని క్రమశిక్షణ పేరుతో వాళ్ల మీద ఒత్తిడి పెట్టడమే చాలా తప్పు. ప్రమాదం కూడా. పిల్లలు బద్ధకంతో చదవట్లేదా లేక లర్నింగ్ ప్రాబ్లమ్స్ ఏమన్నా ఉన్నాయా అన్న రెండు విషయాలను పెద్దవాళ్లు గమనించాలి. పిల్లాడు కావాలనే చదవకపోయినా తల్లిదండ్రులు అలా ప్రవర్తించడం తప్పు. ఇలా వేరే పిల్లలతో, లేదా ఇంట్లోనే తోబుట్టువులతో కంపైర్ చేయడం వల్ల పెద్దవాళ్లు ఆశించిన ఫలితాలు రాకపోగా, ప్రతికూల ఫలితాలు వచ్చే ప్రమాదమే ఎక్కువ. ముందు పిల్లల శక్తిసామర్థ్యాలు, వాళ్ల లర్నింగ్ ఎబిలిటీస్‌ను అంచనా వేసి వాళ్ల లక్ష్యాలు నిర్దేశించాలి. నిజంగానే పోల్చాల్సి వస్తే.. వేరేవాళ్లతో కాకుండా వాళ్లతో వాళ్లనే పోల్చాలి. కిందటిసారి బాగానే చదివావ్.. గుడ్.. ఈసారి ఇంకాస్త కష్టపడు.. ఇంకా బాగా ఇంప్రూవ్ అవుతావ్ అంటూ పాజిటివ్‌గా మొటివేట్ చేయాలి. అంతేకాని వేరే పిల్లలతో కంపైర్ చేస్తూ .. వీళ్లను కించపర్చడం మాత్రం చాలా తప్పు. దాని వల్ల మంచి కన్నా చెడే ఎక్కువని గ్రహించాలి. ఒకవేళ పిల్లలు ఆటలు, పాటలు వంటి ఇతర వ్యాపకాల పట్ల ఎక్కువ శ్రద్ధ పెడుతుంటే వాటితోపాటు చదువు ఎంత అవసరమో.. దాంతో సాధించే అచీవ్‌మెంట్స్ కూడా ఎంత గొప్పగా ఉంటాయో పిల్లలకు వివరించాలి. అన్నిటికన్నా ముందు పెద్దవాళ్లు రీజనబుల్ ఎక్స్‌పెక్టేషన్స్ లేకుండా పిల్లల మీద ఒత్తిడి పెట్టడం అస్సలు మంచిది కాదు. దానివల్ల పిల్లలు మరింతగా మొండికేసే ప్రమాదమే ఎక్కువ.

- డాక్టర్ పద్మ పాల్వాయి, చైల్డ్ సైకియాట్రిస్ట్, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్

బ్యూటిప్స్



మొటిమల నివారణకు..

సాధారణంగా టీనేజ్‌లోనే బాధించే మొటిమలు వాటితో వచ్చే యాక్నె సమస్య ఇప్పుడు వాతావరణ కాలుష్యం కారణంగా ఎవరినీ వదలడం లేదు. ఇందుకోసం ఎక్కువ సమయం, డబ్బు వెచ్చించకుండా ఇంట్లోనే కొద్దిగా శ్రమ పడితే ఈ సమస్యను పూర్తిగా తగ్గించుకోవచ్చు.

- ముల్లంగిని మెత్తగా గ్రైండ్ చేసి అందులో రెండు టీ స్పూన్ల నిమ్మ రసం, అంతే మోతాదులో టొమాటో రసం కలిపి ముఖానికి పట్టించాలి. ఇది పట్టించిన తర్వాత ఐదు నిమిషాల సేపు కొద్దిగా మంట అనిపిస్తుంది. పదిహేను నిమిషాల తర్వాత చన్నీటితో కడగాలి. ఇలా ఒక వారం రోజుల పాటు రోజుకొకసారి చేస్తే మొటిమలు, వాటి కారణంగా వచ్చే ఇన్‌ఫెక్షన్స్ పూర్తిగా తగ్గుతాయి.
- మొటిమలు తగ్గినా కూడా వారానికొకసారి ఈ ప్యాక్ వేస్తే చర్మరంధ్రాలు శుభ్రపడతాయి. మొటిమలు, యాక్నె రాకుండా ముఖం తేటగా ఉంటుంది.
- ముల్లంగిని మిక్సీలో వేసి గ్రైండ్ చేసి రసం తీసుకోవాలి. 20 ఎం.ఎల్ రసానికి అంతే మోతాదులో మజ్జిగ కలిపి ముఖానికి పట్టించాలి. ఒక గంట సేపటి తర్వాత ముఖాన్ని వేడి నీటితో కడగాలి. ఈ ప్యాక్ చర్మగ్రంథుల నుంచి విడుదలయ్యే అదనపు జిడ్డును తొలగించి బ్యాక్టీరియా పెరగకుండా నిరోధిస్తుంది. ఇలా ఒక వారం చేస్తే కొత్త మొటిమలు రావు. అప్పటికే ఉన్నవి కూడా రాలిపోయి చర్మం నునుపుగా మారుతుంది.

క్విక్ ఫుడ్

కొబ్బరి పొడి



తయారి సమయం
25 నిమిషాలు

కావలసినవి
నూనె లేదా నెయ్యి – టేబుల్ స్పూన్
మినప్పప్పు – అర కప్పు
శనగపప్పు – అర కప్పు; ఎండుమిర్చి – 8
ఎండు కొబ్బరిచిప్ప – ఒకటి; వెల్లుల్లి రేకలు – 8
ఉప్పు – రుచికి సరిపడా

తయారి: ● ముందుగా ఎండుకొబ్బరిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి ● మందపాటి పాత్రలో టీ స్పూన్ నూనె వేసి, పప్పులు, ఎండుమిర్చి వేసి గోధుమ రంగు వచ్చే వరకు వేయించాలి. ● అదే పాత్రలో ఎండుకొబ్బరి ముక్కలు వేసి నాలుగు నిమిషాల పాటు వేయించి తీయాలి. ● చల్లారిన పదార్థాలతో వెల్లుల్లి రేకలు, ఉప్పు కలిపి మిక్సీలో వేసి పొడి చేయాలి ● గ్రైండ్ చేసిన పొడిని కంటైనర్‌లో నిల్వ చేయాలి ● వేడివేడి ఇడ్లీల్లోకి గానీ, దోసెల్లోకి గాని నేతి కాంబినేషన్‌తో అందిస్తే రుచిగా ఉంటుంది.

మైఖేల్ జాక్సన్

కాలం గడిస్తే ఏ పాటైనా పాతబడుతుంది. మైఖేల్ జాక్సన్ పాట మాత్రం కొత్తబడుతుంది! శాంపిల్‌గా నెట్‌లోకి వెళ్లి, వేళ్లకు అందిన మూడు పాటల్ని కదిలించండి. థ్రిల్లర్, స్మూత్ క్రిమినల్, బ్లాక్ అండ్ వైట్.. ఏ మూడైనా! అప్పుడే రిలీజ్ అయినట్లుగా ఉంటాయి. కొత్త భావంతో, కొత్త స్వరంతో, కొత్త దృశ్యంతో. మానవాళికి ఈ భూగోళంపై ప్రేమను కలిగించే అత్యద్భుతాలపై జాక్సన్ పాట ఒకటి. ఇవాళ జాక్సన్ జయంతి. ఈ సందర్భంగా ఆయన గురించి కొన్ని విషయాలు, విశేషాలు.



ఎప్పటికీ కొత్త పాట

ఒరే పెద్ద ముక్కోడా!

జాక్సన్ వాళ్ల ఫ్యామిలీది ఇండియానా. (యు.ఎస్.). జాక్సన్ తండ్రి బాక్సర్. స్టీల్ వర్కర్. గిటారిస్ట్. అయితే ఇవన్నీ డబ్బులొచ్చే పనులు కాదు. కుటుంబం కోసం ఆయన క్రేన్ ఆపరేటర్‌గా పనిచేసేవాడు. జాక్సన్ తల్లి కేథరీన్ ఎస్తేర్ ఓ పచారీ సరకుల దుకాణంలో సహాయకురాలిగా పని చేసేవారు. జాక్సన్‌కి ముగ్గురు చెల్లెళ్లు. ఐదుగురు అన్నదమ్ములు. జాక్సన్ తండ్రి కఠినంగా ఉండేవాడు. పిల్లల్ని కొట్టేవాడు. జాక్సన్‌ని 'ఒరే పెద్ద ముక్కోడా' అని పిలిచేవాడు. కానీ తండ్రి క్రమశిక్షణే తన విజయానికి కారణం అని జాక్సన్ చాలాసార్లు చెప్పాడు.

జాక్సన్ అండ్ బ్రదర్స్

జాక్సన్ మ్యూజిక్ బ్యాండ్ పేరు 'జాక్సన్ బ్రదర్స్'. 1965లో జాక్సన్ తండ్రే పిల్లల కోసం ఆ బ్యాండ్‌ని ప్రారంభించాడు. ఆ మరుసటి ఏడాదే జాక్సన్ అండ్ బ్రదర్స్.. బ్యాండ్ పేరుని 'జాక్సన్–5' అని మార్చుకున్నారు. ఫస్ట్ సాంగ్ 'ఐ గాట్ యు' తో వారికి గుర్తింపు వచ్చింది. తర్వాత ఈ అన్నదమ్ముల మ్యూజిక్ టూర్‌లు మొదలయ్యాయి. యు.ఎస్.లోని రాష్ట్రాలు తిరుగుతూ క్లబ్బుల్లో, కాక్‌టైల్ లాంజ్‌లలో కచేరీలు ఇచ్చారు.

థ్రిల్లర్ ఆరున్న కోట్ల కాపీలు!

1970ల నాటికి జాక్సన్–5 బ్యాండ్.. బిగ్ బాయ్, ది లవ్ యు సేవ్, ఐ విల్ బి దేర్, గాట్ టు బి దేర్, ఐ వాంట్ యు బ్యాగ్.. వంటి హిట్స్ ఇచ్చింది. 1983 జాక్సన్‌కి టర్నింగ్ పాయింట్. 'థ్రిల్లర్'తో ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ ఆల్బమ్ 6 కోట్ల 50 లక్షల కాపీలు అమ్ముడయింది! తర్వాత బిల్లీ జీన్, ది మూన్ వాక్.. జాక్సన్‌ని ఫేమస్ చేశాయి.

పెప్సీ–కోలాతో జాక్సన్‌కు 50 లక్షల డాలర్ల డీల్ కుదిరి, వారి కోసం ఓ కమర్షియల్ వీడియో తీస్తున్నప్పుడు జాక్సన్ ముఖానికి, మాడుకు గాయాలయ్యాయి. దాంతో అతడు తొలిసారి ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకున్నాడు.

ఖరీదైన ఆల్బమ్.. స్క్రీమ్

జాక్సన్ తన జీవితకాలంలో చేసిన అత్యంత ఖరీదైన ఆల్బమ్ 'స్క్రీమ్'. దానికి అయిన వ్యయం 70 లక్షల డాలర్లు. ఇప్పటి కరెన్సీ విలువ ప్రకారం సుమారు 45 కోట్ల రూపాయలు. ఎంత ఖర్చు పెట్టాడని కాదు కానీ, మైఖేల్ చేసిన చిన్నపాటైనా ప్రపంచాన్ని షేక్ చేసేది. ఫలితమే జాక్సన్‌కు వచ్చిన అరుదైన గుర్తింపు జాక్సన్ తన కెరీర్‌లో మొత్తం 23 గిన్నెస్ వరల్డ్ రికార్డులు, 40 బిల్‌బోర్డ్ అవార్డులు, 13 గ్రామీ అవార్డులు, 26 అమెరికన్ మ్యూజిక్ అవార్డులు గెలుచుకున్నాడు.

ప్రపంచ పాప్ చక్రవర్తి

మైకేల్ జాక్సన్ పాట ఆగి ఎనిమిదేళ్లు! కానీ జాక్సన్ ఆల్బమ్స్ అతడిని ఏనాటికైనా మరణించడానికి అనుమతిస్తాయా?! మనమూ అతడిపై ప్రేమను ఏ జన్మకైనా వదులుకుంటామా! జాక్సన్ గాయకుడు మాత్రమేనా! గేయ రచయిత, నటుడు, డాన్సర్, బిజినెస్‌మేన్, పరోపకారి, ఇంకా... కింగ్ ఆఫ్ పాప్. నేనెప్పటికీ పాడుతూనే ఉంటానన్నాడు... 'ఫర్ యు అండ్ ఫర్ మీ... అండ్ ఎంటైర్ ది హ్యూమన్ రేస్' అని పాడాడు.

పాట నన్ను నిలబెట్టింది

జాక్సన్ పాట ప్రపంచాన్ని ఉర్రూతలూగించింది. జాక్సన్‌నీ నిలబెట్టింది. ఆయన ఓ సందర్భంలో రాసుకున్న వాక్యాలు ఇవి. "నేను ఇష్టపడే నా ప్రత్యర్థులు, నేను ఆరాధించిన స్త్రీలు నా కోసం నిలబడ్డారు. మనసు గాయపడినప్పుడు నా రికార్డింగ్ స్టూడియో నాకు లేపనం అద్దింది. మ్యూజిక్ కట్టు కట్టింది. నిర్జీవన క్షణాల్లో నా కుటుంబం నాకు పునరుజ్జీవనం ప్రసాదించింది. నా పిల్లలు నన్ను ముద్దాడారు. బ్రూక్ షీల్డ్, డయానా రాస్, ఎలిజబెత్ టేలర్... నా తల నిమిరారు. అందుకే ఐ జస్ట్ కాంట్ స్టాప్ లవింగ్ ద వరల్డ్.



హెల్త్ టిప్స్

ఎమోషనల్


ఈటింగ్ డేంజరే!



కొంతమంది కోపంలో ఉన్నా, సంతోషంగా ఉన్నా, తోచకపోయినా తింటూ ఉంటారు. అది చాలా డేంజర్. అలాంటి వారి కోసం..

- కంపెనీ కోసమో, టైం పాస్ కోసమో తినే అలవాటును వెంటనే మానుకోవాలి. ఆకలి ఉన్నప్పుడు మాత్రమే తినే అలవాటు చేసుకుంటే జీర్ణవ్యవస్థకు సంబంధించిన అనారోగ్యాలను నివారించవచ్చు.
- భోజనం చేసిన తరువాత (లంచ్) అది పూర్తిగా జీర్ణం కావడానికి మూడు నుంచి ఆరు గంటల సమయం పడుతుంది. అంటే కాయగూరలు, మాంసాహారం, ఆయిలీ ఫుడ్... ఇలా తీసుకున్న ఆహారాన్ని బట్టి సమయం ఆధారపడి ఉంటుంది.
- ఓవర్ ఈటింగ్ మంచిది కాదు. పొట్టను మూడు వంతుల వరకే నింపాలి.
- బుక్ లేదా పేపర్ చదువుతూ, టీవీ చూస్తూ, మరేదో పని చేసుకుంటూ తినే అలవాటు మానేయాలి. ప్రశాంతంగా కూర్చుని భోజనం మీదే మనసు కేంద్రీకరించి తినడాన్ని అలవాటు చేసుకోవాలి.
- భోజనం పూర్తయిన తరవాత ఐదు నుంచి పది నిమిషాల పాటు కూర్చుని సుమారు వంద అడుగులు నెమ్మదిగా నడవాలి.
- రాత్రి భోజనం మరీ పొద్దుపోయిన తరవాత చేయకూడదు. భోజనానికి పడుకోవడానికి మధ్య విరామం తప్పనిసరి.

లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ రామ్ గారు, మేము ఒకరికొకరు 5 ఏళ్లుగా ఇష్టపడుతున్నాం. నాకు 23. అతనికి 27 ఏళ్లు. అతను బిజినెస్ చేస్తున్నాడు. చెప్పుకోదగ్గ ఆస్తి లేకున్నా, నన్ను హ్యాపీగా చూసుకోగలిగినంత సంపాదిస్తున్నాడు. నేను జాబ్ చేస్తున్నాను. మా పేరెంట్స్ నాకు బాగా ఆస్తి ఉన్న అబ్బాయిని ఇచ్చి చెయ్యాలనుకుంటున్నారు. అతని పేరెంట్స్‌కి మేము పెళ్లి చేసుకోవడం ఇష్టమే కానీ ఇంకా టైం పడుతుంది అంటే సహించలేకపోతున్నారు. మావాళ్లు నాకు వేరే సంబంధాలు చూస్తున్నారు. జాబ్ కూడా మాన్పించేశారు. నేను నా ప్రేమ గురించి మాట్లాడితే మా అమ్మకి హెల్త్ డిస్టర్బ్ అవుతుంది. ఎదిరించి పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు. వాళ్లు చెప్పినట్టు వేరే పెళ్లి చేసుకుని ప్రేమిస్తున్న అతన్ని మోసం చేయడం కూడా కరెక్ట్ కాదు. అతనికి దూరంగా ఉండలేకపోతున్నాను. సలహా ఇవ్వగలరు ప్లీజ్...

– మాధవి

మాధవి బంగారం.

'సార్... ఒక్కసారయినా అబ్బాయిలను బంగారం.. కన్నా.. నాన్నా అని పిలిచారా సార్..'

బంగారాన్ని బంగారం అని పిలుస్తా. దొంగవాణ్ణి దొంగ అని పిలుస్తా.

'అంటే అబ్బాయిలంతా దొంగలా సార్.. దిస్ ఈస్ ఆబ్సల్యూట్లీ అన్ ఫెయిర్ సార్..

దొంగ ఏంటి సార్ దొంగ?!! హౌ డేర్ యూ సార్..'

దొంగతనం చేస్తే దొంగ అనకపోతే బంగారం అని పిలవాలా? నా చెల్లెలు మాధవి బంగారం... వాడు దొంగారం ఇదే ఫైనల్.

'ఏమి దొంగిలించాడు సార్... మీ ఆస్తా.. మీ బావమరిది ఆస్తా? సార్!'

మధ్యలో నా బావమరిదిని తీసుకురాకు..

'అమ్మాయి హెల్ప్ అడిగితే మధ్యలో అబ్బాయిని తేకండి సార్'

ఓకే

'ఓకే'

ఓకే

'సార్.. దొంగ ఎందుకు అన్నారు సార్?'

అమ్మాయి మనసు దొంగిలించాడు కదా

'ఓహ్... హౌ స్వీట్ సార్'

అలాగే అమ్మాయి పేరెంట్స్ మనస్సు కూడా కబ్జా చేసుకోమంటా.

'అప్పుడు బంగారం అని పిలుస్తారా సార్ అబ్బాయిని!'

గజదొంగ అంటా... ఎనీ డౌట్?

'ఇదిగోండి అరటిపండు వితౌట్ డౌట్

lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

		1	3	7			8	5
		3	8		1		7	
2			5				3	1
	4			8				9
			6		9			
7				5			6	
6	7				5			2
	5		9		8	1		
9	1			3	7	8		

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

5	2	4	8	6	1	3	9	7
9	6	1	7	3	2	5	4	8
3	7	8	5	4	9	1	6	2
1	9	6	3	8	7	4	2	5
8	3	5	1	2	4	6	7	9
7	4	2	6	9	5	8	3	1
6	5	9	4	7	8	2	1	3
2	1	3	9	5	6	7	8	4
4	8	7	2	1	3	9	5	6

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
మంగళవారం
29-8-2017

స్క్రీన్ టెస్ట్



5
మహేశ్‌బాబు భార్య నమ్రతా శిరోద్కర్‌కు శిల్పా శిరోద్కర్ ఏమవుతారు?
ఎ) వదిన బి) పిన్ని
సి) చెల్లెలు డి) అక్క

1
2010లో 'లీడర్' చి...
హీరోగా పరిచయ్య...
2006లో నంది అవార్డు ...
ఆ అవార్డు ఎందుకు వచ్చి...
ఎ) విజువల్ ఎఫెక్ట్స్ ...
బి) విజువల్ ఎఫెక్ట్స్...
సి) విజువల్ ఎఫెక్ట్...
డి) విజువల్ ఎ...
సూపర్‌వైజ...

15
మలయాళ 'ప్రేమమ్' నటి సాయి పల్లవికి మంచి మార్కులు తెచ్చిపెట్టింది. తెలుగు రీమేక్‌లో ఆ క్యారెక్టర్ చేసిన నటి ఎవరు?
ఎ) కాజల్ అగర్వాల్
బి) శ్రుతీహాసన్
సి) లావణ్యా త్రిపాఠి
డి) కీర్తి సురేశ్

4
'ఠాగూర్' (తమిళంలో 'రమణ') హిందీ రీమేక్ 'గబ్బర్' దర్శకుడు ఎవరు?
ఎ) ఏ.ఆర్ మురుగదాస్
బి) క్రిష్
సి) శేఖర్ కమ్ముల
డి) ఎన్.శంకర్

10
యూఎస్‌లో కలెక్షన్స్ వైజ్‌గా సంచలనం సృష్టించిన హీరో నాని మొదటి సినిమా ఏది?
ఎ) ఎవడే సుబ్రమణ్యం
బి) భలేభలే మగాడివోయ్
సి) జెంటిల్‌మెన్
డి) మజ్ను

2
మురుగదాస్ డైరెక్షన్‌లో బొమ్మాళి అనుష్క స్పెషల్ అప్పియరన్స్ చేశారు. ఆ చిత్రంలో నటించిన హీరో ఎవరో తెలుసా..?
ఎ) విజయ్
బి) విజయ్‌కాంత్ సి) చిరంజీవి
డి) సూర్య

19
ఈ ఫొటోలో అమాయకంగా కనిపిస్తోన్న ఈ బుడతడు ఇప్పుడు లోక నాయకుడు... ఊహించేశారు కదూ!
ఎ) అజిత్ బి) సూర్య
సి) కమల్‌హాసన్
డి) రజనీకాంత్

14
మహేశ్‌బాబు ట్విట్టర్ ఐడీ కనుక్కోండి చూద్దాం.
ఎ) యువర్స్ ట్రూలీ మహేశ్
బి) ఐయామ్ మహేశ్
సి) యువర్స్ మహేశ్
డి) మీ మహేశ్

11
పవన్‌కల్యాణ్ నటిస్తున్న తాజా చిత్రంలో మలయాళీ భామ కీర్తీ సురేశ్ ఓ కథానాయిక. మరో కథానాయిక కూడా మలయాళీనే. ఆమె ఎవరు?
ఎ) మంజిమా మోహన్
బి) అనుపమా పరమేశ్వరన్
సి) అను ఇమ్మాన్యుయేల్
డి) సాయిపల్లవి

మీరు 6 సమాధానాల కంటే తక్కువ చెబితే...
- మీకు సినిమా అంటే ఇష్టం

10 సమాధానాల వరకూ చెప్పగలిగితే...
- మీకు సినిమా అంటే ఇంట్రెస్ట్

15 సమాధానాల వరకూ చెప్పగలిగితే...
- మీకు సినిమా అంటే పిచ్చి

20 సమాధానాలూ చెప్పగలిగితే...
- ఇంకోసారి ఈ క్విజ్ చదవకండి!

నిర్వహణ: **శివ మల్లాల**

సెల్ఫ్‌చెక్

మీ ఆలోచనలు కుదురుగానే ఉంటాయా?

ఒక పని చేయాలని కాసేపు అనుకొని, మళ్లీ అంతలోనే వద్దనుకోవటం, వాయిదా వేయాలనుకోవటం, తిరిగి చేయాలనుకోవటం... ఇలాంటి తికమకలు తెలిసినవే. ఆలోచనలను వెంటవెంటనే మార్చుకుంటూ అయోమయానికి గురయ్యే పరిస్థితి మీలోనూ ఉందా? మీ ఆలోచనలు కుదురుగా ఉన్నాయో లేవో సెల్ఫ్‌చెక్ చేయండి.

1. షాపులో ఒక వస్తువును సెలెక్ట్ చేసుకున్న తర్వాత కూడా చాలాసేపు దాని గురించి అయోమయంలో ఉంటారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
2. ఎవరికైనా మాట ఇచ్చి వెంటనే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించుకుంటారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
3. ఒక క్రమపద్ధతి లేని ఆలోచనా విధానం వల్ల మీ జీవితభాగస్వామి, స్నేహితులతో అభిప్రాయ భేదాలు వస్తుంటాయి.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
4. మీ అభిప్రాయాలకు కాక ఇతరుల అభిప్రాయాలకు ఎక్కువ విలువనిచ్చి ఆచరించటానికి ప్రయత్నిస్తారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
5. పరీక్షల్లో ముందుగా సరైన సమాధానం రాసి దాన్ని మార్చి తర్వాత తప్పుగా రాసిన సందర్భాలు ఉన్నాయి.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
6. ఆలోచనలో క్రమం లేకపోవటం వల్ల అబద్ధాలు చెప్పవలసిన పరిస్థితి కలుగుతుంది.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
7. అభిప్రాయాలను స్థిమితం లేకుండా మార్చుకోవటంవల్ల ప్రయోజనం కలిగిందని మీ అనుభవంలో తెలుసుకున్నారు.
   ఎ. కాదు ☐
   బి. అవును ☐
8. ఎప్పటికప్పుడు మారే మీ అభిప్రాయాలకు ఇతరులను సాకుగా చూపిస్తారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
9. స్థిమితంలేని ఆలోచనలు, అభిప్రాయాల వ... కొన్నిసార్లు మీరు ఆందోళనకు గురవుతారు...
   ఎ. అవును ☐ బి. కాదు ☐
10. ఆలోచనలో మార్పుల వల్ల ఒక పనిని చా... సార్లు చేయవలసి వస్తుంది.
   ఎ. అవును ☐ బి. కాదు ☐

మీరు టిక్ పెట్టుకున్న సమాధానాలలో 'ఎ'... లు ఏడు దాటితే మీ ఆలోచనలు స్థిమితంగా ఉండవు. తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే మార్చు... కొనే మనస్తత్వం మీకుంటుంది. ఇలాంటి... నిలకడలేని ఆలోచనలు మీ జీవితంలో... చాలా చికాకుని, ఆందోళనని కలిగిస్తా... 'బి' లు 6 కంటే ఎక్కువగా వస్తే... యాలను వెంటవెంటనే మార్చుకొనే ... స్తత్వం మీకుండదు. మీ నిర్ణయాల... అయోమయానికి తావు... డదు. కాబట్టి మీరు 'ఎ'... ప్రాతిపదికగా తీసుకోవ... బెటర్.





7

నందమూరి తారకరామారావు 1959లో చేసిన 'దైవబలం' చిత్రం ద్వారా ఒక నటుణ్ణి పరిచయం చేశారు. ఆ తర్వాత ఈ ఇద్దరూ కలసి ఇరవై పై చిలుకు చిత్రాల్లో నటించారు. ఆ హీరో ఎవరు? చిన్న క్లూ: అతనికి ఫ్యామిలీ హీరో అనే పేరుంది.
ఎ) రామకృష్ణ బి) కాంతారావు
సి) హరనాథ్ డి) శోభన్‌బాబు





...త్రం ద్వారా
...మైన రానా
... అందుకున్నారు.
...ందో తెలుసా?
...ప్రొడ్యూసర్
...స్పెషలిస్ట్
...్స్ డైరెక్టర్
...ఫెక్ట్స్
...ర్



8

1991లో విడుదలైన 'నిర్ణయం'లో 'హలో గురు ప్రేమ కోసమేరోయ్ జీవితం....' అంటూ హుషారెత్తించిన పాటకు ట్యూన్ ఇచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?
ఎ)ఇళయరాజా బి) కేవీ మహదేవన్
సి) ఎమ్.ఎస్ విశ్వనాథన్
డి) చక్రవర్తి

12

'నాన్నకు ప్రేమతో' సినిమాలో చిన్న ఎన్టీఆర్ ఓ కొత్త హెయిర్ స్టైల్‌తో కనిపించారు. ఆ స్టైల్ చేసిన హెయిర్ స్టైలిస్ట్ ఎవరో తెలుసా?
ఎ) జావేద్ హబీబ్
బి) హకీమ్ అలీ సి) అలీ
డి) మహబూబ్

18

గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన 'అర్జున్' సినిమాలో 'నరికేస్తా.. నిలువునా నరికేస్తా..' అంటూ మహేశ్‌బాబు రౌద్రం ప్రదర్శించిన ఫైట్‌ని డిజైన్ చేసిన ఫైట్‌మాస్టర్ ఎవరో తెలుసా?
ఎ) అనల్ అరసు బి) విజయన్
సి) రామ్-లక్ష్మణ్
డి) పీటర్ హెయిన్

3

ఫ్రెండ్‌షిప్‌కి వేల్యూ ఇస్తూ ప్రభాస్ హిందీ చిత్రం 'యాక్షన్ జాక్సన్'లో గెస్ట్ అప్పియరన్స్ చేశారు. ఆ ఫ్రెండ్ ఎవరు?
ఎ) సోనాక్షీ సిన్హా బి) ప్రభుదేవా
సి) అజయ్ దేవగన్ డి) సల్మాన్ ఖాన్

17

...ర్జున్ సుకుమార్ కలిసి
...టీ సిస్టమ్ మీద ప్రజలకు
...న కల్పించడానికి చేసిన
...షార్ట్ ఫిల్మ్ పేరు?
...డేట్ బి) షేర్ ది స్పిరిట్ ఆఫ్
...దివాలి సి) అతిథి
... ఐయామ్ ది ఛేంజ్





6

'ఠాగూర్'లో ముందు చిరంజీవి హీరో కాదు. వేరే హీరో చేయాలనుకున్నారు. అతనెవరో తెలుసా?
ఎ) బాలకృష్ణ బి) నాగార్జున
సి) వెంకటేశ్
డి) రాజశేఖర్

9

9) 'బాయ్స్'లో 'ఆలే...ఆలే...' సాంగ్ టేకింగ్ సమ్‌థింగ్ డిఫరెంట్‌గా ఉంటుంది. 62 స్టిల్ కెమెరాలతో ఒక కొత్త టెక్నాలజీతో దర్శకుడు శంకర్ ఆ పాట తీశారు. ఆ టెక్నాలజీ పేరు చెప్పగలరా..?
ఎ) స్టిల్ టెక్నాలజీ బి) మూమెంట్ టెక్నాలజీ సి) ఫ్రీజ్ టెక్నాలజీ
డి) క్యాప్చర్ టెక్నాలజీ

13

ఈ కింది దర్శకుల్లో ఒక దర్శకుడు సెట్‌కు ప్రాధాన్యం ఉండేలా స్క్రిప్ట్‌ను తయారు చేసుకుంటారు. ఆ దర్శకుడు ఎవరై ఉంటారు?
ఎ) వీవీ వినాయక్
బి) శేఖర్ కమ్ముల
సి) గుణశేఖర్
డి) సురేందర్ రెడ్డి

16

'అరటిపండు లంబా లంబా' అంటూ 'చంటబ్బాయి' చిత్రంలో తన కవిత్వంతో హాస్యాన్ని పండించిన నటి ఎవరు?
ఎ) శ్రీలక్ష్మి బి) రజిత
సి) కోవై సరళ
డి) జయలలిత

20

ఎస్వీ రంగారావు పౌరాణిక గెటప్‌లో ఉన్న ఈ స్టిల్ ఏ సినిమాలోది?
ఎ) ఇంద్రజిత్ బి) మాయాబజార్
సి) భూకైలాస్
డి) పాతాళ భైరవి







సమాధానాలు
1) ఎ 2) సి 3) బి 4) బి 5) డి 6) డి 7) డి 8) ఎ 9) సి 10) బి 11) సి 12) బి 13) సి 14) ఎ 15) బి 16) ఎ 17) డి 18) బి 19) సి 20) ఎ

ఫ్యామిలీ డాక్టర్

హోమియో కౌన్సెలింగ్

పీసీఓడీ పూర్తిగా తగ్గుతుందా?



డాక్టర్
శ్రీకాంత్ మోర్లావర్
సీఎండి
హోమియోకేర్ ఇంటర్నేషనల్
హైదరాబాద్

నా భార్య వయసు 33 ఏళ్లు. ఇటీవల ఆమె శరీరంపై వెంట్రుకలు ఎక్కువగా పెరుగుతుంటే డాక్టర్‌కు చూపించాం. ఆమె పీసీఓడీతో బాధపడుతున్నట్లు చెప్పారు. దీనికి హోమియోలో చికిత్స ఉందా?

- సునీల్‌కుమార్, అమలాపురం

గర్భాశయానికి ఇరువైపులా అండాశయాలు ఉంటాయి. ఈ అండాశయాల్లో నీటిబుడగల వంటివి ఉండటాన్ని పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్ (పీసీఓడీ) అంటారు. రుతుక్రమం సవ్యంగా ఉన్న మహిళల్లో నెలసరి అయిన 11-18 రోజుల మధ్యకాలంలో రెండు అండాశయల్లోని ఏదో ఒకదాని నుంచి అండం విడుదల అవుతుంది. అయితే ఈ పీసీఓడీ సమస్య ఉన్నవారిలో అండాశయం నుంచి అండం విడుదల కాకుండా, అపరిపక్వమైన అనేక అండాలు నీటిబుడగల్లా అండాశయపు గోడలపై ఉండిపోతాయి. చూడటానికి ఇవి ముత్యాల్లా కనిపిస్తుంటాయి. ఇలా రెండువైపులా కనిపిస్తుంటే దీన్ని వైద్యపరిభాషలో 'బైలేటరల్ పీసీఓడీ' అంటారు. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు తెలియనప్పటికీ జన్యుపరమైన అంశాలు ఒక కారణంగా భావిస్తున్నారు. అంతేగాక ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ఈస్ట్రోజెన్, టెస్టోస్టిరాన్ హార్మోన్ల అసమతౌల్యత వల్ల ఈ సమస్య తలెత్తవచ్చు. సరైన జీవనశైలి పాటించనివారిలోనూ ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

లక్షణాలు: నెలసరి సరిగా రాకపోవడం, వచ్చినా అండాశయం నుంచి అండం విడుదల కాకపోవడం, రుతుస్రావం సమయంలో ఎక్కువ రక్తంపోవడం, రెండు రుతుక్రమాల మధ్యకాలంలో రక్తస్రావం కావడం, నెలసరి వచ్చే సమయంలో కడుపులో బాగా నొప్పిరావడం, నెలసరి రాకపోవడం, బరువు పెరగడం, తలవెంట్రుకలు రాలిపోతుండటం, ముఖం, వీపు, శరీరంపై మొటిమలు రావడం, ముఖం, ఛాతీపైన మగవారిలా వెంట్రుకలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనివల్ల సంతానం కలగక పోవడం, స్థూలకాయం, డయాబెటిస్, కొందరిలో చాలా అరుదుగా హృద్రోగ సమస్యలు రావచ్చు. రోగిని భౌతిక లక్షణాలతో పాటు అల్ట్రాసౌండ్ స్కాన్, హెచ్‌సీజీ, టెస్టోస్టెరాన్, ఆండ్రోజెన్, ప్రోలాక్టిన్ మొదలైన హార్మోన్ల పరీక్షలు, రక్తంలో చక్కెరపాళ్లు, కొలెస్ట్రాల్ శాతం వంటి పరీక్షలతో దీన్ని నిర్ధారణ చేయవచ్చు. హోమియో ప్రక్రియలో సరైన కాన్‌స్టిట్యూషన్ సిమిలియం విధానంలో హార్మోన్ వ్యవస్థను పరిపుష్టం చేయడం ద్వారా ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా శాశ్వతంగా పీసీఓడీని నయం చేయవచ్చు.



నాగార్జున

"నటుడిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, భర్తగా, నాన్నగా లైఫ్ ఎలా ఉంది? త్వరలోనే మావయ్య కూడా కాబోతున్నారు" అనడిగితే... "నెక్ట్స్ ఏంటి? తాతయ్య అంటారా!" అని నవ్వేశారు నాగార్జున. ఎప్పుడూ హ్యాండ్‌సమ్‌గా, హ్యాపీగా కనిపించే నాగ్ పుట్టినరోజు ఈ రోజు. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. నాగార్జున చెప్పిన విశేషాలు...

ప్రేమ ఉన్న చోట ఒత్తిడి ఉంటుంది!

■ బర్త్‌డేకి ఏం ప్లాన్ చేయలేదు. ఇప్పుడు పిల్లలొచ్చారు కదా! వాళ్లకు అప్పజెప్పా. చూసుకుంటున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా హ్యాపీ. చైతూ (నాగచైతన్య) హీరోగా మా బేనర్లో నిర్మించిన 'రారండోయ్.. వేడుక చూద్దాం' మంచి హిట్టయింది. త్వరలో వాడి పెళ్లి. అలాగే, అఖిల్ హీరోగా నిర్మిస్తున్న 'హలో' బాగా వస్తోంది. నేను హీరోగా నటించిన 'రాజుగారి గది-2' బాగా వచ్చింది. అభిమానులు, మేమూ అందరూ హ్యాపీ.

■ 'రాజుగారి గది-2'లో నేను 'మెంటలిస్ట్' క్యారెక్టర్ చేస్తున్నా. రియల్ లైఫ్‌లో అలాంటి వ్యక్తులు ఇద్దరు ముగ్గుర్ని కలిశా. వాళ్లకు అబ్జర్వేషన్ పవర్స్ ఎక్కువ. మిర్రర్ మెమరీ ఉంటుంది. అంటే... 20 ఏళ్ల క్రితం జరిగిన అంశాలు వాళ్లకు గుర్తుంటాయి. ఈ పాత్రలో నటించడం కొత్తగా ఉంది. మలయాళ 'ప్రేతమ్' స్ఫూర్తితో ఈ సిన్మా తీశాం. బట్, సేమ్ టు సేమ్ తీయలేదు. ఇందులో సమంత దెయ్యంగా నటించింది. ఆత్మగానూ కనిపిస్తుంది. మా మధ్య ఉండే డ్రామాయే సినిమా.

■ 'రియల్ లైఫ్‌లో ఎప్పుడైనా దెయ్యాలు ఎదురయ్యాయా?' అనడిగితే... "ఊహించుకోవడమే. చిన్నప్పుడు ఏదో సౌండ్ వినపడిందని నిద్ర పట్టకపోతే... రూమ్‌లో దెయ్యం ఉందనేవారు. అబద్ధమో.. నిజమో.. ఎవరికి తెలుసు? వ్యక్తిగతంగా నేను నమ్మేది ఏంటంటే... దేవుడున్నాడంటే? దెయ్యాలు ఉన్నట్టే కదా!" అన్నారు.

■ చిన్నప్పుడు హారర్ ఫిల్మ్స్‌ను రెండు చెవులు మూసుకుని భయపడుతూ చూసేవాణ్ణి. (నవ్వుతూ..) ఇప్పుడూ కొన్నిసార్లు అలానే చూస్తా. షూటింగ్ చేసేటప్పుడు అంతేమీ ఉండదు. నాకెప్పుడూ లైటర్‌వీన్ హారర్ ఫిల్మ్స్ అంటే ఇష్టం. మరీ ఎక్కువ హారర్ అంటే కష్టం.

■ ఓంకార్ మిస్టర్ పర్ఫెక్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా కరెక్టుగా తీస్తాడు. వెరీ క్లియర్. అప్పుడు నటీనటులకు సులభమవుతుంది. ఈ సినిమాలో నా పాత్రకు డబ్బింగ్ చెప్పేశా. రీ-రికార్డింగ్ జరుగుతోంది. సెప్టెంబర్ 10కి ఫస్ట్ కాపీ వస్తుంది. ఇదొక హారర్ కామెడీ థ్రిల్లర్. నా కామెడీ తక్కువ... 'వెన్నెల' కిశోర్, ప్రవీణ్, అశ్విన్‌లది ఎక్కువ. బేసిగ్గా సిట్యుయేషనల్ కామెడీ ఉంటుంది.

■ నెక్ట్స్ సిన్మా ఏంటనేది ఇంకా ఆలోచించుకోలేదు. 'బంగార్రాజు' కోసమని దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కొన్ని లైన్స్ చెప్పాడు. పక్కా సీక్వెల్ ('సోగ్గాడే చిన్ని నాయనా'కి) కదా! కథ బాగుండాలి. లేదంటే చేయకూడదు. తమిళ హిట్ 'విక్రమ్‌వేద'ను తెలుగులో రీమేక్ చేస్తున్నారట? అనడిగితే... "నేనింకా ఆ సిన్మా చూడలేదు. చేయమని అడిగారు. చూడాలి" అన్నారు.

చైతూ పెళ్లికి నేనూ అతిథినే!

చైతూ పెళ్లికి నేనూ అతిథినే. అంతా వాళ్లే చూసుకుంటామని చెప్పారు. (నవ్వుతూ...) చెక్ మీద సంతకం మాత్రం పెట్టమన్నారు. అక్టోబర్ 6న గోవాలో హిందూ-క్రిస్టియన్ సంప్రదాయల ప్రకారం పెళ్లి జరుగుతుంది. పెళ్లి వేడుక చిన్నగా చేసుకుంటున్నారు. ఆ తర్వాత రిసెప్షన్ ఎలా చేయాలనేది నేను ప్లాన్ చేయాలి.

ఆవకాయ్... అభిమానం!

ఏదైనా బాగాలేదని అనుకుంటున్నప్పుడు అభిమానుల నుంచి ఫోన్స్ వస్తాయి. మాట్లాడితే... అంతా సెట్ రైట్ అవుతుంది. టెలిపతీతో తెలుసుకుంటారో? మరొకటో? నాకు తెలీదు. కొంతమందిని కలుస్తుంటాను. ఏజ్డ్ ఫ్యాన్స్, నాన్నగారి దగ్గర్నుంచి, నా చిన్నప్పట్నుంచి తెలుసు. ప్రతి ఏడాది నాన్నగారికి ఎన్నో రకాల ఆవకాయ పచ్చళ్లు వస్తాయని నాకు తెలీదు. నాన్నగారు లేరు కదా! ఇప్పుడవన్నీ నా దగ్గరకు వస్తున్నాయి. ఎక్కడెక్కడి నుంచో పచ్చళ్లు, స్వీట్స్ రకరకాలు వస్తున్నాయి. తెలుగు యాక్టర్స్‌కు అదొక వరం! నేనెప్పుడూ అభిమానులకు రుణపడి ఉంటాను. నాన్నగారి (ఏయన్నార్) పేరు మీద ఇచ్చే ఏయన్నార్ జాతీయ అవార్డు'ల గురించి మరో వారంలో ప్రెస్‌మీట్ పెట్టి చెబుతా.

హలో... నేనే చెప్పా!

ప్రేమించిన అమ్మాయి దగ్గర్నుంచి 'హలో' అనే ఒక్క పదం కోసం వెయిట్ చేసే ఓ అబ్బాయి కథే అఖిల్ సిన్మా. ఆర్నెల్ల నుంచి టైటిల్ ఏంటని ఆలోచిస్తున్నారు. సాధారణంగా నాకు మంచి ఆలోచనలన్నీ ఉదయం ఆరు నుంచి ఆరున్నర లోపు వస్తాయి! ఎందుకంటే... మంచిగా వర్కౌట్స్ చేసి కూర్చుంటాం. మైండ్ ఫ్రెష్‌గా వర్క్ చేస్తుంది. సడన్‌గా ఓ రోజు 'హలో' బాగుంటుందనే ఐడియా వచ్చింది. సుప్రియకు ఫోన్ చేసి 'హలో' టైటిల్ రిజిస్టర్ చేయించమని చెప్పా. ఇందులో హీరోయిన్ కోసం... 'గీతాంజలి'లో గిరిజలా, 'ఏమాయ చేసావే'లో సమంతలా కొత్తగా ఉండే అమ్మాయి కోసం వెతికి, వెతికి చివరకు దర్శకుడు ప్రియదర్శన్ గారమ్మాయి (కల్యాణీ)ని ఎంపిక చేశాం.

ఎన్టీఆర్ టు ఎన్టీఆర్!


టైటిల్ ఎనౌన్స్ చేసే వీడియోలో రామారావుగారితో (సీనియర్ ఎన్టీఆర్) స్టార్ట్ చేయించి, నాన్నతో ఫినిష్ చేయించి 'హలో' టైటిల్ ప్రకటిద్దామనుకున్నాం. టైమ్‌కి పెద్దాయన క్లిప్ దొరకలేదు. అందుకని, తారక్‌ను (చిన్న ఎన్టీఆర్) అడిగాం. తను, అఖిల్ మంచి ఫ్రెండ్స్.

లీకులు స్ట్రాటజీ కాదు!

'హలో' పోస్టర్ డిజైనింగ్ కోసమని హాంకాంగ్‌లో ఉన్న ఫ్రెండ్‌కి విక్రమ్ కుమార్ స్టిల్ పంపించాడు. 'మనం'కూ అతనే పోస్టర్స్ డిజైన్ చేశాడు. అక్కడతను వాళ్ల గాళ్‌ఫ్రెండ్‌కో, ఎవరికో ఫేస్ బుక్‌లో పెట్టాడు. అక్కణ్ణుంచి స్టిల్ బయటకొచ్చింది. ఏదో స్ట్రాటజీతో మేం లీక్ చేయలేదు. అప్పటికి టైటిల్ లోగో కూడా అనుకోలేదు. లక్కీగా రెండు మూడు పోస్టర్లు చేయడంతో నెక్ట్స్ మంచిది విడుదల చేశాం. "ఇప్పుడీ 'హలో', మొన్న 'రారండోయ్.. వేడుక చూద్దాం!'లకు మీరే నిర్మాత. మీ అబ్బాయిల సిన్మాలనే ఒత్తిడి ఏమైనా ఉందా?" అనడిగితే... "ఉంటుంది కదా! ప్రేమ ఉంటుంది కదా! అది ఉంటే ఒత్తిడి వస్తుంది" అన్నారు.

బాహుబలి... పది లక్షల్లో ఒక్కటి!

'బాహుబలి' ఈజ్ వన్ ఇన్ మిలియన్ (పది లక్షల్లో ఒక్కటి). ఓ ఫినామినా. ఎప్పుడో అటువంటి సిన్మాలు వస్తాయి. ప్రతిరోజూ వస్తాయనుకోవద్దు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభాస్ ఐదేళ్లు మరో సిన్మా చేయకుండా 'బాహుబలి' కోసమే వర్క్ చేశాడు. రాజమౌళి అండ్ టీమ్ కూడా. ఆమిర్‌ఖాన్ ఓసారి 'నాకు మహాభారతం అంటే చాలా ఇష్టం. తీయాలనుంది. కానీ, ఐదు నుంచి పదేళ్ల నా లైఫ్ పోతుంది. అందుకని, చేయడం లేదు' అన్నారు. కానీ, ఇక్కడ (బాహుబలి) చేశారు కదా! 'బాహుబలి'ని వదిలేస్తే... బైలింగ్వల్ జానర్ ఈజ్ వెరీ డిఫరెంట్. నేను ఐదారు బైలింగ్వల్స్ చేశా. ఏదీ వర్కౌట్ కాలేదు. సక్సెస్ అయితే హ్యాపీనే. నేనయితే... మన తెలుగుకు ఇంపార్టెన్స్ ఇస్తా.



గోపీచంద్

యాక్షన్ ఆక్సిజన్

గోపీచంద్, రాశీఖన్నా, అనూ ఇమ్మాన్యుయేల్ జంటగా తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆక్సిజన్'. ఏ.ఎం. జ్యోతికృష్ణ దర్శకత్వంలో శ్రీసాయిరామ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్. ఐశ్వర్య నిర్మించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఎస్. ఐశ్వర్య మాట్లాడుతూ– "పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రమిది. గోపీచంద్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బడ్జెట్ మూవీ. ఇందులో ఆయన చాలా హ్యాండసమ్‌గా కనిపిస్తారు. ముంబై, గోవా, సిక్కిం, చెన్నై లాంటి ప్రదేశాల్లో చిత్రీకరణ జరిపాం. జ్యోతికృష్ణ టేకింగ్ విలువలు సినిమా రిలీజయ్యాక ప్రేక్షకులకు అర్థమవుతాయి. యువన్ శంకర్ రాజా చక్కని పాటలిచ్చారు. ఈ పాటలు సరికొత్త అనుభూతిని కలిగిస్తాయి. త్వరలో పాటలు విడుదల చేసి, అక్టోబర్ 12న సినిమాని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. జగపతిబాబు, 'కిక్' శ్యామ్, అలీ, చంద్రమోహన్, నాగినీడు, బ్రహ్మాజీ, అభిమన్యు సింగ్, అమిత్, సితార తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: వెట్రి–ఛోటా కె. నాయుడు, పాటలు: శ్రీమణి–రామజోగయ్య శాస్త్రి.

జై.. లవ.. కుశతో స్పెషల్ సాంగ్‌లో?

'అల్లుడు శీను, స్పీడున్నోడు, జాగ్వార్' చిత్రాల్లో ప్రత్యేక పాటల్లో తన డ్యాన్స్‌తో దుమ్ము రేపారు మిల్కీ బ్యూటీ తమన్నా. తాజాగా ఎన్టీఆర్ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'జై లవకుశ' సినిమాలోనూ ఆమె ఓ ప్రత్యేక పాట చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఎన్టీఆర్ తొలిసారి మూడు పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాలో రాశీఖన్నా, నివేదా థామస్ కథానాయికలు. ఈ చిత్రంలో ఉన్న ఓ ప్రత్యేక పాటను తమన్నాతో చేయిస్తే బాగుంటుందని చిత్రబృందం భావించిందట. తమన్నాని సంప్రదించగా, నటించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. కాగా, 'జనతాగ్యారేజ్' చిత్రంలో 'పక్కా లోకల్' పాట తమన్నా చేస్తారంటూ వార్తలొచ్చినా, కాజల్ చేశారు. అప్పుడు మిస్ అయిన అవకాశం 'జై లవకుశ'తో మిల్కీ బ్యూటీకి దక్కిందని బోగట్టా.



తమన్నా

కామెడీ కామెడీగా...



పోసాని కృష్ణమురళి

బ్రహ్మానందం, పోసాని కృష్ణమురళి, 'తాగుబోతు' రమేశ్ ముఖ్య తారలుగా శ్రీకర్ బాబు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'నేను కిడ్నాప్ అయ్యాను'. మధురం మూవీ క్రియేషన్స్ పతాకంపై దగ్గుబాటి వరుణ్ సమర్పణలో మాధవి అద్దంకి నిర్మించిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో విడుదల చేయాలనుకుంటున్నారు. "అవుట్‌పుట్ బాగా వచ్చింది. క్లీన్ యు సర్టిఫికెట్ రావడం ఆనందంగా ఉంది. కామెడీ మేజర్ హైలైట్‌గా ఉంటుంది" అన్నారు శ్రీకర్ బాబు. "ఫస్ట్ కాపీ రెడీ అయింది. డైరెక్టర్ శ్రీకర్ బాబు సినిమాను చాలా చక్కగా చిత్రీకరించారు" అన్నారు నిర్మాత మాధవి.

పొలం సారమే రైతు సిరిని నిర్ణయిస్తుంది! – లాటిన్ సామెత



'సాక్షి' అందిస్తున్న 'సాగుబడి' కథనాలపై స్పందించదలచారా? అయితే, ఫేస్‌బుక్‌లో గ్రూప్‌ను చూడండి.

మఖ కార్తె : ఆగస్టు 30 వరకు

గులాబీ పురుగు పీడ మరెక్కడా లేదు!

అంతర్జాతీయ పత్తి సలహా సంఘం(ఐసీఏసీ) ప్రపంచ దేశాలకు చెందిన ప్రభుత్వ ప్రతినిధులతో కూడినది. దీని కేంద్ర సచివాలయం వాషింగ్టన్‌లో ఉంది. పత్తి సాగుపై ఆయా దేశాలకు సాంకేతిక, శాస్త్రీయ సలహాలను అందిస్తుంది. ఈ సంఘంలో సాంకేతిక విభాగం అధిపతిగా పనిచేస్తున్న తెలుగు శాస్త్రవేత్త డాక్టర్ కేశవ్ క్రాంతితో 'సాక్షి సాగుబడి' తాజాగా ఈ-మెయిల్ ఇంటర్వ్యూ చేసింది. పత్తి సాగు సీజన్ ప్రారంభంలోనే గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో గులాబిరంగు కాయతొలిచే పురుగు రైతులను బెంబేలెత్తిస్తున్న విషయం తెలిసిందే. దీని పీడ పత్తిని విస్తారంగా సాగు చేస్తున్న చైనా, పాకిస్తాన్ సహా ఏ దేశంలోనూ లేదన్నారు. ఇతర దేశాల మాదిరిగా 5-6 నెలల్లో పత్తి సాగు పూర్తయ్యే వంగడాల రూపకల్పనే ఉత్తమ పరిష్కారమని డా. క్రాంతి చెబుతున్నారు.



- పత్తి సాగు కాలాన్ని 6 నెలల్లో ముగించడమే పరిష్కారం
- అంతర్జాతీయ పత్తి సలహా సంఘం సాంకేతిక అధిపతి డాక్టర్ కేశవ్ క్రాంతితో 'సాగుబడి' ఈ-మెయిల్ ఇంటర్వ్యూ

● పత్తి కాయలు తొలిచే గులాబీ రంగు పురుగు ఈ ఖరీఫ్ సీజన్ మొదట్లోనే తెలంగాణ, ఆంధ్రాతోపాటు 5 రాష్ట్రాల్లో పెచ్చరిల్లింది. రైతాంగాన్ని బెంబేలెత్తిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పత్తి సాగవుతున్న దేశాల్లో కూడా ఇలాగే ఉందా?

మన దేశంలో గులాబీరంగు పురుగు సమస్య, ముఖ్యంగా గత ఏడాది డిసెంబర్ తర్వాత కూడా పత్తి పంట సాగు కొనసాగిన ప్రాంతాల్లో, తిరిగి తలెత్తుతుందని ముందుగా ఊహించినదే. ఈ సమస్య మన దేశంలోనే ఉంది. ఇతర దేశాల్లో లేదు. దీనికో ముఖ్య కారణం ఉంది. పత్తి విత్తిన తర్వాత 5–6 నెలల్లో పంటను తీసెయ్యాలి. అంతకుమించి దాదాపు ఏడాది పొడవునా పత్తి సాగులో ఉండడం వల్ల, పత్తిని మాత్రమే ఆశించే ఈ పురుగులు మనుగడ సాగించగలుగుతున్నాయి. అందువల్ల మన దేశంలో గులాబీ రంగు పురుగు సమస్యగా మారింది. పత్తి విత్తనోత్పత్తి చేసే రైతులు మన దేశంలో సుమారు 2 లక్షల హెక్టార్లలో దాదాపుగా ఏడాది పొడవునా పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఇతర దేశాల్లో ఐదారు నెలల్లో పత్తి సాగును పూర్తి చేసి, మరో ఆరు నెలల తర్వాతే తిరిగి పత్తి విత్తుకుంటున్నారు. ఈలోగా పురుగులు నశిస్తున్నాయి. అందువల్ల వారికి గులాబీ రంగు పురుగు బెడద తలెత్తడం లేదు.

● మన మాదిరిగానే బీటీ పత్తిని సాగు చేస్తున్న చైనాలో పరిస్థితి ఏమిటి?

చైనాలో 1997 నుంచి బీటీ–1 (సీఆర్‌వై1ఏసీ)ని మాత్రమే సాగుచేస్తోంది. అయినా, గులాబీ రంగు పురుగు అక్కడ సమస్యగా మారలేదు. గులాబీ రంగు పురుగు సమస్య చైనాలో కొన్నేళ్ల క్రితం, పాకిస్తాన్‌లో గత ఏడాది తలెత్తినప్పటికీ.. ఏడాది పొడవునా పత్తి సాగులో లేదు కాబట్టి పురుగుల సంతతి సమస్యాత్మకంగా మారలేదు. పాకిస్తాన్‌లో బీటీ–1కు గులాబీ రంగు పురుగు అలవాటుపడిపోయినప్పటికీ పత్తిని 6–7 నెలల్లో ముగించి, తర్వాత గోధుమను సాగు చేసే అలవాటు ఉండటం వల్ల.. ఈ పురుగు సమస్యాత్మకంగా మారడంలేదు.

● మన దేశంలో గులాబీ రంగు పురుగు రాకుండా ముందస్తు చర్యలు ఏమైనా తీసుకున్నారా..?

మన దేశంలో బీటీ 1, బీటీ 2 (బోల్‌గార్డ్–2) రకం బీటీ విత్తనాలకు గులాబీ రంగు పురుగు అలవాటు పడిపోయింది. పైగా 2016–17 నాటి పత్తి పంట పొలాల్లో ఎడతెగకుండా ఏడాదంతా కొనసాగింది. ఈ కారణాల రీత్యా ఈ ఆగస్టులోనే పత్తి చేలల్లో గులాబీ రంగు పురుగు ఉధృతమవుతుందని ఫిబ్రవరిలోనే ఢిల్లీలోని ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లాను.

● ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలేమిటి?

ప్రస్తుతం బీటీ పత్తి విత్తన కంపెనీలు ఒక కాపీ (hemi-zygous) ఉన్న బీటీ జన్యువులనే వాడుతున్నారు. రెండు కాపీలు (homozygous) ఉన్న బీటీ జన్యువులతో కూడిన హైబ్రిడ్స్‌ను మాత్రమే మార్కెట్‌లో అమ్మాలని విత్తన కంపెనీలను ప్రభుత్వం ఆదేశించాలి. మా సలహా మేరకు ఇప్పటికే ఒక కంపెనీ ఈ పని చేసి, సత్ఫలితాలు పొందుతోంది. పత్తి రైతులకు ప్రభుత్వం గట్టిగా చెప్పాల్సిందేమిటంటే.. డిసెంబర్ నెలాఖరుకన్నా ముందే పత్తి పంటను పూర్తి చెయ్యాలి. ఆ తర్వాత పొలంలో పత్తి మొక్కలు ఉండకూడదు. ఇందుకోసం పత్తి విత్తన కంపెనీలు కూడా మధ్యకాలిక లేదా స్వల్పకాలిక హైబ్రిడ్ విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని విత్తన కంపెనీలకు ఆదేశాలివ్వాలి.

● సింథటిక్ పైరిత్రాయిడ్ పురుగుమందులకు సేంద్రియ ప్రత్యామ్నాయాలేవీ లేవా?

ట్రైకోగామా పరాన్నజీవులను సకాలంలో పత్తి పొలంలో విడుదల చేస్తే గులాబీరంగు కాయతొలిచే పురుగులను గుడ్ల దశలోనే అరికట్టవచ్చు. ఈ పరాన్నజీవులను జీవనియంత్రణ ప్రయోగశాలల్లో పెంపొందించవచ్చు. సిఐసిఆర్, ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం తదితర యూనివర్సిటీలలో ఇవి అందుబాటులో ఉన్నాయి. లింగాకర్షక బుట్టలను భారీ సంఖ్యలో ఏర్పాటు చేయడం ఒక మంచి ఉపాయం. అయినప్పటికీ, గులాబిరంగు కాయతొలిచే పురుగు యాజమాన్యాన్ని రసాయన రహిత పద్ధతుల్లో చేపట్టాలనుకుంటే చేయాల్సినది.. ఒకటి: 150–180 రోజుల్లో పంట పూర్తయ్యే పత్తి వంగడాలను రూపొందించుకోవడం ఉత్తమం. రెండు: పత్తి పంట పూర్తయ్యాక కనీసం 180 రోజులు గడచిన తర్వాతే తదుపరి పత్తి విత్తుకోవాలి.

● సిఐసిఆర్ రూపొందించిన లింగాకర్షక బుట్టలను రైతులు పొందాలంటే ఎలా?

నేను సిఐసిఆర్‌లో పనిచేస్తున్నప్పుడు సరికొత్త ఫెరొమోన్ ఫార్ములేషన్‌ను రూపొందించాను. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న వాటికన్నా ఇది ఎక్కువ రెక్కల పురుగులను ఆకర్షించగలుగుతుంది. 30–45 రోజులు పనిచేస్తుంది. లింగాకర్షక బుట్ట (రెండు ల్యూర్‌లు సహా) ధర రూ. 25గా సిఐసిఆర్ విక్రయిస్తున్నది. పన్నులు, రవాణా చార్జీలు అదనం.

పర్యవేక్షణ: పత్తి చేలల్లో తొలి దశలో ఎకరానికి 2–3 లింగాకర్షక బుట్టలు పెట్టాలి.

లింగాకర్షక బుట్టలు: అక్టోబర్ చివరి నాటికి ప్రతి ఎకరంలో 20–30 వరకు లింగార్షక బుట్టలు ఏర్పాటు చేయాలి. నవంబర్ ఆఖర్లో లేదా డిసెంబర్ మొదట్లో ల్యూర్‌ను మార్చాలి.

లింగాకర్షక బుట్టల కోసం సంప్రదించాల్సిన సిఐసిఆర్ చిరునామా:

THE DIRECTOR, CENTRAL INSTITUTE FOR COTTON RESEARCH, PB.No 2
SHANKARNAGAR PO NAGPUR 440 010;
Phone: 07103-275536/38 (office)Fax: 07103-275529,
E-mail: itmucicrngp@gmail.com

ఈ–మెయిల్ ఇంటర్వ్యూ: **పంతంగి రాంబాబు**, సాగుబడి డెస్క్

● 120 రోజుల 'యుగాంక్' సంగతులేమిటి?

నాగపూర్‌లోని సీఐసీఆర్ రూపొందించిన 100–120 రోజుల్లో పూర్తయ్యే 'యుగాంక్' పత్తి సూటి వంగడంపై క్షేత్రప్రయోగాలు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది దేశంలో చాలా చోట్ల దీన్ని ప్రయోగాత్మకంగా పండించి చూస్తారు. ఫలితాలు అనుకూలంగా ఉంటే త్వరలోనే రైతులకు అందించే ప్రక్రియ మొదలు కావచ్చు. ఈ వంగడాన్ని త్వరగా రైతులకు అందించాలన్నదే నా కోరిక. నేనే అక్కడికి వెళ్లి ఈ ప్రక్రియను వేగవంతం చేయాల్సి వస్తుందేమో.



ఇప్పుడు చేయాల్సిందేమిటి..?

సీజన్ మొదట్లోనే గులాబీ రంగు పురుగు వచ్చిందని బెంబేలెత్తిపోవాల్సిన పని లేదు. లింగాకర్షక బుట్టలు, పైరిత్రాయిడ్ మందుల వాడకం ద్వారా నియంత్రించవచ్చు. నాగపూర్‌లోని కేంద్రీయ పత్తి పరిశోధనా స్థానం (సి.ఐ.సి.ఆర్.) లింగాకర్షక బుట్టలను తయారు చేసింది. దీని ఖరీదు రూ. 20–25 మాత్రమే. వీటిని ఎకరానికి 20–30 చొప్పున పెడితే సమస్య తగ్గుతుంది. సెప్టెంబర్ నుంచి హెక్టారుకు 5 చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి, పురుగు తీవ్రతను అంచనా వేసుకోవాలి. ఒక్కో బుట్టలో ఒక రాత్రికి 8 తల్లి రెక్కల పురుగుల చొప్పున వరుసగా 3 రోజులు పడితే ఇక ఆలస్యం చేయకుండా పైరిత్రాయిడ్ పురుగుమందులు పిచికారీ చేయాలి. దీనితోపాటు ఎకరానికి 20–30 లింగాకర్షక బుట్టలను పత్తి రైతులంతా సామూహికంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇది ఏర్పాటు చేసిన 35–40 రోజులు పనిచేస్తుంది. ఆ తర్వాత మార్చుకోవాలి.

సూటిరకం బీటీ పత్తి వంగడాలకు పచ్చజెండా!

ప్రతి ఏటా కంపెనీల నుంచి కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా తిరిగి వాడుకునే సూటిరకం బీటీ పత్తి వంగడాలకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ఇటీవల పచ్చజెండా ఊపింది. నాగపూర్‌లోని కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ (సీఐసీఆర్) రూపొందించిన ఈ వంగడాలు మరో 2–3 ఏళ్లలో రైతులకు అందుబాటులోకి రావచ్చు. సీఐసీఆర్ ఈ వంగడాలను దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈ ఏడాది ప్రయోగాత్మకంగా సాగు చేయిస్తున్నది. వచ్చే ఏడాది జాతీయ విత్తన సంస్థ (ఎన్.ఎస్.సి.) ద్వారా పెద్ద ఎత్తున విత్తనోత్పత్తి చేసిన తర్వాత రైతులకు అందుబాటులోకి తేవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ విత్తనాలను రైతులు ఒకసారి కొంటే.. తాము పండించిన పత్తి నుంచి విత్తనాలు తీసి తిరిగి విత్తుకోవచ్చని, ఇతర విత్తనాలతో కలవకుండా ఉంటే నాలుగేళ్ల పాటు తిరిగి వాడుకోవచ్చని సీఐసీఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎస్. లదానియా చెప్పారు. పత్తి పంటను డిసెంబర్ కల్లా పూర్తి చేస్తే తప్ప గులాబి రంగు పురుగును నిర్మూలించలేమన్నారు. నీటి పారుదల సదుపాయం ఉన్నప్పటికీ డిసెంబర్ నాటికి పత్తి పంటను ముగించడం ముఖ్యమన్నారు.

తాటి ఉత్పత్తులతో ఆర్థికాభివృద్ధిపై సెప్టెంబర్ 9,10 తేదీల్లో కార్యశాల



'తాటి ఉత్పత్తుల ద్వారా ఆర్థికాభివృద్ధి – అవకాశాలు' అనే అంశంపై తమిళనాడు సేఫ్ ఫుడ్ అలియెన్స్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9,10 తేదీల్లో కడలూరు జిల్లా చిదంబరం సమీపంలోని కిల్లై (ఆర్.ఎస్.తిరుమేన మలింగాయ్)లో జాతీయ స్థాయి కార్యశాల జరగనుంది. రైతులు, గీత కార్మికులు, ఇతర గ్రామీణ వృత్తిదారుల సాంఘిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు దోహదపడే తాటి ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్ తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. రైతులు తాటి ఉత్పత్తులను అదనపు ఆదాయ మార్గంగా మలచుకునే వ్యూహాలు, మహిళలు కుటీర పరిశ్రమగా చేపట్టదగిన తాటి ఉత్పత్తులు, సంప్రదాయ సేద్య పద్ధతులు, గ్రామీణ ఆర్థిక సార్వభౌమత్వం సాధించే మార్గాలు.. తదితర అంశాలపై చర్చాగోష్టులతోపాటు వివిధ తాటి ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుంది. ప్రవేశం ఉచితం. **వివరాలకు.. :** 08680828384, 09841416123 E-mail: palmyrahconference2017@gmail.com

గోఆధారిత సేద్యంపై నాచుగుంటలో ప్రతినెలా 9న రాష్ట్రస్థాయి రైతు శిక్షణా శిబిరం

గో ఆధారిత వ్యవసాయంపై పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు మండలం నాచుగుంటలోని డాక్టర్ సుంకవల్లి గో వ్యవసాయ విజ్ఞాన సమితి ఆవరణలో ప్రతి నెలా 9వ తేదీన అన్ని రకాల పంటల సాగుపై రైతులకు ఉచిత శిక్షణా శిబిరం జరగనుంది. సెప్టెంబర్ 9 నుంచి నెలవారీ శిక్షణా శిబిరాల నిర్వహణ ప్రారంభమవుతుంది. ఉదయం 10 గం. నుంచి సాయంత్రం 6 గం. వరకు రైతులకు శిక్షణ ఇస్తారు. గత పదేళ్లుగా రసాయనాలు వాడకుండా గో ఆధారిత వ్యవసాయం చేస్తూ రైతు స్వావలంబనకు దారిచూపుతున్న భూపతిరాజు రామకృష్ణంరాజు, తదితర సీనియర్ ప్రకృతి వ్యవసాయదారులు ప్రతి ఫిబ్రవరి నెలలో ఒక రోజు రైతులకు క్షేత్రస్థాయిలో ఉచిత శిక్షణ ఇస్తూ వచ్చారు. రైతుల కోరిక మేరకు ఇకపై ప్రతి నెలా 9వ తేదీన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూడా అయిన రామకృష్ణంరాజు తెలిపారు. జీవామృతం, కషాయాలతో వరి, చెరకు, కూరగాయలు తదితర పంటల సాగుతోపాటు సహజ బెల్లం తయారీ పద్ధతులపై ఈ నెల 12న శిక్షణ ఇస్తారు. ప్రవేశం ఉచితం. రిజిస్ట్రేషన్ తదితర వివరాలకు.. బి. రామకృష్ణంరాజు (94404 87864), జి. వెంకటరత్నం (99487 96638), పరిమి రాఘవులు (94408 91672)లను సంప్రదించవచ్చు.

సెప్టెంబర్ 3న పత్తి, వరి, కూరగాయల ప్రకృతి సేద్యంపై శిక్షణ

రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా కొర్నెపాడులోని రైతు శిక్షణ కేంద్రంలో సెప్టెబర్ 3వ తేదీన ప్రకృతి వ్యవసాయ విధానంలో పత్తి, వరి, మిరప పంటల సాగుపై రైతులకు శిక్షణ ఇస్తారు. డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వెంకటరామన్న గూడెం సీనియర్ సైంటిస్ట్ – విస్తరణ అధిపతి డా. కరుణశ్రీ, రైతు శాస్త్రవేత్త ధర్మారం బాజి, ఉద్యాన అధికారి రాజా కృష్ణారెడ్డి రైతులకు ఇస్తారు. పాల్గొనదలచిన రైతులు ముందుగా పేర్ల నమోదుకు 97053 83666, 0863 – 2286255 నంబర్లలో సంప్రదించవచ్చు.

ప్రకృతి సేద్య సూత్రాలు – పద్ధతులపై ఒడిశా 'బసుధ'లో స్వల్పకాలిక కోర్సు



ప్రకృతి వ్యవసాయ సూత్రాలు, సాగు పద్ధతులు, దేశీ వంగడాల సంరక్షణపై ఆంగ్లంలో ఆరు రోజుల స్వల్పకాలిక కోర్సును 'బసుధ' (బెంగాలీలో 'నేలతల్లి') సంస్థ నిర్వహించనుంది. అక్టోబర్ 26 నుంచి 31 వరకు ఒడిశా రాయగడ జిల్లా మునిగూడ సమీపంలోని దేశీ వరి వంగడాల సంరక్షణకు కృషి చేస్తున్న బసుధ (c) ఆవరణలో శిక్షణ జరుగుతుంది. రసాయన రహిత, సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంభిస్తున్న లేదా వీటిపై గాఢమైన ఆసక్తి కలిగిన వ్యక్తులకు లోతైన శిక్షణ ఇవ్వడానికి అనుగుణంగా సుప్రసిద్ధ స్వతంత్ర శాస్త్రవేత్తలు ప్రొ. స్టీవ్ గ్లియెస్‌మన్, డాక్టర్ దేబల్ దేవ్ సమగ్ర పాఠ్యప్రణాళికను రూపొందించారు. 6 రోజుల శిక్షణ, భోజన వసతి సదుపాయాలకు కలిపి రుసుము రూ. 15 వేలు. విద్యార్థులకు తగ్గింపు ఉంటుంది. సెప్టెంబర్ 30 లోగా ధరఖాస్తు చేసుకోవాలి. బసుధ ట్రస్టు సమన్వయకర్తను 098538 61558, ద్వారా సంప్రదించవచ్చు.

'కొబ్బరితో ఆరోగ్య సిరుల'పై సదస్సు

'కొబ్బరితో సుసంపన్నమైన, ఆరోగ్యదాయకమైన జీవనం' అనే అంశంపై ఈ ఏడాది కొబ్బరి దినోత్సవాన్ని సెప్టెంబర్ 2వ తేదీన విజయవాడ (రామవరప్పాడు రింగ్ రోడ్డు) లోని శుభం కల్యాణ మండపంలో కొబ్బరి అభివృద్ధి బోర్డు నిర్వహిస్తున్నది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి రాధామోహన్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సందర్భంగా 'కొబ్బరితో ఆరోగ్య సిరులు' అనే అంశంపై జరిగే సదస్సులో కాసర్‌గోడ్‌లోని కేంద్రీయ తోటల పరిశోధనా సంస్థ (సీపీసీఆర్‌ఐ) డైరెక్టర్ డాక్టర్ పి. చౌడప్ప, కొచ్చిలోని అమృత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ హృద్రోగ నిపుణులు డాక్టర్ విజయకుమార్ తదితరులు ప్రసంగిస్తారు. దేశం నలుమూలల నుంచి 400 మంది కొబ్బరి రైతులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారని, కొబ్బరితో తయారైన వివిధ ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని కొబ్బరి అభివృద్ధి బోర్డు అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. జయంత్ తెలిపారు. అందరూ ఆహ్వానితులే.

'నేలతల్లిని బీడువారిస్తే తర్వాతేమి తింటాం?'

● 9 ఏళ్లుగా ప్రకృతి సేద్యంలో రాణిస్తున్న మహిళా రైతు మల్లీశ్వరి ● జీవామృతం, గో మూత్రం అందిస్తూ అరటి, చెరకు, పసుపు, మినుము పంటల సాగులో మంచి దిగుబడులు ● చీడపీడలు, తెగుళ్ల బెడద లేకుండా రుచికరమైన, నాణ్యమైన వ్యవసాయోత్పత్తులు

కృష్ణా తీరంలో సారవంతమైన భూముల్లో ప్రకృతి వ్యవసాయం ఫలప్రదమవుతోంది. వ్యవసాయాన్నే నమ్ముకున్న చిన్న, సన్నకారు రైతులు నేలతల్లికి ప్రణమిల్లుతున్నారు. పాలేకర్ పద్ధతిలో సేద్యం చేస్తూ నాణ్యమైన పంటలను పండిస్తున్నారు. 9 ఏళ్ల క్రితం నుంచే ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కొద్ది మంది తొలి తరం ప్రకృతి వ్యవసాయదారుల్లో అన్నపురెడ్డి మల్లీశ్వరి ఒకరు. తన భర్త సంజీవరెడ్డితో కలిసి రోజుకు పది గంటల పాటు పొలంలో శ్రమిస్తూ ఆదర్శప్రాయంగా ప్రకృతిసేద్యం చేస్తూ.. సత్ఫలితాలు పొందుతున్నారు.



'2008లో విజయవాడ పోరంకిలో సుభాష్ పాలేకర్ మీటింగ్‌కు మొదటిసారి వెళ్లాం. ప్రకృతి సేద్యం గురించి పాలేకర్ చాలా సంగతులు చెప్పారు. 2010లో పాలేకర్ గుంటూరు వచ్చినపుడు కూడా వెళ్లాను. రసాయనాలు, క్రిమిసంహారక మందులతో నేల ఎంత నిస్సారమవుతున్నదో పూసగుచ్చినట్టు చెబుతుంటే మనసు కదిలిపోయింది. 'నేలను నమ్ముకుని బతికేవాళ్లం నేలతల్లిని బీడువారిస్తే తర్వాత ఏం తింటాం?' అనిపించింది. ఏమైనా సరే ఇలాగే పండించాలనుకున్నాం... వెంటనే ఒక ఆవును కొని, మొదలుపెట్టాం' అని మల్లీశ్వరి గుర్తుచేసుకున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి ఆమె స్వగ్రామం. తొలినాళ్లలో ఘన జీవామృతం, జీవామృతం, వివిధ రకాల కషాయాలు వాడారు. నాలుగేళ్ల క్రితం నుంచి కేవలం గోమూత్రం, జీవామృతంతోనే మంచి దిగుబడులు సాధిస్తున్నారు.

20 రోజులకోసారి జీవామృతం.. 10 రోజులకోసారి గోమూత్రం..

ఆరు ఎకరాల నల్లరేగడి భూమిలో అరటితోపాటు చెరకు, పసుపు పంటలను మల్లీశ్వరి సాగు చేస్తున్నారు. బోరు నీళ్లను డ్రిప్పు ద్వారా పంటలకు అందిస్తున్నారు. పంట ఏదైనా వారు అనుసరించే సాగు విధానం మాత్రం ఒక్కటే. ముందుగా దుక్కిలో ఎకరాకు 2 ట్రక్కుల కోళ్ల ఎరువు వేస్తారు. ఎకరాకు 200 లీటర్ల జీవామృతాన్ని ప్రతి 20 రోజులకోసారి.. 10 రోజులకోసారి గోమూత్రాన్ని డ్రిప్పు ద్వారా పంటలకు అందిస్తారు. కలుపు నివారణకు, భూసారం పెంపొందించడానికి గడ్డీ గాదం, పంట వ్యర్థాలను ఆచ్ఛాదనగా వేస్తూ.. మంచి దిగుబడులు సాధిస్తున్నారు. రెండు ఆవులను పెంచుతున్నారు. ఆవుల పాకలో గోమూత్రం నిల్వ చేసేందుకు గుంత తవ్వి 3 సిమెంట్ వరలు ఏర్పాటు చేశారు. దాని అడుగున గులకరాళ్లు, బేబీ చిప్స్, ఇసుక మిశ్రమాన్ని వేశారు. ఈ గుంతలోకి 10 రోజులకోసారి 30 లీటర్ల గోమూత్రం చేరుతుంది. ఈ మూత్రాన్ని బకెట్లతో సేకరించి వడకట్టి, డ్రిప్ ట్యాంకులో పోసి, పంటలకు అందిస్తారు.

20 అడుగులు పెరిగిన అరటి చెట్లు..

2008లో తొలిసారిగా అరటిని ప్రకృతిసేద్య పద్ధతిలో సాగు చేశారు. ఎకరాకు వెయ్యి మొక్కలు నాటారు. జనవరి–ఫిబ్రవరి మాసాల్లో కోతలయ్యాయి. చక్కెరకేళి రకంలో గెలకు 70 కాయలు.. కర్పూర అరటి చెట్లు దాదాపు 20 అడుగుల ఎత్తు పెరగటం విశేషం. గెలకు 200 కాయలతో ఒక్కో గెల 45 కిలోల వరకూ బరువు తూగుతోంది. రసాయన ఎరువులతో సాగు చేసిన అరటి కాయల కన్నా.. ఇవి అధికంగా పొడవు పెరిగి, మంచి రంగుతో ఆకర్షణీయంగా, రుచిగా ఉన్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉంటున్నాయి. దీంతో వ్యాపారస్తులు ఈ అరటికాయలపై ఆసక్తి చూపుతున్నారు. వీరి పసుపు పొలంలో పుచ్చు సమస్య లేదు. దుంప బాగా ఊరి ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఒకటిన్నర ఎకరాలో చెరకును సాగు చేస్తున్నారు. గత రబీలో మల్లీశ్వరి ఎకరాకు 5 క్వింటాళ్ల మినుము దిగుబడి సాధించి.. ఔరా అనిపించారు.

– **బి.ఎల్.నారాయణ**, సాక్షి, తెనాలి, గుంటూరు జిల్లా

ఇంతకంటే భరోసా ఏముంటుంది?

ప్రకృతి వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గాయి. తోటి రైతులు ఎకరా భూమిలో సేద్యానికి ఏటా 10 పిండి కట్టలు (డీఏపీ, యూరియా, పొటాష్..) వేస్తున్నారు. సగటున ఒక పంటకు ఎకరాకు రూ.7–8 వేలు ఖర్చవుతోంది. పురుగుమందుల ఖర్చు అదనం. ఈ ఖర్చులు లేకుండానే ప్రకృతి సేద్యం చేస్తున్నాం. జీవామృతం, ఘనజీవామృతం సొంతంగా తయారుచేసుకోవటానికి కాస్త శ్రమ పడుతున్నప్పటికీ.. సంతృప్తి ఉంది. పండ్లు నాణ్యంగా, రుచికరంగా ఉంటున్నాయి. మంచి ధర పలుకుతోంది. ఆరోగ్యానికి, ఆదాయానికీ ఇంతకంటే భరోసా ఏముంటుంది? నాకు మందుబిళ్లలతో అవసరమే రాలేదంటే ప్రకృతి ఆహారాన్ని తినటమే కారణం.

– అన్నపురెడ్డి మల్లీశ్వరి, మహిళా రైతు, నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా

వాతావరణం ఎలా ఉన్నప్పటికీ నిలకడగా పంట దిగుబడులు!

మల్లీశ్వరి రోజుకు 10 గంటలు పొలంలోనే ఉండి అన్ని పనులూ స్వయంగా చూసుకుంటుంది. 9 ఏళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నందువల్ల మా భూమి బాగుపడింది. వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ పంట దిగుబడులు నిలకడగా వస్తున్నాయి. పంట నాణ్యత బావుంది. సాగు ఖర్చులు బాగా తగ్గాయి. మమ్మల్ని చూసి మా ఊళ్లో కొంతమంది రైతులు ప్రకృతి సేద్యంపై ఇప్పుడిప్పుడే ఆసక్తి చూపుతున్నారు.

– అన్నపురెడ్డి సంజీవరెడ్డి (99510 60379), నూతక్కి, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా



గెలల కోత పూర్తికావచ్చిన తోటలో మల్లీశ్వరి, సంజీవరెడ్డి

మైఖేల్ జాక్సన్

కాలం గడిస్తే ఏ పాటైనా పాతబడుతుంది. మైఖేల్ జాక్సన్ పాట మాత్రం కొత్తబడుతుంది! శాంపిల్‌గా నెట్‌లోకి వెళ్లి, వేళ్లకు అందిన మూడు పాటల్ని కదిలించండి. థ్రిల్లర్, స్మూత్ క్రిమినల్, బ్లాక్ అండ్ వైట్.. ఏ మూడైనా! అప్పుడే రిలీజ్ అయినట్లుగా ఉంటాయి. కొత్త భావంతో, కొత్త స్వరంతో, కొత్త దృశ్యంతో. మానవాళికి ఈ భూగోళంపై ప్రేమను కలిగించే అత్యద్భుతాలపై జాక్సన్ పాట ఒకటి. ఇవాళ జాక్సన్ జయంతి. ఈ సందర్భంగా ఆయన గురించి కొన్ని విషయాలు, విశేషాలు.



ఎప్పటికీ కొత్త పాట

ఒరే పెద్ద ముక్కోడా!

జాక్సన్ వాళ్ల ఫ్యామిలీది ఇండియానా. (యు.ఎస్.). జాక్సన్ తండ్రి బాక్సర్. స్టీల్ వర్కర్. గిటారిస్ట్. అయితే ఇవన్నీ డబ్బులొచ్చే పనులు కాదు. కుటుంబం కోసం ఆయన క్రేన్ ఆపరేటర్‌గా పనిచేసేవాడు. జాక్సన్ తల్లి కేథరీన్ ఎస్తేర్ ఓ పచారీ సరకుల దుకాణంలో సహాయకురాలిగా పని చేసేవారు. జాక్సన్‌కి ముగ్గురు చెల్లెళ్లు. ఐదుగురు అన్నదమ్ములు. జాక్సన్ తండ్రి కఠినంగా ఉండేవాడు. పిల్లల్ని కొట్టేవాడు. జాక్సన్‌ని 'ఒరే పెద్ద ముక్కోడా' అని పిలిచేవాడు. కానీ తండ్రి క్రమశిక్షణే తన విజయానికి కారణం అని జాక్సన్ చాలాసార్లు చెప్పాడు.

జాక్సన్ అండ్ బ్రదర్స్

జాక్సన్ మ్యూజిక్ బ్యాండ్ పేరు 'జాక్సన్ బ్రదర్స్'. 1965లో జాక్సన్ తండ్రే పిల్లల కోసం ఆ బ్యాండ్‌ని ప్రారంభించాడు. ఆ మరుసటి ఏడాదే జాక్సన్ అండ్ బ్రదర్స్.. బ్యాండ్ పేరుని 'జాక్సన్-5' అని మార్చుకున్నారు. ఫస్ట్ సాంగ్ 'ఐ గాట్ యు' తో వారికి గుర్తింపు వచ్చింది. తర్వాత ఈ అన్నదమ్ముల మ్యూజిక్ టూర్‌లు మొదలయ్యాయి. యు.ఎస్.లోని రాష్ట్రాలు తిరుగుతూ క్లబ్బుల్లో, కాక్‌టైల్ లాంజ్‌లలో కచేరీలు ఇచ్చారు.

థ్రిల్లర్ ఆరున్నర కోట్ల కాపీలు!

1970ల నాటికి జాక్సన్-5 బ్యాండ్.. బిగ్ బాయ్, ది లవ్ యు సేవ్, ఐ విల్ బి దేర్, గాట్ టు బి దేర్, ఐ వాంట్ యు బ్యాగ్.. వంటి హిట్స్ ఇచ్చింది. 1983 జాక్సన్‌కి టర్నింగ్ పాయింట్. 'థ్రిల్లర్'తో ఒక్కసారిగా పాపులర్ అయ్యాడు. ఆ ఆల్బమ్ 6 కోట్ల 50 లక్షల కాపీలు అమ్ముడయింది! తర్వాత బిల్లీ జీన్, ది మూన్ వాక్.. జాక్సన్‌ని ఫేమస్ చేశాయి.

పెప్సీ-కోలాతో జాక్సన్‌కు 50 లక్షల డాలర్ల డీల్ కుదిరి, వారి కోసం ఓ కమర్షియల్ వీడియో తీస్తున్నప్పుడు జాక్సన్ ముఖానికి, మాడుకు గాయాలయ్యాయి. దాంతో అతడు తొలిసారి ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకున్నాడు.

పాట నన్ను నిలబెట్టింది

జాక్సన్ పాట ప్రపంచాన్ని ఉర్రూతలూగించింది. జాక్సన్‌నీ నిలబెట్టింది. ఆయన ఓ సందర్భంలో రాసుకున్న వాక్యాలు ఇవి. "నేను ఇష్టపడే నా ప్రత్యర్థులు, నేను ఆరాధించిన స్త్రీలు నా కోసం నిలబడ్డారు. మనసు గాయపడినప్పుడు నా రికార్డింగ్ స్టూడియో నాకు లేపనం అద్దింది. మ్యూజిక్ కట్టు కట్టింది. నిర్జీవన క్షణాల్లో నా కుటుంబం నాకు పునరుజ్జీవనం ప్రసాదించింది. నా పిల్లలు నన్ను ముద్దాడారు. బ్రూక్ షీల్డ్, డయానా రాస్, ఎలిజబెత్ టేలర్... నా తల నిమిరారు. అందుకే ఐ జస్ట్ కాంట్ స్టాప్ లవింగ్ ద వరల్డ్.



ఖరీదైన ఆల్బమ్.. స్క్రీమ్

జాక్సన్ తన జీవితకాలంలో చేసిన అత్యంత ఖరీదైన ఆల్బమ్ 'స్క్రీమ్'. దానికి అయిన వ్యయం 70 లక్షల డాలర్లు. ఇప్పటి కరెన్సీ విలువ ప్రకారం సుమారు 45 కోట్ల రూపాయలు. ఎంత ఖర్చు పెట్టాడని కాదు కానీ, మైఖేల్ చేసిన చిన్నపాటైనా ప్రపంచాన్ని షేక్ చేసేది. ఫలితమే జాక్సన్‌కు వచ్చిన అరుదైన గుర్తింపు జాక్సన్ తన కెరీర్‌లో మొత్తం 23 గిన్నెస్ వరల్డ్ రికార్డులు, 40 బిల్‌బోర్డ్ అవార్డులు, 13 గ్రామీ అవార్డులు, 26 అమెరికన్ మ్యూజిక్ అవార్డులు గెలుచుకున్నాడు.

ప్రపంచ పాప్ చక్రవర్తి

మైకేల్ జాక్సన్ పాట ఆగి ఎనిమిదేళ్లు! కానీ జాక్సన్ ఆల్బమ్స్ అతడిని ఏనాటికైనా మరణించడానికి అనుమతిస్తాయా?! మనమూ అతడిపై ప్రేమను ఏ జన్మకైనా వదులుకుంటామా! జాక్సన్ గాయకుడు మాత్రమేనా! గేయ రచయిత, నటుడు, డాన్సర్, బిజినెస్‌మేన్, పరోపకారి, ఇంకా... కింగ్ ఆఫ్ పాప్. నేనెప్పటికీ పాడుతూనే ఉంటానన్నాడు... 'ఫర్ యు అండ్ ఫర్ మీ... అండ్ ఎంటైర్ ది హ్యూమన్ రేస్' అని పాడాడు.

హెల్త్ టిప్స్

ఎమోషనల్

ఈటింగ్ డేంజరే!



కొంతమంది కోపంలో ఉన్నా, సంతోషంగా ఉన్నా, తోచకపోయినా తింటూ ఉంటారు. అది చాలా డేంజర్. అలాంటి వారి కోసం..

- కంపెనీ కోసమో, టైం పాస్ కోసమో తినే అలవాటును వెంటనే మానుకోవాలి. ఆకలి ఉన్నప్పుడు మాత్రమే తినే అలవాటు చేసుకుంటే జీర్ణవ్యవస్థకు సంబంధించిన అనారోగ్యాలను నివారించవచ్చు.
- భోజనం చేసిన తరువాత (లంచ్) అది పూర్తిగా జీర్ణం కావడానికి మూడు నుంచి ఆరు గంటల సమయం పడుతుంది. అంటే కాయగూరలు, మాంసాహారం, ఆయిలీ ఫుడ్... ఇలా తీసుకున్న ఆహారాన్ని బట్టి సమయం ఆధారపడి ఉంటుంది.
- ఓవర్ ఈటింగ్ మంచిది కాదు. పొట్టను మూడు వంతుల వరకే నింపాలి.
- బుక్ లేదా పేపర్ చదువుతూ, టీవీ చూస్తూ, మరేదో పని చేసుకుంటూ తినే అలవాటు మానేయాలి. ప్రశాంతంగా కూర్చుని భోజనం మీదే మనసు కేంద్రీకరించి తినడాన్ని అలవాటు చేసుకోవాలి.
- భోజనం పూర్తయిన తరవాత ఐదు నుంచి పది నిమిషాల పాటు కూర్చుని సుమారు వంద అడుగులు నెమ్మదిగా నడవాలి.
- రాత్రి భోజనం మరీ పొద్దుపోయిన తరవాత చేయకూడదు. భోజనానికి పడుకోవడానికి మధ్య విరామం తప్పనిసరి.

లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ రామ్ గారు, మేము ఒకరికొకరు 5 ఏళ్లుగా ఇష్టపడుతున్నాం. నాకు 23. అతనికి 27 ఏళ్లు. అతను బిజినెస్ చేస్తున్నాడు. చెప్పుకోదగ్గ ఆస్తి లేకున్నా, నన్ను హ్యాపీగా చూసుకోగలిగినంత సంపాదిస్తున్నాడు. నేను జాబ్ చేస్తున్నాను. మా పేరెంట్స్ నాకు బాగా ఆస్తి ఉన్న అబ్బాయిని ఇచ్చి చెయ్యాలనుకుంటున్నారు. అతని పేరెంట్స్‌కి మేము పెళ్లి చేసుకోవడం ఇష్టమే కానీ ఇంకా టైం పడుతుంది అంటే సహించలేకపోతున్నారు. మావాళ్లు నాకు వేరే సంబంధాలు చూస్తున్నారు. జాబ్ కూడా మాన్పించేశారు. నేను నా ప్రేమ గురించి మాట్లాడితే మా అమ్మకి హెల్త్ డిస్టర్బ్ అవుతుంది. ఎదిరించి పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు. వాళ్లు చెప్పినట్టు వేరే పెళ్లి చేసుకుని ప్రేమిస్తున్న అతన్ని మోసం చేయడం కూడా కరెక్ట్ కాదు. అతనికి దూరంగా ఉండలేకపోతున్నాను. సలహా ఇవ్వగలరు ప్లీజ్...

- మాధవి

మాధవి బంగారం.

'సార్... ఒక్కసారయినా అబ్బాయిలను బంగారం.. కన్నా.. నాన్నా అని పిలిచారా సార్..'

బంగారాన్ని బంగారం అని పిలుస్తా. దొంగ వాణ్ణి దొంగ అని పిలుస్తా.

'అంటే అబ్బాయిలంతా దొంగలా సార్.. దిస్ ఈస్ ఆబ్సల్యూట్లీ అన్ ఫెయిర్ సార్.. దొంగ ఏంటి సార్ దొంగ?!! హౌ డేర్ యూ సార్..'

దొంగతనం చేస్తే దొంగ అనకపోతే బంగారం అని పిలవాలా? నా చెల్లెలు మాధవి బంగారం... వాడు దొంగారం ఇదే ఫైనల్.

'ఏమి దొంగిలించాడు సార్... మీ ఆస్తా.. మీ బావమరిది ఆస్తా? సార్!'

మధ్యలో నా బావమరిదిని తీసుకురాకు..

'అమ్మాయి హెల్ప్ అడిగితే మధ్యలో అబ్బాయిని తేకండి సార్'

ఓకే

'ఓకే'

ఓకే

'సార్.. దొంగ ఎందుకు అన్నారు సార్?'

అమ్మాయి మనసు దొంగిలించాడు కదా

'ఓహ్... హౌ స్వీట్ సార్'

అలాగే అమ్మాయి పేరెంట్స్ మనస్సు కూడా కబ్జా చేసుకోమంటా.

'అప్పుడు బంగారం అని పిలుస్తారా సార్ అబ్బాయిని!'

గజదొంగ అంటా... ఎనీ డౌట్?

'ఇదిగోండి అరటిపండు విత్‌ౌట్ డౌట్

lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

		1	3	7			8	5
		3	8		1		7	
2			5				3	1
	4			8				9
			6		9			
7				5			6	
6	7				5			2
	5		9		8	1		
9	1			3	7	8		

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

స్క్రీన్ టెస్ట్



1 2010లో 'లీడర్' చిత్రం ద్వారా హీరోగా పరిచయమైన రానా 2006లో నంది అవార్డు అందుకున్నారు. ఆ అవార్డు ఎందుకు వచ్చిందో తెలుసా?
ఎ) విజువల్ ఎఫెక్ట్స్ ప్రొడ్యూసర్
బి) విజువల్ ఎఫెక్ట్స్ స్పెషలిస్ట్
సి) విజువల్ ఎఫెక్ట్స్ డైరెక్టర్
డి) విజువల్ ఎఫెక్ట్స్ సూపర్‌వైజర్

2 మురుగదాస్ డైరెక్షన్‌లో బొమ్మాళి అనుష్క స్పెషల్ అప్పియరన్స్ చేశారు. ఆ చిత్రంలో నటించిన హీరో ఎవరో తెలుసా..?
ఎ) విజయ్
బి) విజయ్‌కాంత్ సి) చిరంజీవి
డి) సూర్య

3 ఫ్రెండ్‌షిప్‌కి వేల్యూ ఇస్తూ ప్రభాస్ హిందీ చిత్రం 'యాక్షన్ జాక్సన్'లో గెస్ట్ అప్పియరన్స్ చేశారు. ఆ ఫ్రెండ్ ఎవరు?
ఎ) సోనాక్షీ సిన్హా బి) ప్రభుదేవా
సి) అజయ్ దేవగన్ డి) సల్మాన్ ఖాన్

4 'ఠాగూర్' (తమిళంలో 'రమణ') హిందీ రీమేక్ 'గబ్బర్' దర్శకుడు ఎవరు?
ఎ) ఏ.ఆర్ మురుగదాస్
బి) క్రిష్
సి) శేఖర్ కమ్ముల
డి) ఎన్.శంకర్

5 మహేశ్‌బాబు భార్య నమ్రతా శిరోద్కర్‌కు శిల్పా శిరోద్కర్ ఏమవుతారు?
ఎ) వదిన బి) పిన్ని
సి) చెల్లెలు డి) అక్క

6 'ఠాగూర్'లో ముందు చిరంజీవి హీరో కాదు. వేరే హీరో చేయాలనుకున్నారు. అతనెవరో తెలుసా?
ఎ) బాలకృష్ణ బి) నాగార్జున
సి) వెంకటేశ్
డి) రాజశేఖర్

7 నందమూరి తారకరామారావు 1959లో చేసిన 'దైవబలం' చిత్రం ద్వారా ఒక నటుణ్ణి పరిచయం చేశారు. ఆ తర్వాత ఈ ఇద్దరూ కలసి ఇరవై పై చిలుకు చిత్రాల్లో నటించారు. ఆ హీరో ఎవరు? చిన్న క్లూ: అతనికి ఫ్యామిలీ హీరో అనే పేరుంది.
ఎ) రామకృష్ణ బి) కాంతారావు
సి) హరనాథ్ డి) శోభన్‌బాబు

8 1991లో విడుదలైన 'నిర్ణయం'లో 'హలో గురు ప్రేమ కోసమేరోయ్ జీవితం....' అంటూ హుషారెత్తించిన పాటకు ట్యూన్ ఇచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ ఎవరు?
ఎ)ఇళయరాజా బి) కేవీ మహదేవన్
సి) ఎమ్.ఎస్ విశ్వనాథన్
డి) చక్రవర్తి

9 9) 'బాయ్స్'లో 'ఆలే...ఆలే...' సాంగ్ టేకింగ్ సమ్‌థింగ్ డిఫరెంట్‌గా ఉంటుంది. 62 స్టిల్ కెమెరాలతో ఒక కొత్త టెక్నాలజీతో దర్శకుడు శంకర్ ఆ పాట తీశారు. ఆ టెక్నాలజీ పేరు చెప్పగలరా..?
ఎ) స్టిల్ టెక్నాలజీ బి) మూమెంట్ టెక్నాలజీ సి) జీత్ టెక్నాలజీ
డి) క్యాప్చర్ టెక్నాలజీ

10 యూఎస్‌లో కలెక్షన్స్ వైజ్‌గా సంచలనం సృష్టించిన హీరో నాని మొదటి సినిమా ఏది?
ఎ) ఎవడే సుబ్రమణ్యం
బి) భలేభలే మగాడివోయ్
సి) జెంటిల్‌మెన్
డి) మజ్ను

11 పవన్‌కల్యాణ్ నటిస్తున్న తాజా చిత్రంలో మలయాళీ భామ కీర్తీ సురేశ్ ఓ కథానాయిక. మరో కథానాయిక కూడా మలయాళీనే. ఆమె ఎవరు?
ఎ) మంజిమా మోహన్
బి) అనుపమా పరమేశ్వరన్
సి) అను ఇమ్మాన్యుయేల్
డి) సాయిపల్లవి

12 'నాన్నకు ప్రేమతో' సినిమాలో చిన్న ఎన్టీఆర్ ఓ కొత్త హెయిర్ స్టైల్‌తో కనిపించారు. ఆ స్టైల్ చేసిన హెయిర్ స్టైలిస్ట్ ఎవరో తెలుసా?
ఎ) జావేద్ హబీబ్
బి) హకీమ్ అలీ సి) అలీ
డి) మహబూబ్

13 ఈ కింది దర్శకుల్లో ఒక దర్శకుడు సెట్‌కు ప్రాధాన్యం ఉండేలా స్క్రిప్ట్‌ను తయారు చేసుకుంటారు. ఆ దర్శకుడు ఎవరై ఉంటారు?
ఎ) వీవీ వినాయక్
బి) శేఖర్ కమ్ముల
సి) గుణశేఖర్
డి) సురేందర్ రెడ్డి

14 మహేశ్‌బాబు ట్విట్టర్ ఐడీ కనుక్కోండి చూద్దాం.
ఎ) యువర్స్ ట్రూలీ మహేశ్
బి) ఐయామ్ మహేశ్
సి) యువర్స్ మహేశ్
డి) మీ మహేశ్

15 మలయాళ 'ప్రేమమ్' నటి సాయి పల్లవికి మంచి మార్కులు తెచ్చిపెట్టింది. తెలుగు రీమేక్‌లో ఆ క్యారెక్టర్ చేసిన నటి ఎవరు?
ఎ) కాజల్ అగర్వాల్
బి) శ్రుతీహాసన్
సి) లావణ్యా త్రిపాఠి
డి) కీర్తి సురేశ్

16 'అరటిపండు లంబా లంబా' అంటూ 'చంటబ్బాయి' చిత్రంలో తన కవిత్వంతో హాస్యాన్ని పండించిన నటి ఎవరు?
ఎ) శ్రీలక్ష్మి బి) రజిత
సి) కోవై సరళ
డి) జయలలిత

17 అల్లు అర్జున్ సుకుమార్ కలసి సెక్యూరిటీ సిస్టమ్ మీద ప్రజలకు అవగాహన కల్పించడానికి చేసిన షార్ట్ ఫిల్మ్స్ పేరు?
ఎ) ది బ్లైండ్ డేట్ బి) షేర్ ది స్పిరిట్ ఆఫ్ దివాలి సి) అతిథి
డి) ఐయామ్ ది ఛేంజ్

18 గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన 'అర్జున్' సినిమాలో 'నరికేస్తా.. నిలువునా నరికేస్తా..' అంటూ మహేశ్‌బాబు రౌద్రం ప్రదర్శించిన ఫైట్‌ని డిజైన్ చేసిన ఫైట్‌మాస్టర్ ఎవరో తెలుసా?
ఎ) అనల్ అరసు బి) విజయన్
సి) రామ్-లక్ష్మణ్
డి) పీటర్ హెయిన్

19 ఈ ఫొటోలో అమాయకంగా కనిపిస్తోన్న ఈ బుడతడు ఇప్పుడు లోక నాయకుడు... ఊహించేశారు కదూ!
ఎ) అజిత్ బి) సూర్య
సి) కమల్‌హాసన్
డి) రజనీకాంత్

20 ఎస్వీ రంగారావు పౌరాణిక గెటప్‌లో ఉన్న ఈ స్టిల్ ఏ సినిమాలోది?
ఎ) ఇంద్రజిత్ బి) మాయాబజార్
సి) భూకైలాస్
డి) పాతాళ భైరవి

మీరు 6 సమాధానాల కంటే తక్కువ చెబితే...
- మీకు సినిమా అంటే ఇష్టం

10 సమాధానాల వరకూ చెప్పగలిగితే...
- మీకు సినిమా అంటే ఇంట్రెస్ట్

15 సమాధానాల వరకూ చెప్పగలిగితే...
- మీకు సినిమా అంటే పిచ్చి

20 సమాధానాలూ చెప్పగలిగితే...
- ఇంకోసారి ఈ క్విజ్ చదవకండి!

సమాధానాలు




నిర్వహణ: **శివ మల్లాల**

సెల్ఫ్ చెక్

మీ ఆలోచనలు కుదురుగానే ఉంటాయా?

ఒక పని చేయాలని కాసేపు అనుకొని, మళ్లీ అంతలోనే వద్దనుకోవటం, వాయిదా వేయాలనుకోవటం, తిరిగి చేయాలనుకోవటం... ఇలాంటి తికమకలు తెలిసినవే. ఆలోచనలను వెంటవెంటనే మార్చుకుంటూ అయోమయానికి గురయ్యే పరిస్థితి మీలోనూ ఉందా? మీ ఆలోచనలు కుదురుగా ఉన్నాయో లేవో సెల్ఫ్‌చెక్ చేయండి.

1. షాపులో ఒక వస్తువును సెలెక్ట్ చేసుకున్న తర్వాత కూడా చాలాసేపు దాని గురించి అయోమయంలో ఉంటారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
2. ఎవరికైనా మాట ఇచ్చి వెంటనే ఆ నిర్ణయాన్ని మార్చుకుంటారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
3. ఒక క్రమపద్ధతి లేని ఆలోచనా విధానం వల్ల మీ జీవితభాగస్వామి, స్నేహితులతో అభిప్రాయ భేదాలు వస్తుంటాయి.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
4. మీ అభిప్రాయాలకు కాక ఇతరుల అభిప్రాయాలకు ఎక్కువ విలువనిచ్చి ఆచరించటానికి ప్రయత్నిస్తారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
5. పరీక్షల్లో ముందుగా సరైన సమాధానం రాసి దాన్ని మార్చి తర్వాత తప్పుగా రాసిన సందర్భాలు ఉన్నాయి.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
6. ఆలోచనలో క్రమం లేకపోవటం వల్ల అబద్ధాలు చెప్పవలసిన పరిస్థితి కలుగుతుంది.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
7. అభిప్రాయాలను స్థిమితం లేకుండా మార్చుకోవటంవల్ల ప్రయోజనం కలిగిందని మీ అనుభవంలో తెలుసుకున్నారు.
   ఎ. కాదు ☐
   బి. అవును ☐
8. ఎప్పటికప్పుడు మారే మీ అభిప్రాయాలకు ఇతరులను సాకుగా చూపిస్తారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
9. స్థిమితంలేని ఆలోచనలు, అభిప్రాయాల వల్ల కొన్నిసార్లు మీరు ఆందోళనకు గురవుతారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
10. ఆలోచనలో మార్పుల వల్ల ఒక పనిని చాలా సార్లు చేయవలసి వస్తుంది.
   ఎ. అవును ☐ బి. కాదు ☐



మీరు టిక్ పెట్టుకున్న సమాధానాలలో 'ఎ' లు ఏడు దాటితే మీ ఆలోచనలు స్థిమితంగా ఉండవు. తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే మార్చుకొనే మనస్తత్వం మీకుంటుంది. ఇలాంటి నిలకడలేని ఆలోచనలు మీ జీవితంలో చాలా చికాకుని, ఆందోళనని కలిగిస్తాయి. 'బి' లు 6 కంటే ఎక్కువగా వస్తే నిర్ణయాలను వెంటవెంటనే మార్చుకొనే మనస్తత్వం మీకుండదు. మీ నిర్ణయాలలో అయోమయానికి తావుండదు. కాబట్టి మీరు 'ఎ'లను ప్రాతిపదికగా తీసుకోవడం బెటర్.

ఫ్యామిలీ డాక్టర్ | హోమియో కౌన్సెలింగ్

పీసీఓడీ పూర్తిగా తగ్గుతుందా?

నా భార్య వయసు 33 ఏళ్లు. ఇటీవల ఆమె శరీరంపై వెంట్రుకలు ఎక్కువగా పెరుగుతుంటే డాక్టర్‌కు చూపించాం. ఆమె పీసీఓడీతో బాధపడుతున్నట్లు చెప్పారు. దీనికి హోమియోలో చికిత్స ఉందా?

- సునీల్‌కుమార్, అమలాపురం

గర్భాశయానికి ఇరువైపులా అండాశయాలు ఉంటాయి. ఈ అండాశయాల్లో నీటిబుడగల వంటివి ఉండటాన్ని పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్ (పీసీఓడీ) అంటారు. రుతుక్రమం సవ్యంగా ఉన్న మహిళల్లో నెలసరి అయిన 11–18 రోజుల మధ్యకాలంలో రెండు అండాశయల్లోని ఏదో ఒకదాని నుంచి అండం విడుదల అవుతుంది. అయితే ఈ పీసీఓడీ సమస్య ఉన్నవారిలో అండాశయం నుంచి అండం విడుదల కాకుండా, అపరిపక్వమైన అనేక అండాలు నీటిబుడగల్లా అండాశయపు గోడలపై ఉండిపోతాయి. చూడటానికి ఇవి ముత్యాల్లా కనిపిస్తుంటాయి. ఇలా రెండువైపులా కనిపిస్తుంటే దీన్ని వైద్యపరిభాషలో 'బైలేటరల్ పీసీఓడీ' అంటారు. ఈ సమస్యకు కచ్చితమైన కారణాలు తెలియనప్పటికీ జన్యుపరమైన అంశాలు ఒక కారణంగా భావిస్తున్నారు. అంతేగాక ఎఫ్ఎస్‌హెచ్, ఎల్‌హెచ్, ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్ హార్మోన్ల అసమతౌల్యత వల్ల ఈ సమస్య తలెత్తవచ్చు. సరైన జీవనశైలి పాటించనివారిలోనూ ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

లక్షణాలు: నెలసరి సరిగా రాకపోవడం, వచ్చినా అండాశయం నుంచి అండం విడుదల కాకపోవడం, రుతుస్రావం సమయంలో ఎక్కువ రక్తంపోవడం, రెండు రుతుక్రమాల మధ్యకాలంలో రక్తస్రావం కావడం, నెలసరి వచ్చే సమయంలో కడుపులో బాగా నొప్పిరావడం, నెలసరి రాకపోవడం, బరువు పెరగడం, తలవెంట్రుకలు రాలిపోతుండటం, ముఖం, వీపు, శరీరంపై మొటిమలు రావడం, ముఖం, ఛాతీపైన మగవారిలా వెంట్రుకలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనివల్ల సంతానం కలగక పోవడం, స్థూలకాయం, డయాబెటిస్, కొందరిలో చాలా అరుదుగా హృద్రోగ సమస్యలు రావచ్చు. రోగిని భౌతిక లక్షణాలతో పాటు అల్ట్రాసౌండ్ స్కాన్, హెచ్‌సీజీ, టెస్టోస్టెరాన్, ఆండ్రోజెన్, ప్రోలాక్టిన్ మొదలైన హార్మోన్ల పరీక్షలు, రక్తంలో చక్కెరపాళ్లు, కొలెస్ట్రాల్ శాతం వంటి పరీక్షలతో దీన్ని నిర్ధారణ చేయవచ్చు. హోమియో ప్రక్రియలో సరైన కాన్‌స్టిట్యూషన్ సిమిలియం విధానంలో హార్మోన్ వ్యవస్థను పరిపుష్టం చేయడం ద్వారా ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా శాశ్వతంగా పీసీఓడీని నయం చేయవచ్చు.



డాక్టర్
శ్రీకాంత్ మోర్లావర్
సీఎండి
హోమియోకేర్ ఇంటర్నేషనల్
హైదరాబాద్

"నటుడిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, భర్తగా, నాన్నగా లైఫ్ ఎలా ఉంది? త్వరలోనే మావయ్య కూడా కాబోతున్నారు" అనడిగితే... "నెక్స్ట్ ఏంటి? తాతయ్య అంటారా!" అని నవ్వేశారు నాగార్జున. ఎప్పుడూ హ్యాండ్‌సమ్‌గా, హ్యాపీగా కనిపించే నాగ్ పుట్టినరోజు ఈ రోజు. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. నాగార్జున చెప్పిన విశేషాలు...



నాగార్జున

ప్రేమ ఉన్న చోట ఒత్తిడి ఉంటుంది!

- బర్త్‌డేకి ఏం ప్లాన్ చేయలేదు. ఇప్పుడు పిల్లలొచ్చారు కదా! వాళ్లకు అప్పజెప్పా, చూసుకుంటున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా హ్యాపీ. చైతూ (నాగచైతన్య) హీరోగా మా బేనర్లో నిర్మించిన 'రారండోయ్.. వేడుక చూద్దాం' మంచి హిట్టయింది. త్వరలో వాడి పెళ్లి. అలాగే, అఖిల్ హీరోగా నిర్మిస్తున్న 'హలో' బాగా వస్తోంది. నేను హీరోగా నటించిన 'రాజుగారి గది-2' బాగా వచ్చింది. అభిమానులు, మేమూ అందరూ హ్యాపీ.
- 'రాజుగారి గది-2'లో నేను 'మెంటలిస్ట్' క్యారెక్టర్ చేస్తున్నా. రియల్ లైఫ్‌లో అలాంటి వ్యక్తులు ఇద్దరు ముగ్గుర్ని కలిశా. వాళ్లకు అబ్జర్వేషన్ పవర్స్ ఎక్కువ. మిర్రర్ మెమరీ ఉంటుంది. అంటే... 20 ఏళ్ల క్రితం జరిగిన అంశాలు వాళ్లకు గుర్తుంటాయి. ఈ పాత్రలో నటించడం కొత్తగా ఉంది. మలయాళ 'ప్రేతమ్' స్ఫూర్తితో ఈ సిన్మా తీశాం. బట్, సేమ్ టు సేమ్ తీయలేదు. ఇందులో సమంత దెయ్యంగా నటించింది. ఆత్మగానూ కనిపిస్తుంది. మా మధ్య ఉండే డ్రామాయే సినిమా.
- 'రియల్ లైఫ్‌లో ఎప్పుడైనా దెయ్యాలు ఎదురయ్యాయా?' అనడిగితే... ''ఊహించుకోవడమే. చిన్నప్పుడు ఏదో సౌండ్ విన పడిందని నిద్ర పట్టకపోతే... రూమ్‌లో దెయ్యం ఉందనేవారు. అబద్ధమో.. నిజమో.. ఎవరికి తెలుసు? వ్యక్తిగతంగా నేను నమ్మేది ఏంటంటే... దేవుడున్నాడంటే? దెయ్యాలు ఉన్నట్టే కదా!'' అన్నారు.
- చిన్నప్పుడు హారర్ ఫిల్మ్స్‌ను రెండు చెవులు మూసుకుని భయపడుతూ చూసేవాణ్ణి. (నవ్వుతూ..) ఇప్పుడూ కొన్నిసార్లు అలానే చూస్తా. షూటింగ్ చేసేటప్పుడు అంతేమీ ఉండదు. నాకెప్పుడూ లైటర్‌వీన్ హారర్ ఫిల్మ్స్ అంటే ఇష్టం. మరీ ఎక్కువ హారర్ అంటే కష్టం.
- ఓంకార్ మిస్టర్ పర్‌ఫెక్ట్. అనుకున్నది అనుకున్నట్టుగా కరెక్టుగా తీస్తాడు. వెరీ క్లియర్. అప్పుడు నటీనటులకు సులభమవుతుంది. ఈ సినిమాలో నా పాత్రకు డబ్బింగ్ చెప్పేశా. రీ-రికార్డింగ్ జరుగుతోంది. సెప్టెంబర్ 10కి ఫస్ట్ కాపీ వస్తుంది. ఇదొక హారర్ కామెడీ థ్రిల్లర్. నా కామెడీ తక్కువ... 'వెన్నెల' కిశోర్, ప్రవీణ్, అశ్విన్‌లది ఎక్కువ. బేసిక్‌గా సిట్యువేషనల్ కామెడీ ఉంటుంది.
- నెక్స్ట్ సిన్మా ఏంటనేది ఇంకా ఆలోచించుకోలేదు. 'బంగార్రాజు' కోసమని దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కొన్ని లైన్స్ చెప్పాడు. పక్కా సీక్వెల్ ('సోగ్గాడే చిన్ని నాయనా'కి) కదా! కథ బాగుండాలి. లేదంటే చేయకూడదు. తమిళ హిట్ 'విక్రమ్‌వేద'ను తెలుగులో రీమేక్ చేస్తున్నారట? అనడిగితే... ''నేనింకా ఆ సిన్మా చూడలేదు. చేయమని అడిగారు. చూడాలి'' అన్నారు.

చైతూ పెళ్లికి నేనూ అతిథినే!

చైతూ పెళ్లికి నేనూ అతిథినే. అంతా వాళ్లే చూసుకుంటామని చెప్పారు. (నవ్వుతూ...) చెక్ మీద సంతకం మాత్రం పెట్టమన్నారు. అక్టోబర్ 6న గోవాలో హిందూ-క్రిస్టియన్ సంప్రదాయల ప్రకారం పెళ్లి జరుగుతుంది. పెళ్లి వేడుక చిన్నగా చేసుకుంటామన్నారు. ఆ తర్వాత రిసెప్షన్ ఎలా చేయాలనేది నేను ప్లాన్ చేయాలి.

ఆవకాయ్... అభిమానమ్!

ఏదైనా బాగోలేదని అనుకుంటున్నప్పుడు అభిమానుల నుంచి ఫోన్స్ వస్తాయి. మాట్లాడితే... అంతా సెట్ రైట్ అవుతుంది. టెలిపతీతో తెలుసుకుంటారో? మరొకటో? నాకు తెలీదు. కొంతమందిని కలుస్తుంటాను. ఏజ్డ్ ఫ్యాన్స్. నాన్నగారి దగ్గర్నుంచి, నా చిన్నప్పట్నుంచి తెలుసు. ప్రతి ఏడాది నాన్నగారికి ఎన్నో రకాల ఆవకాయ పచ్చళ్లు వస్తాయని నాకు తెలీదు. నాన్నగారు లేరు కదా! ఇప్పుడవన్నీ నా దగ్గరకు వస్తున్నాయి. ఎక్కడెక్కడి నుంచో పచ్చళ్లు, సీట్స్ రకరకాలు వస్తున్నాయి. తెలుగు యాక్టర్స్‌కు అదొక వరం! నేనెప్పుడూ అభిమానులకు రుణపడి ఉంటాను. నాన్నగారి (ఏయన్నార్) పేరు మీద ఇచ్చే 'ఏయన్నార్ జాతీయ అవార్డు'ల గురించి మరో వారంలో ప్రెస్‌మీట్ పెట్టి చెబుతా.

హలో... నేనే చెప్పా!

ప్రేమించిన అమ్మాయి దగ్గర్నుంచి 'హలో' అనే ఒక్క పదం కోసం వెయిట్ చేసే ఓ అబ్బాయి కథే అఖిల్ సిన్మా. ఆర్నెల్ల నుంచి టైటిల్ ఏంటని ఆలోచిస్తున్నారు. సాధారణంగా నాకు మంచి ఆలోచనలన్నీ ఉదయం ఆరు నుంచి ఆరున్నర లోపు వస్తాయి! ఎందుకంటే... మంచిగా వర్కౌట్స్ చేసి కూర్చుంటాం. మైండ్ ఫ్రెష్‌గా వర్క్ చేస్తుంది. సడన్‌గా ఓ రోజు 'హలో' బాగుంటుందనే ఐడియా వచ్చింది. సుప్రియకు ఫోన్ చేసి 'హలో' టైటిల్ రిజిస్టర్ చేయించమని చెప్పా. ఇందులో హీరోయిన్ కోసం... 'గీతాంజలి'లో గిరిజలా, 'ఏమాయ చేసావే'లో సమంతలా కొత్తగా ఉండే అమ్మాయి కోసం వెతికి, వెతికి చివరకు దర్శకుడు ప్రియదర్శన్ గారమ్మాయి (కల్యాణి)ని ఎంపిక చేశాం.

ఎన్టీఆర్ టు ఎన్టీఆర్!


టైటిల్ ఎనౌన్స్ చేసే వీడియోలో రామారావుగారితో (సీనియర్ ఎన్టీఆర్) స్టార్ట్ చేయించి, నాన్నతో ఫినిష్ చేయించి 'హలో' టైటిల్ ప్రకటిద్దామనుకున్నాం. టైమ్‌కి పెద్దాయన క్లిప్ దొరకలేదు. అందుకని, తారక్‌ను (చిన్న ఎన్టీఆర్) అడిగాం. తను, అఖిల్ మంచి ఫ్రెండ్స్.

లీకులు స్ట్రాటజీ కాదు!

'హలో' పోస్టర్ డిజైనింగ్ కోసమని హాంకాంగ్‌లో ఉన్న ఫ్రెండ్‌కి విక్రమ్ కుమార్ స్టిల్ పంపించాడు. 'మనం'కూ అతనే పోస్టర్స్ డిజైన్ చేశాడు. అక్కడతను వాళ్ల గాళ్‌ఫ్రెండ్‌కో, ఎవరికో ఫేస్ బుక్‌లో పెట్టాడు. అక్కణ్ణుంచి స్టిల్ బయటకొచ్చింది. ఏదో స్ట్రాటజీతో మేం లీక్ చేయలేదు. అప్పటికి టైటిల్ లోగో కూడా అనుకోలేదు. లక్కీగా రెండు మూడు పోస్టర్లు చేయడంతో నెక్స్ట్ మంచిది విడుదల చేశాం. ''ఇప్పుడీ 'హలో', మొన్న 'రారండోయ్.. వేడుక చూద్దాం!'లకు మీరే నిర్మాత. మీ అబ్బాయిల సిన్మాలనే ఒత్తిడి ఏమైనా ఉందా?'' అనడిగితే... ''ఉంటుంది కదా! ప్రేమ ఉంటుంది కదా! అది ఉంటే ఒత్తిడి వస్తుంది'' అన్నారు.

బాహుబలి... పది లక్షల్లో ఒక్కటి!

'బాహుబలి' ఈజ్ వన్ ఇన్ మిలియన్ (పది లక్షల్లో ఒక్కటి). ఓ ఫినామినా. ఎప్పుడో అటువంటి సిన్మాలు వస్తాయి. ప్రతిరోజూ వస్తాయనుకోవద్దు. అన్నిటికంటే ముఖ్యంగా ప్రభాస్ ఐదేళ్లు మరో సిన్మా చేయకుండా 'బాహుబలి' కోసమే వర్క్ చేశాడు. రాజమౌళి అండ్ టీమ్ కూడా. ఆమిర్‌ఖాన్ ఓసారి 'నాకు మహాభారతం అంటే చాలా ఇష్టం. తీయాలనుంది. కానీ, ఐదు నుంచి పదేళ్ల నా లైఫ్ పోతుంది. అందుకని, చేయడం లేదు' అన్నారు. కానీ, ఇక్కడ (బాహుబలి) చేశారు కదా! 'బాహుబలి'ని వదిలేస్తే... బైలింగ్వల్ జానర్ ఈజ్ వెరీ డిఫరెంట్. నేను ఐదారు బైలింగ్వల్స్ చేశా. ఏదీ వర్కౌట్ కాలేదు. సక్సెస్ అయితే ... నయితే... మన తెలుగుకు ఇంపార్టెన్స్ ఇస్తా.



గోపీచంద్

యాక్షన్ ఆక్సిజన్

గోపీచంద్, రాశీఖన్నా, అనూ ఇమ్మాన్యుయేల్ జంటగా తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆక్సిజన్'. ఏ.ఎం. జ్యోతికృష్ణ దర్శకత్వంలో శ్రీసాయిరామ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్. ఐశ్వర్య నిర్మించిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. ఎస్. ఐశ్వర్య మాట్లాడుతూ– ''పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రమిది. గోపీచంద్ కెరీర్‌లో బిగ్గెస్ట్ బడ్జెట్ మూవీ. ఇందులో ఆయన చాలా హ్యాండ్‌సమ్‌గా కనిపిస్తారు. ముంబై, గోవా, సిక్కిం, చెన్నై లాంటి ప్రదేశాల్లో చిత్రీకరణ జరిపాం. జ్యోతికృష్ణ టేకింగ్ విలువలు సినిమా రిలీజయ్యాక ప్రేక్షకులకు అర్థమవుతాయి. యువన్ శంకర్ రాజా చక్కని పాటలిచ్చారు. ఈ పాటలు సరికొత్త అనుభూతిని కలిగిస్తాయి. త్వరలో పాటలు విడుదల చేసి, అక్టోబర్ 12న సినిమాని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం'' అన్నారు. జగపతిబాబు, 'కిక్' శ్యామ్, అలీ, చంద్రమోహన్, నాగినీడు, బ్రహ్మాజీ, అభిమన్యు సింగ్, అమిత్, సితార తదితరులు నటించిన ఈ చిత్రానికి కెమెరా: వెట్రి-ఛోటా కె. నాయుడు, పాటలు: శ్రీమణి-రామజోగయ్య శాస్త్రి.

జై.. లవ.. కుశతో స్పెషల్ సాంగ్‌లో?

'అల్లుడు శీను, స్పీడున్నోడు, జాగ్వార్' చిత్రాల్లో ప్రత్యేక పాటల్లో తన డ్యాన్స్‌తో దుమ్ము రేపారు మిల్కీ బ్యూటీ తమన్నా. తాజాగా ఎన్టీఆర్ హీరోగా బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'జై లవకుశ' సినిమాలోనూ ఆమె ఓ ప్రత్యేక పాట చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు అంటున్నాయి. ఎన్టీఆర్ తొలిసారి మూడు పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాలో రాశీఖన్నా, నివేదా థామస్ కథానాయికలు. ఈ చిత్రంలో ఉన్న ఓ ప్రత్యేక పాటను తమన్నాతో చేయిస్తే బాగుంటుందని చిత్రబృందం భావించిందట. తమన్నాని సంప్రదించగా, నటించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. కాగా, 'జనతాగ్యారేజ్' చిత్రంలో 'పక్కా లోకల్' పాట తమన్నా చేస్తారంటూ వార్తలొచ్చినా, కాజల్ చేశారు. అప్పుడు మిస్ అయిన అవకాశం 'జై లవకుశ'తో మిల్కీ బ్యూటీకి దక్కిందని బోగట్టా.



తమన్నా

కామెడీ కామెడీగా...

బ్రహ్మానందం, పోసాని కృష్ణమురళి, 'తాగుబోతు' రమేశ్ ముఖ్య తారలుగా శ్రీకర్ బాబు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'నేను కిడ్నాప్ అయ్యాను'. మధురం మూవీ క్రియేషన్స్ పతాకంపై దగ్గుబాటి వరుణ్ సమర్పణలో మాధవి అద్దంకి నిర్మించిన ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో విడుదల చేయాలనుకుంటున్నారు. ''అవుట్‌పుట్ బాగా వచ్చింది. క్లీన్ యు సర్టిఫికెట్ రావడం ఆనందంగా ఉంది. కామెడీ మేజర్ హైలైట్‌గా ఉంటుంది'' అన్నారు శ్రీకర్ బాబు. ''ఫస్ట్ కాపీ రెడీ అయింది. డైరెక్టర్ శ్రీకర్ బాబు సినిమాను చాలా చక్కగా చిత్రీకరించారు'' అన్నారు నిర్మాత మాధవి.



పోసాని కృష్ణమురళి